3-6Pg1exHMNWJQE.qxd:13-6Pg1exHMNWJQE.qxd 1/1/02 6:48 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
13-6-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 133 పేజీలు: 16 వెల: 6.50

**నేటి నుంచి ప్రధాని విదేశ పర్యటన**
5లో

**కేన్సర్ మందులు, వ్యాక్సిన్లపై ధరలు 50 శాతం పెంపు**

# 2047కు స్వర్ణాంధ్ర సాధన

## ఎమ్మెల్యేలు ప్రజా సేవకులే.. పెత్తందారులు కాదు

## ఎవరు తప్పు చేసినా వదలను..

## ప్రధాని మోదీ, పవన్‌తో కలిసి రాష్ట్రాన్ని గెలిపిద్దాం

## రెండేళ్ల విజయోత్సవ సభలో సిఎం చంద్రబాబు


శుక్రవారం తిరుపతిలో జరిగిన రెండేళ్ల విజయోత్సవ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం చంద్రబాబు, కూటమి నేతలు


విజయోత్సవ సభకు పెద్దఎత్తున హాజరైన ప్రజలు

**తిరుపతి,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా ప్రతినిధులు పెత్తందార్లుగా కాకుండా ప్రజా సేవకులుగా మెలగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సరిగ్గా రెండేళ్ల క్రితం ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటైందని, ప్రధాని మోదీ, జనసేనాని పవన్ కల్యాణ్‌తో కలిసి రాష్ట్రాన్ని గెలిపిద్దాం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుదామని ఇచ్చిన పిలుపునకు రాష్ట్ర ప్రజలు మద్దతు పలికారన్నారు. 57శాతం ఓట్ షేర్‌తో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని సిఎం అన్నారు. 164 సీట్లతో ఎన్‌డిఎకు అధికారాన్ని అందించారని, 2024 ఫలితాలను గెలుపుగా కాదు రాష్ట్రపుఃనర్నిర్మాణానికి అప్పజెప్పిన బాధ్యతగా భావించి సేవ చేస్తున్నామన్నారు. శుక్రవారం ఉదయం తిరుపతి రూరల్ చంద్రగిరి నియోజకవర్గం దామినేడులో రెండేళ్ల పాలనపై జరిగిన విజయోత్సవ సభకు సీఎం చంద్రబాబు, డిసిఎం పవన్‌కల్యాణ్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, అనిత, అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, పార్థసారధి ఇతర మంత్రులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ 2019–24 మధ్య కాలంలో రాష్ట్రాన్ని నిర్వీర్యం చేశారని, అన్నీ >>2


శుక్రవారం విశాఖలో 'డిజి100ఎక్స్ ఆంధ్రప్రదేశ్' ముగింపు సదస్సులో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

# వికసిత్ భారత్‌కు నైపుణ్యమే పునాది

## యువతకు అవకాశాల కోసం

## 22 పారిశ్రామిక క్లస్టర్లు: మంత్రి లోకేష్

**విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త:** వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, నైపుణ్యం కలిగిన మానవ వనరుల ద్వారానే దేశం, రాష్ట్రం పోటీ సామర్థ్యాన్ని పెంచుకోగలవని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్లో నిర్వహించిన 'డీజీ 100ఎక్స్ ఆంధ్రప్రదేశ్' సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రపంచం వేగంగా మారుతోందని, కృత్రిమ మేధస్సు (ఏఐ) పరిశ్రమల స్వరూపాన్ని మార్చేస్తోందని మంత్రి తెలిపారు. భూమి, సహజ వనరులు లేదా మూలధనం >>2

# ఎపి పోలీసుకు జాతీయ గుర్తింపు

**విజయవాడ,జూన్ 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పోలీసులకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి దేశవ్యాప్తంగా కనబరిచిన అత్యుత్తమ పనితీరుకు గుర్తింపుగా కేంద్రవిదేశాంగ మంత్రిత్వశాఖ ఏపీ పోలీస్ విభాగానికి ప్రతిష్టాత్మక 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డ్ ఫర్ స్టేట్ పోలీస్' పురస్కారాన్ని ప్రకటించింది. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన పాసపోర్టు సేవలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ సరికొత్త రికార్డు సృష్టించింది. పాస్‌పోర్ట్ దంఖాస్తుల పరిశీలన, పోలీస్ వెరిఫికేషన్ ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా నిర్వహించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసినందుకు ఏపీ పోలీసులకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది.ఈనెల 19న ఢిల్లీలో వైభవంగా జరగనున్న 'పాస్‌పోర్ట్ సేవాదివస్–2026'సందర్భంగా కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చేతుల మీదుగా డిజిపి హరీష్ కుమార్ గుప్తా పురస్కారాన్ని అందుకోనున్నారు. పాస్‌పోర్ట్ సేవా దివస్, పాస్‌పోర్ట్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ కార్యక్రమాలకు ఏపీ పోలీస్ శాఖను ప్రత్యేకంగా ఆహ్వానించారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను కార్యక్రమానికి హాజరుకావాలని విదేశాంగ >>2

# రాష్ట్రమంతా తెరచుకొన్న బడులు

## అకడమిక్ క్యాలెండర్ విడుదల చేసిన విద్యాశాఖ



**విజయవాడ,జూన్ 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పాఠశాలల అనంతరం శుక్రవారం తెరుచుకున్నాయి. పాఠశాలలు పునః ప్రారంభ సందర్భంగా విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు స్వాగతం పలికారు.ఏపీ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ సైతం విద్యార్థులకు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.బడి తెరచిన వెంటనే రెండవ శనివారం,ఆదివారం శెలవులు కావడంతో తొలి రోజు ఆయా పాఠశాలల్లో హాజరు శాతం తక్కువగా ఉంది.ఇక ఏపీ విద్యాశాఖ ఇప్పటికే అకడమిక్ క్యాలెండర్ విడుదల చేసింది. ఈ అకడమిక్ క్యాలెండర్‌లో ఈ విద్యా సంవత్సరంలో ఎన్నిరోజులు పాఠశాలలు పనిచేస్తాయి, ఎన్ని రోజులు సెలవులు ఉంటాయి, ఏ పండుగకు ఎన్ని రోజులు హాలీడేస్ వస్తాయనే వివరాలను పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 229 రోజులు పాఠశాలలు పని చేయనున్నాయి.అలాగే 87 రోజులు సెలవులు >>2

## గ్రామ సమస్యలను అక్కడే పరిష్కరించాలి: డి.సిఎం పవన్

2లో

## లక్ష కోట్లతో మిషన్ రాయలసీమ : మంత్రి లోకేష్

### రాష్ట్రానికి సంపద సృష్టిలో కలిసి పనిచేస్తున్నాం: బిజెపి చీఫ్ మాధవ్




13-6pg2exHMNWJQE.qxd:13-6pg2exHMNWJQE.qxd 1/1/02 6:49 AM Page 1



# 2047కు స్వర్ణాంధ్ర సాధన

>> తాకట్టుపెట్టి అప్పులపాల్జేశారని అన్నారు. అలాంటి సమయంలో రాష్ట్రప్రజలు మంచి కోసం ఎన్‌డిఎ కూటమి పార్టీల అవసరాన్ని గుర్తించి ఓటేశారన్నారు. రెండేళ్ళలో పజల నమ్మకాన్ని పొందామని,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామన్నారు.
గడచిన రెండేళ్ళలో ఎంతో చేశామని, మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ నడుస్తోందని, కేంద్ర సాయాన్ని, ప్రధాని మోదీ చేయూతను మరువలేమాన్నారు. 2024 ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను గెలుపుగా గాకుండా బాధ్యతగా భావిస్తూ పాలన మొదలు పెట్టామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనపై ప్రజల్లో నమ్మకం కలిగింది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన కొనసాగిస్తామని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో జరుగుతున్న కుట్రలపైనా అప్రమత్తంగా ఉండాలని సీఎం హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారం చేపట్టే సమయానికి అన్ని రంగాల్లో సంక్షోభంవ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని,2019లో ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం 10 లక్షల కోట్ల అప్పుతో ముగిసిందన్నారు. కేంద్ర పథకాలను, సాగునీటి పథకాలను నిర్వీర్యం చేశారని, పెట్టుబడిదారులను, పారిశ్రామికవేత్తలను వెంటాడి వేటాడి తరిమేశారన్నారు. యువత భవిష్యత్తును దెబ్బ తీశారని,ప్రశ్నించిన ప్రజలను వేధించారని గుర్తుచేశారు. తనపై ఎఫ్ఐఆర్ కూడా లేకుండా తనను అక్రమంగా జైల్లో పెట్టారని, పవన్ కల్యాణ్ ను ఇబ్బందులు పెట్టారన్నారు. రాష్ట్ర దుస్థితిని చూసి భయపడకుండా ఏడు శ్వేత పత్రాలు విడుదల చేసి ప్రజలకు వాస్తవ విషయాలు తెలియచేశామన్నారు. ప్రజలు చూపిన విజ్ఞతతో డబుల్ ఇంజన్ సర్కార్ గెలిచిందన్నారు. రాష్ట్రాన్ని కాపాడేందుకు ప్రజలు విజ్ఞత చూపారని,ఓట్లేసిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామన్నారు. ఎన్డీఏ ప్రజా ప్రభుత్వంతోనే రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

2019-24 మధ్య కాలంలో ఐదేళ్ల పాటు ఏపీ అవకాశాల్ని పోగొట్టుకుందని, విధ్వంసాన్ని సరి చేసేందుకు ఒక్కో అడుగూ కలిసి ముందుకు వేస్తున్నామన్నారు.ప్రజల సేవకు పునరంకితం కావడానికే ఈ విజయోత్సవ సభను నిర్వహించుకుంటున్నామని బాబు తెలిపారు. విమర్శలకు ఆధారాలతో సహా సమాధానం చెప్పే గుండె ధైర్యం ఎన్డీఏ ప్రభుత్వానికి ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలన ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చినట్టే పాలన అందిస్తున్నామన్నారు.సూపర్ సిక్స్ తో పాటు మేనిఫెస్టోలో హామీల అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని సాధించామని, ఎన్టీఆర్ భరోసా ద్వారా 65 వేల కోట్ల రూపాయలు పెన్షన్లు, తల్లికి వందనం ద్వారా చిన్నారులకు చదువు చెప్పిస్తున్నామన్నారు. స్త్రీశక్తి ద్వారా ఇప్పటి వరకు 71 కోట్ల ఉచిత ప్రయాణాలు కల్పించామన్నారు. అన్నదాత సుఖీభవ కింద కేంద్రంతో కలిసి 20 వేలు రూపాయలు ప్రతీ రైతుకూ అందించామని, 24 గంటల్లోనే ధాన్యం కొనుగోళ్ల డబ్బులు చెల్లిస్తున్నామని బాబు వెల్లడించారు. గీత కార్మికులు, వడ్డెర్లు, అర్చకులు, ఇమామ్ లు, మోజన్లు ఇలా అందరినీ గుర్తుపెట్టుకుని మరీ సంక్షేమం అందిస్తున్నామని, ఎస్సీ,ఎస్టీ, బీసీల సహా అందరికీ సబ్సీడీపై సోలార్ రూఫ్ టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. పీ4 ద్వారా సమాజంలో జీవన ప్రమాణాలు పెంపొందింపజేస్తున్నామని, విద్య వైద్యానికి ప్రాధాన్యం ఇస్తూ సంజీవని ప్రాజెక్టు చేపట్టామని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది టీచర్ పోస్టుల భర్తీతో పాటు 5,757 మంది కానిస్టేబుళ్లను కూడా నియమించడం జరిగిందన్నారు. ఉద్యోగులకు 23 నెలల్లో 21 వేల కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించామన్నారు. అప్పులు చేసే వ్యక్తికి, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టిన వ్యక్తికి సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదని పరోక్షంగా విమర్శించారు. యావత్ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన వ్యక్తికి రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత ఉందా..? మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలు ఆట ఆడిన వ్యక్తులకు ప్రజల గురించి మాట్లాడే అర్హత లేదని బాబు పేర్కొన్నారు.
వందరోజుల్లోనే హంద్రీనీవా పూర్తి చేసి కుప్పానికి నీళ్ల తెచ్చానని, కల్యాణి డ్యామ్ కూడా పూర్తి చేసి శ్రీశైలం మల్లన్న నుంచి తిరుపతి వెంకన్న వద్దకు నీళ్ల తీసుకువస్తామని చంద్రబాబు తెలిపారు. గత పాలకులు తిరుమల ప్రసాదాన్ని కల్తీ చేసి అపవిత్రం చేశారని, కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి పట్ల అపచారం చేసి మన అందరి మనోభావాలను దెబ్బతీసేలా గొడ్డలి పార్టీ ప్రవర్తించిందన్నారు. తిరుమల జోలికి బ్రిటీషర్లు కూడా వెళ్లలేదు. కానీ గొడ్డలి పార్టీ ఆ దుర్మార్గం చేసిందన్నారు. ప్రజలకు న్యాయం చేయాలన్నదే జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. అడ్డగోలుగా జిల్లాలను విభజించారని, దానిని సరిచేసి మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేశామన్నారు. దశాబ్దాలుగా వివాదంలో ఉన్న శెట్టిపల్లి గ్రామంలో భూ వివాదాలకు చెక్ పెట్టామన్నారు. తొలిసారి ట్రూ డౌన్ చేసి విద్యుత్ ఛార్జీలు తగ్గించామని, 4,668 కోట్ల భారాన్ని ప్రజలపై మోపకుండా ప్రభుత్వమే భరించిందని బాబు గుర్తుచేశారు.
పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ సహా వివిధ అంశాల్లో కేంద్రం అండగా నిలిచిందని బాబు మరోసారి గుర్తుచేశారు. 25 కోట్ల మంది పేదలు పేదరికం నుంచి విముక్తి కల్పించిన నేత ప్రధాని మోదీ అని, 1.46 లక్షల కిలోమీటర్ల జాతీయ రహదారులు, 160 ఎయిర్ పోర్టులు నిర్మించారన్నారు. అంతకుముందు రెండేళ్ల పాలన విజయోత్సవ సభ సందర్భంగా వివిధ పథకాల లబ్దిదారులు తాము పొందిన లబ్దిని సభా వేదిక మీద నుంచి వివరించారు.ఈ సభకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్రమంత్రులు నారా లోకేష్,అనగాని సత్యప్రసాద్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు, టిడిపి, జనసేన, బీజేపీ కార్యకర్తలు హాజరయ్యారు.



శుక్రవారం టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా ఎన్నికైన ఎంపీలు

## మంత్రి లోకేష్‌ను కలిసిన కొత్త ఎంపీలు

**విజయవాడ,జూన్ 12, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం అభ్యున్నతి దిశగా అడుగులు వేసేందుకు అవసరమైన రీతిలో పార్లమెంటులో స్పందించాలని నూతన ఎంపీలకు తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ సూచించారు. అమరావతితో సహా రాష్ట్ర సమగ్రాభివృద్ధి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పూర్తికి అవసరమైన నిధుల విడుదలకు కేంద్రాన్ని అన్ని విధాలుగా ఒప్పించాలని కోరారు.నూతనంగా రాజ్యసభకు ఎన్నికైన నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ఉదయం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసిన చింతకాయల విజయ్, సానా సతీష్, భాష్యం రామకృష్ణ రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించినందుకు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీలు చింతకాయల విజయ్, సాన సతీశ్, భాష్యం రామకృష్ణలను ఆయన అభినందించారు. పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున బలమైన గొంతుకగా నిలవాలని వారికి దిశానిర్దేశం చేశారు.ఈ భేటీకి సంబంధించిన వివరాలను లోకేశ్ తనఎక్స్ ట్విట్టర్ వేదికగాను పంచుకున్నారు. 'కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులను కలవడం సంతోషంగా ఉంది. వారికి నా అభినందనలు తెలిపాను. రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్లమెంటులో గట్టిగా గళం వినిపించాలని కోరాను' అని ఆయన పేర్కొన్నారు.

## లోకేష్‌ను కలిసిన చింతకాయల విజయ్

### రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేస్తానని వెల్లడి

**విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త:** ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన చింతకాయల విజయ్ రాష్ట్ర ఐటీ,ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు రాజ్యసభ సభ్యత్వం కల్పించి నమ్మకం ఉంచిన పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభ సభ్యుడిగా రాష్ట్ర ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలను పార్లమెంట్ వేదికగా సమర్థవంతంగా ప్రస్తావిస్తూ, తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని చింతకాయల విజయ్ పేర్కొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. కేంద్రం- రాష్ట్రం మధ్య సమన్వయానికి తోడ్పడుతూ, రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని సాధించేందుకు కృషి చేయాలని, ప్రజల ఆకాంక్షలను రాజ్యసభలో బలంగా వినిపించాలని విజయ్‌కు సూచించినట్లు తెలిసింది.



శుక్రవారం తిరుపతిలో రెండేళ్ల విజయోత్స సభను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న డి.సిఎం పవన్

## గ్రామ సమస్యలను అక్కడే పరిష్కరించాలి

### డి.సిఎం పవన్

**తిరుపతి కలెక్టరేట్, జూన్ 12 ప్రభాతవార్త :** దేశానికి రాష్ట్రపతి అయితే గ్రామానికి సర్పంచి కీలకమని, సర్పంచ్ హక్కులను కాలరాస్తే గ్రామం, నియోజకవర్గం, మండలం, జిల్లా, రాష్ట్రం దేశ అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం, రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సున్నిత వ్యాఖ్యలు చేశారు. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్ల పాలనను పురస్కరించుకొని తిరుపతి దామినేడు ప్రాంతంలో విజయోత్సవ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తన రెండేళ్ల పాలనలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి పెద్దపీట వేశామన్నారు. అయితే గ్రామ సమస్యలను సర్పంచ్ స్థాయిలోనే పరిష్కరించుకోవాలని, గ్రామ సమస్యలు గ్రామంలోని పరిష్కారం కాక ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు చుట్టూ ప్రజలు తిరగాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ స్థాయిని చెక్ పెట్టి గ్రామ సమస్యలను గ్రామంలోనే పరిష్కరించుకునే విధంగా తొలి అడుగులు వేయనున్నట్లు తెలియజేశారు. ఈనెల తొమ్మిదవ తేదీ జరగాల్సిన ఈ విజయోత్సవ సభను వైజాగ్ స్టీల్ ప్లాంట్ లో జరిగిన దుర్ఘటన సంఘటన చూసి సీఎం నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి శుక్రవారం నాటికి వాయిదా వేసుకోవడం జరిగిందన్నారు. 2024లో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలే చరిత్రను తిరగరాస్తారన్న విషయాన్ని తెలుసుకోవడం జరిగిందని తెలియజేశారు. ప్రజల తీర్పుకు తిరుగు ఉండదని, ప్రజల అనుకుంటే గద్దె ఎక్కిస్తారని, లేకుంటే దించే శక్తి వాళ్ళకి ఉందని స్పష్టం చేశారు. జనసేనకు ప్రజలు 21 సీట్లు ఇచ్చిన ఎక్కడ మేము రాజీ పడలేదని పంచాయతీ అభివృద్ధిలో ఏపీని నెంబర్ వన్ స్థాయిలోకి తీసుకొని వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.
గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆ దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. ఒక నియోజకవర్గ ఎమ్మెల్యే క్రింద సర్పంచులు , ఎంపీటీసీలు తదితర విభాగాల్లో 600 మంది ప్రజాప్రతినిధులు ఉంటారని వారి వారి స్థాయిలోనే ప్రజల సమస్యలు పరిష్కారం అయితే దేశాభివృద్ధి రాకెట్ వేగంతో దూసుకుని వెళ్తుందన్నారు. ఇది ప్రజాస్వామ్య సూత్ర మని ఈ విషయాన్ని నేను ఈ రెండేళ్ల కాలంలో తెలుసుకున్నానని పేర్కొన్నారు. గ్రామ వ్యవస్థలు బలంగా ఉంటేనే జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలోకి వెళ్తుందన్నారు.

## రాష్ట్రానికి సంపద సృష్టిలో కలిసి పనిచేస్తున్నాం: బిజెపి చీఫ్ మాధవ్

**తిరుపతి,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి సంపద సృష్టిలో, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తెలిపారు. సూపర్ సిక్స్, ప్రతి ఇంటికి నీటి కొళాయి, ఎల్ఈడీ లైట్లు , మరుగుదొడ్లు,గ్యాస్, తదితర అంశాలతో ప్రధాని ముఖ్యమంత్రి, మంత్రులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతిగడపకు చేరుకుంటున్నారన్నారు. ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ దుర్ఘటనలో మరణించిన ఉద్యోగులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఎన్డీఏ కూటమి తరఫున ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నానన్నారు.శుక్రవారం తిరుపతి దామినేడులో జరిగిన రెండేళ్ళ ఎన్‌డిఎ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం సభలో మాధవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 12 ఏళ్ళు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రస్తుతం రెండేళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రపంచం ఆశ్చర్యపోయేలా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఇందులో భాగంగా సుమారు 14 లక్షల కోట్ల రూపాయలుపెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. ప్రపంచంలో ఏ మల్టీ నేషనల్ కంపెనీ కూడా తన స్వదేశంలో తప్ప మిగిలిన ఏ దేశాల్లోనూ పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టలేదని ఇందుకు భిన్నంగా విశాఖపట్నంలో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందన్నారు. ప్రపంచంలో స్టీల్ ప్లాంట్లలో మొదటి రెండు స్థానాల్లో గల ఆర్సినల్, నిప్పాన్ స్టీల్ జాయింట్ వెంచర్ తో సుమారు లక్ష కోట్లు పెట్టుబడితో 10 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థం గల స్టీల్ ప్లాంట్ త్వరలో రానున్నదని తెలిపారు. ప్రపంచానికే ఆదర్శంగా ఉంటూ సుమారు 2 లక్షల కోట్ల రూపాయలతో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ ఏర్పాటుతో రెన్యువల్ ఎనర్జీ క్యాపిటల్ గా నిలవనున్నదన్నారు. దీని ద్వారా క్రూడ్ ఆయిల్ పై ఆధారపడి పరిస్థితి మారుతుంది అన్నారు.

## వికసిత్ భారత్‌కు నైపుణ్యమే పునాది

>> కంటే ప్రతిభే భవిష్యత్ పోటీ సామర్థ్యానికి అసలైన బలమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నో దశాబ్దాలుగా ప్రపంచానికి అత్యుత్తమ ప్రతిభను అందిస్తోందని, రాష్ట్ర ప్రజలే తమ గొప్ప సంపద అని ఆయన అన్నారు.విద్య అంటే కేవలం డిగ్రీలు అందించడం కాదని, జీవితాంతం నేర్చుకునే ప్రక్రియకు పునాది వేయడమే లక్ష్యమని లోకేష్ చెప్పారు. ఈ నేపథ్యంలో మరో రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి పోర్టల్‌ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఏఐ, సెమీకండక్టర్లు, డేటా సెంటర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, ఏరోస్పేస్ వంటి భవిష్యత్ రంగాలకు అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని తెలిపారు.ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలు ప్రతిభ, పరిశోధన, ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారాయని పేర్కొన్న మంత్రి, ఏఐ వల్ల ఉద్యోగాలు తగ్గవని, కొత్త అవకాశాలు మరింతగా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ఏఐ ఆధారిత విద్య, పరిశోధన, పాలన, ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందని చెబుతూ, "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, బ్రాండ్ సీబీఎన్, డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్" ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకతలని వ్యాఖ్యానించారు. దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, గాజు, డ్రోన్లు, ఉక్కు, ఆటోమొబైల్, ఫార్మా, డేటా సెంటర్లు వంటి అనేక రంగాల్లో భారీ పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు.యువతకు విస్తృత అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఫిషరీస్, ఆక్వాకల్చర్, ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, ఏరోస్పేస్, డేటా సెంటర్లు, ఫార్మాస్యూటికల్స్ తదితర రంగాల్లో ఈ క్లస్టర్లు ఏర్పాటు కానున్నాయని చెప్పారు. విద్యార్థులు అపజయాలకు కుంగిపోవద్దని సూచించిన మంత్రి, తాను తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు ఓడిపోయానని, అయితే దానిని పాఠంగా తీసుకుని కృషి చేసి విజయాన్ని సాధించానని గుర్తు చేశారు. యువత తమ లక్ష్యాల సాధనలో పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీజీ సంస్థ వ్యవస్థాపకుడు, సీఈవో హేమంత్ సహాల్, విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్, అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా. సంగీత రెడ్డితో పాటు విద్యారంగ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, వివిధ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎపి పోలీసుకు జాతీయ గుర్తింపు

>> మంత్రిత్వ శాఖ ఆహ్వానం పంపింది. పాస్‌పోర్టు జారీ ప్రక్రియలో అత్యంత కీలకమైన పోలీస్ వెరిఫికేషన్‌ను ఏపీ పోలీసులు సాంకేతికత జోడించి సులభతరం చేశారు. డిజిటల్ విధానాలు, ప్రత్యేక యాప్‌ల ద్వారా దరఖాస్తుదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, రికార్డు సమయంలో నివేదికలను వేగంగా పంపించడం వల్ల పాస్ పోర్టు జారీ ప్రక్రియ మరింత సులభతరం అయింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, డిజిటల్ విధానాల్లో వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహించడం ద్వారా సేవల నాణ్యతను మెరుగుపరిచారు.

## రాష్ట్రమంతా తెరచుకొన్న బడులు

>> ఇస్తారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రతీ వారంలోనూ 24 నుంచి 30 పీరియడ్లు తీసుకోవాల్సి ఉంటుంది. ఇక సెలవుల సంగతికి వస్తే దసరాకు (విజయదశమి) పది రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించనున్నారు. అక్టోబర్ 12 నుంచి అక్టోబర్ 21వ తేదీ వరకూ దసరా సెలవులు ఉంటాయి. మైనారిటీ విద్యాసంస్థలకు అక్టోబర్ 15 నుంచి సెలవులు ఇస్తారు. ఇక మైనార్టీ విద్యా సంస్థలకు డిసెంబర్ 20 నుంచి డిసెంబర్ 27 వరకూ క్రిస్మస్ సెలవులు ప్రకటించారు.
సాధారణ స్కూళ్లకు డిసెంబర్ 25వ తేదీ క్రిస్మస్ హాలీడే ఉంటుంది. సంక్రాంతి పండుగ సెలవుల విషయానికి వస్తే జనవరి 11 నుంచి జనవరి 17వ తేదీ వరకూ స్కూళ్లకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. మైనారిటీ విద్యాసంస్థలకు మాత్రం జనవరి 13 నుంచి హాలీడేస్ ప్రారంభమవుతాయని ఏపీ విద్యాశాఖ ప్రకటించింది. పరీక్షల షెడ్యూల్‌కి సంబంధించి ఆగస్టు నుంచి ఫార్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆగస్టు 3 నుంచి 6 వరకు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 1 , అక్టోబర్ 5 నుంచి 8వ తేదీ వరకు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 2 , జనవరి 4 నుంచి 7 వరకు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 3, ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 11 వరకు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 4 పరీక్షలు నిర్వహిస్తారు.
సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షల విషయానికి వస్తే నవంబర్ 9 నుంచి నవంబర్ 20వ తేదీ వరకూ సమ్మేటివ్ అసెస్‌మెంట్ 1, ఏప్రిల్ 3 నుంచి 17వ తేదీ వరకూ సమ్మేటివ్ అసెస్‌మెంట్ 2 పరీక్షలు ఉంటాయి.
పది విద్యార్థుల కోసం ప్రత్యేక షెడ్యూల్‌ను రూపొందించారు. ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకూ పదో తరగతి విద్యార్థులకు ప్రీఫైనల్ పరీక్షలు జరుగుతాయి. ఫిబ్రవరి 24 నుంచి మార్చి 9వ తేదీ వరకూ పదో తరగతి విద్యార్థులకు గ్రాండ్ టెస్టులు, 9వ తరగతి విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్ 2 పరీక్షలు ఉంటాయి. మార్చి 15 నుంచి మార్చి 31 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించేలా ఏపీ విద్యాశాఖ అకడమిక్ క్యాలెండర్ రూపొందించారు.

### వారం - వర్జ్యం

13-06-2026, శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, మృగశిర కార్తె
త్రయోదశి సా.4.04
కృత్తిక రా.1.15
వర్జ్యం : మ.2.40-సా.4.04
దు.తె.5.34 - 7.14
శుభసమయం : ఉ.6.00-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృషభం:** జీవిత భాగస్వామితో విభేదాలు రాకుండా సామరస్యంగా ఉండేటట్లుగా మెలగడం చెప్పదగినది.

**మిథునం:** ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి. ఆర్థికంగా చెప్పుకోదగిన ఇబ్బందులు ఉండవు.ఆత్మ విమర్శ చేసుకుంటారు.

**కర్కాటకం:** పెట్టుబడులకు తగిన ఫలితం దక్కుతుంది. కళారంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. వస్త్రలాభం.

**సింహం:** ఋణాలు తీరి ఊరట చెందుతారు. కొన్ని అవకాశాలు అను కోకుండా లాభిస్తాయి. క్రయ విక్రయాలలో లాభాలు.

**కన్య :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. వ్యాపారంలో రొటేషన్ బాగుంటుంది. వాహనసౌఖ్యం.

**తుల :** ఆర్థికంగా లాభం కూర్చే వ్యవహారాలు అనుకూలిస్తాయి. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి.

**వృశ్చికం:** కాంట్రాక్టులు కొత్తవి వస్తాయి. చేస్తున్న వాటి పురోగతి బాగుంటుంది. అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**ధనుస్సు:** కళాసాహిత్య రంగాలలోని వారికి నూతన అవకాశాలు పేరు, ప్రఖ్యాతి కలుగుతాయి. వివాహ యత్నాలు.

**మకరం :** చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తి చేస్తారు. ఇంటా బయట మీదే పై చేయిగా నిలుస్తుంది. వస్త్రలాభం.

**కుంభం:** చెప్పుడు మాటలు విని మంచి స్నేహితులను దూరం చేసుకునే అవకాశం వుంది. జాగ్రత్త వహించండి.

**మీనం:** అనేకాంశాలు అనుకూలంగా ఉంటాయి. అయితే మాట తీరు వలన నష్టపోయే అవకాశాలు ఉంటాయి.కొత్త మిత్రులు పరిచయమవుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# లక్ష కోట్లతో మిషన్ రాయలసీమ

### ఒకే రాష్ట్రం - ఒకే రాజధాని

### అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజా ప్రభుత్వ విధానం: మంత్రి లోకేష్

**తిరుపతి,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో"మిషన్ రాయలసీమ' అమలు చేయనున్నట్లు రాష్ట్ర ఐటి ఉన్నతవిద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఈ ప్రాజెక్టు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తిరుపతిలో శుక్రవారం నిర్వహించిన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు ఒక కుటుంబంలా పనిచేయాలని, చిన్న చిన్న సమస్యలను పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. గుజరాత్, ఒడిశా రాష్ట్రాల మాదిరిగా ప్రభుత్వ కొనసాగింపు వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందని, పెట్టు బడులు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి లోకేశ్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. పెన్షన్‌ను రెండువేలరూపాయలనుండి ఒకేసారి 4వేల రూపాయలకు పెంచామని, అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభించామని, 16,347 డీఎస్సీ పోస్టులతో పాటు 6వేల కానిస్టేబుల్ పోస్టులు, జాబ్ క్యాలెండర్ ద్వారా మరో 10,060 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చామని వివరించారు. స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం,,దీపం2 కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలతో జనరంజక పాలన అందిస్తున్నామన్నారు. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్‌ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వల్లే ప్రపంచంలో భారత్‌కు గౌరవం పెరిగిందని లోకేశ్ అన్నారు. ఏపీలో ఉన్నది సాధారణ డబుల్ ఇంజన్ సర్కార్ కాదని, ఇది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ అని అభివర్ణించారు.కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి సాక్షిగా ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రశాంతత నెలకొందని, గతంలో ఉన్నట్లుగా దాడులు, హత్యలు, రాజకీయ వేధింపులు, అసభ్య రాజకీయ సంస్కృతి ప్రస్తుతం కనిపించడం లేదన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా చంద్రగిరి గడ్డపై తాను చేసిన హెచ్చరికను గుర్తుచేస్తూ, తిరుమల వేంకటేశ్వర స్వామి వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని అప్పటి ప్రభుత్వాన్ని హెచ్చరించానని, దేవుడితో పెట్టుకున్నవారి పరిస్థితి ఏమైందో ప్రజలు ఆలోచించాలని అన్నారు.
ఎన్టీరామారావు రాయలసీమ అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని, తెలుగు గంగ, గాలేరునగరి వంటి ప్రాజెక్టులకు రూపకల్పన చేయడంతో పాటు మహిళల కోసం ప్రత్యేక విశ్వవిద్యాలయం, నిత్య అన్నదానం వంటి కార్యక్రమాలు ప్రారంభించారని కొనియాడారు. ప్రస్తుత రాజకీయాల్లో చంద్రబాబు నాయుడుని విరాట్ కోహ్లీతో పోల్చిన లోకేష్, బౌలర్లు మారినా బ్యాట్స్‌మన్ ఒకరే అన్నట్లుగా అభివృద్ధి రాజకీయాల్లో చంద్రబాబుకి ప్రత్యామ్నాయం లేదన్నారు. బిందు సేద్యం, హంద్రీనీవా, సుజల స్రవంతి వంటి కార్యక్రమాల ద్వారా రాయలసీమను అభివృద్ధి పథంలో నడిపించారని, ఇప్పుడు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో "మిషన్ రాయలసీమ" ప్రారంభించబోతున్నారని తెలిపారు. 2019-2024 మధ్య రాష్ట్రంలో జరిగిన ఘటనలను ప్రస్తావిస్తూ, అమర్‌నాథ్ గౌడ్, డాక్టర్ సుధాకర్, సుబ్రహ్మణ్యం, మిస్బా కుటుంబం వంటి సంఘటనలను ఉదాహరణగా పేర్కొంటూ, గత ప్రభుత్వ పాలనలో జరిగిన అన్యాయాలను ప్రజలు మరవలేదన్నారు."వై నాట్ 175" అన్నవారికి ప్రజలు 11 స్థానాలకే పరిమితం చేస్తూ తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం కొందరు రప్పారప్పా అంటూ హెచ్చరికలు చేస్తున్నారని, చట్టవ్యతిరేక చర్యలను ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.రెడ్‌బుక్ తన పనితానుచేసుకెళుతుందని ఈ సందర్భంగా వక్కాణించారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాల్లో వెనుకడుగు వేయలేదన్నారు. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి భారీ పెట్టుబడులను ఉత్తరాంధ్రకు, క్వాంటం వ్యాలీని కోస్తాంధ్రకు, రాయల్ ఎన్‌ఫీల్డ్, ఫైటర్ జెట్ తయారీ పరిశ్రమలను రాయలసీమకు తీసుకువచ్చిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదేనని చెప్పారు విశాఖ ఉక్కు పరిరక్షణలో ఎన్డీఏ ప్రభుత్వాల పాత్రను గుర్తుచేస్తూ, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి విశాఖ ఉక్కును కాపాడారని తెలిపారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబాలకు శాశ్వత అండగా నిలుస్తామని హామీ ఇచ్చామన్నారు. శాశ్వత ఉద్యోగుల కుటుంబాలకు రూ.2 కోట్లు, కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాలకు ఒకకోటి చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశం ప్రతిష్ఠ పెరగడానికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వమే కారణమని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో "డబుల్ ఇంజన్ ప్రభుత్వం" ఉంటే, రాయలసీమకు రాయల్ ఎన్‌ఫీల్డ్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, క్యారియర్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి సంస్థలు రావడం ఎన్డీఏ ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనమన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం కొనసాగింపు అవసరమని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్ష నేత జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

**జగన్‌కు సీసీడీ జబ్బుందని, జీ అంటే గొడ్డలి**

ప్రతిపక్ష నేత జగన్‌కు సీసీడీ (క్రెడిట్ చోరీ డిజార్డర్) అనే జబ్బు ఉందని లోకేశ్ ఎద్దేవా చేశారు. తాము కష్టపడి గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి కంపెనీలను రాష్ట్రానికి తీసుకొస్తే, వాటిని తానే తెచ్చానని ప్రెస్‌మీట్ పెట్టి ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. "ఇంకొంత కాలం సమయం ఇస్తే, ఆగస్టు 15న ప్రెస్‌మీట్ పెట్టి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది మా తాతేనని ప్రకటించినా ఆశ్చర్యపోనక్కర్లేదు" అని లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తమది గూగుల్ అయితే వాళ్లది గొడ్డలని, తమది ఫైటర్ జెట్స్ అయితే వాళ్లది ఫ్యాక్షన్ అని, తమది కియా అయితే వాళ్లది కిడ్నాప్ అని పోల్చారు. త్వరలోనే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## ఐరోపాలో ఇరాన్‌తో డీల్‌పై సంతకాలు

### ఓవల్ ఆఫీసులో ట్రంప్ వెల్లడి

**వాషింగ్టన్,జూన్ 12:** అమెరికా, ఇరాన్‌ల మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెర పడనున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు ఒక గొప్ప ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ ఒప్పందంపై సంతకాలు పూర్తయిన వెంటనే హార్మూజ్ జలసంధిని తిరిగి తెరుస్తామని, ఇది కొద్ది రోజుల్లోనే జరగవచ్చని ఆయన తెలిపారు. ఓవల్ ఆఫీస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఇరాన్‌తో యుద్ధం విషయంలో మేము ఒక గొప్ప పరిష్కారానికి వచ్చాము. బహుశా ఈ వారాంతంలో ఐరోపాలో ఈ ఒప్పందంపై సంతకాలు జరగవచ్చని ట్రంప్ పేర్కొన్నారు. ఈ శాంతి ఒప్పందంలోని చివరి అంశాలకు ఆమోదం లభించడంతో ఇరాన్‌పై కొత్తగా చేయాలనుకున్న దాడులను రద్దు చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

## అవాంతరాలులేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త:** ప్రజలకు అవాంతరాలు లేని నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది కృషిచేయాలని సియం ప్రత్యేక ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ పిలుపునిచ్చారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు ఆర్‌డిఎస్ఎస్ నష్టాల తగ్గింపు పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఫీడర్ విభజన, అధికలోడ్ ఉన్న ఫీడర్ల విభజన, పాత, శిధిలావస్థకు చేరిన కండక్టర్‌ల మార్పిడి, విద్యుత్ మౌలిక సదుపాయల బలోపేతం వంటి పనులపై త్రేక దృష్టి సారించి నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని డిస్కంలలో నమోద వుతున్న భౌతిక, ఆర్థిక పురోగతి, విద్యుత్ నాణ్యత, సరఫరా విశ్వసనీయత, కార్యనిర్వహణ సామర్థ్యాల మెరుగుదలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన పేరొ క్నొన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందిం చేందుకు చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తిచేయాలన్నారు. ఆమోదింపబడిన అన్ని పనులు సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు.

### FORMAT C-7

**(For Political Party to Publish in website, Newspaper, TV)**

**Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also to why other individuals without criminal antecedents could not be selected as candidates.**

(As per the Commission's directions issued in Pursuance of the order Dt.13.02.2020 of the Hon'ble Supreme Court in Contempt Petition (C) No.2192 of 2018 in WP(C) No.536 of 2011)

Name of the Political Party : **JANASENA PARTY**
Name of Election : **To the Council of States (Rajya Sabha) by the Members of the Legislative Assembly**
Name of State / UT : **Andhra Pradesh**
Name of the Candidate : **Lingamaneni Ramesh**

| Sl.No | | | |
|---|---|---|---|
| 1. | Criminal Antecedents | | |
| A. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.292/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| B. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.294/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| C. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.296/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| D. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.311/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | Crl.P.No.15836/2024 is Reserved for Orders before the Hon'ble High Court of Telangana at Hyderabad for Quashing of the Proceedings and there is Stay of all Further Proceedings vide Order Dt.03.01.2025 and extended vide Order Dt.06.05.2026 |
| E. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.313/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| F. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.314/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| G. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.315/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| H. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.345/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | Crl.P.No.284/2025 is Reserved for Orders before the Hon'ble High Court of Telangana at Hyderabad for Quashing of the Proceedings and there is Stay of all Further Proceedings vide Order Dt.24.01.2025 and extended vide Order Dt.06.05.2026. |
| I. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.819/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| J. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.1160/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| K. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.1192/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| 2. | The reasons for the Selection of the Candidate, Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate and not mere winnability at the Polls (Not more than 100 Words) | | Sri.Lingamaneni Ramesh has been selected in recognition of his distinguished achievements as an entrepreneur, institution builder and philanthropist, and for his proven contribution to economic development, infrastructure growth and social welfare. He has consistently supported initiatives in education, healthcare and community development, demonstrating a sustained commitment to public service. Associated with Jana Sena Party since its formative years, he has shown unwavering dedication, integrity and loyalty to its ideals. His extensive experience in industry, governance-related matters and public affairs is expected to contribute valuable practical insights and informed perspectives to the deliberations of the Rajya Sabha. |
| 3. | Reasons as to why other individuals without Criminal antecedents could not be selected as Candidates (Not More than 100 Words) | | Upon a comparative assessment of merit, experience, contribution to public life and suitability for parliamentary responsibilities, Sri.Lingamaneni Ramesh was found to be the most appropriate candidate. The pending cases against him primarily arise from complaints under Section 138 of the Negotiable Instruments Act in connection with his position as Director of a company and do not involve allegations of moral turpitude, violence, corruption or offences against society. Moreover, one of the similar cases has already been quashed by the Hon'ble High Court of Telangana at Hyderabad, while in two other matters, proceedings are presently stayed and orders have been reserved. His distinguished professional achievements, philanthropic contributions and long-standing commitment to the Party's ideals outweighed such considerations. |

**RAM TALLURI, GENERAL SECRETARY, JANASENA PARTY.**

## తిరుమల సమాచారం



తిరుమల ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న హైకోర్టు సిజె గిల్

### శ్రీవారి దర్శనంతో మనసు ఎంతో అనుభూతి

● హైకోర్టు సిజె జస్టిస్ లీసా గిల్

**తిరుమల, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకోవడంతో మనసు అనుభూతి కలిగిందని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ తెలిపారు. సిజెగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆమె కుటుంబంతో కలసి తొలిసారిగా శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చారు. ఆలయ మహద్వారం వద్ద జస్టిస్ లీసా గిల్‌కు టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సివిఎస్ఒ మురళీకృష్ణ స్వాగతం పలికారు. ఆలయంలో తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. అనంతరం ఆనందనిలయుడ్ని దర్శించుకుని కానుకలు సమర్పించారు. ఆమెకు, కుటుంబసభ్యులకు పండితులు వేదాశీర్వచనం అందించగా ఇఒ, అదనపు ఇఒ తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు.

### శ్రీవారి సేవలో ముఖేశ్ అంబానీ



**తిరుమల, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ కుటుంబంతో కలసి శుక్రవారం వేకువజామున తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అంబానీ కుటుంబం తిరుమలేశునికి అత్యంత భక్తివిశ్వాసం కలిగి ఉన్నారు. శుక్రవారం ఉదయం స్వామివారి నైవేద్య విరామ సమయంలో ముఖేష్ అంబానీ, కుమారుడు అనంత్ అంబానీ, కోడలు రాధికతో కలిసి ఆయన శ్రీవారి అభిషేక సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబానీ కుటుంబం తిరుమల ఆలయం వద్దకు చేరుకోగానే టిటిడి అధికారులు స్వాగతం పలికారు. టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి స్వయంగా ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం చెప్పి, శ్రీవారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అంబానీ కుటుంబం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ మార్గం ద్వారా ఆలయంలోకి ప్రవేశించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. శ్రీవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆశీర్వదిస్తూ వేద మంత్రోచ్చారణల మధ్య అంబానీ కుటుంబానికి ప్రత్యేక ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు.

### రాష్ట్రానికి శుభాలు కలగాలని వేడుకున్నా

● రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**తిరుమల, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు పూర్తిచేసుకుందని, అభివృద్ధిలో మరింత ముందుకు వెళుతోందని రాష్ట్రసమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. తిరుపతిలో జరిగే కార్యక్రమానికి హాజరుకావడానికి తిరుమలకు వచ్చిన ఆయన శుక్రవారం ఉదయం స్వామివారి నైవేద్య విరామ సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### శివయ్య సేవలో బీహార్ డి.సిఎం పూజలు



బీహార్ ఉపముఖ్యమంత్రికి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందిస్తున్న ఇఒ

**శ్రీకాళహస్తి, జూన్ 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని శుక్రవారం బీహార్ ఉపమ్యుమంత్రి విజయ్‌కుమార్ చౌదరి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఒ బికె వెంకటేశులు, ప్రోటోకాల్ ఎఇఒ లోకేష్‌బాబు, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. ఏర్పాట్లును ఆలయ ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, ఆలయ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్‌లు పర్యవేక్షించారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం తరువాత వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

### అనంత్ అంబానీ రాహుకేతుదోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి, జూన్ 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను ప్రపంచాన్ని శాసిస్తున్న రిలయన్స్ సంస్థకు చెందిన అనంత్ అంబాని కుటుంబసభ్యులతో కలసి జరిపించుకున్నారు. వారికి ఆలయంలోని స్వామి గర్భగుడి సమీపంలోని సహస్ర లింగేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాటు చేసారు. అనంత్ అంబాని కుటుంబసభ్యులతో రాగా వారికి స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి స్వాగతం పలికారు. దక్షిణ గోపురం వద్ద వారికి ఆలయ మర్యాదలతో ఆలయ ఇఒ బికె వెంకటేశులు, ప్రోటోకాల్ ఎఇఒ లోకేష్, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. వారికి ప్రత్యేక రాహుకేతుదోష నివారణ టిక్కెట్టు కొనుగోలు చేసి ప్రత్యేక వేదపండితులతో పూజలు జరిపించారు.

# రాబోయే మూడేళ్లలో విద్యుత్తు చార్జీలు పెంచం

● విధ్వంసమైన విద్యుత్ వ్యవస్థను రెండేళ్లలో గాడిన పెట్టాం ● మంత్రి గొట్టిపాటి



**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు చార్జీలను ఎట్టి పరిస్థితుల్లోను పెంచేది లేదని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలో తీవ్రంగా దెబ్బతిన్న విద్యుత్ రంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతంగా పునరుద్ధ రించిందన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థలో సృష్టించిన విధ్వంసాన్ని కేవలం రెండేళ్లలోనే సరిదిద్ది, పట్టాలెక్కించామని పేర్కొన్నారు. గత రెండేళ్లలో విద్యుత్ ఛార్జీలను ఒక్క రూపాయి కూడా పెంచ లేదన్నారు. రాబోయే మూడేళ్ల లో కూడా విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం వినియోగ దారులపై అదనపు భారం మోపిన ట్రూ అప్ విధానానికి స్వస్తి పలికి, చరిత్రలోనే మొదటిసారిగా ట్రూ డౌన్ విధానాన్ని తీసు కువచ్చామని తెలి పారు. దీని ద్వారా యూనిట్‌కు 13 పైసల చొప్పున ఛార్జీలను తగ్గించి, ప్రజలకు రూ.4,498 కోట్ల మేర ఉప శమనం కలిగించామని వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వం తన ఐదేళ్ల కాలంలో ఏకంగా తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై మోయలేని భారం మోపిందని మంత్రి ధ్వజమెత్తారు. సూర్యఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు 6 లక్షల ఉచిత సోలార్ కనెక్షన్లను అందించడానికి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. విద్యుత్ ఉత్పాదనను గణనీయంగా పెంచడం ద్వారా, బయటి రాష్ట్రాల నుండి కొనుగోలు చేసే ఖరీదైన విద్యుత్ భారాన్ని తగ్గించామన్నారు. పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా 160 గిగావాట్ల విద్యుత్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఆర్‌డిఎస్ఎస్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నా మని, విద్యుత్ నష్టాలను తగ్గించేందుకు కొత్త సబ్‌స్టేష న్లు, ట్రాన్స్ మిషన్ లైన్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వివరించారు. దీనితో విద్యుత్ అంతరాయాలు, లోఓల్టేజ్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

# స్మార్ట్‌సిటీలో కుళ్లిన మాంసం

● ఆహార పదార్థాలపై ఆకస్మిక తనిఖీల్లో విస్తుబోయే నిజాలు వెలుగులోకి



**తిరుపతి, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం, స్మార్ట్‌సిటీలో కుళ్ళిన మాంసం... వారం పది రోజుల క్రిందట సేకరించిన పొట్టేలు, మేక మాంసంతో బాటు వాటి తలలు, కాళ్ళు కుళ్ళిపోయి విక్రయించే వాటిపై శుక్రవారం మధ్యాహ్నం మెరుపు దాడులు జరిగాయి. పరిశుభ్రతకు మారుపేరుగా నిలవాల్సిన తిరుపతినగరంలో ఈ దారుణం వెలుగుచూడటంతో మాంస ప్రియులకే గాక యాత్రికులు వాంతులు చేసుకునే పరిస్థితి కనిపించింది.

తిరుపతిలో పి.పి. చావడి మాంసం మార్కెట్ కేంద్రంగా జరుగుతున్న కుళ్లిన మేక, గొర్రె తలలు, కాళ్ల సరఫరా ఉదంతం వెలుగు చూడటంతో ఇంతకాలం నడచిన దందాకు చెక్‌పెట్టారు. చెన్నై, హైదరాబాద్ నుంచి కుళ్లిన తలకాయ మాంస్యం దిగుమతి చేసుకుని ప్రముఖ మెస్‌లకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం బయటకు పొక్కింది. దీంతో ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో మరోసారి నకిలీ, నిల్వ ఉంచిన మాంసం కలకలం రేపింది. నగరంలోని పి.పి. చావడి మటన్ మార్కెట్ వేదికగా పెద్ద ఎత్తున సాగుతున్న కుళ్లిన మాంసం నెట్‌వర్క్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు రట్టు చేశారు. చెన్నై, హైదరాబాద్ మహానగరాల్లో అమ్ముడుపోకుండా మిగిలిపోయిన, పాచిపోయిన మేక, గొర్రె తలలు, కాళ్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి తిరుపతికి తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సుమారు వెయ్యి కిలోల (ఒక టన్ను) బరువున్న ఈ పాచిపోయిన, కుళ్లబట్టి తీవ్ర దుర్వాసన వస్తున్న మాంసాన్ని నగరంలోని పలు హోటళ్లు, మెస్‌లకు సరఫరా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. ముఖ్యంగా నగరంలో నిత్యం వేలాదిమంది భోజనం చేసే పలు మెస్‌లు ప్రముఖ తిండి కేంద్రాలకు ఈ నాసిరకం, ప్రమాదకరమైన తలకాయ మాంసం, పాయా (కాళ్లు) సరఫరా అవుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

**ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు:**

మెట్రో నగరాల్లో విక్రయించుకుండా నిల్వ ఉంచిన వ్యర్థాలను, గడువు ముగిసిన మాంసాన్ని రసాయనాలు చల్లి తిరుపతి మార్కెట్‌కు తరలిస్తున్నట్లు అధికారులకు పక్కా సమాచారం అందింది. దీనిపై రంగంలోకి దిగిన మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఫుడ్ సేఫ్టీ అధికారులు పి.పి. చావడి మార్కెట్‌తో పాటు సదరు హోటళ్ల స్టోరేజ్ రూముల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఫ్రీజర్లలో ఎటువంటి లేబుళ్లు, తయారీ తేదీలు లేకుండా కుళ్లిపోయి, రంగు మారిన స్థితిలో ఉన్న తలలు, కాళ్లను స్వాధీనం చేసుకున్నారు. అధికారులు ఈ నమూనాలను సేకరించి తదుపరి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. నిబంధనలు ఉల్లంఘించిన నిర్వాహకులకు భారీ జరిమానాలు విధించడంతో పాటు, క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇటువంటి కుళ్లిన, బ్యాక్టీరియా (సాల్మొనెల్లా, ఈకోలి) చేరిన మాంసాన్ని తినడం వల్ల తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్, గ్యాస్ట్రోఎంటరైటిస్ వంటి జీర్ణకోశ వ్యాధులు వస్తాయని, ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో నగర ప్రజలు, పర్యాటకులు హోటళ్లలో తలకాయ కూర, పాయా సూప్ వంటి వంటకాలకు దూరంగా ఉండాలని, నమ్మకమైన ప్రదేశాల్లో స్వయంగా చూసి కొనుగోలు చేసుకోవడమే సురక్షి తమని అధికారులు సూచిస్తున్నారు.

## బిజెపి ప్రశిక్షణా కార్యక్రమాలకు విశేష స్పందన

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమా లకు పార్టీశ్రేణుల నుండి విశేష స్పందన లభిస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తెలిపారు. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాఅభియాన్–26లో భాగంగా జిల్లాలో జరుగుతున్న ప్రశిక్షణ వర్గాల పురోగతిపై శుక్రవారం విజయవాడ లోని రాష్ట్ర కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, జాతీయత, సుశాసనం, సేవా కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించే వేదికగా ఈ శిక్షణా శిబిరాలు నిలుస్తాయన్నారు. ప్రతిజిల్లాలో నాణ్యతతో కూడిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి గ్రామస్థాయి వరకు పార్టీ భావజాలాన్ని తీసుకెళ్ల గల నాయకత్వాన్ని తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రశిక్షణ వర్గాల ద్వారా కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సంస్థాగత నైపుణ్యాలు పెంపొందించే దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శిక్షణ పొందిన ప్రతి కార్యకర్త ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేయాలని మాధవ్ సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్‌జీ, రాష్ట్రప్రధాన కార్యదర్శులు లక్ష్మీ ప్రసన్న, మట్ట ప్రసాద్, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు

**తిరుపతి, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్షతోబాటు రూ.3 లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఎడిజె కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి శుక్రవారం తీర్పునిచ్చారు.

శేషాచలం అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం కఠిన చర్యలు అమలు చేస్తోంది. 2018 కేసులో ఇద్దరు ముద్దాయిలు తిరుపతి జిల్లా నాగపట్ల ఈస్ట్ ఫారెస్ట్ బీట్ అటవీ పరిధిలోని చామల రేంజ్‌లో అరెస్టయ్యారు.


**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

Tender Notice No.02/2026-27/CE(GVMC)/SE-GWK/E.E-GWK, Dt:11-06-2026

No. of Works : 1 Nos
Value of Works : Rs.854.62 Lakhs
Down Load Starting Date : 12.06.2026 @ 02.00 P.M.,
Down Load Ending Date : 26.06.2026 @ 03.00 P.M.,
*Note:* Further details @ www.ape.procurement.gov.in
O/o CE (GVMC) or EE-Gwk (Contact No.98489 33235) For Commissioner, (GVMC)

**MUNICIPAL CORPORATION : TIRUPATI**

The Commissioner, Municipal Corporation, Tirupati invites tenders on the e-Procurement platform from the "Eligible Contrators" for various developmental works under **General Funds and 15th FC Grant** vide IFB Nos: 19 to 38/TPT/26-27/15th FC/TO and IFB Nos: 39 to 57/TPT/26-27/GEN/TO, Dated: 09-06-2026.

**Total No. of Works is 39 with a total ECV of Rs.674.10 lakhs.**

For further particulars please contact Municipal Engineer/ Technical officer during office working hours (or) visit e-Procurement platform: https//tender.apeprocurement. gov.in.

**Commissioner**
**Municipal Corporation, Tirupati**

13-6Pg6exHMNWJQE.qxd OK:13-6Pg6exHMNWJQE.qxd 1/1/02 6:50 AM Page 1





# భోగాపురం విమానాశ్రయం రెడీ

**ప్రయాణ సమయాన్ని 45-50 నిమిషాలకు తగ్గించేలా చర్యలు**

# విశాఖపట్నం- ఎయిర్‌పోర్టు మధ్య కొత్త రోడ్డు నెట్‌వర్క్

**విజయనగరం జూన్ 12 ప్రభాతవార్త:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం తుది దశకు చేరుకుంటోంది. విశాఖపట్నం- విమానాశ్రయం మధ్య కనెక్టివిటీని బలోపేతం చేయడానికి ప్రధాన రోడ్డు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వేగంగా జరుగుతున్నాయి. ప్రణాళిక చేయబడిన యాక్సెస్ నెట్‌వర్క్‌లో భాగంగా, అనకాపల్లి-ఆనందపురం ఎన్‌హెచ్-16 బైపాస్‌కు అనుసంధానించే నాలుగు కీలక రోడ్లు వేగంగా అభివృద్ధి చేయబడుతున్నాయి. వాటిలో రోడ్డు నం.5 (నేరెళ్లవలస- తల్లవలస, 3.83 కి.మీ), రోడ్డు నం.12 (సింహాచలం- సొంత్యం, 8 కి.మీ), రోడ్డు నం.14 (వేపగుంట- జుట్టాడ, 6.35 కి.మీ), మరియు రోడ్డు నం.15 (వేపగుంట- పినగాడి, 7.12 కి.మీ) ఉన్నాయి. ఈ కారిడార్లు పూర్తయిన తర్వాత విమానాశ్రయానికి కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడి, విశాఖపట్నం నగరవాసులకు ప్రయాణ సమయం సుమారు 45-50 నిమిషాలకు తగ్గుతుంది. రోడ్డు అభివృద్ధి పనులు సుమారు 98శాతం పూర్తయ్యాయి, ఈ రోడ్లు జూలై నాటికి అందుబాటులోకి వస్తాయని అంచనా.

**మెరుగైన రోడ్డు నెట్‌వర్క్:** ఈ రహదారులతో విజయనగరం, శ్రీకాకుళం వంటి పొరుగు జిల్లాల ప్రయాణికులకు కూడా ఉపయోగపడుతుంది. ఉత్తరాంధ్రలోని ఈ కొత్త విమానయాన కేంద్రానికి ప్రాంతీయ అందుబాటు మెరుగుపడుతుంది. సుస్థిర రవాణాను ప్రోత్సహించడానికి, చివరి మైలు కనెక్టివిటీ ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా నిజుఎనేబుల్ ట్రాన్సిట్ కారిడార్లు, ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు కూడా ప్రణాళిక చేయబడుతున్నాయి. ఇవి సమర్థవంతమైన, పర్యావరణహిత ప్రయాణ ఎంపికలను అందిస్తాయి. విమానాశ్రయం యొక్క మొదటి దశ వార్షికంగా 60 లక్షల ప్రయాణికుల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇందులో ఆధునిక ప్రయాణికుల సౌకర్యాలు, అధునాతన కార్గో మౌలిక సదుపాయాలు, నిత్యావసర వస్తువుల కోసం కోల్డ్ చైన్ వ్యవస్థలు ఉంటాయి. సుస్థిర కార్యకలాపాలకు మద్దతుగా 5 ఎండబ్ల్యు సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్ కూడా ప్రణాళిక చేయబడిందని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, విశాఖపట్నం ప్రపంచ స్థాయి పెట్టుబడులు, ఉపాధి కేంద్రంగా మారే దిశగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కేవలం రెండేళ్ల వ్యవధిలోనే ఐటీ, ఉక్కు, ఫార్మాస్యూటికల్ వంటి రంగాల నుండి వచ్చిన భారీ పెట్టుబడులు ఈ ప్రాంత రూపురేఖలను మారుస్తూ, మన యువతకు లక్షలాది ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయి. గచ్చిబౌలి, హైదరాబాద్ ఐటీ కారిడార్ వంటి ప్రాంతాల అభివృద్ధిని శంషాబాద్ విమానాశ్రయం ఏ విధంగా వేగవంతం చేసిందో, అలాగే రాబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక మలుపుగా (గేమ్‌ఛేంజర్‌గా) నిలవనుంది. ఇది మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేయడంతో పాటు, ప్రపంచ స్థాయి పరిశ్రమలను ఆకర్షిస్తుంది. ప్రముఖ ఆర్థిక కేంద్రంగా విశాఖపట్నం స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. త్వరలోనే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించబోతున్నామని కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్ రెడ్డి తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం విజయనగరం విస్తృత ఉత్తరాంధ్ర ప్రాంతం వృద్ధి గమనాన్ని మార్చివేయబోతోంది. విజయనగరానికి కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ విమానాశ్రయం, అతుకులేని కారిడార్ యాక్సెస్, తగ్గిన ప్రయాణ రద్దీ, అప్‌గ్రేడ్ చేయబడిన రోడ్డు నెట్‌వర్క్‌లు మరియు రాబోయే ఈవి-ఎనేబుల్ రవాణా సేవలతో ప్రాంతీయ చలనశీలతను మెరుగుపరుస్తుంది." ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే జిల్లాలో పారిశ్రామిక పెట్టుబడులు, వాణిజ్య కార్యకలాపాలు, ఐటీ విస్తరణ, పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధిని ఆకర్షిస్తోంది. కనెక్టివిటీకి మించి, భోగాపురం విమానాశ్రయం విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం మధ్య ఆర్థిక సమైక్యతను వేగవంతం చేస్తుంది. ఉత్తరాంధ్రను ఒక ప్రధాన వృద్ధి కారిడార్‌గా నిలబెడుతుంది. జి.సాంబ శివరావు, ఛైర్మన్ సీఐఐ ఆంధ్రప్రదేశ్ మరియు ఎయిర్ కార్గో ఫోరం ఆఫ్ ఇండియా మాట్లాడుతూ జీఎంఆర్ గ్రూప్ నిర్మిస్తున్న భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర మరియు విశాఖపట్నం ఆర్థిక వృద్ధికి ఒక పరివర్తనాత్మక చోదక శక్తిగా మారుతుంది. సైనిక నియంత్రణలో ఉన్న విమానాశ్రయం వల్ల ఏర్పడే స్లాట్ పరిమితులను అధిగమించి, ఇది 24/7 అంతర్జాతీయ కనెక్టివిటీని సులభతరం చేస్తుంది. ఎయిర్ కార్గో కార్యకలాపాలను బలోపేతం చేస్తుంది. అధునాతన ఎంఆర్‌ఓ సౌకర్యాలకు అవకాశాలు కల్పించి స్థానిక ఉపాధిని గణనీయంగా పెంచుతుంది. విమానాశ్రయం మాత్రమే కాకుండా, ఇది పర్యాటకం, రియల్ ఎస్టేట్, పారిశ్రామిక ఎగుమతుల్లో ప్రాంతం తదుపరి దశ వృద్ధిని నడిపిస్తుంది. ఎంఎస్‌ఎంఇలను బలోపేతం చేస్తుంది. మహిళలకు ఎక్కువ ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది.

## జులై 11, 12న సాహిత్య సమ్మేళనం

**విజయవాడ, జులై 12 ప్రభాతవార్త ప్రతినిధి:** మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె), సాహితీ స్రవంతి సంయుక్త ఆధ్వర్యాన జులై 11, 12 తేదీల్లో సాహిత్య సమ్మేళనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో మీడియా సమావేశంలో సాహితీ స్రవంతి బాధ్యులు సత్యాజీ, వొరప్రసాద్, ఎంబివికె ప్రతినిధులు గుండు నారాయణరావు, కె.స్వరూపరాణి, టి.క్రాంతి పాల్గొని కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ సమ్మేళనంలో యువ కవులు, రచయితలు పెద్ద సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరారు. రచయితలు సమాజానికి నిజమైన అభివృద్ధి దిశను చూపించాలి. రచయితలు సృజించే సాహిత్యాన్ని చదవడం ద్వారా ప్రజలు సంస్కారం, మానవీయ విలువలను అలవర్చుకుంటారు. ఈ వర్క్‌షాప్‌ను అనుభవం ఉన్న ప్రముఖులు, వర్తమాన రచయితల మేళవింపుగా నిర్వహిస్తున్నాం. తెలుగు కవులు, రచయితలు ఎక్కడివారైనా ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని తమ ఆలోచనలు, అనుభవాల ద్వారా ప్రజోపయోగ కరమైన సాహిత్య సృజనకు దోహదకారులు కావాలి అని కోరారు. ఈసందర్భంగా సాహిత్య సమ్మేళనం పోస్టరును విడుదల చేశారు.

## సైన్స్ సిటీ ఆఫ్ ఎపి నిర్వాహక కమిటీ ఏర్పాటు

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సైన్స్ సిటీ ఆఫ్ ఎపి నిర్వాహక కమిటీని పునర్ వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన కమిటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సభ్య కన్వీనర్‌గా సైన్స్ సిటీ ఆఫ్ ఎపి సిఇఒ వ్యవహరించనున్నారు.

## రెండేళ్ల కూటమి పాలనపై వైసిపి నిరసనలు

**● నందిగామలో ఆందోళనలో అపశృతి**




విజయవాడలో ఆందోళన చేస్తున్న వైకాంగ్రెస్‌పార్టీ శ్రేణులు

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావడాన్ని నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపట్టింది. ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించిందని, సూపర్ సిక్స్ హామీలను గాలికొదిలేసి ప్రజా సంక్షేమాన్ని పణంగా పెట్టిందని వైఎస్సార్‌సిపి నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను 'వెన్నుపోటు పాలన'గా అభివర్ణిస్తూ వైఎస్సార్‌సిపి శ్రేణులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేశారని, రైతులు, మహిళలు, నిరుద్యోగులు మోసపోయారని మాజీ మంత్రులు, నాయకులు ఆరోపించారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వైఎస్సార్‌సిపి ఆందోళనలో చిన్న అపశృతి చోటు చేసుకుంది. వైఎస్సార్‌సిపి కార్యకర్తలు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దున్నపోతును తీసుకొచ్చి నిరసన తెలిపారు. ఎమ్మెల్సీ అరుణ్, మాజీ ఎమ్మెల్యే మొండితోక ఇంటి నుంచి దున్నపోతుతో ర్యాలీ వచ్చారు. ఈ ర్యాలీలో దున్నపోతు బెదిరి పొడవడంతో పలువురికి గాయాలయ్యాయి. ఆర్డీఒ కార్యాలయం వద్ద దున్నపోతుతో నిరసన చేస్తుండగా ఘటన చోటు చేసుకుంది. అయితే అతి ప్రయాసపై దున్నపోతును అదుపు చేసారు. దీంతో ఊపిరి పీల్చుకున్నారు.

**సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నుంచే అవినీతి మొదలు పెట్టారు: సజ్జల**

2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నుంచే కూటమి అరాచకాలకు పాల్పడుతోందని, వైసిపి రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. తాడేపల్లి వైసిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను దగా చేశారని సజ్జల మండిపడ్డారు. ప్రజలకు హామీలిచ్చి వంచించడమే చంద్రబాబుకు తెలుసని ఎద్దేవా చేశారు. చంద్రబాబు జీవితాంతమంతా ప్రజలను మోసం చేయడమేనని ధ్వజమెత్తారు. చంద్రబాబుకు ఇదే లాస్ట్ టర్మ్ రాజకీయాలని జోస్యం చెప్పారు. అవినీతిలో కూటమి ప్రభుత్వం రికార్డు సృష్టించిందని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు కూటమి పాలనతో విసిగిపోయారని, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైపు చూస్తున్నారని సజ్జల వ్యాఖ్యానించారు.

# ఐటిఐ కళాశాల కమిటీ సభ్యుడు హుస్సేన్ దారుణహత్య

**● ప్రిన్సిపాల్ శేషయ్యకు తీవ్ర గాయాలు ● ఆర్థిక వివాదాలే కారణం.. కమిటీ సమావేశంలో రక్తపాతం**



**చీరాల, జూన్ 12 ప్రభాతవార్త:** విద్యాబుద్ధులు నేర్పే ఐటీఐ కళాశాల కాస్తా పాతకక్షలు, ఆర్థిక వివాదాల నేపథ్యంలో రణరంగంగా మారింది. బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపురుపాలెంలోని ఎస్.కె బామ్మ నాయుడు మెమోరియల్ ఐటిఐ కళాశాలలో నిర్వహించిన కమిటీ సమావేశం దారుణ రక్తపాతానికి దారి తీసింది. మాజీ ప్రిన్సిపాల్ తన కుమారుడితో కలిసి ముందే ప్లాన్ ప్రకారం కత్తులతో బరితెగించి చేసిన దాడిలో కమిటీ సభ్యుడు హుస్సేన్ (60) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, ప్రస్తుత ప్రిన్సిపాల్ శేషయ్య తీవ్ర గాయాలతో మృత్యువుతో పోరాడుతున్నారు. ఈ ఘోర హత్యోదంతం చీరాల పరిసర ప్రాంతాల్లో తీవ్ర కలకలం రేపింది.

**పదవి తొలగింపు.. ఆర్థిక వివాదాలు:** పోలీసుల సమాచారం ప్రకారం, ఈపురుపాలెంలోని ఐటిఐ కళాశాలలో గతంలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన అబ్దుల్ సత్తార్‌ను యాజమాన్యం ఆ పదవి నుంచి తొలగించి, శేషయ్యకు నూతన బాధ్యతలు అప్పగించింది. అయితే అప్పటి నుండి కాలేజీకి సంబంధించిన ఆర్థిక లావాదేవీల విషయంలో మాజీ ప్రిన్సిపాల్ అబ్దుల్ సత్తార్‌కు, కళాశాల కమిటీ సభ్యులకు మధ్య తీవ్ర వివాదం, పాతకక్షలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే కళాశాల భవిష్యత్తు, ఆర్థికాంశాలపై చర్చించేందుకు కమిటీ సభ్యులు అత్యవసరంగా సమావేశమయ్యారు. ఈ మీటింగ్‌కు హాజరైన మాజీ ప్రిన్సిపాల్ అబ్దుల్ సత్తార్ కమిటీ సభ్యులతో తీవ్ర వాగ్వాదానికి దిగాడు. మాట మాట పెరిగి ఘర్షణ తీవ్రం కావడంతో అబ్దుల్ సత్తార్ తన కుమారుడు జిలానితో కలిసి ముందే దాచి ఉంచిన కత్తితో కమిటీ సభ్యులపై విచక్షణారహితంగా దాడికి తెగబడ్డాడు. హాల్లో ఉన్నవారంతా భయంతో పరుగులు తీస్తుండగా కమిటీ మెంబర్ హుస్సేన్‌ను, ప్రిన్సిపాల్ శేషయ్యలపై నిందితులు ఇద్దరూ విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డారు.

**చికిత్స పొందుతూ మృతి:** రక్తమడుగులో పడివున్న బాధితులను స్థానికులు, సిబ్బంది కలిసి చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే తీవ్ర రక్తస్రావం కావడంతో కమిటీ సభ్యుడు హుస్సేన్(60) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ప్రిన్సిపాల్ శేషయ్య తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో అత్యవసర చికిత్స పొందుతున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న చీరాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘాతుకానికి ఒడిగట్టి పరారైన మాజీ ప్రిన్సిపాల్ అబ్దుల్ సత్తార్, అతని కుమారుడు జిలానిల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## అమెరికా దాడిలో విశాఖ వాసి మరణించడంపై సిఎం చంద్రబాబు విచారం

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** అమెరికా క్షిపణి దాడితో విశాఖకు చెందిన చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేష్ మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం వ్యక్తంచేశారు. సురేష్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని అధికారులకు సిఎం ఆదేశించారు. సురేష్ మృతదేహాన్ని స్వదేశానికి తెచ్చేందుకు భారత రాయబార కార్యాలయం, ఒమన్ అధికారులతో సంప్రదింపులు జరపాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎపి భవన్ ప్రత్యేక పర్యవేక్షణ చేశారు. ఒమన్ ప్రభుత్వం, భారత ప్రభుత్వం, ఎంబసితో ఎపి భవన్ నిరంతరం సంప్రదింపులు చేస్తోంది. ఒమన్ తీరంలో ఆయిల్ ట్యాంకర్‌పై క్షిపణి దాడి జరగ్గా సురేష్ మృతి చెందినట్టు గుర్తించారు. సురేష్ ప్రయాణిస్తున్న నౌక ప్రస్తుతం ఒమన్ తీరానికి 30 నాటికల్ మైళ్ల దూరంలో నిలిచిపోయినట్టు సమాచారం. నౌకను ఒడ్డుకు తీసుకురావడానికి ఒమన్ అధికారులు చర్యలు చేపట్టారు. నౌక ఈ అర్ధరాత్రికి పోర్టుకు చేరుకునే అవకాశం ఉంది. అధికారిక గుర్తింపు అనంతరం భారత దేశానికి తరలించనున్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# ప్రాణాలు తీసిన వివాహేతర సంబంధం

**● పురుగులు మందు తాగి ఆత్మహత్య ● వివాహిత లీలావతి, చిన్నారి మృతి ● మహేష్ పరిస్థితి విషమం**

**హాలహర్వి, జూన్ 12 ప్రభాతవార్త;** వివాహేతర సంబంధం ప్రాణాలు తీసింది. వివరాల్లోకి వెళితే... హాలహర్వి మండలంలోని గూళ్యం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... గూళ్యం గ్రామానికి చెందిన మహేష్(46) అనే వ్యక్తి కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా వణేనూరు గ్రామంలో గత ఐదు సంవత్సరాల క్రితం ఓ యువతిని పెళ్లి చేసుకున్నాడు. ఆ యువతితో కొన్ని రోజులు కాపురం చేసి విడాకులు తీసుకున్నాడు. తరువాత కర్ణాటక బళ్లారి జిల్లా సంగనకల్లు గ్రామంలో ఓ వికలాంగురాలితో రెండో పెళ్లి చేసుకున్నాడు. పెళ్లి చేసుకుని సంగనకల్లు గ్రామంలోనే స్థిరపడ్డాడు. అయితే అదే గ్రామంలో లీలావతి(35) అనే వివాహితతో పరిచయం పెరిగింది. ఆ పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది. ఇలా కొన్ని రోజులపాటు లీలావతి, మహేష్ మధ్య వివాహేతర సంబంధం కొనసాగింది. ఈ విషయం లీలావతి భర్తకు తెలియడంతో పలుమార్లు లీలావతి భర్త దండించాడు. ఈ విషయాన్ని లీలావతి తన ప్రియుడు మహేష్‌తో చెప్పింది. తమ ప్రేమకు భర్త అడ్డువస్తున్నాడని లీలావతి, మహేష్ నాలుగు నెలల చిన్నారిని తీసుకుని నాలుగు రోజుల క్రితం గూళ్యం గ్రామానికి వచ్చారు. గూళ్యం గ్రామంలో వారిని ఎవరూ చేరదీయకపోవడంతో శుక్రవారం తెల్లవారుజామున గ్రామశివారులో ఉండే వంకలో లీలావతి, మహేష్, నాలుగు నెలల చిన్నారితో పాటు పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనలో లీలావతి నాలుగు నెలల చిన్నారి అక్కడికక్కడే మృతిచెందారు. మహేష్ కొన ఊపిరితో ఉన్నాడు. పొలం పనులకు వెళ్లిన రైతులు చూసి గ్రామస్తులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకున్నారు. మృతిచెందిన లీలావతిని నాలుగు నెలల చిన్నారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహేష్ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం బళ్లారి ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ఫిర్యాదారుల సామాజిక హోదా గమనించండి

**- డిజిపికి డిప్యూటీ స్పీకర్ ఫిర్యాదు**

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో ఎవరైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేస్తే, సదరు ఫిర్యాదుదారుడి ఎస్సీ హోదాను తప్పనిసరిగా పరిశీలించాలని డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణరాజు డిజిపిని కోరారు. ఈ మేరకు ఆయన డిజిపికి ఒక లేఖ రాశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల ఎస్పీలకు దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అట్రాసిటీ చట్టం దుర్వినియోగం కాకుండా నిరోధించేందుకే ఈ చర్యలు అవసరమని ఆయన తన లేఖలో స్పష్టం చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు వెలువరించిన ఒక తీర్పును రఘురామ తన లేఖలో ప్రస్తావించారు. ఆ తీర్పు ప్రకారం క్రైస్తవ మతంలోకి మారిన వారు ఎస్సీ హోదాను కోల్పోతారని, వారికి అట్రాసిటీ చట్టం కింద ఎలాంటి హక్కులు వర్తించవని ఆయన గుర్తు చేశారు. అందువల్ల అట్రాసిటీ చట్టం కింద ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు, ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు గానీ, లేదా నమోదు చేసిన వెంటనే గానీ ఫిర్యాదుదారుడి కుల హోదాను క్షుణ్ణంగా ధ్రువీకరించుకోవాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మతం మారి ఎస్సీ హోదా కోల్పోయిన వారి నుంచి అట్రాసిటీ కేసులను స్వీకరించకుండా చూడాలని రఘురామ డిజిపిని కోరారు.

## అగ్రిగోల్డ్ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టు ఏర్పాటు

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు ఊరట కల్పించింది. అగ్రిగోల్డ్ కేసులతో పాటుగా డిపాజిటర్ల కేసుల్ని విచారణ చేసేందుకు ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు సంబంధించి కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ స్పెషల్ కోర్టు కోసం 21 పోస్టులు, నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పోస్టుల్లో జిల్లా జడ్జి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సహా పలు పోస్టులు ఉన్నాయి. కోర్టుకు సంబంధించిన ఖర్చుల కోసం రూ.5లక్షలు.. కోర్టులో లైబ్రరీ, ఫర్నీచర్ కోసం రూ.10 లక్షలు కేటాయించారు. ఈ స్పెషల్ కోర్టులో అగ్రిగోల్డ్ కేసులతో పాటుగా ఎపి డిపాజిటర్ల రక్షణ చట్టం కింద నమోదైన కేసుల్ని విచారణ చేస్తారు. విజయవాడలో కోర్టును ఏర్పాటు చేయనున్నారు.

# ఏం చేశారని విజయోత్సవ సభ

## పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల



**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** సుపరిపాలన సాగుతోందని, అభివృద్ధి, సంక్షేమం పేరిట విజయోత్సవ సభల పెట్టడానికి కూటమి పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోండి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. తిరుపతిలో కూటమి ప్రభుత్వం విజయోత్సవ సభ నిర్వహించడంపై ఆమె ఆగ్రహం వ్యం చేశారు. విజయోత్సవ సభలో అన్నీ అబద్దాలే చెప్పారని మండిపడ్డారు. మొత్తం ఆరు గ్యారంటీలను ఇప్పటివరకూ అమలు చేయలేదని ఆరోపించారు. సూపర్ సిక్స్‌ను సూపర్ ఫ్లాప్ చేసి, సూపర్ హిట్ అని చెప్పుకోవడం చంద్రబాబుకే సాధ్యం. చేసిన వాగ్దాలను విలువలేదు మేనిఫెస్టో 143 హామీల అమలుకు అతి గతి లేదు. మెగా డిఎస్సీ దగా డిఎస్సీ చేసి, జాబ్ క్యాలెండర్‌ను జాబులు లేని క్యాలెండర్‌గా మార్చారు అని షర్మిల వ్యాఖ్యానించారు. 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని ఉన్న పెన్షన్లనే ఊడపీకారు. 10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇస్తామని మోసం చేశారు. పేదలకు రెండే లేదా మూడు సెంట్ల భూమి ఇస్తామని మాట తప్పారు. పక్కా ఇండ్లు కట్టిస్తామన్న హామీని తుంగలో తొక్కారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల సంక్షేమాన్ని అటెక్కించారు. కౌలురైతులకు కౌలు కార్డులు దిక్కులేదు. ధరల స్థిరీకరణ అమలు జరగలేదు. రైతులకు సబ్సిడీపై విత్తనాలు, పరికరాలు అందలేదు. చివరికి రైతు పండించిన పట నేలపాలైతే పరిహారంలో ఉన్న జలయజ్ఞం ప్రాజెక్టులకు ముట్టుకోలేదు. 30శాతం విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని 15 వేల కోట్ల ఛార్జీల భారాన్ని మెపారు. ఫీజు రీయింబర్స్ కొనసాగిస్తామని 7వేల కోట్ల బకాయిలు పెట్టారు. ఆరోగ్యశ్రీకి 3 వేల కోట్ల బకాయిలు ఇవ్వడానికి మనసు రావడం లేదు అని షర్మిల ఆరోపించారు.

విభజన హామీలను విస్మరించి, కేంద్రం నుంచి దక్కాల్సిన నిధులపై మాట మాట్లాడకుండా ప్రధాని మోడీ భజన చేస్తూ, మతాల మధ్య విభజన తెస్తూ, క్రిస్టియన్ మైనారిటీల భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేసి, రాష్ట్రాన్ని ఏమో రూ.3.50 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేసిన పెట్టిన కూటమి రెండేళ్ల పాలన రాష్ట్రానికి పట్టిన మరో దౌర్భాగ్యం అని షర్మిల విమర్శించారు.

## డిఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై న్యాయ విచారణ జరిపించాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**



**విజయవాడ, జూన్ 12 ప్రభాత వార్త ప్రతినిధి:** డిఎస్సీలో స్పోర్ట్స్ కోటా నియామకాలపై తీవ్రమైన ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో వారి సర్టిఫికేట్‌లను బహిరంగ పర్చాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు.

స్పోర్ట్స్ కోటా ఎంపికకు రూపొందించిన జివోలు, వాటి అమలు తీరుపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి స్పందించాలి. విడివిడిగా జరగాల్సిన డిఎస్సీ ప్రశ్నాపత్రాల తయారీ, పరీక్షల నిర్వహణ ఒకే డైరెక్టర్‌కి ఎందుకు అప్పగించారో ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. ఈ అంశాలపై ప్రభుత్వ అధికారులు వివరణ ఇచ్చిన ప్రతిసారీ మరికొన్ని సందేహాలు తలెత్తుతున్నాయి.

అంతర్జాతీయ, జాతీయ స్థాయిల్లో పాల్గొన్న క్రీడా కారుల్లో కొద్దిమంది స్పోర్ట్స్ కోటాకు ఎంపిక కాకపోవడం అనేక అనుమానాలకు తావునిస్తున్నది. డిఎస్సీ ఉద్యోగ నియామకాలలో అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా జరిపేందుకు న్యాయవిచారణకు ఆదేశించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సిపిఐ(యం) కోరుతుందన్నారు.

## కేశినేని బ్రదర్స్ మధ్య ముదిరిన విభేదాలు

**- విజయవాడ ఎంపి చిన్నిపై ఇడికి నాని ఫిర్యాదు**



**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడల రాజకీయాల్లో కేశినేని సోదరుల మధ్య విభేదాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. మాజీ ఎంపి కేశినేని నాని తన సోదరుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు, వ్యాపార భాగస్వాములపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు లేఖ రాశారు. తన ఫిర్యాదులో ఎంపి చిన్ని, ఆయన భార్య జానకి లక్ష్మి కుమారుడు వెంకట్ చౌదరి, రాజ్ కెసిరెడ్డి సహా వారి నెట్‌వర్క్‌కు సంబంధించిన పలు అంశాలపై విచారణ జరపాలని నాని కోరారు. ముఖ్యంగా లిక్కర్ స్కామ్‌కేసులో రాజ్ కెసిరెడ్డి అరెస్టు, జానకి లక్ష్మికి జారీ చేసిన సమన్ల నేపథ్యంలో దర్యాప్తును ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నా యంటూ ఆయన ఆరోపించారు. టికెట్ కేటాయింపులో అవినీతి జరిగిందని టిడిపి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు చేసిన ఆరోపణలను కూడా దర్యాప్తులో భాగం చేయాలని నాని కోరారు. టికెట్ కోసం రూ.5 కోట్ల వరకు డిమాండ్ చేశారనే ఆరోపణలతో పాటు, సుంకర రామచంద్రారావు మరియు బొల్లినేని మోహన్‌రావు ఖాతాలకు జరిగిన ఆర్థిక లావాదేవీలపై విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి కేశినేని డెవలపర్స్ చేపట్టి దుండిగల్, కర్తానూర్ - పటాంచేరుకు, గచ్చిబౌలి, బంజారాహిల్స్ శంకరపల్లి ప్రాంతాల ప్రాజెక్టులో ప్రి లాంచ్ దశలోనే భారీ మొత్తాలు వసూలు చేసి కొనుగోలుదారులను మోసం చేశారంటూ నాని ఆరోపించారు. అలాగే సహితి ఇన్‌ఫ్రా స్కామ్‌తో సంబంధాలపై కూడా దర్యాప్తు జరపాలని కోరారు.

## చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనను నిరసిస్తూ కాకాణి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




**ముత్తుకూరు (నెల్లూరు), జూన్ 12 ప్రభాతవార్త:** ముత్తుకూరు మండల కేంద్రంలో చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనను నిరసిస్తూ మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం సెంటర్ వరకు, చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, సర్వేపల్లి పరిశీలకులు వీరి చలపతి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మెట్టా విష్ణు వర్ధన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలతో కలిసి భారీ నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్బంగా మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని శాలువాలతో సత్కరించి, గజమాలతో స్వాగతం పలికారు. డీఎస్సీలో జరిగిన అవకతవకలకు నిరసనగా కాకాణి గోవర్ధన్ రెడ్డి, పూజితమ్మ, విష్ణువర్ధన్ రెడ్డి, నిరుద్యోగులు, యువతతో కలిసి డీఎస్సీ నోటిఫికేషన్ ప్రతులకు నిప్పంటించి, తగులబెట్టారు.

## ఎపి కళాకారులకు కేంద్ర పురస్కారాలు

**గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందనలు**



**విజయవాడ, జూన్ 12 ప్రభాత వార్త ప్రతినిధి:** కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారాలను పొందిన రాష్ట్ర కళాకారులకు గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అభినందనలు తెలిపారు. సంగీత నాటక అకాడమీ నుంచి ప్రతిష్టాత్మక అకాడమీ రత్న ఫెలోషిప్ అవార్డును పొందిన కూచిపూడి గురువు పసుమర్తి రత్తయ్య శర్మకు ఆరంగంలో విశేష కృషి చేశారన్నారు. బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం అందుకున్న వేదాంతం సిద్ధేంద్ర వరప్రసాద్, పసుమర్తి పావనిలు నేటి తరం సంప్రదాయ కళారూపాలపైనా వాటి సాధనలోనూ ఎటువంటి పరిశ్రమ చేస్తున్నారనడానికి వారికి లభించిన గుర్తింపు తేటతెల్లం చేస్తోందన్నారు. పురాతనమైన తోలుబొమ్మలాట కళా రూపం పరిరక్షణకు సంగీత నాటక అకాడమీ అవార్డును గెలుచుకున్న విద్వాంసులు సింధే చిదంబర రావు మంచి కళాకారుడిగా గుర్తింపు పొందారని ప్రశంసించారు. తెలుగు పద్య నాటక రంగంలో కృషికి గాను, నటన విభాగంలో ప్రతిష్టాత్మక సంగీత నాటక అకాడమీ అవార్డును గెలుచుకున్న ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ రాష్ట్రానికికే గర్వకారణంగా నిలిచారని గవర్నర్ కొనియాడారు. గోపాలకృష్ణ తెలుగు పద్య నాటక రంగంలో నిష్ణాతులని, శాస్త్రీయ నాటక సంప్రదాయాన్ని ప్రోత్సహించడానికి, పరిరక్షించడానికి ఆయన చేసిన కృషికి ఈ అవార్డు ఒక గుర్తింపు అని గవర్నర్ అన్నారు.

13-6Pg5.qxd:13-6Pg5.qxd 1/1/02 6:06 AM Page 1



# కేన్సర్ మందులు, వ్యాక్సిన్‌లపై ధరలు 50శాతం పెంపు

- గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేసిన ఎన్‌పిపిఎ
- అంతర్జాతీయ విపణిలో ధరలు పెరుగుదల



**న్యూఢిల్లీ, జూన్ 12:** క్యాన్సర్ మందులు, టెటనస్ సీరం, చిన్నపిల్లల వ్యాక్సిన్‌ల ధరలు 50 వరకు పెరగనున్నాయిపెరుగుతున్న ముడి పదార్థాల ధరలు, సరఫరా ఆందోళనలను కారణంగా చూపుతూ జాతీయ ఫార్మాస్యూటికల్ ధరల నియంత్రణ అథారిటీ; కీలక ఆంకాలజీ మందులు, ఇమ్యునోగ్లోబులిన్ ఇంజెక్షన్లు, వ్యాక్సిన్‌ల గరిష్ఠ ధరలను సవరించింది పెరుగుతున్న ముడిసరుకుల ధరలు, సరఫరా అంతరాయాల నేపథ్యంలో రెండు కీలక క్యాన్సర్ మందులైన కార్బోప్లాటిన్, సిస్ప్లాటిన్‌ల లభ్యత కొనసాగేలా చూసేందుకు, వాటి గరిష్ఠ ధరలను ఒకేసారి 50శాతం పెంచడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కార్బోప్లాటిన్, సిస్ప్లాటిన్‌లు వివిధ రకాల క్యాన్సర్ల చికిత్స కోసం విస్తృతంగా ఉపయోగించే తొలిదశ ఆంకాలజీ ఔషధాలు. ఈ మందుల కొరత, సరఫరా అంతరాయాలపై ఆరోగ్య సంస్థలు, ఆంకాలజిస్టులు, తయారీదారులు తమ దృష్టిని ఆకర్షించారని ఎన్‌పిపిఎ తెలిపింది. మందుల కొరత, అధిక యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్ (ఎపిఐ) ధరలు, వాటి తయారీ వాణిజ్యపరమైన లాభదాయకతపై ఆందోళనలకు సంబంధించిన నివేదికలను సమీక్షి ంచిన తర్వాత ఈ చర్య తీసుకున్నట్లు జూన్ 11న జారీ చేసిన ఒక నోటిఫికేషన్‌లో నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పిపిఎ) పేర్కొంది. సవరించిన గరిష్ఠ ధరల ప్రకారం, వర్తించే జీఎస్‌టీని మినహాయించి, కార్బోప్లాటిన్ ఇంజెక్షన్ (10ఎంజి/ఎంఎల్) ధరను ప్రతి ఎంఎల్‌కి రూ.90.74గా, సిస్ప్లాటిన్ ఇంజెక్షన్ (1ఎంజి/ఎంఎల్) ధరను ప్రతి ఎంఎల్‌కి రూ.10.89గా నిర్ణయించారు. ఈ రెండు మందులలో ఉపయోగించే ఎపిఐల ధరలు ఇటీవలి సంవత్సరాలలో గణనీయంగా పెరిగాయని, ఇది వాటి ఉత్పత్తి, సరఫరా సాధ్యతను ప్రభావితం చేస్తోందని అథారిటీ పేర్కొంది. ఈ మందుల లభ్యతలో ఏ మాత్రం అంతరాయం ఏర్పడినా, అది క్యాన్సర్ చికిత్సకు ఆటంకం కలిగించి, రోగులను ఖరీదైన ప్రత్యామ్నాయాల వైపు మళ్లించేలా చేస్తుందని కూడా అది తెలిపింది. ముడి పదార్థాల ధరలలోని హెచ్చుతగ్గులను పరిగణనలోకి తీసుకుని, ఈ సవరించిన గరిష్ఠ ధరలను ఆరు నెలల తర్వాత లేదా అవసరమైతే అంతకంటే ముందుగానే సమీక్షి స్తారు.



# నేటి నుంచి ప్రధాని విదేశ పర్యటన

## - 18 వరకు ఫ్రాన్స్, స్లోవేకియాలో టూర్ - ఇరు దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు - జి7 సదస్సుకు హాజరు.. ట్రంప్‌తో భేటీ?

**న్యూఢిల్లీ, జూన్ 12:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూన్ 13 నుంచి 18 వరకు ఫ్రాన్స్, స్లోవేకియాలలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆయన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, స్లోవేకియా ప్రధానమంత్రి రాబర్ట్ ఫికో లతో ద్వైపాక్షి క చర్చలు జరుపనున్నారు. అలాగే ఫ్రాన్స్‌లో జరిగే జి7 సదస్సులో పాల్గొని, పారిస్‌లో జరిగే వివాటెక్ టెక్నాలజీ ఈవెంట్‌కు హాజరవుతారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం, ప్రధాని మోడీ తన పర్యటనను ఫ్రాన్స్‌లోని నైస్‌లో ప్రారంభిస్తారు. అక్కడ ఆయన జూన్ 14న అధ్యక్షుడు మాక్రాన్‌ను కలుస్తారు. భారత్-ఫ్రాన్స్ ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం కింద ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షి క సంబంధాల పూర్తి స్థాయిని ఈ ఇద్దరు నాయకులు సమీక్షించే అవకాశం ఉంది. భారత్, ఫ్రాన్స్, ఇతర దేశాలకు చెందిన స్టార్టప్‌లు, వెంచర్ క్యాపిటల్ ఫండ్‌లను ఒకచోట చేర్చే 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమాన్ని కూడా ఈ ఇద్దరు నాయకులు సంయుక్తంగా ప్రారంభిస్తారు. భారత్-ఫ్రాన్స్ ఆవిష్కరణల సంవత్సరంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జూన్ 14 నుంచి 16 వరకు, ప్రధానమంత్రి రాబర్ట్ ఫికో ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ స్లోవేకియాలో అధికారిక పర్యటన చేపట్టనున్నారు. 1993లో స్లోవేకియాకు స్వాతంత్రం వచ్చిన తర్వాత, ఆ దేశంలో ఒక భారత ప్రధాని పర్యటించడం ఇదే మొదటిసారి. ఈ పర్యటన సందర్భంగా, ప్రధాని మోడీ ఫికోతో చర్చలు జరిపి, స్లోవేకియా అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రినిని కలుస్తారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఆటో మొబైల్ తయారీ, రైల్వే తయారీ వంటి రంగాలలో సహకారాన్ని విస్తరించడంపై ఈ చర్చలు దృష్టి సారించే అవకాశం ఉంది. ఆ తర్వాత ప్రధాని మోడీ, జూన్ 16, 17 తేదీలలో ఫ్రాన్స్‌లోని ఎవియాన్‌లో జరిగే జి7 సదస్సులో పాల్గొంటారు. అంతర్జాతీయ సహకారం, ఆర్థిక వృద్ధి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వంటి అంశాలపై జి7 నాయకులు, భాగస్వామ్య దేశాలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో ఆయన అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంది. ఈ సదస్సు సందర్భంగా, ప్రధాని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సహా పలువురు ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు కూడా నిర్వహించే అవకాశం ఉంది. తన పర్యటన చివరి దశలో, ప్రధాని మోదీ తదుపరి ద్వైపాక్షిక కార్యక్రమాల కోసం, యూరప్‌లోనే అతిపెద్ద టెక్నాలజీ, స్టార్టప్ ఈవెంట్ అయిన వివాటెక్ సమ్మిట్‌లో పాల్గొనడం కోసం జూన్ 18న ప్యారిస్‌కు వెళ్లనున్నారు. ఆయన ఫ్రాన్స్ రాజధానిలోని భారతీయ సమాజ సభ్యులతో కూడా సంభాషించే అవకాశం ఉంది. ఈ పర్యటన ద్వారా ఫ్రాన్స్, స్లోవేకియాలతో భారతదేశ సంబంధాలు మరింత బలపడతాయని, జి7 దేశాలతో సహకారం పటిష్టం అవుతుందని, ఆవిష్కరణ, డిజిటల్ టెక్నాలజీలు, వ్యవస్థాపకత రంగాలలో భాగస్వామ్యాలు ప్రోత్సహించబడతాయని ప్రభుత్వం తెలిపింది.

# రష్యా చమురు కొనుగోలు చేయమని అమెరికానే చెప్పింది!

## ఫిన్‌ల్యాండ్ పర్యటనలో విదేశాంగమంత్రి జైశంకర్



**హెల్సింకి, జూన్ 12:** రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడాన్ని విమర్శిస్తున్న పాశ్చాత్య దేశాలపై విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఘాటుగా స్పందించారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా చమురు కొనుగోలు చేయాలని భారత్‌ను స్వయంగా అమెరి కానే కోరిందని వెల్ల డించారు. ప్రపంచ మార్కెట్లో ధరలు అదుపులో ఉండాలంటే రష్యా చమురు కొనాలని అప్పట్లో అగ్ర రాజ్యం సూచించిందని చెప్పారు. ఫిన్లాండ్ పర్యటనలో భాగంగా నిర్వహించిన ఓ కార్యక్రమంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాపై భారత్ మరీ సానుభూతి చూపుతోందని, ఎక్కువగా రష్యా చమురునే కొనుగోలు చేస్తోందని ఓ జర్నలిస్టు ప్రశ్నించచడంతో గట్టిగా బదులిచ్చారు. తాను చమురు కొనేటప్పుడు ధర, లభ్యత మాత్రమే చూస్తానని స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసిన తర్వాత అమెరికా సహా పాశ్చాత్య దేశాలు మాస్కోపై ఆంక్షలు విధించాయి. దీంతో యూరప్ దేశాలు పశ్చిమాసియా దేశాల చమురును ఎక్కువగా కొను గోలు చేయడం ప్రారంభించాయి. అదే సమయంలో భారత్‌కు అందుబాటులో ఉన్న పెద్ద సరఫరాదారు రష్యానే అయిందని జైశంకర్ వివరించారు. పరిస్థితులే భారత్‌ను ఆ దిశగా నడిపించాయని చెప్పారు. రష్యా చమురు విషయంలో అమెరికా వైఖరిని కూడా ఆయన ప్రశ్నించారు. ఓవైపు రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై టారిఫ్‌లు విధించారని తర్వాత వాటినే ఎత్తివేశారని గుర్తుచేశారు. ఇందులో గొప్ప సూత్రాలు ఏమీ లేవని, దీనికి నైతికత ముసుగు వేయడం సరైంది కాదని వ్యాఖ్యానించారు. గత ఏడాది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వం భారత వస్తువులపై 50 శాతం వరకు టారిఫ్‌లు విధించింది. ఇందులో రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేస్తోందంటూ విధించిన 25 శాతం అదనపు సుంకం కూడా ఉంది. అయితే ఇరాన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత ప్రపంచ ఇంధన మార్కెట్‌లో అనిశ్చితి పెరగడంతో ఆ ఆంక్షలను అమెరికా సడలించింది.

యూరప్ దేశాలపై కూడా జైశంకర్ విమర్శలు గుప్పిం చారు. భారత్‌పై దాడులకు ఉప యోగించే ఆయుధాలను యూరప్ దేశాలు ఎన్నో ఏళ్లుగా విక్రయిస్తున్నా యని చెప్పారు. భారత ఆయుధాలతో యూరప్‌లోని ఏ దేశంపైనా దాడులు జరగలేదని స్పష్టం చేశారు.

# టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీపై కేసు నమోదు



**కోల్‌కత్తా,జూన్ 12:** టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆమెపై ఎఫ్‌ఐఆర్ నమోదైంది. దక్షిణ కోల్‌కతాలోని నేతాజీ నగర్ పోలీస్ స్టేషన్‌లో కోల్‌కతాకు చెందిన ఒక వ్యక్తి మమతపై ఫిర్యాదు చేశాడు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మమత గత మార్చిలో ధర్మతలలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకవర్గానికి వ్యతిరేకంగా, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని ఆమెపై నమోదైన ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి మీరు క్షేమంగా ఉన్నారని, లేకుంటే ఒక వర్గం చేతిలో అణిచివేతకు గురయ్యే వారు అంటూ అప్పట్లో మమత వ్యాఖ్యానించినట్లు ఫిర్యాదులో వివరించారు. ఆమె వ్యాఖ్యలు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. వివిధ వర్గాల మధ్య వైషమ్యాలు, భయం పెంపొందించేలా, ఉద్రిక్తతలు రెచ్చగొట్టేలా మమత వ్యవహరించారని ఫిర్యాదులో వివరించారు. ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరారు. మే 20న ఈ ఫిర్యాదు దాఖలైంది. శుక్రవారం ఈ ఫిర్యాదుపై ఎఫ్‌ఐఆర్ నమోదైంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన మమతకు తాజా రాజకీయ పరిణామాలు ఇబ్బందిగా మారిన సంగతి తెలిసిందే. పార్టీకి చెందిన మెజారిటీ నేతలు టీఎంసీని వీడుతున్నారు. ఎంపీలు రెబల్స్‌గా ఏర్పడి బీజేపీకి మద్దతు ప్రకటించారు. తమను ప్రత్యేక వర్గంగా చూడాలని లోక్‌సభ స్పీకర్‌ను కోరారు. మరోవైపు ఎమ్మెల్యేలు కూడా పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారు. దీంతో పశ్చిమ బెంగాల్‌లో ఇప్పుడు టీఎంసీ భవితవ్యంతోపాటు మమత రాజకీయ భవిష్యత్ కూడా ప్రశ్నార్థకంగా మారింది.

# రాజ్యసభకు 24 మంది ఎంపీలు ఏకగ్రీవం

**న్యూఢిల్లీ,జూన్ 12:** రాజ్యసభ 2026కు సంబంధించిన ఎన్నికలు తాజాగా జరిగాయి. మొత్తం 27 స్థానాలకు నోటిఫికేషన్ వెలువడి ఎన్నిక జరగగా అందులో 24 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలిచారు. గురువారం ఫలితాలు వెలువడ్డాయి. వీరిలో 19 మంది బీజేపీ (ఎన్‌డీయే) అభ్యర్థులుకాగా, మిగతా ఐదుగురు కాంగ్రెస్ నుంచి గెలిచారు. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మరోసారి ఎంపీగా గెలిచారు. కాంగ్రెస్ నుంచి మీనాక్షినటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాల తర్వాత రాజ్యసభలో ఎన్‌డీయే స్థానాలు 3 పెరగగా, కాంగ్రెస్ ఒక సీటు పెంచుకుంది. ఇంతకుముందు ఈ స్థానాల్లో ఎన్‌డీయే 16 రాజ్యసభ సీట్లు కలిగి ఉండేది. ఇప్పుడు 3 సీట్లు పెరిగాయి. ఇంతకుముందు ఇదే స్థానాల్లో కాంగ్రెస్ 4 సీట్లు కలిగి ఉండేది. ఇప్పుడు అదనంగా మరో సీటు గెలుచుకుంది. ఈ ఎన్నికల ద్వారా ఏపీకి చెందిన వైసీపీ మూడు రాజ్యసభ స్థానాల్ని కోల్పోయింది. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఒక సీటును బీజేపీకి కోల్పోవాల్సి వచ్చింది. తాజా ఫలితాల్లో పార్టీ ప్రకారం గెలిచిన సీట్ల వివరాలివి. ఏపీ నుంచి ఎన్‌డీయే కూటమికి చెందిన పార్టీలు టీడీపీ, జనసేనలు 4 స్థానాలు దక్కించుకున్నాయి. ఇందులో మూడు సీట్లు టీడీపీకి, ఒక సీటు జనసేనకు దక్కాయి. భాష్యం రామకృష్ణ (టీడీపీ) చింతకాయల విజయ్ (టీడీపీ), సానా సతీష్ బాబు (టీడీపీ), లింగమనేని రమేష్ (జనసేన), గుజరాత్ నుంచి నాలుగు స్థానాలు బీజేపీకే దక్కాయి. రాజుభాయ్ శుక్లా, మన్సిన్ పర్మార్, ముకేష్‌భాయ్ రత్వా, జితేంద్ర కంజారియాలు బీజేపీ నుంచి గెలిచారు. కర్ణాటకలో ఒక స్థానం ఎన్‌డీయేకు, మూడు స్థానాలు కాంగ్రెస్ (ఇండియా బ్లాక్)కు దక్కాయి. అవి మల్లికార్జున ఖర్గే (కాంగ్రెస్), మన్సూర్ అలీఖాన్ (కాంగ్రెస్), పవన్ ఖేరా (బీజేపీ), ఎం నాగరాజా (బీజేపీ), మధ్యప్రదేశ్ నుంచి 3 సీట్లు ఎన్‌డీయే కూటమికి దక్కాయి. తరుణ్ చుగ్, రాజనీష్ అగర్వాల్, ముకేష్ కేవత్‌లు బీజేపీ నుంచి గెలిచారు. రాజస్తాన్‌లో రెండు సీట్లు ఎన్‌డీయేకు, ఒకటి కాంగ్రెస్‌కు దక్కాయి. సతీష్ పూనియా (బీజేపీ), అల్కా గుర్జార్ (బీజేపీ), నీరజ్ దంగి (కాంగ్రెస్) గెలుపొందారు. తమిళనాడులో ఒక స్తానాన్ని కాంగ్రెస్ దక్కించుకుంది. టీవీకే మద్దతుతో కాంగ్రెస్ గెలిచింది. తమిళనాడు నుంచి కాంగ్రెస్ తరఫున ప్రవీణ్ చక్రవర్తి గెలిచారు. ఇక అరుణాచల్ ప్రదేశ్ నుంచి బీజేపీ తరఫున తాయ్ తగాక్, మణిపూర్ నుంచి అధికారిమయూమ్ శార్దా దేవి (బీజేపీ), మేఘాలయ నుంచి జేమ్స్ కే సంగ్మా (ఎన్‌పీపీ), మహారాష్ట్ర నుంచి రాజేంద్ర జైన్ (ఎన్‌సీపీ), ఒడిశా నుంచి దేవాశిస్ సమంత్ రాయ్ (బీజేపీ) గెలిచారు.

# దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడికి 30 యేళ్ల జైలు



**సియోల్, జూన్ 12:** దేశంలో మార్షల్ లా విధించిన కేసులో దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యేల్ ఇప్పటికే జీవిత ఖైదు అనుభవిస్తున్నారు. కాగా 2024 అక్టోబరులో ఉత్తర కొరియాలోకి డ్రోన్లు పంపినందుకు ఆయనకు మరో 30 యేళ్ల జైలు శిక్ష విధిస్తున్నట్లు దక్షిణ కొరియాలోని కోర్టు తీర్పు వెలువరించింది. కిమ్ సేనను రెచ్చగొట్టేందుకే ఆయన ఈ మేరకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొంది. చట్టవిరుద్ధంగా పార్లమెంట్‌ను తన గుప్పిట్లోకి తీసుకునేందుకు, నేతలను అరెస్టు చేసేందుకు, అనియంత్రిత అధికారాన్ని చెలాయించేందుకు ఆయన విధించిన 'మార్షల్ లా' విఫలమవడంతో ఓ సాకు సృష్టించుకోవడానికి ఈ చర్యలకు పాల్పడినట్లు వెల్లడించింది.

# ఆ పది శాతం సుంకాలకు ఫెడరల్ కోర్టు ఓకే

**వాషింగ్టన్, జనవరి 12:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు న్యాయస్థానంలో భారీ ఊరట లభించింది. ప్రపంచవ్యాప్తంగా దిగుమతి అయ్యే వస్తువులపై ట్రంప్ విధించిన 10 శాతం గ్లోబల్ సుంకాలను వాషింగ్టన్‌లోని ఫెడరల్ సర్క్యూట్ అప్పీల్స్ కోర్టు సమర్థించింది. ఆ సుంకాల వసూలును కొనసాగించవచ్చని కీలక తీర్పునిచ్చింది. గతేడాది భారత్ సహా అన్ని దేశాలపై ట్రంప్ భారీగా సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. వాటిని ఈ యేడాది ప్రారంభంలో అమెరికా సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆ వెంటనే ట్రేడ్ యాక్ట్ 1974లోని సెక్షన్ 122ను ఉపయోగించి జూలై 24 వరకు అమలులో ఉండేలా 10 శాతం తాత్కాలిక సుంకాలను ట్రంప్ విధించారు. రెండు వ్యాపార సంస్థలు ఇటీవల దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించగా..

అక్కడ ట్రంప్‌నకు ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం సుంకాలను నిర్ణయించే అధికారం కాంగ్రెస్‌కు మాత్రమే ఉంటుందని న్యూయార్క్‌లోని ఫెడరల్ కోర్టు స్పష్టం చేసింది. ట్రంప్ యంత్రాంగం దీనిపై అప్పీల్ చేయగా.. వారికి అనుకూలంగా న్యాయస్థానం తీర్పునిచ్చింది. కాగా.. ఈ కేసుపై సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఒమన్ తీరంలో మరో భారతీయ నౌకపై అమెరికా దాడి!

**మస్కట్,జూన్ 12:** ఒమన్ తీరంలో భారతీయ నావికులు ఉన్న వాణిజ్య నౌకలపై వరుస దాడులు కొనసాగుతుండటంతో అమెరికా తీరు పట్ల భారత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. గత 48 గంటల్లో రెండోసారి ఢిల్లీలోని అమెరికా సీనియర్ దౌత్యాధికారిని విదేశాంగ శాఖ పిలిపించి అధికారికంగా నిరసన తెలిపింది. ముందురోజు జరిగిన ఘటనలో 20 మంది భారతీయ సిబ్బంది ఉన్న ఓ వాణిజ్య నౌక దాడికి గురికావడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. అమెరికా అధికారి జేసన్ మీక్స్‌ను పిలిపించి భారత విదేశాంగ శాఖ తమ ఆందోళనలను నేరుగా తెలియజేసింది. గత దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మృతి చెందడంతో పరిస్థితులు ఒక్కసారిగా వేడెక్కాయి. ఒమన్ తీర ప్రాంతంలో నాలుగు రోజుల వ్యవధిలో భారతీయ సిబ్బంది ఉన్న మూడు వాణిజ్య నౌకలను అమెరికా నౌకాదళం లక్ష్యంగా చేసుకుందని భారత ప్రభుత్వం వెల్లడించింది. భారత నావికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. సెట్టెబెల్లో నౌకపై దాడి జరిగిన వెంటనే అమెరికా అధికారులకు గట్టి నిరసన తెలిపినట్లు వెల్లడించారు. ఇలాంటి దాడులు వెంటనే ఆగాలని, సమస్యల పరిష్కారానికి యుద్ధం కంటే చర్చలు, దౌత్య మార్గాలే సరైనవని భారత్ స్పష్టం చేసిందన్నారు. ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధిలో అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా నౌకాయానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని భారత్ కోరింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో పరిస్థితిని శాంతియుతంగా పరిష్కరించేందుకు అన్ని పక్షాలు సంభాషణల బాట పట్టాలని ఢిల్లీ పిలుపునిచ్చింది.

# సంక్షిప్త వార్తలు

## కోమాలో ఉన్న థాయ్ యువరాణి కన్నుమూత



**బ్యాంకాక్, జూన్ 12:** మూడేళ్లుగా కోమాలో ఉన్న థాయ్‌ల్యాండ్ యువరాణి బజ్రకితియాబా కన్నుమూశారు. ఆమె వయసు 47 ఏళ్లు. డిసెంబర్ 2022లో ఆమె స్పృహ కోల్పోయారు. గుండె పనితీరు రెగ్యులర్‌గా లేని కారణంగా ఆమె గుండె కండరాలకు మైక్రోప్లాస్మా ఇన్‌ఫెక్షన్ అయ్యింది. థాయ్‌ల్యాండ్ రాచకుటుంబం యువరాణి మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటించింది. రాజు వజిరలాంగ్‌కార్న్ పెద్ద కుమార్తె ఆమె. ఆ రాజుకు ఏడు మంది పిల్లలు ఉన్నారు. 1978లో డిసెంబర్ 7వ తేదీన తొలి భార్యకు ఆమె జన్మించారు. వైద్య బృందం ఆ యువరాణికి ఇంటెన్సివ్ కేర్ చికిత్స అందించింది. కానీ ఆమె క్రమంగా బలహీనమైనట్లు గుర్తించారు. చూలలోంగ్‌కార్న్ ఆస్పత్రిలో ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

**లక్నో,జూన్ 12:** ఇండిగో విమానానికి శుక్రవారం బాంబు బెదిరింపు వచ్చింది. లక్నో నుంచి ఢిల్లీ బయల్దేరాల్సిన విమానానికి బాంబు బెదిరింపు వచ్చిందని ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు. విమానం టేకాఫ్ కావడానికి కొద్ది నిమిషాల ముందు బాంబు బెదిరింపు వచ్చింది. సమాచారం అందుకున్న భద్రతాదళాలు వేగంగా స్పందించాయి. విమానాన్ని నిలిపివేశారు. విమానంలోని ప్రయాణికుల్ని, సిబ్బందిని దింపివేశారు. దూరంగా నిలిపి తనిఖీలు చేపడుతున్నారు. సీఐఎస్ఎఫ్ (సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్)తోపాటు స్థానిక పోలీసులు ఈ సెక్యూరిటీ ఆపరేషన్స్‌లో పాల్గొంటున్నారు.

## టాటాలను మళ్లీ తీసుకొస్తాం.. సిఎం సువేందు అధికారి



**కోల్‌కత్తా,జూన్ 12:** పశ్చిమ బెంగాల్‌లో పారిశ్రామిక పెట్టుబడులను పెంపొందించే దిశగా నూతన ముఖ్యమంత్రి సువేందు అధికారి అడుగులువేస్తున్నారు. సుమారు రెండు దశా బ్దాల క్రితం రాష్ట్రం నుంచి తరలివెళ్లిన టాటా గ్రూప్‌ను మళ్లీ వెనక్కి తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం కోల్‌కత్తాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "టాటాలను మేము తిరిగి బెంగాల్‌కు తీసుకు వస్తాం" అని ప్రకటించారు. సుమారు 18 ఏళ్ల క్రితం సింగూ ర్‌లో టాటా నానో కార్ల ఫ్యాక్టరీ ఏర్పాటుపై తలెత్తిన వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే.

## బంగ్లాలో శ్రీరాముడి విగ్రహ నిర్మాణపనులు నిలిపివేత



**ఢాకా,జూన్ 12:** బంగ్లాదేశ్‌లో నిర్మాణంలో ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద శ్రీరాముడి విగ్రహ పనులను అక్కడి అధికారులు నిలిపివేశారు. గైబాంధా జిల్లాలోని పలాష్‌బారి ప్రాంతంలోని శ్రీశ్రీ రాధా గోవింద, కాళీ ఆలయ ప్రాంగణంలో ఈ భారీ విగ్రహాన్ని నిర్మిస్తున్నారు. స్థానిక ఇస్లామిక్ సంస్థలు, మత ఛాందసవాద గ్రూపుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు ఆలయ నిర్వాహకులు ప్రకటించారు. ఈ నిర్ణయం బంగ్లాదేశ్‌లోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా చర్చనీయాంశమైంది.

## 160 యేళ్ల బంగ్లాను నివాసంగా ఎంపికచేసుకున్న సిఎం డికె



**బెంగళూరు,జూన్ 12:** కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తన అధికారిక నివాసం విషయంలో సంప్రదాయానికి భిన్నమైన నిర్ణయం తీసుకున్నారు. సాధారణంగా ముఖ్యమంత్రుల కోసం కేటాయించే కృష్ణ, కావేరి, అనుగ్రహ వంటి అధికారిక బంగ్లాలకు బదులుగా, 160 ఏళ్ల సుదీర్ఘ చారిత్రక నేపథ్యం కలిగిన కుమారకృప బంగ్లాను తన నివాసంగా, కార్యాలయంగా ఆయన ఎంపిక చేసుకున్నారు. ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కావేరి బంగ్లాలోనే నివాసం ఉంటుండటంతో, ఇటీవల ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డీకే శివకుమార్ ఈ ప్రత్యామ్నాయాన్ని ఎంచుకున్నారు.

# ఖొమేనీ అంత్యక్రియలు మరోసారి వాయిదా



**టెహ్రాన్,జూన్ 12:** ఇరాన్ సుప్రీం లీడర్ దివంగత అయ తుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు మరోసారి వాయిదా పడ్డాయి. అమెరికా ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఖమేనీ అంత్యక్రియలను జూన్ చివరి వరకు లేదా జూలై ఆరంభం వరకు వాయిదా వేస్తున్నట్లు టెహ్రాన్ మేయర్ ప్రకటించారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, భద్రతా కారణాలు, మొహర్రం మాసంలో ప్రజల సంతాప కార్యక్రమాలు ఉన్నందున ఈ అంత్యక్రియలను జూన్ 26 జూలై 5 మధ్య కాలానికి వాయిదా వేస్తున్నట్లు టెహ్రాన్ మేయర్ అలీరెజా జకాని ప్రకటించారు. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొదటి నెల అయిన ముహర్రం ప్రారంభంలో అంటే జూన్ ఆరంభంలో ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని నిర్వహించాలని ఇరాన్ భావించింది. అయితే, కర్బలా యుద్ధంలో (క్రీ.శ. 680) అమరులైన ప్రముఖ షియా నాయకుడు ఇమామ్ హుస్సేన్ స్మారకార్థం భక్తులు జరిపే వార్షిక సంతాప కార్యక్రమాలను పూర్తి చేసుకునేందుకు వీలుగా ముహర్రం తర్వాతే అంత్యక్రియల నిర్వహించాలని నిర్ణయించినట్లు మేయర్ అలీరేజా వెల్లడించారు.

# రాజీపడిన ప్రధాని - భరతమాత ముద్దుబిడ్డలను రక్షించలేరు

## నావికుల మృతికి మోడీపై రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ, జూన్ 12:** వాణిజ్య నౌకపై అమెరికా సైనిక దాడిలో ముగ్గురు భారతీయ నావికులు మరణించిన ఘటనపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. "రాజీపడిన ప్రధాని" భరతమాత ముద్దుబిడ్డలను రక్షి ంచలేరని, ఎందుకంటే వారి ప్రాణాలు తీసిన వారిని ఆగ్రహానికి గురిచేసే ధైర్యం లేదా శక్తి ఆయనకు లేదని రాహుల్ అన్నారు. 'ఎక్స్' వేదికగా ఈ మేరకు పోస్ట్ చేశారు. ఈ విషయంపై ప్రధాని మోడీ మౌనాన్ని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు ప్రశ్నించారు. "మూడు రోజుల్లో అంతర్జాతీయ జలాల్లో మూడు నౌకలపై జరిగిన అమెరికా దాడుల్లో ముగ్గురు భారతీయులు మరణించారు. కానీ మన 'రాజీపడిన ప్రధాని' మాత్రం... ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఏదైనా విదేశీ శక్తి ఒక భారతీయుడిని చంపినప్పుడు, ప్రధాని తప్పక స్పందించాలి. కానీ ఆయన ఒక్క మాట కూడా మాట్లాడలేరు. వచ్చే వారం జరగబోయే జి7 సమావేశంలో, మన నావికుల హత్య జరిగిన కొద్ది రోజులకే, మోడీ జీ నవ్వుతూ, ఆలింగనం చేసుకుంటూ, ఒప్పందాలపై సంతకాలు చేస్తారు. కానీ ఆ ముగ్గురు భారతీయుల గురించి మాత్రం ఆయన ఒక్క మాట కూడా మాట్లాడరు" అని మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. "రాజీపడిన ప్రధాని భరతమాత ముద్దు బిడ్డలను రక్షించలేరు, ఎందు కంటే ఆ బిడ్డల ప్రాణాలు తీసిన వారిని ఎదిరించే ధైర్యం గానీ, శక్తి గానీ ఆయనకు లేవు" అని గాంధీ పేర్కొన్నారు. ఒమన్ గల్ఫ్ లో ప్రయాణిస్తున్న ఎంటీ సెట్టెబెల్లో అనే వాణిజ్య నౌకపై అమెరికా సైన్యం జరిపిన దాడిలో ముగ్గురు భారతీయ నావికులు మరణించారు. కానీ దీనిపై ప్రధాని మోడీ ఇప్పటి వరకు ఏం మాట్లాడలేదు. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇసి-బిజెపి జుగల్‌బందీతోనే సీటు చోరీ.

ప్రధాని మోడీపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి మీనాక్షీ నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇరాన్‌తో ఒప్పందం కోసం 'యురేనియం'పై మెట్టు దిగిన ట్రంప్

**వాషింగ్టన్, జూన్ 12:** ఇరాన్‌తో డీల్ దాదాపు కొలిక్కి వచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. గతంలో కూడా ఆయన పలుమార్లు ఇలాంటి ప్రకటనలు చేసినప్పటికీ.. ఈసారి మాత్రం ఒప్పందం ఖరారయ్యే సంకేతాలే కన్పిస్తున్నాయి. ఇందు కోసం ట్రంప్ ఓ మెట్టు దిగి మరీ ఇరాన్ ప్రతిపాదనను అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా సంస్థ సంచలన కథనం వెల్లడించింది. ఇరాన్‌లో శుద్ధి చేసిన యురేనియం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ దేశం చేతుల్లో ఉండొద్దని ట్రంప్ గత కొంతకాలంగా డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. దాన్ని అమెరికాకు అప్పగించాలని లేదంటే నాశనం చేయాలని ఆయన అంతకుముందు చెప్పారు. అయితే, తాజా చర్చల్లో దీనిపై ట్రంప్ కాస్త తగ్గినట్లు తెలుస్తోంది. శుద్ధి చేసిన యురేనియంను ఇరాన్‌లోనే ఉంచేందుకు ఆయన అంగీకరించినట్లు సమాచారం. అయితే, అది ఐరాస ఇన్‌స్పెక్టర్ల పర్యవేక్షణలోనే ఉండాలని మెలిక పెట్టారట. ఇక, అణు కార్యక్రమాలపై టెహ్రాన్ ఎలాంటి చర్యలు చేపట్టాలన్నా.. అది అమెరికాతో రెండో డీల్ కుదిరిన తర్వాతేనని ట్రంప్ షరతు విధించినట్లు తెలుస్తోంది. తాజా అవగాహన ఒప్పందంలో భాగంగా 30 రోజుల్లోపు హార్మూజ్ జలసంధిని ఎలాంటి టోల్ రుసుములు లేకుండా నౌకల రవాణాకు అందుబాటులోకి తేవాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనికి ప్రతిగా.. అమెరికా ఈ జలమార్గంలో నిర్బంధాన్ని ఎత్తివేయనుంది. ఇక, హార్మూజ్‌ను తెరిచిన తర్వాత 60 రోజులపాటు ఇరాన్‌కు అగ్రరాజ్యం ఆంక్షల మినహాయింపు కల్పించనుందని తెలుస్తోంది.

## బంటుపల్లి కల్లాల్లో కుక్కల వీరవిహారం

**పెంపుడు కుక్కల దాడులతో గ్రామస్తుల్లో భయాందోళన -వారం రోజుల్లో మూడుసార్లు దాడులు.. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**



ఆనందపురం, జూన్ 12, ప్రభాతవార్త

ఆనందపురం మండలం బంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లమ్మగారి కల్లాల వద్ద పెంపుడు కుక్కల బెడద రోజురోజుకూ తీవ్రమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఆరు నెలలుగా కొన్ని కుక్కలు ఆ ప్రాంతంలో స్వేచ్ఛగా సంచరిస్తూ పాదచారులపై విచక్షణారహితంగా దాడులకు పాల్పడుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం, అక్కడ నివాసముంటున్న కొందరు వ్యక్తులు పందెం కోళ్లకు కాపలాగా కుక్కలను పెంచుతున్నారని, ఆ కుక్కలు అటువైపు వెళ్లే వారిని లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. కేవలం వారం రోజుల వ్యవధిలోనే మూడుసార్లు దాడులు జరగడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనమని పేర్కొంటున్నారు. ఇప్పటివరకు యడ్ల వర్షిత్ తో పాటు పదిమందికి పైగా వ్యక్తులు ఈ కుక్కల దాడులకు గురైనట్లు చెబుతున్నారు. దీంతో మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఆ ప్రాంతంలో సంచరించేందుకు భయపడుతున్న పరిస్థితి నెలకొంది. పంచాయతీ అధికారులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ కుక్కల యజమానుల్లో మార్పు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌లో రెండు మూడు సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్తులు వాపోతున్నారు. జనావాసాల మధ్య పందెం కోళ్ల పెంపకం జరుగుతుండగా, వాటి రక్షణ పేరుతో కుక్కలను పెంచి పాదచారులపై దాడి చేసేలా శిక్షణ ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పంచాయతీ, పోలీస్ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని కుక్కల బెడద నుంచి గ్రామ ప్రజలకు రక్షణ కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదకరంగా మారిన ఈ పరిస్థితిపై ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి

**ప్రపంచ రక్త దాన దినోత్సవంలో విమ్స్ డైరెక్టర్ మన్మధరావు**

ఆరిలోవ, జూన్ 12, ప్రభాతవార్త



యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (వి మ్స్) డైరెక్టర్ డాక్టర్ వి. మన్మధరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రపంచ రక్త దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని విమ్స్ ఆసుపత్రిలో పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా ఆస్పత్రి సిబ్బంది నిర్వహించిన అవగాహన ర్యాలీ ను ఆయన ప్రారంభించారు. రెండు కిలో మీటర్ల మేర జరిగిన ఈ ర్యాలీలో ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారికి సరైన సమయంలో రక్తం అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఈ రక్తం కొరత లేకుండా ఉండాలంటే ప్రజలు ముఖ్యంగా యువత రక్త దానం చేయటానికి ముందుకు రావాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయటం వలన ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నాం అనే మనసు సంతృప్తితో పాటు ఆరోగ్యవంతులుగా ఉండవచ్చునని తెలిపారు. ఒక్క యూనిట్ రక్తం ద్వారా ఆపదలో ఉన్న ముగ్గురిని రక్షించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రక్తదానంపై అవగాహనతో కూడిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విమ్స్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ మృదుల , డాక్టర్ హర్షిత తో పాటు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం



మాధవధార, జూన్ 12,ప్రభాతవార్త

మనబడి మన భవిష్యత్తులో భాగంగా పాఠశాలల పునః ప్రారంభం రోజున (2026 -27 విద్యా సంవత్సరం) జీవీఎంసీ మోడల్ ప్రాథమిక పాఠశాల బర్మా కాలనీ నందు ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రారంభం రోజున పండుగ వాతావరణంలో ప్రధానోపాధ్యాయిని కె వసంత కుమారి ఆధ్వర్యంలో జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు, స్కూల్ కమిటీ చైర్మన్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఏడి పరిధిలో నేడు పవర్ కట్

మాధవధార, జూన్ 12, ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్ లో మాధవధార, ఎన్ ఏ డి,రాజీవ్ నగర్ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు,విద్యుత్ నిర్వహణ పనుల నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో మాధవధార, కనకమహాలక్ష్మి గుడి వీధి,విజిత మార్ట్,అంబేద్కర్ కాలనీ, పాల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఎన్ ఏ డి,విమాన్ నగర్,సాకేత పురం,కరాస, మహాత్మ కాలనీ, వంశీ నగర్, ఉడా అపార్ట్మెంట్, గంగా గోదావరి అపార్ట్మెంట్,అప్పయ్య నగర్ ప్రాంతంలో శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## మానవ అక్రమ రవాణ నిర్మూలించడం అందరి బాధ్యత

మాధవధార, జూన్ 12, ప్రభాతవార్త




విశాఖలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ (శ్రావ్య శృతి అధ్వర్యంలో) నిర్వహించిన మానవ అక్రమ రవాణ నిర్మూలన కార్యక్రమంలో నార్త్ జోన్ జోనల్ కమిషనర్ బి.రాము పాల్గొన్నారు. మనుషుల అక్రమ రవాణా నిర్మూలనలో ప్రజలు అందరు భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నిర్మూలించవచ్చన్నారు. ఈ అక్రమ రవాణాలో పేద మధ్య తరగతి అమ్మాయిలు, మహిళలు ఎక్కువగా గురి అవుతున్నారని ఇందులో పిల్లల నడవడిక తల్లిదండ్రులు గమనించాలన్నారు. మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం ఎలా జరుగుతుంది, బాధితులకి పైన ఉండే ప్రభావాలు వంటి వాటిపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుండే పాఠశాలలో తల్లిదండ్రులకు కల్పించి పేరెంట్స్ మీటింగ్ ద్వారా ఇటువంటి విషయాలను పిల్లలకు చెప్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

## నేడు కళ్యాణిపాలెం ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

ఆనందపురం, జూన్ 12, ప్రభాతవార్త

పరదేశిపాలెం 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు సంబంధించిన కళ్యాణిపాలెం ఫీడర్‌లో నిర్వహణ పనులు చేపట్టనున్నందున శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. దీని కారణంగా బోయపాలెం, గంభీరం, కళ్యాణిపాలెం, యాతపేట కాలనీ, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, జేఎన్ఎన్‌యూఆర్‌ఎం కాలనీ తదితర ప్రాంతాల్లోని గృహ, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడనుంది చెప్పారు. వినియోగదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని విద్యుత్ అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకొని తమ పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించుకోవాలని విద్యుత్ శాఖ సూచించింది. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని విశాఖ (ఆపరేషన్) జోన్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.సింహాచలం నాయుడు కోరారు.

## 16 న గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు




పద్మనాభం, జూన్ 12, ప్రభాతవార్త

మండలంలో వివిధ గ్రామాలలో ఉన్న ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు ఈ నెల 16 న నిర్వహించనున్నట్లు మండల పశువైద్య అధికారి భాస్కరరావు చెప్పారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. వెంకటాపురం, రేవిడి,విజయనందపురం, చిన్నాపురం గ్రామాలలో గొర్రెల పెంపకం దారుల సంఘాల ఎన్నికలు జరుగనున్నట్లు అన్నారు. ఈ ఎన్నికల నిర్వాహణకు తమతో పాటు ఆనందపురం, దాకమర్రి, రెడ్డిపల్లి పశువైద్య అధికారులను నియమించినట్లు చెప్పారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమానికి తరలి వెళ్లిన వైకాపా శ్రేణులు

ఆరిలోవ జూన్ 12 ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 12 వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొల్లి హేమంత్ ఆధ్వర్యం లో పార్టీ నాయకులు పార్టీ నాయకులు, కార్యకర్తలు బైకులపై ఆటోలపై జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రీవెన్స్ విభాగం ప్రధాన కార్యదర్శి నక్క మండారెడ్డి, విశాఖ జిల్లా మున్సిపల్ విభాగం కార్యదర్శి కన్నేటి సుబ్బారెడ్డి, అల్లంపల్లి రాజుబాబు, సిటీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చొక్కాకుల అర్జున్,సిటీ యూత్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గుజ్జారి మురళి,సచివాలయ విభాగం అధ్యక్షులు మౌళి,కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు



పద్మనాభం, జూన్ 12,ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాలలో గత సంవత్సరం పదివ తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారిణి జ్ఞానవేణి ప్రోత్సాహకాలు అందించారు. అయితే 550 పైబడి మార్కులు సాధించిన పలు పాఠశాలలకి చెందిన 25 మంది విద్యార్థులకు ఈ ప్రోత్సాహకాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలును పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం బండారు అప్పలరాజు ,ఉపాధ్యాయులు గోపి,జి వి నారాయణ, ఆంజనేయ, కె జి బి వి ప్రిన్సిపాల్ గ్రేసలిల్లీ పాల్గొన్నారు.

## సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ఆరిలోవ, జూన్ 12, ప్రభాతవార్త



రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు నానా కష్టాలు పడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు స్థానిక 13వ వార్డు వైఎస్ఆర్సిపి వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో ఎం వి పి కాలనీ టీటీడీ కల్యాణ మండపం నుంచి ఇసుకతోట కృష్ణుడు గుడి వద్దక్కు "భారీ నిరసన ర్యాలీ" గా తరలివెళ్లారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టె కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేస్తుందని, ఈ యొక్క రాక్షస పాలనకు ప్రజలు త్వరలోనే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని అన్నారు. ఈ ర్యాలీలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గూడిపాటి విక్టర్, వానపల్లి ఈశ్వరరావు, సత్యాల సాగరికతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయవాడ సన్ షైనర్స్ అద్భుత విజయం

**కట్టుదిట్టమైన బౌలింగ్‌తో కాకినాడ పై సూపర్ విక్టరీ -బ్యాటింగ్లో రాణించిన అభినవ్ బౌలింగ్లో రాణించిన భరత్ -ఈ గెలుపుతో సీజన్లో మొదటి విజయం అందుకున్న విజయవాడ**



విశాఖపట్నం, జూన్ 12 ప్రభాతవార్త

విశాఖపట్నం( ఏ సి ఏ వి డి సి ఏ స్టేడియం) విశాఖపట్నం వేదికగా ఏపీఎల్ 2026 సీజన్ -5 , 4వ రోజు తొలి మ్యాచ్లో కాకినాడ కింగ్స్ మరియు విజయవాడ సన్ షైనర్స్ జట్లు తలపడ్డాయి మొదటిగా టాస్ గెలిచిన కాకినాడ కింగ్స్ ఫీల్డింగ్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు మొదట బ్యాటింగ్కు దిగిన విజయవాడ సన్ షైనర్స్ కు గత మ్యాచ్ సెంచరీహీరో అశ్విన్ తక్కువ పరుగులకే అవుట్ కావడంతో విజయవాడ జట్టుకు ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది అయినా మరో ఓపెనర్ అభినవ్ ప్రత్యర్థి బౌలర్లపై ఎదురు దాడి చేస్తూ 36 బంతుల్లో 49 పరుగులు నాలుగు ఫోర్లు రెండు సిక్సర్లతో వేగంగా పరుగులు సాధించాడు మిడిల్ ఆర్డర్లో వచ్చిన బ్యాటర్స్ కూడా అభినవకు సహకారం అందించారు ఇక చివరిలో జహీర్ అబ్బాస్ 11 బంతుల్లో 25 పరుగులు ఒక ఫోర్ మూడు సిక్సర్ ల తో చివరిలో మెరుపులు మిరిపించడం తో విజయవాడ సన్ షైనర్స్ జట్టు 20 ఓవర్లు ముగిసే సమయానికి 9 వికెట్ల నష్టానికి 202 పరుగులు సాధించింది. అటు కాకినాడ బౌలర్లలో గిరి ప్రసాద్ మూడు వికెట్లు ఆశిష్ రెండు వికెట్లు సాధించారు 203 పరుగులభారీ లక్ష్యం తో లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన కాకినాడ జట్టుకు ఆది నుంచి ఎదురు దెబ్బలు తగలడం ప్రారంభమయ్యాయి ఆ జట్టు టాప్ ఆర్డర్ ,మిడిల్ ఆర్డర్ బ్యాటర్లంతా చేతులెత్తేశారు దీనితో 10 ఓవర్లు ముగిసే సమయానికి కాకినాడ జట్టు ఐదు వికెట్ల నష్టానికి 78 పరుగులు మాత్రమే చేయగలిగింది మిడిల్ ఆర్డర్ బ్యాట్స్మెన్ లేకాజ్ రెడ్డి 33 బంతుల్లో 62 పరుగులు నాలుగు ఫోర్లు ఐదు సిక్సర్లతో మెరుపు ఇన్నింగ్స్ చేసిన కాకినాడ టీం విజయానికి చేరుకోలేకపోయింది కాకినాడ మరో బ్యాటర్ తపస్వి 25 బంతుల్లో 31 పరుగులు రెండు ఫోర్లు రెండు సిక్సర్లతో పర్వాలేదు అనిపించాడు మిగిలిన బ్యాటర్లంతా క్రీజ్ లోకి వచ్చి పెవిలియన్కు క్యూ కట్టారు. విజయవాడ బౌలర్లలో భరత్ 3 సిద్దార్థ, మోహన్, సుమిత్ రెండేసి వికెట్లు పడగొట్టారు దీంతో విజయవాడ జట్టు ఏపీఎల్ లో తొలి విజయాన్ని నమోదు చేసింది మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎం అభినవ్ ఎంపికయ్యారు

**దక్షిణ నియోజకవర్గ అభివృద్ధి పనులపై అధికారులతో**

## సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, జూన్ 12 ప్రభాతవార్త



దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా వివిధ అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించి, పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ముఖ్యంగా సీ పెర్ల్ ప్రాంతంలో సందర్శకుల సౌకర్యార్థం రిటైనింగ్ వాల్ నిర్మాణంతో పాటు వ్యూ పాయింట్ అభివృద్ధి, జాలరిపేటలో 150 షెడ్ల నిర్మాణం, వన్‌టౌన్ ప్రాంతంలోని టౌన్ హాల్ మరమ్మతులు మరియు అభివృద్ధి పనులు, లైట్ హౌస్ సుందరీకరణ, టౌన్ హాల్ పరిసర ప్రాంతాల్లో వ్యర్థాల తొలగింపు వంటి అంశాలపై సమీక్షించారు. అలాగే విక్టోరియా జంక్షన్‌లోని పాత రిజిస్ట్రార్ కార్యాలయ స్థలంలో కొత్త నిర్మాణాలు, రైతు బజార్ ఏర్పాటు, స్టేడియం కాంపౌండ్ వాల్‌కు ఆనుకుని షాపుల నిర్మాణం, ఎస్‌ఎల్ కెనాల్ అభివృద్ధి పనుల పురోగతి, జగదాంబ ప్రాంతంలోని క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ ఆధునీకరణ, సుందరీకరణ పనులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. అదేవిధంగా పూర్ణ మార్కెట్ ప్రాంతంలో వాటర్, గేట్లు, ప్రజలకు అవసరమైన టాయిలెట్ సదుపాయాల కల్పన, పొట్టి శ్రీరాములు మినీ స్టేడియం నిర్మాణం, వీసీపీటీఎల్ విస్తరణ కారణంగా 543 మంది మత్స్యకారులకు న్యాయం జరిగేలా తీసుకోవాల్సిన చర్యలు, సానిటేషన్‌కు సంబంధించిన వివిధ అభివృద్ధి పనులపై కూడా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడం తమ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఎస్. ఈ త్రినాథరావు పాల్గొనారు.

## రాష్ట్ర వ్యాప్తంగా విత్తనాల బంతులు తయారీ శిక్షణ

**అటవీ శాఖకు శిక్షణ ఇచ్చిన గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ -40 సంవత్సరాలుగా విత్తనాల బంతులు తయారు - పర్యావరణ హిత జీవన విధానం మీద శిక్షణ**



విశాఖపట్నం జూన్ 12,ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా విత్తనాల బంతులు తయారీ శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ చేపట్టింది. 40 సంవత్సరాలుగా విత్తనాల బంతులు తయారు చేయడం గురించి విద్యార్థులకు శిక్షణ ఇచ్చే గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా అటవీ శాఖ అధికారులకు శిక్షణ ఇచ్చారు . జూన్ అయిదవ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విజయవాడ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విత్తనాల బంతులు తయారు చేసిన కార్యక్రమంలో సైతం గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కీలకపాత్రదారిగా ఉన్నారు. వాస్తవానికి గడిచిన నెల రోజులుగా అటవీశాఖ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మే నెలలో 19 న జూమ్ మీటింగ్ ద్వారా ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ చలపతిరావు నేతృత్వంలో విత్తనాల బంతులు తయారు చేయడం కోసం చర్చించారు. తర్వాత 23వ తేదీన గుంటూరు లోని అటవీ శాఖ కార్యాలయం వద్ద సిసిఎఫ్ శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో గుంటూరు, తిరుపతి ప్రాంతాల డిఎఫ్ఒలు, సబ్ డిఎఫ్ఒ లు, రేంజర్ లు ఇతర సిబ్బంది కి. శిక్షణ ఇచ్చారు. అలాగే విశాఖపట్నం లో ఉత్తరాంధ్ర జిల్లాల అటవీ అధికారులకు చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఐ. కాశీ విశ్వనాథ్ రాజు నేతృత్వంలో జె వి రత్నం విత్తనాల బంతులు తయారు చేయడం గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే పాడేరు లో డిఎఫ్ఒ ఉమా మహేశ్వరి, చింతపల్లి లో డిఎఫ్ఒ నరసింహారావు, ఏలూరు లో డిఎఫ్ఒ సందీప్ రెడ్డి నేతృత్వంలో అటవీ శాఖ అధికారులకు నేరుగా వెళ్లి శిక్షణ ఇచ్చారు. అలాగే కడప ప్రాంతం అటవీశాఖ అధికారులకు సిసిఎఫ్ రఘువీర్ నేతృత్వంలో జూమ్ మీటింగ్ ద్వారా జెవి రత్నం విత్తనాల బంతులు తయారు చేయడం గురించి శిక్షణ ఇచ్చారు. కొండల్లో వేసే సీడ్ బాల్స్ విషయానికి వస్తే అత్యధికంగా పండ్లు ఇచ్చే నేరేడు, చింత, మామిడి, ఉసిరి, మర్రి, రావి, జువ్వి, బొడ్డ తదితర విత్తనాలకు ప్రాధాన్యత ఇవ్వాలి అని సంస్థ ప్రచారం చేస్తోంది. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ పర్యావరణ హిత జీవన విధానం మీద విద్యార్థులకు చాలా కాలంగా రెండు తెలుగు రాష్ట్రాలలో శిక్షణ ఇవ్వడం జరిగుతోంది. ప్రధానంగా పశుపక్ష్యాదులకు ఆహారాన్ని ఇచ్చే పండ్ల చెట్లను పెంచండి అని, వేసవి కాలంలో దాహార్తితో ఏ జీవి అంతరించి పోకుండా నీటి వసతి కల్పించాలి అని మట్టి పాత్రలు విద్యార్థులకు పంపిణీ చేస్తోంది. మన ఇంటి పిచ్చుకల పరిరక్షణకు గూళ్ళు పంపిణీ చేయడం, ధాన్యం కంకులతో కుచ్చులు తోరణాలు తయారీ విధానం మీద విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగుతోంది. పర్యావరణ దినోత్సవ "కాలమానిని " ముద్రించి విద్యా సంస్థలకు అందజేస్తోంది. తద్వారా ప్రతి దినోత్సవం గురించి సమాచారం, గోడ పత్రికను తయారు చేసి విద్యా సంస్థలకు అందజేసి ఆయా సంస్థలు నిరంతరం పలు వన్య ప్రాణుల రోజులు, గాలి, నీరు, భూమి దినోత్సవాలు నిర్వహించెలా. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కృషి చేస్తున్నారు.

## రుషికొండ సాగరతీరంలో యోగాంధ్ర

**నిత్య జీవితంలో యోగా భాగం కావాలి : జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**

విశాఖపట్నం జూన్ 12 (ప్రభాతవార్త



ప్రతి వ్యక్తి నిత్య జీవితంలో యోగా భాగం కావాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా యోగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తుండగా, అందులో భాగంగా శుక్రవారం ఉదయం రుషికొండ సముద్రతీరంలో పర్యాటక శాఖ మరియు ఆయుష్ శాఖ ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చీ, జాయింట్ కలెక్టర్ విద్యాదరి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి, యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తి మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి మరియు పిల్లల మానసిక ఎదుగుదలకు యోగా ఎంతో తోడ్పడుతుందన్నారు. ప్రస్తుత ఆధునిక సమాజ జీవితంలో మంచి ఆరోగ్యానికి యోగా ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 'యోగాంధ్ర' ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా యోగా వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. జూన్ 15న మూడసర్లోవ గోల్ఫ్ కోర్టు నందు, జూన్ 21న ఆర్ కె బీచ్ లో ప్రధాన వేడుకలు జరగనున్నాయన్నారు. ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సంగీత్ మాథుర్, జిల్లా టూరిజం అధికారి జె.మాధవి, ఆయుష్ శాఖ ఆర్ డి డి శ్రీనివాసులు, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివారం బీజేపీ బిఎల్ఏ-2ల శిక్షణ



గాజువాక,జూన్ 12,ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గ పరిధిలోని బీజేపీ బూత్ లెవెల్ ఏజెంట్-2 లకు ఈ ఆదివారం ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్, నియోజకవర్గ బిఎల్ఏ-1 కరణంరెడ్డి నరసింగరావు తెలిపారు. శ్రామికనగర్‌లోని వర్షిణి కళ్యాణ మండపంలో బీజేపీ గాజువాక నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ 15వ తేదీ నుంచి 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026' ప్రక్రియ ప్రారంభం కానుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మొత్తం 309 పోలింగ్ బూత్‌లకు బీజేపీ తరఫున బిఎల్ఏ-2 లను ఇప్పటికే నియమించినట్లు వెల్లడించారు. వీరందరికీ ఆదివారం ఉదయం 10 గంటలకు పాతకర్నవానిపాలెంలోని శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపం లో శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ శిక్షణా తరగతులను ఏజెంట్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దీనంకొండ కృష్ణంరాజు, జిల్లా కార్యదర్శి సోంబాబు, జిల్లా మీడియా ప్యానలిస్ట్ గూటూరు శంకరరావు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో కాంట్రాక్టు వైద్యుల భర్తీకి 17న ఇంటర్వ్యూలు

విశాఖపట్నం జూన్12,ప్రభాతవార్త

జిల్లాలో సెకండరీ హెల్త్ డైరెక్టర్ పరిధిలోని ఏ పీ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో ఖాళీగా వున్నా పలు వైద్య ఉద్యోగాలను కాంట్రాక్టు ప్రతిపదికనఈ నెల 17న భర్తీ చేయనున్నట్టు జిల్లా సెలక్షన్ కమిటీ చైర్మన్ కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ కేటగిరీ కి సంబందించి ఒక మత్తు వైద్యుడు ఇద్దరు జనరల్ మెడిసిన్, ఒక రేడియోలజీ, ముగ్గురు గైన కా లజీ, ఒక కంటి వైద్యుడు, ఒక చర్మ వైద్యుడు, ఒక జనరల్ సర్జరీ వైద్యడి పోస్ట్ తో పాటు ఖాళీగా ఉన్నా నాలుగు సివిల్ అసిస్టెంట్ సర్జన్ జనరల్ కేటగిరీ పోస్టులకు వాక్ -ఇన్ - రిక్రూట్మెంట్ పద్దతి లో నియామకాలు జరుపనున్నట్టు పేర్కొన్నారు. అర్హులైన ఆసక్తి గల వైద్యలు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ఈ నెల 17 తేదీ మధ్యాహన్నాం 2 గంటల లోపు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి వారి కార్యాలయం లేదా పెందుర్తి ప్రభుత్వ ఆసుపత్రి కి నేరుగా హాజరు కావాలన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం

**పబ్లిక్ గ్రీవెన్స్‌లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**

విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త:



దక్షిణ నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టే దిశగా జగదాంబ థియేటర్ వెనుక ఉన్న సూర్యాబాగ్ జోన్-4 కార్యాలయంలో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలు, వినతిపత్రాలను స్వీకరించి వాటిపై స్పందించారు. ప్రజలు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న తాగునీటి సరఫరా, డ్రైనేజీ, రహదారులు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిని శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో వెంటనే చర్చించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని ప్రాధాన్యతతో పరిశీలించి పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తోందని పేర్కొన్న ఆయన, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. "ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాం" అని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట..

**-తొలి రోజే పాఠ్యపుస్తకాల పంపిణీ అభినందనీయం: దాసరి శ్రీనివాస్**

పిఎం పాలెం, జూన్ 12, ప్రభాతవార్త



వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పునఃప్రారంభ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు గరే గురునాథ్, బీసీ సెల్ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, స్కూల్ కమిటీ సభ్యులు కొప్పాక రామకృష్ణ, కోరగంజి సూరిబాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తగా మొదటి తరగతిలో చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులతో, ఉపాధ్యాయులతో ముచ్చటించి విద్యాభివృద్ధిపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు పాఠశాలలు ప్రారంభమైన తొలి రోజే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పలు సంస్కరణలు అమలు చేస్తోందని చెప్పారు. విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేందుకు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలల పునఃప్రారంభానికి ఘన స్వాగతం

**విద్యార్థులకు పుస్తకాల పంపిణీ.. మధురవాడ లక్ష్మీపాలెం పాఠశాలలో అక్షరాభ్యాసం, విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం**



పిఎం పాలెం, జూన్ 12, ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు పునఃప్రారంభమైన సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలు, భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు సూచనల మేరకు మధురవాడ పరిధిలోని పీఎం పాలెం లక్ష్మీపాలెం ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆరో వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గరే గురునాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల గదుల పరిశుభ్రత, విద్యార్థులకు పూలతో స్వాగతం పలకడం, కొత్తగా చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం, 7వ, 8వ తరగతి విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థులకు తొలి రోజే పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రభుత్వం విద్యారంగానికి ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, కొరగంజి సూరిబాబు, కొప్పాక రామకృష్ణ, పోతిన నాయుడు, గవిడి సతీష్, పిల్లా రమేష్, తొత్తడ దాసు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం 13, జూన్ 2026


# లోకేష్‌ను కలిసిన చింతకాయల విజయ్

## రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేస్తానని వెల్లడి





**విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త:**

ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన చింతకాయల విజయ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు రాజ్యసభ సభ్యత్వం కల్పించి నమ్మకం ఉంచిన పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభ సభ్యుడిగా రాష్ట్ర ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలను పార్లమెంట్ వేదికగా సమర్థవంతంగా ప్రస్తావిస్తూ, తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని చింతకాయల విజయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. కేంద్రం--రాష్ట్రం మధ్య సమన్వయానికి తోడ్పడుతూ, రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని సాధించేందుకు కృషి చేయాలని, ప్రజల ఆకాంక్షలను రాజ్యసభలో బలంగా వినిపించాలని విజయ్‌కు సూచించినట్లు తెలిసింది.

## వికసిత్ భారత్ నిర్మాణానాకి

# నైపుణ్యమే పునాది

- యువతకు అవకాశాల కల్పనలో ఏపీతో భాగస్వాములు కావాలి: మంత్రి నారా లోకేష్




**విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త :**

వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, నైపుణ్యం కలిగిన మానవ వనరుల ద్వారానే దేశం, రాష్ట్రం పోటీ సామర్థ్యాన్ని పెంచుకోగలవని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్లో నిర్వహించిన 'డిజీ 100ఎక్స్ ఆంధ్రప్రదేశ్' సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.



ప్రపంచం వేగంగా మారుతోందని, కృత్రిమ మేధస్సు (ఏఐ) పరిశ్రమల స్వరూపాన్ని మార్చేస్తోందని మంత్రి తెలిపారు. భూమి, సహజ వనరులు లేదా మూలధనం కంటే ప్రతిభే భవిష్యత్ పోటీ సామర్థ్యానికి అసలైన బలమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నో దశాబ్దాలుగా ప్రపంచానికి అత్యుత్తమ ప్రతిభను అందిస్తోందని, రాష్ట్ర ప్రజలే తమ గొప్ప సంపద అని ఆయన అన్నారు. విద్య అంటే కేవలం డిగ్రీలు అందించడం కాదని, జీవితాంతం నేర్చుకునే ప్రక్రియకు పునాది వేయడమే లక్ష్యమని లోకేష్ చెప్పారు. ఈ నేపథ్యంలో మరో రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి పోర్టల్‌ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఏఐ, సెమీకండక్టర్లు, డేటా సెంటర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, ఏరోస్పేస్ వంటి భవిష్యత్ రంగాలకు అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలు ప్రతిభ, పరిశోధన, ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారాయని పేర్కొన్న మంత్రి, ఏఐ వల్ల ఉద్యోగాలు తగ్గవని, కొత్త అవకాశాలు మరింతగా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ఏఐ ఆధారిత విద్య, పరిశోధన, పాలన, ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రంగా (తరువాయి 8వ పేజీలో)

## విమల విద్యాలయం

# పునరుద్ధరణ హర్షణీయం



- ఉక్కునగర ప్రజల కల సాకారమైంది
- పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే పల్లా

**గాజువాక, జూన్ 12,ప్రభాతవార్త :**

ప్రతిష్ఠాత్మక విమల విద్యాలయాన్ని ప్రభుత్వ పాఠశాలగా పునరుద్ధరించడం హర్షణీయమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్ ఆర్థిక ఇబ్బందుల వల్ల మూతపడే స్థితికి చేరిన ఈ పాఠశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో.. శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిషేక్ కిషోర్, డీఈఓ ప్రేమ్‌కుమార్‌లతో కలిసి ఎమ్మెల్యే పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, విద్యాబోధన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉపాధ్యాయుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు పాఠశాల పునరుద్ధరణకు సానుకూలంగా నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. సమస్య పరిష్కారం కోసం గత ఏడాది కాలంగా కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామిని, ఎంపీ శ్రీభరత్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలను కలిసి 30కి పైగా వినతిపత్రాలు (తరువాయి 8వ పేజీలో)

# నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు

- చిన్న గొలుగొండపేటలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ
- రైతులకు రాయితీపై వరి విత్తనాల పంపిణీ

**నాతవరం (చిన్న గొలుగొండపేట):**

అనకాపల్లి జిల్లా నాతవరం మండలం చిన్న గొలుగొండపేట గ్రామంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో తాండవ చైర్మన్ కరక సత్యన్నారాయణ మరియు వారి మిత్రుల సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను స్పీకర్ అయ్యన్నపాత్రుడు తన చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం వ్యవసాయ శాఖ



ఆధ్వర్యంలో రైతులకు రాయితీపై వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మహాకార్యక్రమంలో భాగస్వాములైన (తరువాయి 8వ పేజీలో)

## నర్సీపట్నంలో సురభి

# నాటకాల వైభవం

- ఈ నెల 14న 'మాయాబజార్'
- 15న 'శ్రీ పద్మావతి శ్రీనివాస కళ్యాణం' ప్రదర్శనలు



**నర్సీపట్నం, జూన్ 12, ప్రభాతవార్త :**

నర్సీపట్నం ప్రజలకు అరుదైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక విందుగా సుప్రసిద్ధ సురభి నాటక సంస్థ భారీ పౌరాణిక నాటక ప్రదర్శనలను నిర్వహించనుంది. నర్సీపట్నంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జూన్ 14, 15 తేదీలలో తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఆంధ్రప్రదేశ్ (తరువాయి 8వ పేజీలో)

## విశాఖ భవిష్యత్‌కు

# వీఎంఆర్‌డీఏ మెగా బ్లూప్రింట్

- 66.30 లక్షల జనాభా అవసరాలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్-2041
- 1,241 అభ్యంతరాల పరిశీలన అనంతరం ప్రభుత్వానికి సమర్పణ



**విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త :**

విశాఖపట్నం మహానగర ప్రాంతాన్ని దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందే ఆర్థిక, పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించిన సవరించిన మాస్టర్ ప్లాన్--2041ను వీఎంఆర్‌డీఏ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ప్రజల నుంచి వచ్చిన 1,241 అభ్యంతరాలు, సూచనలను విశ్లేషించి, వాటిలోని 339 ప్రత్యేక అంశాలను సవివరంగా పరిశీలించిన అనంతరం అవసరమైన మార్పులు, చేర్పులు చేసి తుది ముసాయిదాను సిద్ధం చేశారు. ఈ ప్రణాళికను వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్ ఐఏఎస్, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ కు వెలగపూడి సచివాలయంలో శుక్రవారం సమర్పించారు.

2041 నాటికి సుమారు 66.30 లక్షల జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ బృహత్ ప్రణాళికలో నివాస, వాణిజ్య, మిశ్రమ వినియోగ, పారిశ్రామిక, రవాణా, వినోదం, ప్రజా (తరువాయి 8వ పేజీలో)



## ఎబోలా ఎలర్ట్

## అప్రమత్తంగా ఉండాలని

# ఆరోగ్య నిపుణుల హెచ్చరిక

- ప్రభావిత దేశాల నుంచి వచ్చిన వారిపై ప్రత్యేక నిఘా అవసరం..
- పరిశుభ్రత, స్వీయ నియంత్రణతోనే రక్షణ

**విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త :**

ఆఫ్రికా దేశాలైన కాంగో, ఉగాండా తదితర ప్రాంతాల్లో ఎబోలా వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో ప్రపంచ దేశాలు అప్రమత్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం కూడా ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చిన ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచిస్తూ అడ్వైజరీ జారీ చేసింది. ప్రస్తుతం దేశంలో ఎబోలా కేసులు నమోదు కాకపోయినా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

ఎబోలా వ్యాధి అత్యంత ప్రమాదకరమైన వైరల్ వ్యాధిగా గుర్తింపు పొందింది. ఈ వ్యాధిలో మరణాల శాతం 25 నుంచి 90 శాతం వరకు నమోదైన (తరువాయి 8వ పేజీలో)

## విధి నిర్వహణలో అసువులు బాసిన


# అమరవీరులకు ఘన నివాళి



**గాజువాక, జూన్ 12, ప్రభాతవార్త:**

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉక్కు అమరవీరులకు గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి గారు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్మికులు పాల్గొని అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డి. ఆదినారాయణ గారు, రమణమూర్తి గారు, రామస్వామి గారు, పి.వి. సురేష్ గారు, రాయపు అనిల్ గారు, డి.వి. రమణ రెడ్డి గారు, పులి వెంకటరమణ రెడ్డి గారు, దొమ్మేటి అప్పారావు గారు, పరదేశి గారు, ఎంపడ వెంకటస్వామి గారు, నీలాపు అప్పన్న గారు, నెల్లి అప్పలరాజు గారు, త్రినాథ్ రెడ్డి గారు, పాలిసెట్టి మహేష్ గారు, గురునాథ్ గారు తదితరులు పాల్గొని ఉక్కు అమరవీరులకు పుష్పాంజలి ఘటించారు. "ఉక్కు కార్మికుల త్యాగం చిరస్మరణీయం... వారి సేవలను సమాజం ఎప్పటికీ మరవదు."

## విశాఖ పోర్ట్‌లో ఐఈఎస్ ట్రైనీ అధికారుల శిక్షణ విజయవంతం



'మారిటైమ్ ఎకానమీ అండ్ పోర్ట్ మేనేజ్‌మెంట్'పై ఐదు రోజుల ప్రత్యేక కార్యక్రమం ముగింపు

8లో



మనబడి-మన పండుగ కార్యక్రమంలో

## విద్యార్థులతో మమేకమైన డిఇఓ "అప్పారావు నాయుడు ".!

యూనిఫామ్ ధరించి పాఠశాల ప్రత్యక్షం.!

8లో

## కూటమి మోసాలపై

# గాజువాకలో వైసీపీ శంఖారావం

### 5 వేల మందితో భారీ ర్యాలీ



**గాజువాక, జూన్ 12, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం గాజువాక నియోజకవర్గంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంలో వేలాది మంది కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సుమారు ఐదు వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టో, బాండ్ పేపర్లు, డీఎస్సీ భూతం ప్రతిరూపాలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు, వైసీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు తిప్పల నాగిరెడ్డి, గాజువాక నియోజకవర్గ పరిశీలకుడు పసుపులేటి బాలరాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ హాజరయ్యారు. ర్యాలీ ప్రారంభానికి ముందు బాబు జగ్జీవన్ రామ్, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ ర్యాలీగా ప్రధాన వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు.

ఈ నిరసన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, వార్డు పరిశీలకులు, అనుబంధ విభాగాల నాయకులు, (తరువాయి 8వ పేజీలో)

## నెహ్రూను అధిగమించిన

# ప్రధాని మోదీ

ఏపీ బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి

- 4,399 రోజుల పాలనతో దేశంలో కీలక మార్పులు...
- 12 ఏళ్ల సుపరిపాలనలో ప్రపంచపటంలో భారత్ కి ప్రత్యేక గుర్తింపు



**విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త :**

భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రధానిగా 4,399 రోజుల పదవీకాలం పూర్తి చేసుకుని, వరుసగా ప్రధానిగా పనిచేసిన మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను అధిగమించి, స్వతంత్ర భారత చరిత్రలో రెండవ అత్యధిక కాలం సేవలందించిన ప్రధానిగా నిలిచారని ఏపీ బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి తెలిపారు.

2014 మే 26న బాధ్యతలు స్వీకరించిన మోదీ, 2019, 2024 ఎన్నికల్లో వరుస విజయాలతో మూడోసారి ప్రధానిగా కొనసాగుతున్నారు. గత 12 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ 2 ట్రిలియన్ డాలర్ల నుంచి 4 ట్రిలియన్ డాలర్లకు చేరి ప్రపంచంలో 4వ స్థానానికి ఎదిగిందన్నారు. మౌలిక సదుపాయాల విస్తరణ, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, (తరువాయి 8వ పేజీలో)

# విశాఖకు చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం

- కార్యకర్తలతో మమేకమైన మంత్రి..
- అభివృద్ధి లక్ష్యాల సాధనకు కలిసి పనిచేద్దామని పిలుపు

**విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త :**

విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఉదయం విశాఖపట్నం చేరుకున్నారు. విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు కూటమి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. .టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, (తరువాయి 8వ పేజీలో)







## వికసిత్ భారత్ నిర్మాణానికి నైపుణ్యమే పునాది

(7వ పేజీ తరువాయి)

తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందని చెబుతూ, "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, బ్రాండ్ సీబీఎన్, డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్" ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకతలని వ్యాఖ్యానించారు. దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, గాజు, డ్రోన్లు, ఉక్కు, ఆటోమొబైల్, ఫార్మా, డేటా సెంటర్లు వంటి అనేక రంగాల్లో భారీ పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు.

యువతకు విస్తృత అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఫిషరీస్, ఆక్వాకల్చర్, ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, ఏరోస్పేస్, డేటా సెంటర్లు, ఫార్మాస్యూటికల్స్ తదితర రంగాల్లో ఈ క్లస్టర్లు ఏర్పాటు కానున్నాయని చెప్పారు.

విద్యార్థులు అపజయాలకు కుంగిపోవద్దని సూచించిన మంత్రి, తాను తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు ఓడిపోయానని, అయితే దానిని పాఠంగా తీసుకుని కృషి చేసి విజయాన్ని సాధించానని గుర్తు చేశారు. యువత తమ లక్ష్యాల సాధనలో పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డీజీ సంస్థ వ్యవస్థాపకుడు, సీఈవో హేమంత్ సహల్, విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్, అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా. సంగీత రెడ్డితో పాటు విద్యారంగ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, వివిధ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో సురభి నాటకాల వైభవం

(7వ పేజీ తరువాయి)

శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవతో, శ్రీ వినాయక నాట్యమండలి (సురభి) వారిచే ఈ ప్రదర్శనలను అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నారు. జూన్ 14వ తేదీ సాయంత్రం 5 గంటలకు 'మాయాబజార్' నాటకం, జూన్ 15వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు 'శ్రీ పద్మావతి శ్రీనివాస కళ్యాణం' నాటకం ప్రదర్శించనున్నారు.

భారీ సినీ సెట్టింగ్స్, ఆధునిక సాంకేతిక విలువలు, అద్భుతమైన రంగస్థల విన్యాసాలతో ప్రేక్షకులను అలరించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ముఖ్యంగా శ్రీవారి చరిత్ర, మహిమలను కళ్లకు కట్టినట్లు చూపించే విధంగా 'శ్రీ పద్మావతి శ్రీనివాస కళ్యాణం' నాటకాన్ని రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, సురభి నాటకాలకు దశాబ్దాల చరిత్ర ఉందని, ఒకప్పుడు వాటిని వీక్షించేందుకు ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లేవారని గుర్తు చేశారు. అలాంటి అరుదైన అవకాశం ఇప్పుడు నర్సీపట్నం ప్రజలకు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ రెండు రోజుల ప్రదర్శనలను ప్రజలు, మహిళలు, శ్రీవారి భక్తులు పెద్ద సంఖ్యలో వీక్షించి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేవాదాయ శాఖ, స్థానిక ప్రముఖుల సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య నిపుణుల హెచ్చరిక

(7వ పేజీ తరువాయి)

సందర్భాలు ఉన్నాయని వైద్య వర్గాలు పేర్కొంటున్నాయి. జ్వరం, తీవ్రమైన అలసట, కండరాల నొప్పులు, తలనొప్పి, గొంతు నొప్పి వంటి లక్షణాలతో ప్రారంభమయ్యే ఈ వ్యాధి, తర్వాత వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, కాలేయం, మూత్రపిండాల పనితీరుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

ప్రభావిత ప్రాంతాల్లోని గబ్బిలాలు, అడవి జంతువులు వైరస్‌కు ప్రధాన వాహకాలుగా భావిస్తున్నారు. వైరస్ సోకిన వ్యక్తుల రక్తం, శరీర ద్రవాలు లేదా కలుషిత వస్తువుల ద్వారా కూడా వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందువల్ల విదేశాల నుంచి వచ్చిన వారిలో అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయాల్లో పర్యవేక్షణ చర్యలను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా ప్రభావిత దేశాల నుంచి వచ్చిన ప్రయాణికులు కనీసం 21 రోజుల పాటు ఆరోగ్య పరిస్థితిని గమనించుకోవాలని ఆరోగ్య వర్గాలు సూచిస్తున్నాయి. ప్రజలు పుకార్లను నమ్మకుండా అధికారిక సమాచారం ఆధారంగా మాత్రమే స్పందించాలని కోరుతున్నారు. చేతులను తరచూ శుభ్రం చేసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, మాంసాహార పదార్థాలను బాగా ఉడికించి తీసుకోవడం, అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో ప్రత్యక్ష సంబంధాన్ని నివారించడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. అవసరమైతే జిల్లాల వారీగా ప్రత్యేక ఐసోలేషన్, అత్యవసర వైద్య సదుపాయాలను సిద్ధం చేయాలని కూడా అభిప్రాయపడుతున్నారు.

ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు డా. ఎం.ఆర్.ఎన్. వర్మ మాట్లాడుతూ, ఎబోలా విషయంలో ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, అయితే స్వీయ నియంత్రణ, పరిశుభ్రత, అప్రమత్తతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విదేశాల నుంచి వచ్చే వారిపై ఆరోగ్య పర్యవేక్షణ పెంచాలని, ఆరోగ్య శాఖ సూచనలను ప్రజలు తప్పకుండా పాటించాలని ఆయన పేర్కొన్నారు. "భయం వద్దు... జాగ్రత్తలే ముద్దు. వ్యక్తిగత స్వీయ నియంత్రణే ఆరోగ్య రక్ష" అని డా. వర్మ అన్నారు.

### గ్రీన్ వైజాగ్ - హెల్తీ వైజాగ్‌కు

## జీవీఎంసీ మెగా ప్లాన్

**రూ.10.97 కోట్లతో 60 థీమ్ పార్కులు.**

**ప్రతి సోమవారం 'సైక్లింగ్ డే', నగరంలో హెరిటేజ్ వాకింగ్ ట్రాక్‌లు**

విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త :




విశాఖ నగరాన్ని పచ్చదనం, ఆరోగ్యకర జీవనశైలి, పర్యావరణహిత రవాణా, వారసత్వ పరిరక్షణకు ఆదర్శ నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో జీవీఎంసీ పలు వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. "గ్రీన్ వైజాగ్ -- హెల్తీ వైజాగ్" నినాదంతో నగరవ్యాప్తంగా రూ.10.97 కోట్ల వ్యయంతో 60 థీమ్ పార్కుల అభివృద్ధి, ప్రతి సోమవారం 'సైక్లింగ్ డే' అమలు, ప్రత్యేక సైక్లింగ్ ట్రాక్‌లు, హెరిటేజ్ వాకింగ్ ట్రాక్‌ల ఏర్పాటు చేపడుతున్నట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. నగరంలోని అన్ని జోన్లలో ప్రస్తుతం ఉన్న పార్కులను ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దుతూ ప్రకృతి, ఫిట్‌నెస్, అడ్వెంచర్, చిన్నారుల వినోదం వంటి ప్రత్యేక అంశాలతో 60 థీమ్ పార్కులను అభివృద్ధి చేయనున్నారు. వీటిలో వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు, యోగా జోన్‌లు, ఫౌంటెన్లు, సీసీటీవీ పర్యవేక్షణ, సౌర విద్యుత్ లైటింగ్, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించనున్నారు. ప్రజల్లో ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించేందుకు ప్రతి సోమవారాన్ని "సైక్లింగ్ డే"గా పాటించాలని జీవీఎంసీ నిర్ణయించింది. అధికారులు, ఉద్యోగులు కార్యాలయాలకు సైకిళ్లపై రావాలని సూచించడంతో పాటు ప్రజలు కూడా స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరింది. సైక్లింగ్ సంస్కృతిని ప్రోత్సహించేందుకు సాగర్‌నగర్ బీచ్ సమీపంలో రూ.2 కోట్లతో 700 మీటర్ల బీచ్ ఫ్రంట్ సైకిల్ ట్రాక్, ఆరిలోవ ప్రాంతంలో రూ.3 కోట్లతో 5.2 కిలోమీటర్ల సిటీ సైకిల్ ట్రాక్ అభివృద్ధి చేయనున్నారు. ఈ ట్రాక్‌లు ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడనున్నాయి.

ఇక విశాఖ నగర వారసత్వ సంపదను ప్రజలకు చేరువ చేసేందుకు పూర్ణా మార్కెట్ నుంచి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వరకు రూ.42 లక్షలతో 1.2 కిలోమీటర్ల హెరిటేజ్ వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేశారు. వారసత్వ కట్టడాల చరిత్రను తెలియజేసే సమాచార బోర్డులు, దిశా నిర్దేశక సూచికలు, ప్రత్యేక సదుపాయాలతో ఈ ట్రాక్‌ను త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ, "విశాఖ నగర పచ్చదనం, ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, వారసత్వ సంపద అభివృద్ధి పరస్పర అనుబంధ అంశాలు. విశాఖను నివసించడానికి అత్యుత్తమమైన, ఆరోగ్యవంతమైన, స్ఫూర్తిదాయక నగరంగా తీర్చిదిద్దడమే జీవీఎంసీ లక్ష్యం. గ్రీన్ వైజాగ్ -- హెల్తీ వైజాగ్ కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి" అని పిలుపునిచ్చారు.

# విశాఖకు చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం

(7వ పేజీ తరువాయి)

ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, సుందరపు విజయ్‌కుమార్, విష్ణుకుమార్ రాజు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, పార్టీ నాయకుడు నాగ జగదీశ్వరరావు తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి మంత్రికి స్వాగతం తెలిపారు. విమానాశ్రయంలో పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలతో మంత్రి లోకేష్ ఆప్యాయంగా మాట్లాడారు.

వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, పార్టీ బలోపేతం, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యకర్తలు





మంత్రి లోకేష్‌తో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడగా, ఆయన అందరినీ ఆప్యాయంగా పలకరించారు.

మంత్రి రాకతో విమానాశ్రయ ప్రాంగణంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. విశాఖ పర్యటనలో భాగంగా మంత్రి నారా లోకేష్ పలు అధికారిక కార్యక్రమాలు, విద్యా, ఐటీ రంగాలకు సంబంధించిన సమావేశాల్లో పాల్గొననున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# విద్యార్థులతో మమేకమైన డిఇఓ 'అప్పారావు నాయుడు'.!

### యూనిఫామ్ ధరించి పాఠశాల ప్రత్యక్షం.!

చోడవరం, జూన్ 12, ప్రభాతవార్త:

అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు జిల్లా స్థాయి అధికారే అయినప్పటికీ ఓ సాదా సీదా వ్యక్తి లా పిల్లలు తో మమేకమై పోయారు. ప్రభుత్వం అందజేసిన యూనిఫాంను ధరించి మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులతో పాటు తరగతి గదుల్లో ప్రత్యక్షమయ్యారు.పిల్లలు తో సందడి చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.పాఠశాలల పునఃప్రారంభం లో భాగంగా శుక్రవారం చోడవరం బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు.మన బడి-మన పండుగ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.పిల్లలుతో కలియ తిరిగారు.వారి చెంతనే కూర్చొని సరదాగా గడిపారు.ప్రైవేటు కాన్వెంట్ ల నుంచి వచ్చి ఇక్కడ ప్రవేశం పొందిన స్టూడెంట్స్ తో కాసేపు ముచ్చటించారు.సర్కార్ బడుల్లో నే నాణ్యమైన విద్య అందుతుందని ఈ సందర్భంగా పిల్లలను అవగాహన కల్పించారు.గత విద్యాసంవత్సరం లో సాధించిన పది ఫలితాలే ఇందుకు ఉదాహరణ గా చెప్పుకొచ్చారు.స్కూల్ రీ ఓపెనింగ్ ను పురస్కరించుకుని విద్యార్థినులకు చాక్లెట్, బిస్కట్లను స్వయంగా అందజేశారు.పిల్లకు గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. క్రమశిక్షణతో మెలగాలని సూచించారు.మంచి విద్యను అభ్యసించి ఉన్నతంగా ఎదగాలని ఆశీర్వదించారు. డిఈఓ నిరాడంబరత,నడవడికను అంతా నిశితంగా గమనిస్తూ తదేకంగా చూస్తూ ఉండిపోయారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డీఈవో గిడ్డి అప్పారావు నాయుడును ట్విట్టర్లో అభినందించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులుతో పాటు ఉపాధ్యాయులు సంతోష్ వ్యక్తం చేశారు.

# విశాఖ పోర్ట్‌లో ఐఈఎస్ ట్రైనీ అధికారుల శిక్షణ విజయవంతం

### 'మారిటైమ్ ఎకానమీ అండ్ పోర్ట్ మేనేజ్‌మెంట్'పై ఐదు రోజుల ప్రత్యేక కార్యక్రమం ముగింపు

విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త :

భారత ఆర్థిక సేవ (ఐఈఎస్) ట్రైనీ అధికారుల కోసం విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రోజుల "మారిటైమ్ ఎకానమీ అండ్ పోర్ట్ మేనేజ్‌మెంట్" శిక్షణా కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా పోర్టు పరిపాలనా భవనంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో శిక్షణార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఈ నెల 8న పోర్ట్ చైర్‌పర్సన్ జె.ఎస్. బింద్రా ప్రారంభించారు. సముద్ర రంగం, పోర్టు నిర్వహణ, లాజిస్టిక్స్, మౌలిక సదుపాయాల అభివృద్ధి, బ్లూ ఎకానమీ, దేశ సముద్రాభివృద్ధికి సంబంధించిన విధానాలపై ట్రైనీ అధికారులకు సమగ్ర అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

ఐదు రోజుల పాటు సాగిన శిక్షణలో మారిటైమ్ ఇండియా విజన్--2030, మారిటైమ్ అమృత్ కాల్ విజన్--2047, సముద్ర అనుసంధానం, బ్లూ ఫైనాన్స్, పర్యావరణ నిర్వహణ, డ్రెడ్జింగ్, క్రూయిజ్ టూరిజం, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపీపీ), రైల్వే--రోడ్డు అనుసంధానం వంటి కీలక అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. శిక్షణలో భాగంగా అధికారులు విశాఖపట్నం పోర్ట్ అథారిటీతో పాటు హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్లోని వివిధ విభాగాలను సందర్శించి పోర్టు కార్యకలాపాలు, నౌకా నిర్మాణం, సముద్ర మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్ వ్యవస్థలపై ప్రత్యక్ష అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ, రిసెర్చ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ డెవలపింగ్ కంట్రీస్, రైల్వే బోర్డు, రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ, ముంబై పోర్ట్ అథారిటీ, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్కు చెందిన నిపుణులు, విద్యావేత్తలు శిక్షణ తరగతులు నిర్వహించారు.

శిక్షణా కార్యక్రమం అత్యంత సమర్థవంతంగా నిర్వహించినందుకు ట్రైనీ అధికారులు పోర్టు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. సిద్ధాంత పరిజ్ఞానంతో పాటు ఫీల్డ్ అనుభవం కలగలిపిన ఈ కార్యక్రమం ద్వారా పోర్టు రంగంపై సమగ్ర అవగాహన పెరిగిందని పేర్కొన్నారు. ముగింపు కార్యక్రమంలో పోర్ట్ చైర్‌పర్సన్ జె.ఎస్. బింద్రా, ప్రధాన విజిలెన్స్ అధికారి అరుణ్ ప్రసాద్ టి., కార్యదర్శి ఎం. శంకరబాబు ట్రైనీ అధికారులకు సర్టిఫికెట్లు అందజేశారు. భవిష్యత్తులో వారు తమ విధుల్లో ఉత్తమ విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట

(7వ పేజీ తరువాయి)

వారిని అభినందించారు. భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన ఇద్దరు మహానుభావుల విగ్రహాలను ఆవిష్కరించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతి భారతీయుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన ఆలోచనలు నేటికీ దేశానికి మార్గదర్శకమని కొనియాడారు. అలాగే బాబు జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య, సాధికారతతో పాటు సమాజంలో చివరి వ్యక్తి అభివృద్ధి చెందితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ ఇద్దరు నాయకులు తమ జీవితాలతో నిరూపించారని, యువత వారిని ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

?నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పీకర్ స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో సంక్షేమం మరియు అభివృద్ధి కోసం సుమారు 11 వందల కోట్ల రూపాయలు తీసుకురావడం జరిగిందని, రానున్న మరో రెండేళ్లలో ఇంకో వెయ్యి కోట్ల రూపాయల నిధులను తీసుకువస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఒక్క నాతవరం మండలంలోనే ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, ఉపాధి హామీ, ఆర్డబ్ల్యూఎస్, సమగ్ర శిక్ష, ఇరిగేషన్ తదితర పలు శాఖల ద్వారా సుమారు రూ. 70 కోట్ల 44 లక్షల వ్యయంతో 500 అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. అలాగే చిన్న గొలుగొండ పంచాయతీ పరిధిలో 5 రోడ్లు, పంచాయతీ భవనం, ఇరిగేషన్ పనులు, వాటర్ ట్యాంక్ నిర్మాణాలకు గాను కోటీ 50 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు వివరించారు.

ఒక్క నాతవరం మండలంలోనే 11 వేల మంది రైతులకు రూ. 20 కోట్ల సాయం అందించామని, సుమారు 16 వేల ఎకరాలకు సరిపడేలా రూ. 15 లక్షల రాయితీతో వరి విత్తనాలను అందుబాటులో ఉంచామని ఆయన వివరించారు. ?రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అయ్యన్నపాత్రుడు తెలిపారు.

నర్సీపట్నం నియోజకవర్గంలో సుమారు 30 వేల ఎకరాల్లో వరి సాగు జరుగుతుండగా, రైతులకు రెండు దశల్లో నాణ్యత పరీక్షలు చేసిన 3 వేల క్వింటాళ్ల విత్తనాలను రూ. 31 లక్షల రాయితీపై పంపిణీ చేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 35 వేల మంది రైతులకు రూ. 66 కోట్ల పెట్టుబడి సాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యన్నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, నర్సీపట్నం నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి రమణ, జెడ్పీటీసీ రమణమ్మ, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 'అభివృద్ధి-సంక్షేమం మధ్య సమతుల్యతే కూటమి ప్రభుత్వానికి అసలైన పరీక్ష'

**రాష్ట్ర ఆర్థిక పునరుద్ధరణకు ధైర్యవంతమైన సంస్కరణలు అవసరం: డాక్టర్ వెలగపూడి ఉమామహేశ్వరరావు**

విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల పునరుద్ధరణలో గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ, ఆర్థిక లోటు, నిరుద్యోగం, సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు మరింత దూకుడైన వ్యూహాత్మక నిర్ణయాలు అవసరమని మాజీ ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ వెలగపూడి ఉమామహేశ్వరరావు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై విడుదల చేసిన విశ్లేషణలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించడంలో విజయవంతమైందన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ఊతమివ్వడం, విశాఖపట్నాన్ని పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాలు రాష్ట్రాభివృద్ధికి సానుకూల సంకేతాలని పేర్కొన్నారు. రహదారులు, వంతెనలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు వేగవంతం కావడం, పరిపాలనలో జవాబుదారీతనం పెరగడం, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టడం వంటి అంశాలు ప్రజల్లో ఆశావహ వాతావరణాన్ని సృష్టించాయని ఆయన చెప్పారు. అయితే రాష్ట్రంపై ఉన్న భారీ అప్పుల భారం, అమరావతి-పోలవరం వంటి ప్రాజెక్టులకు నిధుల సమీకరణ, సంక్షేమ పథకాల అమలుకు అవసరమైన వ్యయభారం ప్రభుత్వానికి ప్రధాన సవాళ్లుగా మారాయని పేర్కొన్నారు. ఉద్యోగాల కల్పనలో యువత ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇంకా కనిపించడం లేదని, గ్రామీణాభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతంపై మరింత శ్రద్ధ అవసరమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పునరుద్ధరణ కోసం ప్రభుత్వ ఆస్తుల నగదీకరణ, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) ప్రాజెక్టుల విస్తరణ, పారిశ్రామిక అప్రెంటిస్‌షిప్ విధానాల అమలు, జిల్లా స్థాయిలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే వ్యవసాయ రంగంలో సోలార్ కోల్డ్ స్టోరేజ్ నెట్‌వర్క్‌లు, ఆధునిక మైక్రో ఇరిగేషన్ వ్యవస్థలను విస్తరించాలని పేర్కొన్నారు. పరిశ్రమలకు చట్టబద్ధమైన విధాన భద్రత కల్పించడం, ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థపై స్వతంత్ర ఆడిట్లు నిర్వహించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో, పెట్టుబడిదారుల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని డాక్టర్ ఉమామహేశ్వరరావు అభిప్రాయపడ్డారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, ఉపాధి, పెట్టుబడుల ఆకర్షణ అనే మూడు లక్ష్యాలపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరిస్తే ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా అవతరించే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# కెజీహెచ్‌లో ఉచిత సంతాన సాఫల్య సేవలు

- పిల్లలు లేని పేద దంపతులకు శుభ వార్త
- పెద్దా సుపత్రిలో అత్యాధునిక ఐయుఐ ల్యాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కలెక్టర్
- విశాఖ నగరంలో 18 శాతం దంపతులకు సంతానలేమి

విశాఖపట్నం జూన్ 12 ప్రభాత వార్త:




సంతానలేమి సమస్యతో బాధపడుతున్న పేద,మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన రీప్రొడక్టివ్ హెల్త్ సేవలు ప్రభుత్వ రంగంలో ఉచితంగా ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రధాయిని కెజీహెచ్ లో శుక్రవారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. కింగ్ జార్జ్ ఆసుపత్రి ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రసూతి, స్త్రీ రోగ విజ్ఞాన విభాగం లో ఆంధ్రావైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం సిఎస్ఆర్ నిధులు తో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక ఇంట్రా యుటరైన్ ఇన్సెమినేషన్ (ఐ యూఐ ) ల్యాబొరేటరీ ని స్థానిక ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ తో కలిసి శుక్రవారం ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ ప్రారంభించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ, కెజీహెచ్,ఆంధ్ర మెడికల్ కాలేజ్ చరిత్రలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. ప్రసుతి స్త్రీ సంబందిత వ్యాధి నిపుణులు అయిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి , మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యా దేవి ప్రసుతి విభాగం అదిపతి డాక్టర్ జీ. సౌమిని లు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంతానలేమి సమస్య ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఆరుగురిలో ఒకరిని ప్రభావితం చేస్తుండగా, భారతదేశంలో సుమారు 2.75 కోట్ల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు.

విశాఖపట్నంలో కూడా 15--18 శాతం దంపతులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు వివరించారు.ఐయుఐ విధానంలో పురుషుని నుండి సేకరించిన ఆరోగ్యకరమైన శుక్రకణాలను ప్రత్యేక ప్రక్రియ ద్వారా శుద్ధి చేసి, మహిళ అండం విడుదలయ్యే సరైన సమయంలో గర్భాశయంలో ప్రవేశపెట్టడం ద్వారా గర్భధారణ అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. తక్కువ ఖర్చుతో, సురక్షితంగా నిర్వహించగల ఈ విధానం సంతానలేమి చికిత్సలో కీలకమైనదని పేర్కొన్నారు.ఈ అత్యాధునిక ల్యాబ్ ఏర్పాటుకు అవసరమైన పరికరాలు మౌలిక సదుపాయాలను ఆంధ్రా మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల సంఘం(ఆంకోసా )సామాజిక బాధ్యతగా విరాళంగా అందించడం అభినందనీయమని తెలిపారు.

ల్యాబొరేటరీ నిర్వహణకు అవసరమైన అన్ని చట్టబద్ధ అనుమతులు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ నివేదికల ఆధారంగా, ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పి సీపిఎన్డిటీ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ గారి తుది ఆమోదంతో మంజూరు చేయబడ్డాయన్నారు.ఈ కార్యక్రమం లోజిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్ జెగదీశ్వర్రావు ,కెజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్లు డా.రాధాకృష్ణన్ డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు డాక్టర్ వాసవిలత , అడ్మినిస్ట్రేటర్ శ్రీ రమణ , ఆర్ఎంఓ డాక్టర్ బంగారయ్య ప్రసుతి వైద్య విభాగం అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## విమల విద్యాలయం పునరుద్ధరణ హర్షణీయం

(7వ పేజీ తరువాయి)

అందజేసినట్లు గుర్తుచేశారు. ప్రభుత్వ నిర్ణయంతో 32 మంది సిబ్బందికి ఉద్యోగ భద్రత లభించడంతో పాటు వందలాది మంది విద్యార్థుల విద్యాభవిష్యత్తు సురక్షితమైందన్నారు. వచ్చే ఏడాది నుంచి పెదగంట్యాడ బీసీ రోడ్ పాఠశాలను కూడా ప్రభుత్వపరంగా నడిపించేందుకు ప్రక్రియ ప్రారంభించామని వెల్లడించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు, మొల్లి పెంటిరాజు, విల్లా రామ్మోహన్, అడుసుమిల్లి దీప్తి, కోగంటి లెనిన్, ములకలపల్లి పెంటయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### కూటమి మోసాలపై గాజువాకలో వైసీపీ శంఖారావం

(7వ పేజీ తరువాయి)

సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

### నశ్రీ రీ్య ేఖ ్రా ా తృు
### ల్ధ ు ు ్ర త్రీజీ్వ టిబూ ఉ్ల ్టు ్ణ ో

(7వ పేజీ తరువాయి)

సదుపాయాల కోసం శాస్త్రీయ భూవినియోగ నమూనాను ప్రతిపాదించారు. మొత్తం 4,380 చ.కి.మీ. విస్తీర్ణం కలిగిన మహానగర ప్రాంతంలో 1,906 చ.కి.మీ. (43.52 శాతం) భూభాగాన్ని పట్టణీకరణకు అనువైన ప్రాంతంగా గుర్తించారు. భూవినియోగ కేటాయింపుల్లో అత్యధికంగా 744 చ.కి.మీ. (39 శాతం) నివాస అవసరాలకు కేటాయించగా, 372 చ.కి.మీ. (19.5 శాతం) మిశ్రమ వినియోగానికి, 248 చ.కి.మీ. (13 శాతం) రవాణా అవసరాలకు కేటాయించారు. పర్యాటక, వినోద రంగాల అభివృద్ధికి 147 చ.కి.మీ., పారిశ్రామిక అవసరాలకు 55 చ.కి.మీ., ప్రజా, అర్ధప్రజా అవసరాలకు 56 చ.కి.మీ. భూభాగాన్ని కేటాయించారు. కొండల ప్రాంతాలకు 273 చ.కి.మీ. విస్తీర్ణాన్ని ప్రత్యేకంగా గుర్తించారు.

అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ 354 చ.కి.మీ. అటవీ ప్రాంతాలు, 345 చ.కి.మీ. జలవనరులు, 1,774 చ.కి.మీ. వ్యవసాయ భూములను సంరక్షణ పరిధిలో కొనసాగించేలా ప్రణాళిక రూపొందించారు. భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని 3,913 కిలోమీటర్ల రహదారి నెట్‌వర్క్, మెట్రో రైలు కారిడార్లు, సబర్బన్ రైలు వ్యవస్థ, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధాన మార్గాలు, తీర ప్రాంత అభివృద్ధి కారిడార్‌లకు ప్రాధాన్యత ఇచ్చారు. అలాగే విశాఖ--చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, పోర్ట్ ఆధారిత అభివృద్ధి, పారిశ్రామిక కారిడార్లు, జాతీయ రహదారుల విస్తరణ, విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ కింద ప్రతిపాదిత ప్రాజెక్టులు, పరిశ్రమలు, పర్యాటకం, ఏపీఐఐసీ, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు తదితర సంస్థల సూచనలను కూడా ప్రణాళికలో పొందుపరిచారు.

ప్రభుత్వ ఆమోదం అనంతరం మాస్టర్ ప్లాన్--2041ను అధికారికంగా ప్రకటించి అమలు చర్యలు చేపట్టనున్నట్లు వీఎంఆర్‌డీఏ అధికారులు తెలిపారు. ఈ ప్రణాళిక అమలుతో విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల పరిధిలో సమతుల్య భూవినియోగం, ఆధునిక రవాణా వ్యవస్థ, పారిశ్రామిక మరియు ఆర్థికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, మెరుగైన జీవన ప్రమాణాల సాధనకు బలమైన పునాది ఏర్పడనుందని పేర్కొన్నారు.

### నెహ్రూను అధిగమించిన ప్రధాని మోదీ

(7వ పేజీ తరువాయి)

700 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐ, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి సంక్షేమ పథకాలతో దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించిందన్నారు.

జీ-20 సదస్సు విజయవంత నిర్వహణ, గ్లోబల్ సౌత్ నాయకత్వంతో ప్రపంచ వేదికపై భారత ప్రతిష్ఠ ఉన్నత స్థాయికి చేరిందని, "వికసిత భారత్-2047" లక్ష్యం దిశగా దేశం వేగంగా అడుగులు వేస్తోందని వెన్నా శ్రీరామమూర్తి పేర్కొన్నారు.

## పాయకరావుపేటలో వైసీపీ భారీ బైక్ ర్యాలీ

(పాయకరావుపేట/ పాయకరావుపేట రూరల్, ప్రభాతవార్త



బాబు వెన్ను పోటుకు రెండు ఏళ్ళు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాయకరావుపేటలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీకి తరలివచ్చారు. వైసీపీ సీనియర్ నాయకులు, పిఎల్ పురం తాజా మాజీ సర్పంచ్ పడాల సోమన్న దొర (దివాణం) లే అవుట్ నుంచి వైబి జంక్షన్ మీదుగా గౌతమ్ థియేటర్ సెంటర్ వరకూ ఈ బైక్ ర్యాలీ సాగింది. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ బైక్ ర్యాలీ చేపట్టారు. నియోజకవర్గ ఇంచార్జి కంబాల జోగులు, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, జిల్లా పార్లమెంట్ పరిశీలకురాలు శోభా హైమావతిలు మాట్లాడుతూ చంద్రబాబు వెన్ను పోటుకు రెండేళ్లు సందర్భంగా "సూపర్ సిక్స్, సూపర్ ప్లాప్", "వెన్నుపోటు చంద్రబాబు డౌన్ డౌన్" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని అన్నారు. చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను ప్రజలకు తెలియజేసేందుకే చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసిన చంద్రబాబు నాయుడు తక్షణమే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లంక సూర్య నారాయణ, రాజా సాగి సీతారామరాజు, పాయకరావుపేట పంచాయతీ మాజీ వైస్ ప్రెసిడెంట్ జగతా శ్రీను, పార్టీ టౌన్ అధ్యక్షులు ధనిశెట్టి బాబీ, వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి సుందరలత, శీరం నరసింహ మూర్తి, మండల అధ్యక్షులు ఎస్ఎన్ మధు వర్మ, పైలా రమేష్, గొర్ల గోవిందరావు, నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు ముఖ్య నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొడిచెర్లలో ప్రొటోకాల్ యోగాసనాలపై శిక్షణ

నక్కపల్లి, జూన్ 12, ప్రభాతవార్త



మండలంలోని గొడిచెర్ల జడ్పీ హైస్కూల్లో శుక్రవారం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రొటోకాల్ యోగాసనాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ చద వుకుంటున్న బాలికలకు పీఈటీలు లోవకృష్ణ, నర్సింగరాజు, దివ్య శిక్షణ ఇచ్చారు. బాలికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ నెల 21న 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంబంధించి ప్రొటోకాల్ యోగాసనాలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు.

## బడుల్లో పండగ వాతావరణం.. విద్యార్థులకు స్వాగతం పలికిన ఉపాధ్యాయులు

నక్కపల్లి ,ప్రభాతవార్త



మండలంలోని 2026-27 విద్యాసంవత్సరానికి విద్యార్థులకు స్వాగతం పలుకుతూ బడుల్లో పండగ వాతావరణం నెలకొంది. కేజీబీవీ, అంబేద్కర్ గురు కుల పాఠశాల, ఎలిమెంటరీ, ఉన్నత పాఠశాలలు ఉన్న ప్రారంభం శుక్రవారంతో మొదలవుతుందనే ఉద్దేశంతో పాఠశాలలన్నీ మామిడి తోరణాలతో అందంగా తీర్చి దిద్దారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పుష్పాలు ఇచ్చి ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. ఎంఈఓలు నరేష్, దొరల ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉషారాణి, కేజీబీవీ సలీమా పున ప్రారంభం రోజు పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలను తెలియజేస్తూ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి ఉపాధ్యాయులు దగ్గరుండి పిల్లలకు వడ్డించారు. మండలంలోని దేవవరం ఉన్నత పాఠశాలతో పాటు పెద్ద బోధిగలం, డీఎల్ పురం, నక్కపల్లి బాలికొన్నత పాఠశాల, చిన్న దొడ్డి గళ్ళు, వేంపాడు పాఠశాలలతో పాటు అన్ని పాఠశాలలో మొదటి రోజు అట్టహాసంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు వేమగిరి నూకరాజు, జయశ్రీ, శ్రీలక్ష్మి, బాలాజీ, సంధ్య, వరలక్ష్మి ఆధ్వర్యంలో క్లాసులు మొదలయ్యాయి. పాఠశాలల అభివృద్ధి కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.



## లింబగుడలో పాఠశాలను ప్రారంభించిన చిన్నారావు

### ఫలించిన 12 ఏళ్ల నిరీక్షణ

అరకులోయ, జూన్ 12, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ పరిధిలోని లింబగుడ గ్రామంలో 12 ఏళ్లుగా ఎదురుచూస్తున్న పాఠశాల కల నేడు సాకారమైంది. 2014లో సంభవించిన హుదూద్ తుఫాన్ కారణంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల భవనం పూర్తిగా ధ్వంసమవడంతో విద్యార్థులు ఇళ్ల వరండాలు, తాత్కాలిక షెడ్లు, ఇతర ప్రత్యామ్నాయ ప్రదేశాల్లోనే విద్యను కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామ విద్యార్థుల ఇబ్బందులను గుర్తించిన అరకు ట్రైబల్ వరల్డ్ యూట్యూబ్ ఛానల్ వ్యవస్థాపకులు పెట్టెలి ప్రసాద్ రావు, గ్రామస్తుల సహకారంతో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించి విద్యార్థులకు అంకితం చేశారు. గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధి కోసం చేపట్టిన ఈ సేవా కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. నూతన పాఠశాల భవనాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు ముఖ్య అతిథిగా హాజరై శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అరకు గిరిజన ప్రాంతానికి చెందిన పలువురు కంటెంట్ క్రియేటర్లు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా పాఠశాల ప్రారంభోత్సవంతో లింబగుడ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఎన్నో సంవత్సరాలుగా సరైన విద్యా సౌకర్యాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు కొత్త భవనం అందుబాటులోకి రావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాంగి చిన్నారావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి విద్యే ప్రధాన ఆధారమని అన్నారు. ప్రభుత్వంతో పాటు సామాజిక సంస్థలు, సేవాభావం కలిగిన వ్యక్తులు కూడా విద్యా రంగానికి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. ప్రతి బిడ్డకు విద్య – ప్రతి ఇంటికి వెలుగు" అనే లక్ష్యంతో నిర్మితమైన ఈ పాఠశాల గిరిజన పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ, విద్య ద్వారానే గిరిజన సమాజం సామాజిక, ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. లింబగుడలో ప్రారంభమైన ఈ పాఠశాల భవనం భవిష్యత్ తరాలకు ఆశాకిరణంగా నిలిచి, మరెందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, యువత, స్థానిక నాయకులు గుడివాడ ప్రకాష్ రావు, గొల్లోరి ప్రసాద్, బోడన్న తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా సూరాడ అనుదీప్

గాజువాక,జూన్ 12,ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా సూరాడ అనుదీప్ నియమితులయ్యారు. పార్టీ అధినేత వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు పశ్చిమ నియోజక వర్గం క్యాంప్ కార్యాలయం తెలిపింది. మాజీ ఎమ్మెల్యే, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్ ఆశీస్సులతో అనుదీప్‌కు ఈ బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు అనుదీప్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆధ్వర్యంలో నియోజక వర్గంలో యువజన విభాగం మరింత బలోపేతం కాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. పశ్చిమ నియోజక వర్గం జీవీఎంసీ 61వ వార్డ్ మల్కాపురం ప్రకాశనగర్ ప్రాంతానికి చెందిన అనుదీప్ నియామకం పట్ల స్నేహితులు,బంధువులు,కుటుంబసభ్యులు, స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## దుర్గగిరిపై భక్తుల సందడి

### అమ్మవారి సేవలో బీజేపీ నేత కరణంరెడ్డి నరసింగరావు

గాజువాక,జూన్ 12,ప్రభాతవార్త



జీవీఎంసీ 71వ వార్డు దుర్గానగర్‌లోని దుర్గగిరిపై కొలువై ఉన్న దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఇక్కడ సుమారు 36 అడుగుల నిలువెత్తు దుర్గాదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల అప్పలసూరి పర్యవేక్షణలో దుర్గగిరిని మరో కైలాసగిరి మాదిరిగా పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు విస్తృత ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ క్రమంలో దుర్గగిరిని సందర్శించిన బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్, గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, తెదేపా నాయకుడు కాతా బాలకృష్ణతో పాటు సిరిసిపల్లి అప్పారావు, గొంతిన దేవుడు, గూటూరు శంకరరావు తదితరులను చైర్మన్ ఆకుల అప్పలసూరి ఘనంగా సత్కరించారు.

### 2027 ఆగస్టు నాటికి పూర్తి

ఈ సందర్భంగా అప్పలసూరి మాట్లాడుతూ.. గాజువాక ప్రాంత ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేప్పేలా దుర్గగిరి రూపుదిద్దుకుంటోందని, దాతల సహకారంతో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. 2027 ఆగస్టు నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవడమే తమ సంకల్పమన్నారు. కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ.. దుర్గగిరిని ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా, ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే సుందర ప్రాంతంగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కర్రి సాయికృష్ణ

### విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన టీడీపీ యువ నాయకుడు

విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త




రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ విశాఖపట్నం పర్యటన సందర్భంగా టీడీపీ యువ నాయకుడు, శ్రీ ధర్మ ఫౌండేషన్ చైర్మన్ కర్రి సాయికృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో నిర్వహించిన 'డీజీ 100ఎక్స్ ఆంధ్రప్రదేశ్' సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన మంత్రి లోకేష్‌కు విశాఖ విమానాశ్రయంలో ఉమ్మడి విశాఖ జిల్లా ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులతో కలిసి కర్రి సాయికృష్ణ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్‌తో కాసేపు ముచ్చటించిన కర్రి సాయికృష్ణ, రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, ఐటీ రంగ విస్తరణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. విశాఖపట్నాన్ని విద్య, సాంకేతిక రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. మంత్రి రాక సందర్భంగా విమానాశ్రయంలో పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహభరిత వాతావరణంలో స్వాగతం పలికారు. పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి నిరసన ర్యాలీ హాస్యాస్పదం

### కూటమి పాలనలో అభివృద్ధి వైసీపీకి కనిపించలేదా -గతంలో వెన్నుపోటు పొడిచింది వైసిపి -ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ - సియ్యారి దొన్నుదొర

అరకు రూరల్, జూన్ 12, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో వెన్నుపోటు పొడిచిందని పేర్కొంటూ వైసిపి నాయకులు నిరసన ర్యాలీ చేపట్టడం హాస్యాస్పదమని, రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచిందే గత వైసిపి ప్రభుత్వం మని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి సియ్యారి దొన్ను దొర అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైసిపి నిరసన ర్యాలీ హాస్యాస్పదమని అన్నారు. వెన్నుపోటుకు అడ్రస్ గత వైసిపి ప్రభుత్వమన్నారు. గత వైసిపి పాలనలో అభివృద్ధి జరగలేదని, గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని చెప్పారు. గిరిజన ప్రాంతంలో రోడ్లు, తాగునీరు, విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తామని జగన్మోహన్ రెడ్డి హామీలు ఇచ్చి నెరవేర్చకుండా వెన్నుపోటు పొడిచారని చెప్పారు. ఉద్యోగులకు, నిరుద్యోగులకు జగన్ వెన్నుపోటు పొడిచారని పేర్కొన్నారు. అటువంటి వైసీపీ నాయకులు నేడు వెన్నుపోటు గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో నేడు అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపేట వేసి నిధులను మంజూరు చేస్తుందని అన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికే చెల్లుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అవుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అభివృద్ధి వైసీపీకి కనిపించలేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అరకులోయ మండల అధ్యక్షులు మహదేవ్, నాయకులు వెంకట్, చందు పాడి, జనసేన పార్టీ నాయకులు చిరంజీవి, నగేష్, దివ్య, బిజెపి నాయకులు వంతల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించాలి

### జీవీఎంసీ జోనల్ కమిషనర్ శేషాద్రి -70, 71 వార్డుల్లో పారిశుద్ధ్య పనుల తనిఖీ

గాజువాక,జూన్ 12,ప్రభాతవార్త



డెంగీ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రజలంతా ప్రతి శుక్రవారం తప్పనిసరిగా 'డ్రై డే' పాటించాలని జీవీఎంసీ గాజువాక జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్.శేషాద్రి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన సహాయ వైద్యాధికారి డా.కిరణ్‌కుమార్‌తో కలిసి 70వ వార్డు దిబ్బపాలెం, 71వ వార్డు ఎర్రగెడ్డ కాలనీల్లో పర్యటించారు. క్షేత్రస్థాయిలో సాగుతున్న పారిశుద్ధ్య పనులు, డ్రై డే కార్యక్రమాలను పరిశీలించారు. ఎర్రగెడ్డ కాలనీలో విద్యార్థులు, స్థానికులకు యాంటీ లార్వల్ ఆపరేషన్ (దోమల లార్వా గుర్తింపు)పై అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, కూలర్లు, టైర్లు, కొబ్బరి చిప్పల్లో నీటిని తొలగించాలని సూచించారు. దిబ్బపాలెంలో ఇంటింటి చెత్త సేకరణ, కాలువల పూడికతీత పనులను జెడ్సీ తనిఖీ చేశారు. వ్యాపార సంస్థల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ చర్యలను పరిశీలించారు. నిషేధిత ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26 పోటీల్లో విశాఖను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు పౌరులంతా బాధ్యతగా పారిశుద్ధ్యానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రమాద మృతుల కుటుంబాలకు పరామర్శ

### బాధిత ఇళ్లకు వెళ్లిన ఎమ్మెల్యే వంశీకృష్ణ, డీసీసీబీ చైర్మన్ తాతారావు

గాజువాక,జూన్ 12,ప్రభాతవార్త



విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందిన గొంతిన భానుకుమార్, నక్కరాజు అప్పలరాజుల కుటుంబ సభ్యులను జనసేన పార్టీ నగర అధ్యక్షుడు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జనసేన పీఏసీ సభ్యుడు, డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు శుక్రవారం పరామర్శించారు. స్థానిక కూటమి నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను కలిసిన వారు.. మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. స్టీల్‌ప్లాంట్‌లో ఇటువంటి ఘటనలు జరగడం అత్యంత బాధాకరమన్నారు. ప్రమాదంలో నష్టపోయిన కుటుంబాలకు యాజమాన్యం, ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయ సహకారాలు, పరిహారం త్వరగా అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు శివప్రసాద్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఒమన్ దాడిలో విశాఖవాసి మృతి : కుటుంబానికి పరామర్శ

### మృతుడు సురేష్ ఇంటికి వెళ్లిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు

గాజువాక,జూన్ 12,ప్రభాతవార్త



ఒమన్ దేశంలో ఇటీవల జరిగిన దాడి ఘటనలో మృతి చెందిన శ్రీహరిపురం శ్రీనివాసనగర్‌కు చెందిన మెరైన్ చీఫ్ ఇంజనీర్ పట్నాల సురేష్ కుటుంబ సభ్యుల ను శుక్రవారం బీజేపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎం.ఎన్.పరశురామరాజు పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ఘటన వివరాలను అడిగి తెలుసుకుని, వారికి మనోధైర్యం చెప్పారు. అనంతరం పరశురామరాజు మాట్లాడుతూ.. సురేష్ పార్థివ దేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాయబార కార్యాల యంతో సంప్రదింపులు జరుపుతోందని తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి బీజేపీ అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## మల్కాపురం క్రైమ్ ఎస్సైగా జి.విజయ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

గాజువాక, జూన్ 12,ప్రభాతవార్త

మల్కాపురం పోలీస్ స్టేషన్ క్రైమ్ ఎస్సైగా జి.విజయ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. 1989 బ్యాచ్‌కు చెందిన విజయ్‌కుమార్ గతంలో అనకాపల్లి, అల్లూరి ఏజెన్సీ ప్రాంతాలలో కానిస్టేబుల్‌గా సుదీర్ఘ సేవలు అందించారు. ఇటీవల ఆయనకు ఎస్సైగా పదోన్నతి రావడంతో నగరానికి బదిలీ చేశారు. ఈ బదిలీల్లో భాగంగా మొదట పెందుర్తి సీసీఎస్ (సెంట్రల్ క్రైమ్ స్టేషన్) లో విధులు నిర్వహించిన ఆయన, తాజాగా మల్కాపురం క్రైమ్ ఎస్సైగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. కాగా, ఎస్సై విజయ్‌కుమార్ స్వస్థలం నక్కపల్లి మండలం సీతంపాలెం గ్రామం అని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉన్నత పాఠశాలలో విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ

ఆనందపురం, జూన్ 12, ప్రభాతవార్త :



2026-27 విద్యా సంవత్సర ప్రారంభోత్సవం సందర్భంగా ఆనందపురంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేశారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బంటుబిల్లి లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు, ఎంపీటీసీ రమాదేవి-రెడ్డి బాబు దంపతులు విద్యార్థులకు కిట్లను అందజేశారు. కొత్త విద్యా సంవత్సరంలో విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భీమిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి, దాత కొట్యాడ సత్యమూర్తి హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించడం ద్వారా వారి చదువుకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. బంటుబిల్లి నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేయడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## బాధితుడికి రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అందజేత

గాజువాక, జూన్ 12,ప్రభాతవార్త



టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు.. 73వ వార్డు పైడిమాంబ కాలనీకి చెందిన దొప్ప పైడికొండ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ ను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న పైడికొండ వైద్య ఖర్చుల నిమిత్తం గతంలోనే ఎమ్మెల్యే చొరవతో రూ.10 లక్షల సాయం అందింది. ఆ మొత్తంతో చికిత్స చేయించినా కోలుకోకపోవడంతో, మరికొంత సాయం కావాలని కుటుంబ సభ్యులు మళ్లీ ఎమ్మెల్యేను ఆశ్రయించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన తక్షణ చికిత్స కోసం మరో రూ.2 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. ఈ మేరకు గాజువాక నియోజకవర్గ కూటమి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు చేతుల మీదుగా నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో బాధితుడి కుటుంబ సభ్యులకు ఈ పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో స్టీల్ టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి, నాయకుడు వియ్యపు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం

### కోరమాండల్ గేట్ వద్ద వైకాపా నిరసన ర్యాలీ, మానవహారం -కూటమి ప్రభుత్వం పై మాజీ ఎమ్మెల్యే మళ్ళ విజయప్రసాద్ ధ్వజం

గాజువాక,జూన్ 12,ప్రభాతవార్త




కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో, ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందంటూ వైకాపా శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి. పార్టీ అధినేత వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మళ్ళ విజయ ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం రామకృష్ణాపురం హెచ్‌పీసీఎల్ పెట్రోల్ బంక్ నుంచి కోరమాండల్ గేట్ వరకు నిరసన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మేనిఫెస్టో ప్రతులను, డీఎస్సీ అక్రమాలకు వ్యతిరేకంగా పేపర్లను దహనం చేశారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు జహీర్ అహ్మద్ ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మళ్ళ విజయప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్నికల వేళ చంద్రబాబు ఇచ్చిన హామీలకు, ప్రస్తుత పరిస్థితులకు ఎక్కడా పొంతన లేదని విమర్శించారు. యువతకు ఉద్యోగాలు, మహిళలకు సంక్షేమం, రైతులకు భరోసా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ప్రజలను వంచించారని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం ప్రతిపక్షంగా తమ బాధ్యతని, ప్రజల గొంతుకగా వైకాపా నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి కల్పన అభినందనీయం: ఎమ్మెల్యే పల్లా

గాజువాక,జూన్ 12,ప్రభాతవార్త



యువతకు సాంకేతిక రంగాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడంలో వెల్డింగ్ ఇన్‌స్టిట్యూట్ యాజమాన్యాలు చూపుతున్న చొరవ అభినందనీయమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కరణం కనకారావు పుట్టిన రోజును పురస్కరించుకుని ఆటోనగర్‌లోని సంఘ కార్యాలయంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథి గా హాజరై మాట్లాడారు. ఆటోనగర్‌లోని ఇన్‌స్టిట్యూట్‌లలో శిక్షణ పొందిన వేలాది మంది నిరుద్యోగులు విదేశాల్లో ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా స్థిరపడ్డారని పల్లా గుర్తుచేశారు. ఈ శిక్షణా సంస్థల యాజమాన్యాల కు మరింత గుర్తింపు వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సామాజిక సేవలో కనకారావు ముందుంటారని కొనియాడారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు, మాజీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, ప్రసాదుల శ్రీనివాసరావు, ఇందల వెంకటరమణ, సంఘ ప్రతినిధులు చట్టి వెంకటరమణ, బోండా అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు జన్మదిన వేడుకలు

గాజువాక,జూన్ 12,ప్రభాతవార్త



మాజీ మంత్రివర్యులు పసుపులేటి బాలరాజు 62వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి నివాసంలో ఆయన ఆధ్వర్యంలో ఈ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా గాజువాక మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాజీ మంత్రి బాలరాజుతో కేక్ కట్ చేయించి, దుశ్శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు వైకాపా నాయకులు మాట్లాడుతూ.. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న బాలరాజు ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్, రాష్ట్ర ఎస్ సి సెల్ నాయకులు మర్దపూడి పరదేశీ, వైకాపా మాజీ కార్పొరేటర్లు ఊరుకూటి చందు,ఇమ్రాన్, వార్డుల అధ్యక్షులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు,అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాజీ మంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు అందజేశారు.

## మనబడి-మన పండగతో విద్యార్థులకు ఘన స్వాగతం

ఆనందపురం, జూన్ 12, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని నేలతేరు గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా "మనబడి-మన పండగ" కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ దొండా చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు పూలతో, హర్షధ్వానాలతో ఆప్యాయ స్వాగతం పలికారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ జె.చంద్రశేఖర్ (ఏపీసీ, సమగ్ర శిక్ష), శ్రీదేవి (జీసీడీఓ, సమగ్ర శిక్ష), ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ పాల్గొని విద్యార్థినులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొత్త విద్యా సంవత్సరంలో విద్యార్థులు విద్య, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితో పాటు ఎస్ఎంసి చైర్మన్ కొరుకొండ శివాజీ, వైస్ చైర్మన్ మంగా అప్పన్న, కో-ఆప్టెడ్ సభ్యులు దేవుడుబాబు, బంగారురాజు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినుల ఆనందోత్సాహాల నడుమ జరిగిన ఈ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపించింది.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం : వైకాపా

### గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో గాజువాకలో బైక్ ర్యాలీ

గాజువాక, జూన్ 12,ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో, ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందంటూ వైకాపా శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి. పార్టీ అధినేత వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు గాజువాక నియోజకవర్గంలో శుక్రవారం బైక్ ర్యాలీ, పాదయాత్ర నిర్వహించారు. జీవీఎంసీ 68వ వార్డ్ మింది ప్రాంతం నుంచి రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టగా.. పెదగంట్యాడ జంక్షన్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర చేశారు. ఈ నిరసనల్లో రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నాయకులు కొండ రాజీవ్, ఊరుకూటి చందు, మహమ్మద్ ఇమ్రాన్ పాల్గొన్నారు. వైకాపా నేతలు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, మహిళలకు సంక్షేమం, రైతులకు భరోసా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను వంచించిందని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షంగా వైకాపా నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ మృతులకు ఘన నివాళులు

విశాఖపట్నం జూన్ 12 ప్రభాతవార్త



డాబాగార్డెన్స్ ప్రేమ సమాజం ప్రాంగణంలో ప్రేమ సమాజం కమిటి, ప్రేమ పాఠశాలల చైర్మన్ కే నరసింహ మూర్తి, కరస్పాండెంట్ కె జగదీశ్వరరావు ల సారధ్యంలో ఇటీవల విశాఖ స్టీల్‌ప్లాంట్లో జరిగిన ఘోరమైన ప్రమాదంలో మరణించిన తొమ్మిది మందికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ముందుగా వేసవి సెలవుల అనంతరం పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమాలను నిర్వహించి తదుపరి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయనీలు విద్యార్థులతో కలిసి చనిపోయిన వారి ఆత్మలకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించి తదుపరి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమం పాల్గొన్న వక్తలు విశాఖ స్టీల్ ప్లాంట్లో భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకూడదని భగవంతుని ప్రార్థించారు. సంఘటన జరిగిన వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తక్షణమే విశాఖ జిల్లాకలెక్టర్, పోలీస్ కమిషనర్ అధికారులతో కలిసి సహాయ సహకారాలను అందించడమే కాకుండా క్షతగాత్రుల కుటుంబాలకు భరోసా కల్పించి వాళ్ళని అన్ని విధాలుగా ఆదుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రేమసమాజం కార్యదర్శి కె మోహనరావు, ప్రేమా ప్రైమరీ పాఠశాల హెచ్ఎం పి కృష్ణారావు , ప్రేమ ఉన్నత పాఠశాల హెచ్ఎం కె రామలక్ష్మి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు .

## ఎస్ఐఆర్ కార్యక్రమంపై బిఎల్ఓలకి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఈఆర్ఓ మనోరమ



ఎలమంచిలి, జూన్ 12, ప్రభాతవార్త

ఈనెల 15 నుండి ప్రారంభమయ్యే ఎస్ఐఆర్ కార్యక్రమంపై బిఎల్ఓకి పట్టణంలోని గురజాడ అప్పారావు డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం శిక్షణ తరగతు లను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈఆర్ఓ మనోరమ పాల్గొని బిఎల్ఓలకి యేసయ్య కార్యక్రమాన్ని నిర్వహించే విధి విధానాలను వివరించారు. బిఎల్ వోలు ప్రతి ఇంటికి వెళ్లి సమగ్రంగా సమాచారాన్ని సేకరించాలని అన్నారు. ఎన్నికల అధికారులు బూత్ లెవెల్ ఆఫీసర్లు సూపర్వైజర్లు రాజకీయ పార్టీ తరపు ఉండే బూత్ లెవెల్ ఏజెంట్లు ఏ సెక్షన్‌లో పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో ఇంటింటి చదివే నిర్వహణ, ఓటరు నమోదు, డూప్లికేట్ తొలగించాల్సిన ఓట్లు గుర్తింపు, ఈసీ అధికార యాప్స్ వినియోగంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఈఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇంటింటి సర్వే కార్యక్రమాలు జూన్ 15 నుండి జూలై 14వ తారీకు వరకు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వరహాల రావు, ఎలక్షన్ డిటి, బూత్ లెవెల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం చూసి ఓర్వలేక ఉనికి కోసం వైసీపీ నాయకుల పాట్లు

### రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు

ఎలమంచిలి, జూన్ 12, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలోనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టడంలో ప్రజల నుంచి విశేషమైన స్పందన రావడంతో వైసీపీ నాయకులు విష ప్రచారాలు చేస్తూ తమ ఉనికిని కాపాడుకోవడానికి పాట్లు పడుతున్నారని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు అన్నారు. గత ఐదు సంవత్సరాల నరకాసుర పాలన నుంచి విముక్తి జరిగి రెండు సంవత్సరాలయిన సందర్భంగా ప్రజలు మీకు పొడిచిన వెన్నుపోటును గుర్తు చేసుకుంటూ మేము వస్తే అన్ని రద్దు చేస్తాం అంటూ ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్న మీకు మళ్ళీ ప్రజా మద్దతు వస్తుందని ఎలా అనుకుంటున్నారు? నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ద్వారా జరుగుతున్న అభివృద్ధి కనపడలేదా? సుమారు 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తే దానిపైన కూడా విషం చిమ్మే సంస్కృతి వైసిపి నాయకులు ది అని మండిపడ్డారు. పెన్షన్ వెయ్యి పెంచడానికి ఐదు సంవత్సరాలు తీసుకున్న మీరా కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి మాట్లాడేది? ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ రూ.4వేలు చేయడంతో పాటు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, మొదలగు సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిన కూటమి ప్రభుత్వం గురించి విమర్శించే అర్హత మీకు లేదని మీరు చేసిన విధ్వంసాన్ని రాక్షస పాలనను ఇంకా ప్రజలు మర్చిపోలేదని ఈ రెండు సంవత్సరాలు కాలంగా చాలా ఆనందంగా ప్రజలు ఉన్నారని తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జ్ అందుకూరి ప్రసాద్ నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ అల్లవరపు నర్సింగ్ రావు పాల్గొన్నారు.

## రెండేళ్ల పాలనలో రాష్ట్రాన్ని విధ్వంసం నుండి అభివృద్ధి వైపు నడిపిన ఘనత కూటమి ప్రభుత్వందే

### దేశంలోనే అతి పెద్ద వెన్నుపోటుదారుడు సైకో జగన్ రెడ్డే -అర్హులైన పేదలందరికి త్వరలోనే పింఛన్లు మంజూరు చేస్తాం -మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ



కసింకోట, జూన్ 12, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో తెలుగు దేశం పార్టీ ఇన్చార్జుల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై గ్రీవెన్స్ సెల్ అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌కు ప్రజలు వివిధ సమస్యలపై వ్రాత పూర్వకంగా అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అనకాపల్లి నియోజక వర్గంలో పలు గ్రామాలలో రోడ్లు, కాలువలు నిర్మించాలని, వీధి లైట్లు ఏర్పాటు చేయాలనీ వారిని కోరగా మాజీ మంత్రి, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ సహకారంతో కృషి చేస్తామని హామీ అన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి మండలం, తుమ్మపాల పంచాయతీలో రోడ్లు, కాలువల నిర్మాణం కోసం వినతిపత్రం అందజేశారు. నాయకులు వారి గ్రామాల సమస్యలను వారికి వివరి రూపంలో అందజేశారు. అంతేకాకుండా అనకాపల్లి మండలంలోని కొత్తూరు మేజర్ పంచాయతీ గ్రామంలో సామాజిక భవనం నిర్మించాలని అర్జీ అందజేశారు. పలు గ్రామాలలో రోడ్లు, కాలువలు నిర్మించాలని కోరారు. అనకాపల్లి మండలంలో పలు గ్రామాలలో వాటర్ సమస్యపై, వాటర్ ట్యాంక్ సమస్యలపై పరిష్కరించాలని కోరారు. అంతేకాకుండా అనకాపల్లి మండలంలోని గ్రామాలలో హై మాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని గ్రామ టీడీపీ నాయకులు కోరగా ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు.పాస్ పుస్తకాల కోసం అనకాపల్లి మండలానికి చెందిన రైతులు వారికి పీలాను చేయగా ఆయన తహసీల్దారుతో మాట్లాడి వెంటనే పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ప్రజలకు సేవ చేయాలని సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం ప్రవేశపెట్టారని, ఈ సమస్యల న్నిటిని కంప్యూటర్లో పొందుపరిచి సంబంధిత అధికారులకు పంపి పరిష్కారం అయ్యే విధంగా తగుచర్యలు తీసుకుంటామని అన్నారు. అంతేకాకుండా ఏపీ టిడ్కో గృహాలను అర్హులైన ప్రభుత్వానికి డిడిలు కట్టిన లబ్ధిదారులకు కేటాయిస్తామని అన్నారు. సంక్షేమంలో ఆయన రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు తీసుకువెళ్ళిన ఘనత నారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లదే అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 100శాతం అమలు పొరుస్తాం అని అన్నారు. అంతేకాకుండా రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, పింఛన్లు, సిసి రోడ్లు, కాలువల కోసం వినతులు అందజేశారని మాజీ మంత్రివర్యులు, శాసన సభ్యులు కొణతాల రామ కృష్ణ, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, పెద్ద ఎత్తున ప్రజలు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యూనిట్ ఇన్చార్జ్ అందుకూరి ప్రసాద్

ఎలమంచిలి, జూన్ 12, ప్రభాతవార్త



నియోజకవర్గం రాంబిల్లి మండలం మూలజంప గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు విద్యార్థులకు విద్యా సంవత్సరం మొదటి రోజే పుస్తకాలు అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ప్రతి విద్యార్థికి టెక్స్ట్ బుక్స్ పంపిణీ చేయాలని నిర్ణయించింది. మూలజంప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కూటమి నాయకులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అల్లవరపు నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ అచ్యుత నాయుడు హెచ్ఎం బాల ప్రభావతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు దారేది..?

కసింకోట, జూన్ 12, ప్రభాతవార్త



ఇటీవల రైల్వే శాఖ వారు ట్రాక్ పక్కన ఇరు వైపులా తమ ఆధీనంలో గల భూములను సరిహద్దు ఫెన్సింగ్ వేయడం వలన తమ పొలాల్లోకి వెళ్ళడానికి రైతులకు దారేది అని వాపోయారు. రైల్వే ట్రాక్ పక్కన ఫెన్సింగ్ వేయడం వలన ట్రాక్ అవతల రైతులకు దారి లేక ఇబ్బందులను గురవుతున్నారని ఎంపీ సీఎం రమేష్ స్పందించి సమస్యతో తెలుసుకోవాలని ఒక అధికారాన్ని పంపించాలని రైతులు చెప్పారు.ఈ కార్యక్రమం లో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణ మూర్తి, తిర్రి చిరంజీవి, తిర్రి రామారావు, తిర్రి వెంకట సత్యారావు, నిమ్మదల నాగేశ్వరరావు, నిమ్మదల చిరంజీవి,బుదిరెడ్డి వెంకటేశ్వరరావు,తిర్రి రమణ అప్పారావు,తిర్రి నూకరాజు,తిర్రి గోవింద, నిమ్మదల నాగేష్,తిర్రి సన్యాసి నాయుడు,తిర్రి రమణ,మారిశెట్టి ఈశ్వరరావు,తిర్రి రాజారావు,కరణం సహదేవుడు, కరణం నాగేశ్వరరావు మరియు గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## బ్యాంకు ఖాతాకు... నామిని నమోదు తప్పనిసరి

గొలుగొండ జూన్ 12, ప్రభాతవార్త



ప్రతి ఖాతాదారుడు తమ బ్యాంకు ఖాతాకు నామిని నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ద్వారా తెలియజేశారు. పప్పు శెట్టి పాలెం పంచాయతీ గ్రామాల ప్రజలకు బ్యాంక్ ఖాతాల నిర్వహణ, తద్వారా పొందే ప్రయోజనాలు, ప్రైవేటు వ్యక్తుల నుండి అందే సమాచారం ఏ విధంగా గుర్తించాలి అంతాలపై అవగాహన కల్పించారు. బ్యాంకు ఖాతాలు కలిగి ఉన్న ప్రతి సభ్యుడు తమ పొదుపు, తాము తీసుకునే అప్పులు పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవాలన్నారు. తాము చేసిన నగదు జమలు వివరాలను అప్పటికప్పుడే తమ ఖాతా బుక్కులో నమోదు చేసుకోవాలన్నారు. ఖాతా ద్వారా తమ క్రెడిట్ స్కోర్ నమోదు అవుతుందని తెలిపారు. సకాలంలో చెల్లించే అప్పు ద్వారా నే ఖాతా యొక్క విలువ కొలమానం అవుతుందన్నారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ మిస్డ్ లు తప్పుదోవ పట్టించి మీ బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసే ప్రయత్నం చేస్తారని తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దన్నారు. నేరుగా బ్యాంకు కానీ, బ్యాంకు ద్వారా నియమించబడిన ఉద్యోగులు గానీ మీ వద్దకు వచ్చి సమాచారాన్ని పరిగణంలోకి తీసుకోవాలన్నారు ప్రతి బ్యాంకు ఖాతాకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ అనుసంధానం చేసి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం కల్పించే బీమాను ప్రతి సంవత్సరం రెన్యువల్ చేయించుకోవాలన్నారు. తమ సందేహాలు ఫిర్యాదులను పరిష్కరించుకు నేందుకు ప్రత్యేక యంత్రాంగం బ్యాంకు నియమించిందని వాని ద్వారా సందేహాలు నివృత్తి చేసుకోవాల న్నారు. అన్ని విషయాలు ఉద్ధమ్ యాప్ ద్వారా ప్రతి సమాచారాన్ని స్వయంగా తెలుసుకోవచ్చని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం నుంచి వచ్చిన కౌన్సిలర్లు జి పావని, కే భవాని, ఆర్ వాణి సభ్యులకు వివరించారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు... భారీ నిరసన ర్యాలీ విజయవంతం



అనకాపల్లి జూన్ 12, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం వెన్నుపోటుకు రెండేళ్లు భారీ నిరసన ర్యాలీ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, మాజీ పార్లమెంట్ సభ్యులు బివి సత్యవతి పలువురు వైసిపి నేతలు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడానికి వైసిపి సిద్ధంగా ఉందన్నారు. గడిచిన రెండేళ్ల కూటమి ప్రభుత్వంలో పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలు అమలైన జాడ లేదన్నారు. అధికార దాహంతో సాధ్యం కానీ హామీలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. ముందుగా రింగ్ రోడ్‌లో ఉన్న వైసిపి పార్టీ కార్యాలయం నుంచి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీగా స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్‌కు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు దంతులూరి దిలీప్ కుమార్, పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, యువజన విభాగ అధ్యక్షులు జాజుల రమేష్, వైసీపీ నేతలు కేఎం నాయుడు, బొడ్డేడ శివ, కొణతాల మురళీకృష్ణ అధిక సంఖ్యలో వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ విస్తృత సేవలు వెలకట్టలేనివి

### 72వ వార్షికోత్సవం వేడుకల్లో ఎమ్మెల్యే కొణతాల



అనకాపల్లి జూన్ 12, ప్రభాతవార్త

రోటరీ క్లబ్ విస్తృత సేవలు వెలకట్టలేనివని, ఈ క్లబ్‌ని ఆదర్శంగా తీసుకొని అనేక స్వచ్ఛంద సంస్థలు ఏర్పడి అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక న్యూ కాలనీ రోటరీ హాల్లో అనకాపల్లి రోటరీ క్లబ్ అనకాపల్లి వారి 72వ చార్టర్ నైట్ పాస్ట్ ప్రెసిడెంట్స్ డే వేడుకలు గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కొణతాల ముందుగా రోటరీ క్లబ్ సేవ ప్రస్థానంలో 72 వసంతాల జరుపుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి, రోటరీ క్లబ్‌లో గతంలో సేవ చేసిన నాయకులు సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారం లేకుండా ఎదిగిన ఒకే ఒక్క ప్రాంతం అనకాపల్లి అని, అనకాపల్లి వర్తక సంఘం ద్వారా ఆస్పత్రిలు, కాలేజీలు, స్కూల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనికి మహనీయుడు లింగమూర్తిని స్ఫూర్తిగా నిలిచారని తెలియజేశారు. అనకాపల్లిలో ఒకరికొకరు సేవ చేయాలని పోటీతత్వంతో అనేక సేవా సంస్థలు ఏర్పడ్డాయని, వాటిల్లో ఈ రోటరీ క్లబ్ విస్తృత సేవలు అందిస్తున్నా కమిటీ సభ్యులకి ధన్యవాదాలు తెలియజేశారు. అనకాపల్లి ఒక గ్రోత్ ఇంజన్లో అభివృద్ధి చెందుతుందని, నెంబర్ వన్ ఫర్ కాపిటల్‌గా ఎదుగుతుందని, విశాఖకు మించిన ఆదాయం వచ్చే వనరులు అనకాపల్లిలో ఉన్నాయని తెలియజేశారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో లక్షల కోట్ల రూపాయలతో మల్టీ నేషనల్ కంపెనీలు వస్తున్నాయని, ఈ ప్రాంత పిల్లలు ఇతర రాష్ట్రాలకు పోకుండా ఇక్కడే ఉద్యోగం చేసుకునేలా కంపెనీలు వస్తున్నాయన్నారు. ఎన్టీఆర్ హాస్పిటల్ అతిత్వంలో 300 బెడ్స్ హాస్పిటల్ చేయాలని, అన్ని వసతులు ఈ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసే సంకల్పంతో ఉన్నామని అన్నారు. అనకాపల్లిలో ఒక్కో సంస్థ ఒక్కొక్క స్కూల్‌ని దత్తత తీసుకొని ఆ స్కూల్ పిల్లలకు ఆర్ట్ ఆఫ్ లీడింగ్, మోరల్ స్టడీస్, యోగా వంటివి వాటిపై శిక్షణ ఈ సంస్థలు ఇవ్వాలని తెలియజేశారు. మీలాంటి రోటరీ క్లబ్ సంఘ సేవకులు సమాజానికి అవసరమని మెరుగైన సేవలు అందించాలని కోరారు. క్లబ్బు అధ్యక్షులు బుద్ధ శ్రీనివాస్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రకాశరావు, సీనియర్ రొటేరియన్ డా.సురేష్ కుమార్, ట్రైనర్ బుద్ధ సత్యనారాయణ, కోరుకొండ బుచ్చిరాజు, సర్వారావ్, డా.డిడి నాయుడు, గౌరీపతి మాస్టర్, బుద్ధ రమణాజీ అధిక సంఖ్యలో రొటీరియన్స్ పాల్గొన్నారు.

## సామూహిక యోగాసనాల ప్రదర్శనను విజయవంతం చేయాలి

నక్కపల్లి, జూన్ 12, ప్రభాతవార్త



టెంపుల్ టూరిజం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉపమాక గ్రామంలో జరగనున్న యోగాంధ్ర-సామూహిక యోగాసనాల ప్రదర్శనను విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని నక్కపల్లి మండలం ప్రత్యేకాధి కారి వర్ధన్, టీడీపీ నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్ కోరారు. శుక్రవారం సాయంత్రం నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో 4 మండలాల అధికారులతో యోగాంధ్ర కార్యక్రమంపై సమీక్ష జరిపారు. ఈ నెల 16న ఉపమాక వేంకటేశ్వరస్వామి దేవ స్థానం వద్ద జరిగే జరగనున్న యోగాంధ్ర కార్యక్రమానికి హోం మంత్రి అనిత, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని చెప్పారు. రెవెన్యూ, మండల పరిషత్, సచివాలయాలు, ఐసీడీఎస్, ఆయుష్, వైద్యశాఖ పరిధిలోని ఎంఎల్ హెచ్‌పీలు ఉపాధ్యాయులు, పీఈటీలు హాజరై యోగాంధ్రను విజయవంతం చేయాలని కోరారు. సామూహిక యోగా ప్రదర్శనకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఇందులో తాము పూర్తిభాగస్వాములమవుతామని పాయకరావుపేట, కోటవురట్ల, ఎస్.రాయవరం, నక్కపల్లి ఎంపీడీవోలు లవరాజు, చంద్రశేఖర్, మీనాకుమారి, చలపతిరావు చెప్పారు. నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు తరలివస్తారని వెంకటేష్ చెప్పారు. టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, సొసైటీ చైర్ పర్సన్లు కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీను, బీజేపీ నాయకుడు పోలినాటి నానాజీ, మాజీ వైస్ ఎంపీపీ వైబోయిన రమణ, ఏవో సీతారామరాజు, ఎంఈవో కె.నరేశ్ పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

ఎలమంచిలి, జూన్ 12, ప్రభాతవార్త



పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ఎలమంచిలి పరిధిలో గల ఎక్సైజ్ శాఖ అధికారులు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందర విజయకుమార్ అధికారులతో మద్యం దుకాణాల పరిసరాల్లో పరిశుభ్రత అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, దుకాణాలు వద్ద ఎలాంటి చెత్తాచెదారం పేరుకు పోకుండా చర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా ఫస్ట్ బిల్లును ఏర్పాటు చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రధానంగా పాఠశాలల సమీపంలో మద్యం సేవించడం లేదా ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఎలాంటి కార్యకలాపాలు జరగకుండా ఎక్సైజ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టంగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ఛేంజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సుపరిపాలనతో ప్రజల విశ్వాసం గెలుచుకున్న కూటమి ప్రభుత్వం

### అచ్యుతాపురంలో లబ్ధిదారులతో సమావేశం.. రూ.12.14 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అచ్యుతాపురం, జూన్ 12 ప్రభాతవార్త



రాష్ట్రంలో సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తోందని మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం అచ్యుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద రూ.12,14,662 విలువైన చెక్కులను 41 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ, 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయవంతమైన పాలనను పూర్తి చేసుకుందని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు స్తంభాలపై ప్రభుత్వం ముందుకు సాగుతూ ప్రజల ప్రభుత్వం, ప్రగతి ప్రభుత్వం అనే గుర్తింపును సంపాదించుకుందని పేర్కొన్నారు. అస్థిరతకు బదులుగా సుస్థిరతను, విధ్వంసానికి బదులుగా వికాసాన్ని, అశాంతికి బదులుగా ప్రశాంతతను తీసుకువచ్చిన ప్రభుత్వం ప్రతి కుటుంబ సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. 'తల్లికి వందనం' నుంచి 'స్త్రీ శక్తి' వరకు, 'అన్నదాత సుఖీభవ' నుంచి 'ఎన్టీఆర్ భరోసా' వరకు, మహిళా సాధికారత నుంచి యువత ఉపాధి అవకాశాల వరకు, అమరావతి నిర్మాణం నుంచి ప్రపంచస్థాయి పెట్టుబడుల ఆకర్షణ వరకు, పోలవరం ప్రాజెక్టు నుంచి నదుల అనుసంధానం వరకు, గుడ్ గవర్నెన్స్ నుంచి గ్రీన్ ఎనర్జీ వరకు ప్రతి రంగంలోనూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పీల తులసీరామ్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, యువ నాయకులు ప్రగడ రాజు, ఆడారు ఆదిమూర్తి, మెరుగు బాపు నాయుడు, పోనమల్ల కొండబాబు, రాజాన నారాయణమ్మ, బొద్దపు శ్రీనివాసరావు, జల్లి ఆదిరెడ్డి, లాలం తాతబాబు, పుర్రె శ్రీనివాసరావు, లాలం రమణ, లాలం నాగేశ్వరరావు, పతివాడ చిన్నయనాయుడు తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధి, సంక్షేమానికి ప్రజల మద్దతు..

### వైసీపీకి దిక్కుతోచని పరిస్థితి: బొందల శ్యామ్



అచ్యుతాపురం, జూన్ 12 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుండటంతో వైసీపీ నాయకులు నిరాధార విమర్శలకు దిగుతున్నారని ఆంధ్రప్రదేశ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొందల శ్యామ్ విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేయడంతోనే 2024 ఎన్నికల్లో స్పష్టమైన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతుండగా వాటిని జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో రహదారులు, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమ లుతో ప్రజల్లో సానుకూల వాతావరణం నెలకొందని అన్నారు. సుమారు 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నప్పటికీ వాటిపై కూడా విమర్శలు చేయడం వైసీపీ నాయకుల ద్వంద్వ వైఖరి కి నిదర్శనమని పేర్కొన్నారు. పెన్షన్ పెంపు విషయంలో గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసినదానికంటే, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల మేరకు వేగంగా నిర్ణయాలు అమలు చేస్తోందన్నారు. పెన్షన్‌ను రూ.4,000కు పెంచడంతో పాటు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం వంటి సూపర్ సిక్స్ హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుండగా, వాస్తవాలను పక్కనబెట్టి విమర్శలు చేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందలేరని బొందల శ్యామ్ అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న సానుకూల మార్పులను ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధి ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్

అచ్యుతాపురం జూన్ 12 ప్రభాతవార్త



విశాఖపట్నంలోని ఓ హోటల్లో నిర్వహించిన డీజీ-100 ఎక్స్ ఏపీ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, విద్యా రంగంలో చేపడుతున్న సంస్కరణలు, నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు తెలిసింది. అనంతరం మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నియోజకవర్గ అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమీక్ష సమావేశం

### త్వరలోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని పర్యటిస్తాను.. గ్రామాలలో గల సమస్యలను స్వయంగా పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతా... ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



ఎలమంచిలి, జూన్ 12, ప్రభాతవార్త

పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో నాలుగు మండలాల ఎంపీడీవోలు, పి-4 సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గంలోని ఎప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. ఇప్పటికే పూర్తయిన పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు పెండింగ్లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలు వివరాలను అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. పెండింగ్లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరత గతిన ఫలితాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే నియోజకవర్గంలోని గ్రామాలలో పర్యటించి స్థానిక సమస్యలు నేరుగా పరిశీలిస్తానని తెలిపారు. వివిధ మండలాల్లో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సూచించారు.

## 17న కసింకోట మండల సర్వసభ్య సమావేశం

కసింకోట జూన్ 12, ప్రభాతవార్త

ఈనెల 17న కసింకోట మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సిహెచ్ చంద్రశేఖర రావు తెలిపారు. ఈ సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి అధికారులు ప్రజాప్రతినిధులు విధిగా పాల్గొవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం కసింకోట మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో 17న ఉదయం 10:30 గంటల నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు.

## ప్రత్యేకాధికారిగా వర్ధన్

నక్కపల్లి, జూన్ 12, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ప్రత్యేకాధికారిగా వర్ధన్ నియమితులయ్యారు. ఇప్పటి వరకూ రెండేళ్లపాటు జిల్లా మత్స్యశాఖాధికారిణి విజయ పనిచేశారు. ఆమె స్థానంలో మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్గా పనిచేస్తున్న' వర్ధన్ ను నియమించారు. ఆయన శుక్రవారం నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారిగా బాధ్యలు చేపట్టారు. పలు ప్రభుత్వశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులందరితో సమన్వయపరచుకుని నక్కపల్లి మండలం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

## కనకదుర్గ అమ్మవారి వార్షిక కళ్యాణం పోస్టర్ ఆవిష్కరణ



అనకాపల్లి జూన్ 12, ప్రభాతవార్త

స్థానిక గవరపాలెం, శతకంపట్టులో వెంచేసి ఉన్న శ్రీ కనక దుర్గ అమ్మవారి ఆలయ ఆధ్వర్యంలో ఈనెల 19న 9వ వార్షిక కళ్యాణం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆలయ ఆవరణలో వార్షికోత్సవ వేడుకల పోస్టర్ను మాజీ కౌన్సిలర్ కే మ్ నాయుడు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ భీమారశెట్టి వరాహ నూకరాజు, ఉత్సవ డైరెక్టర్స్,ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్ కాంద్రేగుల నాయుడు, వ్యవస్థాపకులు పి వి రమణ,శ్రీ గౌరీ పరమేశ్వరుల కమిటీ, శ్రీ కనక దుర్గ ఆలయ కమిటీ, శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గృహ బాధితురాలుని ఆదుకున్న ఎల్ఐసి ఏజెంట్లు

అనకాపల్లి జూన్ 12 ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాలు, గాలులతో అద్దె నివాసంలోని మొత్తం సామాగ్రిని కూల్పోయిన బాధితురాలు డి. మహాలక్ష్మిని అనకాపల్లి జీవిత బీమా సంస్థ ఏజెంట్లు ఆదుకున్నారు. వీరి సేవలను అభినందించిన బ్రాంచ్ మేనేజర్ హరి గోపాల్ కూడా వారితో పాటు కలిసి ఆర్థిక సాయంను అందజేశారు. అనకాపల్లి ఎల్ఐసి కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ హరి గోపాల్, విశ్రాంత ఆర్మీ అధికారి, చైర్మన్ క్లబ్ సభ్యులు ముమ్మిన అప్పారావు లు బాధితురాలు డి మహాలక్ష్మికి సుమారు 40 వేల రూపాయలతో కొనుగోలు చేసిన కుటుంబానికి అవసరమైన గ్యాస్ స్టవ్, వంట పాత్రలు, నిత్యావసర సరుకులు, వస్త్రాలు, ఫోన్ అందజేశారు. జీవిత బీమా కార్యాలయంలోని ఏజెంట్ల సంఘంలో సహాయకురాలిగా డి మహాలక్ష్మి పనిచేస్తున్నారు. ఆమె ఇంటికి జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించిన ఏజెంట్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆమెను ఆదుకున్నారు. ఏజెంట్లు సంఘ అధ్యక్ష కార్యదర్శులు పెంటకోట సైదు నాయుడు, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.




## చంద్రబాబు ప్రభుత్వ హయాంలో మరోసారి మోసం..!

### అల్లూరి జిల్లా అధ్యక్షుడు, శాసన సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు






**పాడేరు,జూన్12, ప్రభాతవార్త:**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాలుగా కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై నిరసనగా వెన్నుపోటుకి రెండేళ్లు నిరసనగా శాసన సభ్యులు, అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో పాడేరు జిల్లా కేంద్రంలో క్యాంప్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ మీదుగా వీఆర్ పంక్షన్ హాల్ వరకు వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలిసి భారీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం విలేకరుల సమావేశంలో శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ చంద్రబాబు కూటమి ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి వెన్నుపోటు పొడిచి రెండేళ్ళు పూర్తిచేసుకున్నారన్నారు. నిరుద్యోగ భృతి ద్వారా 3000 రూపాయలు ఇస్తానని చెప్పి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు, ధగా డీఎస్సీ ద్వారా స్పోర్ట్స్ కోటలో 15 లక్షలకు బేరసారాలు, మొదటి ర్యాంక్ వచ్చిన వ్యక్తికి వివరాలు డేటాబేస్ నుండి తొలగించి వెన్నుపోటు పొడిచారని అయన ఆరోపించారు,4 డీఏలు పెండింగ్. జీపీఎస్ లేదు, ఓపీఎస్ లేదు,రెండేళ్లలో ఆరోగ్యశ్రీ అనారోగ్య శ్రీ చేశారు, రైతన్నలకు కేంద్రం ఇచ్చిందన్నారు. కాకుండా అదనంగా 20,000 ఇస్తానని చెప్పి రైతులకు వెన్నుపోటు పొడిచారని అయన ఆరోపించారు. ఉద్యోగులకే కాకుండా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా వెన్నుపోటు పొడిచారన్నారు. మహిళలకు రక్షణ కరువు హత్యలు, అత్యాచారాలు, లైంగిక వేధింపులు జరుగుతున్నాయి. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు 1800 ఇస్తానంటిచెప్పి మహిళలకు వెన్నుపోటు పొడిచారని వీరి పాలనలో విద్యాలయాల వేదికలు దోచిన రైతుల నాశన అవస్థలు, రెండేళ్ల బాబు పాలనలో రాష్ట్రంలో జరుగుతున్నాయన్నారు.అధికార దుర్వినియోగం చేస్తున్నారన్నారు లక్షలాదిమంది డీఎస్సీ విద్యార్థులకు నిరుద్యోగులకు వెన్నుపోటు పొడిచి రోడ్డుమీద పడేసారని ప్రభుత్వం పై ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు తీవ్ర స్థాయిలో విమర్శించారు. కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గ పరిశీలకులు ఏడువాక సత్యారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు, సీధర రాంబాబు, నుర్మాని మత్స్యకొండం నాయుడు, పాంగి గనబాబు, కంకిపాటి గిరి ప్రసాద్, ఏడిఐజన అప్పారావు, ఎంపీపీలు కొరాబు అనూష దేవి, బోయిన కుమారి, బడుగు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సీధరి జగన్నాథ దొర, వంతాని సీతారామ నాయుడు, మినుముల కన్నా పాత్రుడు,శరభ సూర్యనారాయణ పాణి నాగరాజు,,పాడేరు నియోజకవర్గంలో వివిధ రాష్ట్ర,జిల్లా నియోజకవర్గ వివిధ అనుబంధ విభాగాల నాయకులు, ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన అర్చకులకు అర్చక శిక్షణ



**పాడేరు,జూన్12, ప్రభాతవార్త:**

అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు మండలం సూర్యాన గరం సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఈనెల10,11 12 తేదీల్లో మూడు రోజుల పాటు 103 దేవాలయాల గిరిజన అర్చకులకు అర్చక శిక్షణ, గిరిజన సాంప్రదాయ వివాహ పద్ధతులు వివాహ మంత్రాలు గణపతి పూజ మంగళ గౌరి పూజ దేవి దేవతల పూజ విధానాలు గిరిజన గ్రామ దేవతల పూజావిధానలు సంకల్పలే దర్శిక విషయాలు బ్రాహ్మ కృష్ణ శర్మ శిక్షణ ఇచ్చారు. వెంకటేశ్వర శర్మ రమేష్ శర్మ అర్చక సమాఖ్య జిల్లా అధ్యక్షులు కూడ రామకృష్ణ పరమ హంస ఆధ్వర్యంలో అర్చక శిక్షణ అనంతరం శుక్రవారం పాడేరులో నగర సంకీర్తన నిర్వహించారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ టి.నిశాంతి



**పాడేరు,జూన్12, ప్రభాతవార్త:**

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ ) కు 82, రెవెన్యూ క్లినిక్‌కు 44 వెరసి మొత్తం 126 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో కలెక్టర్ నిశాంతి. టి, జాయింట్ కలెక్టర్ తిరుమని శ్రీపూజ , పాడేరు ఐటిడిఏ పిఓ ఆదిత్య వర్మ, పాడేరు ఆర్డీఓ ఎమ్.భూలంగారావుతో కలసి సంయుక్తంగా వివిధ మండలాలలోని, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన అత్యవసర ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చే శుక్రవారం పీజీఆర్ఎస్‌కు అర్జీదారుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఉన్న నియోజకవర్గాల పరిధిలో ప్రతి మండలంలో వారంలో ఒకరోజు జిల్లా అధికారులు సమక్షంలో ఒక పిజిఆర్ఎస్ ను బుధవారం, మండల అధికారుల ఆధ్వర్యంలో మండలంలో ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ ను కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పిలక పరమేశ్ , జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి పి. బాబు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బిఎస్ నంద్, డిఆర్డిఏ పిడి వి. మురళి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి . కృష్ణ మూర్తి నాయక్ , స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మోహన్, ఆర్ బ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరరావు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి రూష్ని రాణి పదాల్, లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రసాద్, జిల్లా పర్యాటకాల శాఖ అధికారి ఆర్ వి రమణరావు, పలువురు తాశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనాల సాగుపై గిరి రైతులకు అవగాహన శిక్షణ



**డుంబ్రిగుడ, జూన్ 12, ప్రభాతవార్త:**

జాతీయ ఆహార నూనె గింజల పథకంలో భాగంగా రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అరకు సబ్ డివిజనల్ సహాయ సంచాలకులు మోహన్ ,పాడేరు ఏరువాక కేంద్రానికి సంబంధించిన శాస్త్రవేత్త ప్రదీప్ వేరు శెనగ విత్తనాలు సాగు చేసే విధానంపై, దానివల్ల వచ్చే దిగుబడి పై గిరి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వాసుదేవ్, వ్యవసాయశాఖ సిబ్బంది తిరిగి, తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోండి



**డుంబ్రిగుడ, జూన్ 12 ప్రభాతవార్త:**

ఖరీఫ్ ముందే కూటమి ప్రభుత్వం వరి విత్తనాల పంపిణీ చేసిందని గుంటసీమ తెదేపా గ్రామ పంచాయతీ అధ్యక్షుడు జక్కయ్య అన్నారు. గుంటసీమ సచివాలయంలో గిరిజన రైతులకు వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కయ్య మాట్లాడుతూ మేలైన వరి విత్తనాలు ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. వ్యవసాయ పరంగా గిరిజన రైతులు మరింత అభివృద్ధి చెందాలని కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. సకాలంలో విత్తనాలను వేసుకుని అధిక దిగుబడులు సాధించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు రఘునాథ్, అగ్రికల్చర్ అసిస్టెంట్ అఖిల, తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయండి

**డుంబ్రిగుడ, జూన్ 12 ప్రభాతవార్త:**

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఈనెల 23న నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పోతురాజు కోరారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు చెల్లించే వేతనాలు సరిపోవడం లేదన్నారు. ఏటా అప్పులు చేసి మధ్యాహ్న భోజన కార్మికులు చిన్నారులకు పోషకాహారాన్ని వండి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 23న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ధర్నాలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.

## ఐదో షెడ్యూల్డ్‌లో భూబదాలయింపు నిషేధచట్టాల నిర్వీర్యం తగదు

### జాయింట్ కలెక్టర్‌ను కలిసిన భారత్ ఆదివాసీ పార్టీ, ఆదివాసీ జెఏసి



**కొయ్యూరు, జూన్ 12, ప్రభాతవార్త :**

ఐదో షెడ్యూల్డ్ లో భూబదాలయింపు నిషేధ చట్టాలైన 1917, 1/59, 1/70 లను నిర్వీర్యం చేయవద్దని జిల్లా జాయింట్ కలెక్టర్ ని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు, ఆదివాసీ జెఏసి జిల్లా చైర్మన్ రామరావుదొర, జెఏసి జిల్లా మహిళా కార్యదర్శి శ్యామల వరలక్ష్మి కోరారు. కొయ్యూరు మండలంలో గల ఆడాకుల, ఆర్ కొత్తూరు గ్రామాలు సంపూర్ణంగా ఐదో షెడ్యూల్ భూభాగంలో గల ఏజెన్సీ గ్రామాలని ఆ గ్రామాలలో నివాసం ఉంటున్న గిరిజనేతరులు తాము సాగు చేసుకొంటున్న భూములను వెబ్ ల్యాండ్ లో పెట్టి,పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని గత కొంత కాలంగా కోరడం విదితమేనన్నారు. ఐదో షెడ్యూల్డ్ భూబాగంలో ఆదివాసీలకు తప్పా ఇతరులకు ఎటువంటి హక్కులు లేవని, చివరకు మైదాన ప్రాంత గిరిజనులకు కూడా ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో ఎటువంటి హక్కులు ఉండవన్నారు. కానీ ఆడాకుల, ఆర్.కొత్తూరు గ్రామాలలో నివాసం ఉంటున్న గిరిజనేతరులు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుండి కొత్తగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్లు మారి కొత్త కలెక్టర్ వచ్చినప్పుడల్లా తాము సాగుచేసుకొంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరడం, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి కల్పించుకొని ఈ ప్రాంతం ఐదో షెడ్యూల్డ్ ప్రాంతం, ఇక్కడ గిరిజనేతరులకు భూమి పైనా ఎటువంటి హక్కులు లేవని చెప్పడం జరుగుతుందన్నారు.దానితో జిల్లా కలెక్టర్లు వెనక్కి తగ్గడం జరుగుతుందన్నారు. ఐదోషెడ్యూల్డ్,భూబదాలయింపు నిషేధ చట్టాలు 1917,1/59,1/70, ఐదో షెడ్యూల్ గురించి జిల్లా మాజీ కలెక్టర్ దినేష్ కుమార్ కు పూర్తిగా వివరించామన్నారు. దాంతో ఆయన కూడా వెనక్కి తగ్గారన్నారు.దినేష్ కుమార్ బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో వచ్చిన కొత్త కలెక్టర్ ని ఆడాకుల, ఆర్ కొత్తూరు గ్రామాల గిరిజనేతరులు కలిసి తమ భూములను వెబ్ ల్యాండ్ లో పెట్టి, పట్టాలివ్వాలని గ్రీవెన్స్ లో కోరారన్నారు. గతంలో చాలామంది ఐఏఎస్ అధికారులను , ప్రజాప్రతినిధులను ఆడాకుల, ఆర్ కొత్తూరు గ్రామాల గిరిజనేతరులు వినతిపత్రాల ద్వారా తమ భూములకు పట్టాలివ్వాలని కోరారన్నారు , కానీ ఐదో షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులకు పట్టాలివ్వడానికి వీలు కుదరదని వెబ్ ల్యాండ్ పెట్టలేదని , పట్టాలివ్వలేదని తెలిపారు. ఐదో షెడ్యూల్డ్ ప్రాంతం. భూబదాలలయింపు నిషేధ చట్టాలకు లోబడి ఉందని, చట్టాలను గౌరవించి గతంలో అధికారులు వెబ్ ల్యాండ్ లో పెట్టలేదని , పట్టాలివ్వలేదని, అలాగే ఇప్పుడు కూడా ఆదివాసీలకు రక్షణగా ఉండే భూబదాలయింపు నిషేధ చట్టాలను గౌరవించాలని కోరగా, మొత్తం పరిశీలిస్తామని జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో తామర సురేష్ కుమార్,పాటి చంద్రశేఖర్,కూడా వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతంలో బ్లడ్ బ్యాంకు అత్యవసరం

### అరకులోయలో నూతన బ్లడ్ బ్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కలెక్టర్ నిశాంతి



**అరకులోయ, జూన్ 12, ప్రభాతవార్త :**

గిరిజన ప్రాంతంలో బ్లడ్ బ్యాంక్ అత్యవసరమని, రక్త నిధులు , రక్త నిల్వలు అందుబాటులో లేకపోవడం వలన గిరిజనులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , ఈ తరుణంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు , ఆయన సొంత నిధులతో అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రి వద్ద రక్త నిధి మరియు నిల్వల భవనం నిర్మాణం జరుపుకుంటుందని, ఈ నిర్మాణం పూర్తయితే ప్రజలందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ టి నిశాంతి అన్నారు. శుక్రవారం స్థానిక ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో అల్లూరి జిల్లా కలెక్టర్ టి నిశాంతి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, సియ్యారి దొన్నుదొర, అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి రక్త నిధి మరియు నిల్వల భవనం నిర్మాణానికై శ్రీకారం చుట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రి వద్ద బ్లడ్ బ్యాంక్ నిర్మాణానికై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి 95 లక్షల రూపాయల సొంత నిధులను మంజూరు చేశారని చెప్పారు . ఆ నిధులతో రక్త నిధి మరియు నిల్వల భవనం నిర్మాణ పనులకే శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు . బి ఆర్ ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ఈ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. అల్లూరి జిల్లా పర్యటనలో భాగంగా ఉప ముఖ్యమంత్రి గిరిజన ప్రాంతంలో బ్లడ్ బ్యాంక్ అవసరాన్ని గుర్తించి నిధులను మంజూరు చేశారని చెప్పారు. కాగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఈనెల 15వ తేదీ న అరకులోయలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ జరుగుతుందని , ఈ శిబిరంలో రక్తదాతలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తాన్ని దానం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ , తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి సియ్యారి దొన్ను దొర మాట్లాడుతూ ఇప్పటివరకు గిరిజన ప్రాంతంలో బ్లడ్ బ్యాంక్ లేకపోవడం వల్ల అనేకమంది తమ ప్రాణాలను కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో బ్లడ్ బ్యాంకు అవసరం ఎంతో ఉందని చెప్పారు . ఈ నేపథ్యంలో అల్లూరి జిల్లా పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎం కు బ్లడ్ బ్యాంక్ అవసరాన్ని తెలియపరచడం జరిగిందని , దీనికి స్పందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ 95 లక్షల రూపాయల తమ సొంత నిధులను మంజూరు చేశారని, ఇది గిరిజనులపై ఆయనకు ఉండే అభిమానాన్ని తెలియజేస్తుందని. కార్యక్రమంలో పాల్గొన్న అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ అరకులోయలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం ఎంతో మంచి కార్యక్రమం అన్నారు. బ్లడ్ బ్యాంకు లేకపోవడం వలన గిరిజనులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో అరకులోయలో రక్త నిధి మరియు నెలవల భవనం ఏర్పాటు చేయడం అదృష్టంగా భావించాలని చెప్పారు. డిప్యూటీ సీఎం మంచి ఆలోచనతో మన చెంతనే బ్లడ్ బ్యాంకు రావడం ఆనందించదగ్గ విషయం అని అన్నారు. అరకులోయ మండల అధ్యక్షులు లోకోయి మహదేవ్, అల్లూరి జిల్లా డి సి హెచ్ ఎస్ డాక్టర్ నేలవేణి, ఏపీఎంఎస్ఐడిసి డి జి ఎం డాక్టర్ ఐ శోభారాణి, అరకులోయ ఏరియా హాస్పిటల్ డీజీవో మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ ఐ శోభారాణి, ఏరియా ఆసుపత్రి సి ఎస్ ఆర్ఎంఓ డాక్టర్ లగుడు రాము, టి డి పి నాయకులు వెంకట్, జనసేన పార్టీ అరకులోయ ఇన్చార్జి చిరంజీవి , నగేష్, దివ్య, బిజెపి నాయకుడు వంతల దేవదాసు , కూటమి నాయకులు కార్యకర్తలు, వైసీపీ నాయకులు కమిడి అశోక్ , తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ హౌస్‌లో రక్తదాన శిబిరం..14 యూనిట్ల రక్తం సేకరణ



**పాడేరు,జూన్12, ప్రభాతవార్త**

రక్తన్ని దానం చెయ్యండి -- ప్రాణదానం చెయ్యండి నినాదంతో అల్లూరి జిల్లా పాడేరులోని కాఫీ హౌస్‌లో ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో 14 యూనిట్ల రక్తం సేకరించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడాలని జిల్లా కలెక్టర్ నిషాంతి పిలుపునిచ్చారు. పాడేరు కాపీ హౌస్ లో ఏర్పాటు చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జి జి హెచ్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యువకులు, వ్యాపారస్తులు , ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని 14 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు.వేసవిలో బ్లడ్ బ్యాంకుల్లో రక్తం కొరత ఎక్కువగా ఉంటూ నందన తరచుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి రక్త నిల్వలకు తోడ్పడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లా థాలసేమియా పిల్లలు, గర్భిణులు, ప్రమాదల బారిన పడకుండా రక్త నిల్వలు ఉన్నప్పుడు వారిని రక్షించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. రక్తహీనతతో బాధపడుతున్న వారికి బాధితులకు ప్రతిరోజూ రక్తం అవసరం ఉంటుందని మీరు ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలు కాపాడుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. 18 ఏళ్లు నిండిన ఆరోగ్యవంతులంతా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం వల్ల ఎలాంటి నష్టం లేదని 3 నెలలకోసారి రక్తం దానం చేసుకోవచ్చని అన్నారు. రక్తదానం చేసే ముందు దాతలకు బీపీ, హీమోగ్లోబిన్, బరువు పరీక్షలు నిర్వహించి అర్హులైన వారి నుండే రక్తం సేకరించారు. ప్రతి దాతకు రెడ్ క్రాస్ తరఫున సర్టిఫికెట్, రిఫ్రెష్మెంట్ అందించారు. సేకరించిన రక్తాన్ని జి జి హెచ్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకుకు తరలించారు. రెడ్ క్రాస్ బృంద సభ్యులు యువకులు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు.“మొత్తానికి కాఫీ హౌస్ వేదికగా జరిగిన ఈ రక్తదాన శిబిరం అందరికీ స్ఫూర్తిగా నిలిచింది . ‘రక్తం ఇవ్వండి -- ప్రాణం నిలపండి’ అన్న కలెక్టర్ పిలుపుతో యువత ముందుకు రావాలని నిర్వాహకులు స్పైసీ బోర్డ్ కళ్యాణి కోరారు. చివరగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరుచేత ప్రపంచ రక్త దాతల దినోత్సవం 20 26 సందర్భంగా ప్లెడ్జి నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజీవ్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ, పేట్రన్ సభ్యులు బొర్రా నాగరాజు, వైస్ చైర్మన్ గంగరాజు కార్యదర్శి గౌరీ శంకర్రావు కోశాధికారి సూర్యారావు కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం,టి ప్రసాద్ నాయుడు,రవి,సంజీవరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవోదయకు ఎంపికైన చింతలపూడి విద్యార్థిని



**కొయ్యూరు, జూన్ 12, ప్రభాతవార్త :**

మండలంలోని చింతలపూడి మోడల్ ప్రైమరీ పాఠశాలకు చెందిన విద్యార్థిని పాంగి రేష్మ సాత్విక 6వ తరగతిలో ప్రవేశానికిగాను కొమ్మాది జవహర్ లాల్ నెహ్రూ నవోదయ పాఠశాలకు ఎంపికైనట్టు స్థానిక చింతలపూడి మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చడ్డా వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చింతలపూడి మోడల్ ప్రైమరీ పాఠశాలలో 1వతరగతి నుండి 5వ తరగతి వరకు ఈ విద్యార్థిని రేష్మ సాత్విక విద్యాభ్యాసం గావించిందని ఆయన వివరించారు. విద్యాభ్యాసంలోనూ, క్రమశిక్షణలోను తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచే విద్యార్థిని పంది రేష్మ సాత్విక నవోదయ కు ఎంపిక అవడం పట్ల తమకు సంతోషంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా నవోదయ కు ఎంపికైన విద్యార్థినిని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు అభినందిస్తున్నారు.

## గ్రీవెన్స్‌కు వెల్లువెత్తిన వినతులు

### సమస్యల పరిష్కారానికి దొన్నుదొర హామీ



**అరకు రూరల్, జూన్ 12, ప్రభాతవార్త:**

ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ డా.సియ్యారి దొన్ను దొర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం అరకు లోయలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కు వినతులు వెలువత్తాయి. సామాజిక, వ్యక్తిగత సమస్యలపై నియోజకవర్గంలో ఉన్న ప్రజలు ఆయన గ్రీవెన్స్ ను ఆశ్రయించారు. కంద్రూమ్ పంచాయతీలో ఒంబి దొరగూడ, బయలు గూడ, సొర్రాయి, కంద్రూమ్ ఉజ్జంగి, జోడిగూడ ఈ ఆరు గ్రామాలకు సిసి రోడ్లు మంజూరు చేయాలని ప్రజలు గ్రీవెన్స్ ను ఆశ్రయించారు. కితలంగి పంచాయతీ బిజ్జాగూడ గ్రామంలో మంచినీటి సమస్యతో సతమతమవుతున్నామని ఆ గ్రామస్తులు దొన్నుదొర కి వివరించారు. పైపులు ద్వారా నీటి సౌకర్యాలు కల్పించాలని గ్రీవెన్స్ లో అధికారులకు ఆర్టీసీ చైర్మన్ ఆదేశించారు. దీంతోపాటు సామాజిక పెన్షన్లు మంజూరు చేయాలని రెవెన్యూ సంబంధించిన సమస్యల పైన మరికొన్ని తాగునీటి సమస్యల పైన గ్రీవెన్స్ లో విన్నవించారు. ఫిర్యాదుదారుడు తన వినతి పత్రాన్ని అందించిన వెంటనే సంబంధిత అధికారితో ఫోన్లో మాట్లాడి అక్కడికి అక్కడే సమస్యను పరిష్కరించారు. వీటితోపాటు అరకు లోయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకే ఒక అంబులెన్స్ ఉండడం వలన క్షతగాత్రులను త్వరితగతిన ఆసుపత్రికి తీసుకువచ్చేందుకు అవకాశం లేకుండా పోతుందని మరో మూడు అంబులెన్స్ మంజూరు చేయాలని ప్రజల కోరారు. జిల్లా వైద్యాధికారి తో మాట్లాడి అంబులెన్స్ ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోకోయి మహాదేవ్, ఏఎంసి చైర్మన్ బోరి బోరి లక్ష్మి, మాజీ ఎంపిటిసి కిలో కుమార్ మరియు టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లోతేరు పాఠశాలలో అడ్మిషన్ ప్రారంభం



**అరకు రూరల్, జూన్12, ప్రభాత వార్త:**

అరకులోయ మండలం లోతేరు గ్రామపంచాయతీ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అడ్మిషన్ ప్రారంభం అయిందని లోతేరు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కెందు శుక్రవారం ఒక పత్రిక ప్రకటన పేర్కొన్నారు. ప్రతి తరగతిలో సీట్ అవైల్బల్ (అందుబాటులో) ఉన్నాయినీ, అనుభవం గల ప్రతి సబ్జెక్టుకు ఉపాధ్యాయలచ్చే, వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక క్లాస్, ప్రతి రోజు స్టడీ హౌర్, ప్రతిరోజు టెస్ట్ , వీక్లీ స్పోకెన్ ఇంగ్లీష్ టెస్ట్,గ్రంధాలయం సదుపాయాలు కలదనీ వారు తెలిపారు,ప్రతి తరగతిలో డిజిటల్ క్లాస్ రూమ్స్, సబ్జెక్టు వైస్ 6వ తరగతి నుండి జనరల్ నాలడ్జ్,క్రమ శిక్షణకు మరోపేరు లోతేరు పాఠశాల సువిశాలమైన ప్రాంగణం, ఆట స్థలం, టాయిలెట్స్, డ్రింకింగ్ మంచినీటి సౌకర్యం, మెనూ ప్రకారం రుచికరమైన భోజనం,ఆరోగ్యం పరివేక్షణ, అరకులోయకు 20 కిలోమీటర్లు ఉన్నప్పటికీ వివిధ మండలాల నుండి మా పాఠశాల విద్యాబిసించి వివిధ రాష్ట్రములో, జిల్లాలో, మండలంలో ఆయా ఉన్నత స్థాయిలో స్థిరపడి ఉన్నారనీ,చక్కటి వాతావరణం చుట్టు కొండకోనేలా మధ్య పాఠశాల, ప్రకృతి అందాల పూలతోట మధ్య పాఠశాల కలిగి ఉందని వారు తెలిపారు త్వర పడి మీకు తెలిసినవారికి తెలియపరచాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ప్రైమరీ పాఠశాల సందర్శించి విద్యార్థులకు విద్యా కానుకలు పంపిణీ




**పాడేరు,జూన్12, ప్రభాతవార్త,:**

నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో “మనబడి మన పండగ -- బడి పిలుస్తుంది” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కలెక్టర్ ఎంపీపీ గుడివాడ మోడల్ ప్రైమరీ స్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న విద్యా సంబరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాల వాతావరణాన్ని, విద్యార్థుల హాజరును పరిశీలించిన కలెక్టర్ , అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులు, యూనిఫామ్స్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి వసతులు, నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రతీ బిడ్డను బడికి పంపించి, ఈ విద్యా అవకాశాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు సరికొత్త బోధనా పద్ధతులతో విద్యార్థులను తీర్చిదిద్దాలని, విద్యా సంవత్సరం మొదటి రోజు నుంచే5 క్రమం తప్పకుండా బడికి హాజరై, ప్రభుత్వం అందించిన విద్యా కానుకలను ఉపయోగించుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. స్థానిక విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై నేరాల నివారణ.. సైబర్ నేరాలపై అవగాహన..!

### డౌనూరు వారపు సంతలో పోలీసుల అవగాహన ర్యాలీ



**కొయ్యూరు, జూన్ 12, ప్రభాతవార్త :**

ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాల నియంత్రణ, అలాగే సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పిస్తూ శుక్రవారం మండలంలోని డౌనూరు వారపు సంతలో కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఎస్సై వారపు సంతను సందర్శించి ప్రజలతో మాట్లాడుతూ- మహిళలపై నేరాల నివారణ, సైబర్ నేరాల పట్ల అవగాహన, రోడ్డు భద్రత నియమాల పాటింపు, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, సైబర్ మోసాల నుండి రక్షణ పొందే మార్గాలు, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, గంజాయి వినియోగం వల్ల వ్యక్తిగత, కుటుంబ, సామాజిక జీవితాలపై కలిగే ప్రతికూల ప్రభావాల గురించి ప్రజలకు వివరించారు.అనంతరం ప్రజల్లో మరింత చైతన్యం కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించి, నేర రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ అవగాహన ర్యాలీకి ప్రజల నుండి మంచి స్పందన కనిపించింది.

## అరకులోయలో వైసిపి నిరసన ర్యాలీ

### సూపర్ సిక్స్ పథకాలు అట్టర్ ఫ్లాప్ .. అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం




**అరకులోయ, జూన్ 12, ప్రభాతవార్త :**

అరకులోయ మండల కేంద్ర పరిధి లో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనుజరాణి, అరకు పార్లమెంట్ పార్టీ పరిశీలకులు చింతలపూడి వెంకటరమణ , ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర , వైసిపి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాగం చాణిక్య , వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పాంగి చిన్నారావు, వైసిపి సీనియర్ నాయకులు కమిడి అశోక్ , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తడబారికి సురేష్, శెట్టి అప్పాలు వైసీపీ శ్రేణులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ప్రధాన రహదారి మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమం జరిగింది. భారీ ర్యాలీలో పార్టీ శ్రేణులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై నిరసనను వ్యక్త పరిచి,మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి అయిందని,ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అని చెప్పి ఇచ్చిన హామీలు ఒకటి కూడా అమలు చేసిన దాఖలాలు లేవని అన్నారు.కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ అని చెప్పి దగా డిఎస్సి నిర్వహించి అనేక రకాలైన అక్రమాలు చేశారని అన్నారు. అభ్యర్థులు మోసపోయిన పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు.ఉద్యోగాలు లేక నిరుద్యోగులు నడిరోడ్డుపై తిరుగుతున్న పరిస్థితులు ఉన్నాయని అన్నారు. అభ్యర్థులు ఎంతో కష్టపడి ఎన్నో సంవత్సరాలుగా కోచింగ్ సెంటర్లో వేలాది రూపాయలు వెచ్చించి,కోచింగ్ తీసుకుంటూ డీఎస్సీకి సిద్ధమయ్యి,పరీక్షలు రాస్తే వారికి ఉద్యోగాలు రానటువంటి పరిస్థితులు ఉన్నాయని అన్నారు. డీఎస్సీ లో జరిగిన అక్రమాలకు విద్యా శాఖ మంత్రి గా నారా లోకేష్ బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాల్సిన బాధ్యత ఉందని డిమాండ్ చేశారు. చాలా ఏళ్ల నుండి గిరిజన ఆశ్రమ పాఠశాలలో సిఆర్టి లు గా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు సుమారు ఆరు నెలల జీతాలు చెల్లించలేని దౌర్భాగ్య స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని అన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామని చెప్పి,ఆ హామీని కూడా తుంగలోకి తొక్కారని అన్నారు. పింఛన్లు పూర్తిస్థాయిలో ఇచ్చిన దాఖలాలు లేవని, అలాగే ఏ ఒక్కరికి కూడా కొత్తగా పింఛన్లు ఇవ్వలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏ ఒక్క హామీని అమలు చేయకుండా బూటకపు హామీలతో డైవర్షన్ పాలిటిక్స్ తో నెట్టుకొస్తున్నారని అన్నారు. ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు గోరంత ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. తప్పుడు హామీలతో కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేయొద్దని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ఇలాంటి నిరసన సెగలు మరిన్ని జరుగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో వైసీపీ అరకులోయ, డుంబ్రిగూడ,అనంతగిరి, హుకుంపేట,ముంచంగి పుట్టు, పెదబయలు మండల పార్టీ అధ్యక్షులు స్వాభి రామ్మూర్తి ,పాంగి పరశురాం ,కొర్ర సూర్యనారాయణ ,పాంగి అనిల్ ,పాంగి పద్మారావు ,మజ్జి చంద్రు బాబు, వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ్ , వైసీపీ అరకు నియోజకవర్గం బూత్ కమిటీ ఇన్చార్జ్ విజయ్ పాంగి, వైసీపీ అరకు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు రేగం శివరామకృష్ణ, అనంతగిరి మండలం ఎంపీపీ తడబారికి మితుల, నాయకులు శెట్టి నీలవేణి, పాగి అప్పారావు, బత్తిరి చరణ్ తేజ్, బోయి కిరణ్ కుమార్, కొండబాబు, కొర్ర అర్జున్ రావు,రేగబోయిన స్వామి, స్వచ్ఛంద కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ శోభ సోమేశ్వరి, నరసింహమూర్తి, నరసింగ రావు, సూర్య నారాయణ, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, గుడివాడ ప్రకాష్, ఎంపిటిసిలు గంజాయి సుశీల ,దురియ ఆనంద్, వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధి పాంగి నరసింగరావు తాజా,మాజీ సర్పంచ్లు,పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పాస్‌పోర్ట్ పోవడంతో పరేషాన్

నర్సీపట్నం,జూన్ 12,ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా,రోలుగుంట మండలం, నిండు గొంద చెందిన గాలి శ్రీనివాసరావు-పాస్పోర్ట్ నెంబర్ ౦0932248 తండ్రి గాలి రాజు నాయుడు. దార పురెడ్డి దాలినాయుడు పాస్పోర్ట్ నెంబర్-జె2698855 తండ్రి నూకరాజు మాకవరపాలెం మండలం ముసిడి పాలెం విలేజ్ చెందిన దానిమిరెడ్డి శ్రీను పాస్పోర్ట్ నెంబర్-జె5296851 తండ్రి దానిమిరెడ్డి చిన్నయ్య. ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లేందుకు పాస్ పోర్ట్ చేయించుకున్నారు, గల్ఫ్ దేశానికి సంబంధించి వీసా కూడా వచ్చింది. ఈ ప్రయత్నంలో భాగంగా మెడికల్ కోసం నర్సీపట్నం వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో బ్యాగ్ పోగొట్టుకున్నారు. అందులో పాస్పోర్ట్ సంబంధిత ఇతర డాక్యుమెంట్స్ తో పాటు కొంత నగదు కూడా కలిగి వున్నారు.దీంతో ఏం చేయాలో పాలుపోక నర్సీపట్నం పోలీసుస్టేషన్ ను ఆశ్రయించారు.పాస్పోర్ట్ అనేది పూర్తిగా వ్యక్తిగత గోప్యతతో కూడుకున్న అంశం కాగా వారి భవిష్యత్తు వాటితో ముడిపడి ఉందని వాపోయారు. పరిసర ప్రాంతప్రజలకు ఎవరికైనా దొరికిన ఎడల స్థానిక పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## వేములపూడి మోడల్ ప్రైమరీ పాఠశాలలో మన బడి మన పండగ కార్యక్రమం



నర్సీపట్నం,జూన్ 12,ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం వేములపూడి మోడల్ ప్రైమరీ స్కూల్లో శుక్రవారం మన బడి మన పండగ, పాఠశాల ప్రారంభదిన పండుగ మహో త్సవంను ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అనకాపల్లి ఏఎంఓ కెజియా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిజియా మాట్లాడుతూ వేములపూడి ప్రాంతానికి చెందిన అనేక మంది ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ విజయానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిఎస్ఆర్ గోవింద, ఉపాధ్యాయుల కృషే కారణమని కొనియాడారు. ఇతర పాఠశాలలు కూడా వేములపూడి మోడల్ ప్రైమరీ స్కూల్ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రారంభమైన మొదటి రోజే పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరు కావడం ఏఎంఓ హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల సిబ్బంది చేసిన కృషిని అభినందిస్తూ, ఇది ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. సంక్రాంతి, వేసవి సెలవుల సమయంలో కూడా సుమారు 100 మంది విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించి వారి విద్యా నైపుణ్యాలను పెంపొందించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఇంటింటికి తిరిగి ప్రత్యేక నమోదు కార్యక్రమం చేపట్టి అధిక సంఖ్యలో విద్యార్థులను పాఠశాలలో చేర్పించగలిగారు. పాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా సంపత్ వినాయక ఆలయ వార్షికోత్సవం



నక్కపల్లి ప్రభాతవార్త

నక్కపల్లిమండల కేంద్రం వెంకట్ నగర్ కాలనీలో సంపత్ వినాయక ఆలయం వద్ద సప్తమ ఆలయం వార్షికోత్సవం ఘనంగా శుక్రవారం ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా పురోహితులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, గణపతి హోమం నిర్వహించి తీర్ద ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో కమిటీ ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

## సిద్ధి వినాయకుని దర్శించుకున్న కంబాల

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని నక్కపల్లి పట్టణంలో గల వెంకటనగర్ కాలనీ వద్ద అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్వహించిన సిద్ధి వినాయకుని ఆలయ వార్షి కోత్సవ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం ఇంచార్జ్ కంబాల జోగులు శుక్రవారం దర్శించుకున్నారు. ఆయన తోపాటు రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు మధువర్మ,గొర్ల గోవిందు, భార్గవ్, లోవరాజు, గౌడుగుల బంగార్రాజు, సింహాద్రి ఉన్నారు.

## ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి



### నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం,జూన్ 12,ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ డిమాండ్ చేశారు. వెన్నుపోటుకు రెండేళ్లు పేరుతో నర్సీపట్నం శుక్రవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సిబిఎం కాంపౌండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ అబీద్ సెంటర్, ఆర్డీవో కార్యాలయం, శ్రీకన్య జంక్షన్ మీదుగా పెదబడ్డేపల్లి వరకు సాగింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలను గాలికొదిలేశారన్నారు. నిరుద్యోగ భృతి ఉ సేత్తలేదన్నారు. మహిళలు, యువకులను తీవ్రంగా మోసం చేశారన్నారు. కేసులకు, జైళ్లకు వెళ్లటానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు సన్యాసిపాత్రుడు, మండలాల పార్టీ అధ్యక్షులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్లో పాల్గొన్న ఎమ్మెల్యే

చోడవరం,జూన్ 12, ప్రభాతవార్త



చోడవరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నియోజక వర్గ స్థాయిలో "ఒక నెల -ఒక నియోజకవర్గం నాలుగు సందర్శనలు (ప్రజాదర్బార్)" కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ముగ్గురికి జరిమానా

అచ్చుతాపురం, జూన్ 12 ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురు వ్యక్తులకు ఎలమంచిలి కోర్టు జరిమానా విధించింది. అచ్చుతాపురం సీఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, పోలీసులు నమోదు చేసిన మూడు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను ఎలమంచిలి న్యాయస్థానంలో శుక్రవారం ప్రవేశపెట్టారు. కేసులను విచారించిన న్యాయమూర్తి ముగ్గురు ముద్దాయిలకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ చంద్రశేఖర్ సూచించారు.

## అనారోగ్యానికి గురైన సింధుకు ఆర్థిక సాయం



గొలుగొండ జూన్ 12 ప్రభాతవార్త

మండలం రేఖపల్లి గ్రామానికి చెందిన వంతు సింధు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై విషయం తెలిసిందే. చికిత్స అనంతరం కోలుకున్న సింధుకు. స్నేహాంజలి ఆర్గనైజేషన్ తమ వంతు సాయంగా పదివేల రూపాయలను మండల పరిషత్ ఏవో మహేశ్వర రావు చేతుల మీదుగా ఆర్థిక సహాయంగా శుక్రవారం అందజేశారు. సింధు ప్రస్తుతం మాకవరపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కే.జీ.బీ.వీ)లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. మలేరియా, టైఫాయిడ్, పచ్చకామెర్లు బాధపడిన ఇందు కోరుకొని ఇంటికి చేరడంతో తల్లి రమణమ్మ సంతోషం వ్యక్తం చేశారు. అనారోగ్యం తీవ్రత కారణంగా కిడ్నీ కూడా కొంతవరకు దెబ్బతినడంతో డయాలసిస్ అవసరమని విశాఖ పట్నం ఆసుపత్రిలో చికిత్స పొందిన సింధు ప్రస్తుతం కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. ఇంటి వద్ద నుంచే వైద్యుల సూచనల మేరకు చికిత్స పొందుతోంది. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు ఏవో మహేశ్వరరావు,ఏయిమ్ సభ్యులు నెల్లూరి చిరంజీవి, ఏయిమ్ కో-కన్వీనర్ మరియు సంస్థ సభ్యులు పూడి నల్లయ్య, తలుపులు, సంజీవ్ పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో యోగా కామిటేషన్స్

ఎస్.రాయవరం, జూన్ 12, ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలో మండల యోగ కామిటేషన్స్.శుక్రవారం ఎంపీడీవో మీనా కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా క్లాసులు మండల లెవెల్లో ఏర్పాటు చేశామని 18 సంవత్సరాల లోపు 18 సంవత్సరాల దాటి వారికీ 32 సంవత్సరాల వారికీ యోగా క్లాసు నిర్వహించమని, మూడు భాగాలుగా ఈ యొక్క యోగ క్లాసులు ఏర్పాటు చేశామన్నారు,గెలుపొందిన వారికి బహుమతులు అందజేశామన్నారు.

## వైకాపా బైక్ ర్యాలీకి తరలి వెళ్లిన పార్టీ శ్రేణులు

(నక్కపల్లి రూరల్/ అడ్డురోడ్డు, ప్రభాతవార్త)



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెన్నుపోటుకు రెండేళ్ల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు పాయకరావుపేట నియోజకవర్గం కేంద్రంలో జరిగిన బైక్ ర్యాలీ కార్యక్రమానికి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సీరం నరసింహామూర్తి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గొర్ల నరసింహామూర్తి, రాష్ట్ర పార్టీ అనుబంధ సంఘాల నాయకులు లోడగల చందర్రావు గొర్ల బాబురావు ల నాయకత్వంలో పార్టీ శ్రేణులు పాయకరావుపేటకు తరలి వెళ్లారు. నక్కపల్లి నుంచి పాయకరావుపేటకు బైకులపై చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో బచ్చల రాజు, గొర్ల రమణ, యలమంచిలి సత్తిబాబు, పైల సూరిబాబు, పెట్ల పోతు రాజు, పెట్ల శ్రీను, పక్కుర్తి సత్తిబాబు, చందక తాసు, గొంప బాబ్జి, దేవర అప్పలరాజు, దమ్ము యేసు, ఉప్పు వర ప్రసాద్, గణశాల రమణ సఖీరెడ్డి సూరిబాబు, ప్రసాదుల ప్రసాద్, ఎరుపల్లి ముసలయ్య, నగేష్, మైలపల్లి కొర్లయ్య, అల్లు రమణ, ప్రకాష్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రైతుల కన్నీరే కూటమి ప్రభుత్వానికి శాపం

### రెండేళ్లలో నెరవేర్చని హామీలు ..మండిపడ్డ మాజీ మంత్రి

చోడవరం,జూన్ 12,ప్రభాతవార్త



రాష్ట్రంలో రైతులు కన్నీరే కూటమి ప్రభుత్వానికి శాపమని రైతుల కన్నీటితో కూలిపోవడం ఖాయమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వెన్నుపోటు పాలనకు రెండేళ్లు ప్రజా వ్యతిరేక నిరసన కార్యక్రమం శుక్రవారం చోడవరంలో నిర్వహించారు. దీనిలో భాగంగా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వం పాలనపై దుమ్మెత్తి పోశారు. ఏ ఒక్క వర్గానికి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు కేవలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకే ఈ రెండేళ్లలో ప్రయోజనం చేకూరిందన్నారు కేవలం కేంద్ర ప్రభుత్వం అందజేసిన నిధులతోనే సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు తప్ప రాష్ట్ర ప్రభుత్వం తమ వాటాగా ఒరగబెట్టింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. మహిళలను నిరుద్యోగ యువతకు మొండిచేయి చూపేరే తప్ప ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు సూపర్ సిక్స్ పథకాలు సూపర్ ఫెయిల్ అయ్యాయని ఆయన వ్యాఖ్యానించారు ప్రధానంగా ఈ ప్రాంతం రైతుల కు కన్నీటిపర్యంతం అయ్యేలా గోవాడ షుగర్ ఫ్యాక్టరీని అధోగతి పాలు చేశారని రైతులకు కార్మికులకు చివరకు బకాయిలు కూడా చెల్లించకుండా రోడ్డుపాలయ్యాలా చేశారని ఆయన మండిపడ్డారు. మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రైతులకు సకాలంలో విత్తనాలు యూరియా ఎరువులు పంపిణీ జరిగిందని,ప్రస్తుతం ఆ దిశగా మాటల్లోనే తప్ప చేతల్లో ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. చివరకు రైతుల కన్నీటితో ఈ కూటమి ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని ఆయన ఆవేశంగా అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక నిరసన ర్యాలీ స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి నర్సయ్యపేట గ్రామం వరకు మెయిన్ రోడ్డు మీదుగా సాగింది. నర్సాపేట వద్ద దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా వైసీపీ శ్రేణులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నాలుగు మండలాల నుంచి వైసీపీ కి చెందిన అన్ని అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు అభిమానులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు పార్టీ రాష్ట్ర కార్యదర్శి యేడువాక సత్యారావు, జడ్పీటీసీ దొండా రాంబాబు,ఎంపీపి గాడి కాసులమ్మ, శరగడం సిమ్మునాయుడు, పల్లా నర్సింగరావు, జ్యోతుల రమేష్,వేచలపు ప్రకాష్, దేవరపల్లి సత్య,చందు రాంబాబు,నక్కా రమణబాబు,పందిరి శ్రీను, నాలుగు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ



చోడవరం, జూన్ 12,ప్రభాతవార్త

చోడవరం భవిత కేంద్రంలో శుక్రవారం అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు అనకాపల్లి జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు , సమగ్ర శిక్ష అదనపు పథక సంచాలకులు కే శ్రీరాములు,జిల్లా సహిత విద్యా సమన్వయకర్త బి రామకృష్ణ, గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ప్రగతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విభిన్న ప్రతిభావంతుల విద్యార్థుల విద్యా, సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం అనేక సదుపాయాలను కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉపకరణాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే పంపిణీ చేస్తున్న ఉపకరణాల్లో ఏవైనా నాణ్యతా లోపాలు ఉన్నట్లయితే వెంటనే సమగ్ర శిక్ష అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థి మాదిరిగా యూనిఫాం ధరించి పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ, ఒక జిల్లా స్థాయి అధికారి చూపిన ఈ నిబద్ధత, అంకితభావం విద్యాశాఖకు గర్వ కారణమని అభినందించారు.ఈ విద్యా సంవత్సరంలో ఎంపిక చేసిన 436 మంది విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు సమగ్ర శిక్ష ద్వారా వివిధ రకాల సహాయక ఉపకరణాలు అందిస్తున్నామని జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ తెలిపారు. ఈ ఉపకరణాల సహాయంతో విద్యార్థులు విద్యాభ్యాసంలో మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు.ప్రత్యేక అవసరాలు ఉన్న ప్రతి చిన్నారికి సమాన విద్య, సమాన అవకాశం, సమాన గౌరవం అందే వరకు ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషి చేయాలి. ప్రతి చిన్నారి సామర్థ్యాన్ని గుర్తించి, వారి కలలను సాకారం చేయడంలో మనం భాగస్వాములు కావాలి." జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యాశాఖ అధికారి కె. సింహాచలం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐవి రామిరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ సత్తిబాబు సత్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ వివిధ మండలాల నుండి ఐయార్పిలు స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంపిణీ చేసిన మోటరైజ్డ్ ట్రైసైకిల్స్, వీల్‌చైర్స్, ట్రైసైకిల్స్, సీపీ చైర్స్, రోలేటర్స్, హియరింగ్ ఎయిడ్స్, టీఎల్ఎమ్ కిట్స్, బ్రెయిల్ కిట్స్ వంటి ఉపకరణాలు విద్యార్థులకు విద్యను మరింత చేరువ చేయడంతో పాటు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, స్వయం సమర్థులుగా ఎదగడానికి దోహదపడతాయని సమగ్ర శిక్ష అదనపు పథక సంచాలకులు కే.శ్రీరాములు పేర్కొన్నారు.

## మనబడి -మన పండుగ కార్యక్రమంలో విద్యార్థులతో మమేకమైన డిఇఓ అప్పారావు నాయుడు

### యూనిఫామ్ ధరించి పాఠశాల ప్రత్యక్షం

చోడవరం, జూన్ 12, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు జిల్లా స్థాయి అధికారే అయినప్పటికీ ఓ సాదా సీదా వ్యక్తి లా పిల్లలతో మమేకమై పోయారు. ప్రభుత్వం అందజేసిన యూనిఫాంను ధరించి మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులతో పాటు తరగతి గదుల్లో ప్రత్యక్షమయ్యారు.పిల్లలు తో సందడి చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.పాఠశాలల పునఃప్రారంభంలో భాగంగా శుక్రవారం చోడవరం బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు.మన బడి-మన పండుగ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లలుతో కలియ తిరిగారు.వారి చెంతనే కూర్చొని సరదాగా గడిపారు.ప్రైవేటు కాన్వెంట్ల నుంచి వచ్చి ఇక్కడ ప్రవేశం పొందిన స్టూడెంట్స్‌తో కాసేపు ముచ్చటించారు.సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఈ సందర్భంగా పిల్లలను అవగాహన కల్పించారు.గత విద్యాసంవత్సరంలో సాధించిన పది ఫలితాలే ఇందుకు ఉదాహరణగా చెప్పుకొచ్చారు.స్కూల్ రీ ఓపెనింగ్‌ను పురస్కరించుకుని విద్యార్థినులకు చాక్లెట్, బిస్కట్లను స్వయంగా అందజేశారు. పిల్లకు గ్రాండ్ వెల్కమ్ చెప్పారు.క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. మంచి విద్యను అభ్యసించి ఉన్నతంగా ఎదగాలని ఆశీర్వదించారు.డిఈఓ నిరాడంబరత, నడవడికను అంతా నిశితంగా గమనిస్తూ తదేకంగా చూస్తూ ఉండిపోయారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డీఈవో గిడ్డి అప్పారావు నాయుడును ట్విట్టర్లో అభినందించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు సంతోష్ వ్యక్తం చేశారు.

## అంతర్ జిల్లాల హాకీ పోటీలు ప్రారంభం..

### - తొలి మ్యాచ్‌లో చిత్తూరుపై అనకాపల్లి ఘనవిజయం



ఎలమంచిలి, జూన్12, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానం వేదికగా అంతర్ జిల్లాల హాకీ టోర్నమెంట్ శుక్రవారం అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన జట్లతో క్రీడాప్రాంగణం సందడిగా మారింది. టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్‌లో అనకాపల్లి జిల్లా జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి చిత్తూరు జట్టుతో జరిగిన ఈ పోరులో అనకాపల్లి క్రీడాకారులు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి 9-2 గోల్స్ తేడాతో ఘన విజయం సాధించినట్లు జిల్లా హాకీ అసోసియేషన్ కన్వీనర్ నరేశ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జరగబోయే కీలక మ్యాచ్‌లో ప్రకాశం జిల్లా జట్టుతో అనకాపల్లి జట్టు తలపడనుందని కన్వీనర్ తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక అంతర్ జిల్లాల టోర్నమెంట్‌లో రాష్ట్రం నలుమూలల నుంచి మొత్తం 25 జట్లు పాల్గొంటున్నాయి. ఈ హాకీ సంబరాలు ఈనెల 15వ తేదీ వరకు నిరంతరాయంగా సాగుతాయని, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి క్రీడాకారులను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు. మైదానంలో ఆటగాళ్లు ప్రదర్శిస్తున్న ప్రతిభ క్రీడాభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ టోర్నీని విజయవంతం చేసేందుకు అసోసియేషన్ ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు.. పెద్ద ఎత్తున భారీ నిరసనలతో బైక్ ర్యాలీ

ఎస్.రాయవరం,జూన్ 12, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయకర్త కంబాల జోగులు ఆధ్వర్యం లో శుక్రవారం వెన్నుపోటుకు రెండేళ్లు భారీ నిరసన బైక్ ర్యాలీ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కంబాల జోగులు మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడానికి వైసిపి సిద్ధంగా ఉందన్నారు. గడిచిన రెండేళ్ల కూటమి ప్రభుత్వంలో పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలు అమలైన జాడ లేదన్నారు. అధికార దాహంతో సాధ్యం కానీ హామీలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. అడ్డు రోడ్డు వైసిపి పార్టీ కార్యాలయం నుంచి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని, నిరసన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మధు వర్మ, వైస్ ఎంపీపీ అప్పన్న,యూత్ అధ్యక్షులు సింహాద్రి, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పి నరేష్, శ్రీపతి రాజు. మాజీ సర్పంచులు వి బంగారి,కే.గణేష్ శ్రీనివాసరావు,అల్లాడ నాగరాజు,నాయకులు చల్లపల్లి సత్యనారాయణ, బాబ్జి అధిక సంఖ్యలో వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ...

### వెన్నుపోటుకు రెండేళ్లు అంటూ కరణం ధర్మశ్రీ, బోదుపు గోవింద్ మండిపాటు

ఎలమంచిలి, జూన్ 12, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వెన్నుపోటు పొడిచిందంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, బోదుపు గోవింద్ నేతృత్వంలో శుక్రవారం చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పేరిట భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామం నుండి ఈ భారీ బైక్ ర్యాలీ ప్రారంభమైంది. మోటార్ సైకిళ్లతో వైసీపీ శ్రేణులు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఎలమంచిలి పట్టణం వరకు ఈ ర్యాలీని కొనసాగించారు. దారిపొడవునా పార్టీ జెండాలతో కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ అంటూ ప్రజలకు నమ్మబలికిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల కాలంలో ఆ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నాడు ఓట్ల కోసం రంగురంగుల అబద్ధపు హామీలు ఇచ్చి, నేడు గద్దెనెక్కిన తర్వాత ప్రజలకు వెన్నుపోటు పొడిచారు. ఈ రెండేళ్ల కూటమి పాలనలో రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా నిరుద్యోగులు, మహిళలు, రైతులు తీవ్రంగా వంచనకు గురయ్యారని అన్నారు. ప్రజల పక్షాన వైసీపీ ఎల్లప్పుడూ పోరాడుతుందని, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను నిరంతరం ఎండగడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఎగ్జిక్యూటివ్ కమిటీ నెంబర్ బోదేపు గోవిందు, అనకాపల్లి జిల్లా పార్టీ జాయింట్ సెక్రెటరీ బొద్దాపు ఎర్రయ్య దొర, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, అరెపు గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధరావు, కిషోర్ రాజు, దేశంశెట్టి శంకర్రావు, అచ్చి నాయుడు, మండల యూత్ అధ్యక్షులు దంతులూరి సంతోష్ వర్మ, జడ్పీటీసీలు సేనాపతి సంధ్యారాం, నర్మాల కుమార్, ఎంపీపీ లు గొట్టుముక్కల శిరీష, శీను బాబు, కోన బుజ్జి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుటుంబాల మధ్య ఘర్షణ.. ఇరు వర్గాలపై కేసులు



అచ్యుతాపురం, జూన్ 12 ప్రభాతవార్త

అచ్యుతాపురం మండలం ఉప్పవరం గ్రామంలో రెండు కుటుంబాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణకు ఇరు వర్గాల ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేశారు. సీఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, జూన్ 11వ తేదీ రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో గ్రామంలో రెండు కుటుంబాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుని ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనపై అడపా సాయి నరేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒక కేసు నమోదు చేశారు. అదేవిధంగా, కాయల వాణి భర్త శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రత్యర్థి వర్గంపై కౌంటర్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నామని, ఇరు వర్గాల వాదనలు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని సీఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీకి తరలి వెళ్లిన పార్టీ శ్రేణులు

నక్కపల్లి, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్రబాబుబాబు వెన్ను పోటుకు రెండేళ్లు కార్యక్రమంపై ప్రజలకు జరిగిన మోసాలను తెలియజేస్తూ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ కంబాల జోగులు ఆధ్వర్యంలో వై జంక్షన్ నుంచి గౌతమ్ జంక్షన్ వరకు నిర్వహించే బైక్ ర్యాలీ కార్యక్రమానికి మాజీ సీఎం వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వైసిపి శ్రేణులు నక్కపల్లి మండలం నుంచి రాష్ట్ర కార్యదర్శి దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ వీసం రామకృష్ణ నాయకత్వంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్, వెన్నుపోటు చంద్రబాబు నాయుడు డౌన్ డౌన్ అంటూ భారీ ఎత్తున నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ముందుగా వీసం రామకృష్ణ మాట్లాడుతూ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని అన్నారు. చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను ప్రజలకు తెలియజేసేందుకే చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసిన చంద్రబాబు నాయుడు తక్షణమే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, రాష్ట్ర,జిల్లా, మండల పార్టీ నాయకులు అయినంపూడి మణి రాజు, పొడగట్ల పాపారావు, సూర్యకాసుల గోవిందు, కాకర వెంకట్రావు, ఎలమంచిలి చందు, భార్గవ్, పొడగట్ల వెంకటేశ్వర రావు, ఘంటా తిరుపతిరావు, వీసం రాజు, ఎల్లేటి సత్యనారాయణ, కొప్పిశెట్టి హరిబాబు, సూరిబాబు, ముద్ద శ్రీను, అయినంపూడి సురేష్ రాజు, కోన అప్పలరాజు, దండు బలరాం రాజు, చంటిరాజు,ఉన్నారు.

## ఎస్.రాయవరం మండలంలో మనబడి -మన పండుగ కార్యక్రమంలో

## విద్యార్థులతో డిప్యూటీ డీఈవో పి.అప్పారావు



ఎస్.రాయవరం, జూన్ 12, ప్రభాతవార్త

మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో మనబడి - మన పండగ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ అప్పారావు, ఎంపీడీవో మీనా కుమారి ఆధ్వర్యంలో పాఠశాలలో పునఃప్రారంభం కావడంతో మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పిల్లలను అవగాహన కల్పించారు.గత విద్యాసంవత్సరంలో సాధించిన పది తరగతి ఫలితాలే ఇందుకు ఉదాహరణ అన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో యోగా కామిటేషన్స్

(ఎస్ రాయవరం, జూన్ 12, ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో మండల యోగ కామిటేషన్స్ శుక్రవారం ఎంపీడీవో మీనా కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యోగా క్లాసులు మండల లెవెల్లో ఏర్పాటు చేశామని 18 సంవత్సరాల లోపు 18 సంవత్సరాల దాటి వారికీ 32 సంవత్సరాల వారికీ యోగా క్లాసు నిర్వహించమని, మూడు భాగాలుగా ఈ యొక్క యోగ క్లాసులు ఏర్పాటు చేశామన్నారు,గెలుపొందిన వారికి బహుమతులు అందజేశామన్నారు.

## భక్తులకు అన్న సమారాధన..14న అమ్మవారి చీరలు వేలం



పాడేరు,జూన్12 ప్రభాతవార్త

పాడేరు గిరిజన ఆరాధ్యదైవం కోరికలు తీర్చే కొంగుబంగారం పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి సన్నిధిలో ఆలయ కమిటీ చైర్మన్ పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఈరోజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీ చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ ఒక రైస్ బ్యాగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి వంజ శీగి కాంతమ్మ కరాటే మాస్టర్ బాకూరు పాండురాజు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ కొణతాల సతీష్ కిల్లు చంద్రమోహన్ కుమార్ గూడెపు సూర్య ప్రకాష్ లకే రత్నబాయి, పలాసి రమణమ్మ మోద స్వరూప ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఆదివారం ఈనెల 14వ తేదీ అమ్మవారికి ఆకలంకరించి నటువంటి చీరలు విక్రయించ నున్నామని ఆసక్తి ఉన్న భక్తులు పాల్గొని అమ్మవారి చీరలు తీసుకోవలసిందిగా ఆలయ కమిటీ కోరారు.

## పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ

**కవిటి, జూన్ 12, ప్రభాతవార్త :**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాల పేటలో విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలు తరగతి వారీగా పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్‌పర్సన్ ప్రతినిధి రెయ్యి లోకనాథం మరియు తల్లిదండ్రుల కమిటీ సభ్యుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఆరు నుంచి పది తరగతుల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనింగి నాగేశ్వరరావు ఉపాధ్యాయులు కృష్ణ అప్పలరాజు, సింహాచలం, నాగమణి, సంతోషి కుమారి, యోహాన్ మొర్రి గోపి మరియు సిఆర్ఎంటి పొల్లాయి హేమారావు, కొరికాన కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు : చింతాడ



**ఆమదాలవలస, జూన్ 12, (ప్రభాతవార్త)**

రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమై, ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు' ఆముదలవలస పట్టణంలో నిరసన ర్యాలీ కార్యక్రమం వైకాపా శ్రేణులు చేపట్టారు. శుక్రవారం రాష్ట్ర వైకాపా పార్టీ ఆదేశాల మేరకు పట్టణంలో నియోజ వర్గ ఇంచార్జ్ చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో వైకాపా కార్యాలయం నుండి కృష్ణాపురం జంక్షన్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. చింతాడ మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి ప్రజలకు అసాధ్య హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రతి వర్గాన్ని మోసం చేసిందని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఆర్థిక భరోసా, రైతులకు సంపూర్ణ మద్దతు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజల ఆశలను అడ్డంగా ద్రోహం చేసిందని విమర్శించారు. మాజీ జడ్పిటిసి బెండి గోవిందరావు, తమ్మినేని శ్రీరామమూర్తి, బొడ్డేపల్లి రమేష్ కుమార్, గురుగుబెల్లి శ్రీనివాసరావు, గురుగుబెల్లి అప్పలనాయుడు, కూటి కుప్పలు సన్యాసిరావు, ఎన్ని రామచంద్రరావు, దుంపల శ్యామలరావు, బొడ్డేపల్లి రాజు, మామిడి రమేష్, దన్నాన అజయ్, పొదుగు శ్రీనివాసరావు, మెట్ట వసంతరావు, నియోజవర్గం వైకాపా నేతలు, వైయస్సార్ అభిమానులు, పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలకు అదనపు సీట్లు మంజూరు

**సీతంపేట, జూన్ 12 ప్రభాతవార్త :**

సీతంపేట బాలికలు, పెద్దమడి బాలుర గిరిజన రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలకు ఇంటర్‌లో ప్రవేశానికి అదనపు సీట్లు మంజూరైనట్లు ఐటిడిఏ పివో పవర్ స్వప్నిల్ జగన్నాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతంపేట బాలికల కళాశాలలో ఎంపీసీ 10 బైపీసీ 20 హెచఇసి 10 సీట్లు మంజూరయ్యాయి. పెద్దమడి బాలుర గిరిజన రెసిడెన్షియల్ కళాశాలలో ఎంపీసీ 10 సిఇసి 11 హెచఇసి12 గ్రూపుల్లో ప్రవేశం నిర్వహించడానికి కౌన్సిలింగ్ జూన్ 24 ఉదయం 10 గంటలకు ఆయా కళాశాలలో జరుగుతాయన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

**ఆమదాలవలస, మే 29 (ప్రభాతవార్త):**



ప్రజా సమస్యల కోసమే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు పట్టణ పార్టీ అధ్యక్షులు సంపదరావు మురళీధర్, మండల పార్టీ నాయకులు నూకరాజు, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డీల్లేశ్వరరావు అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, ఎమ్మెల్యే కూన రవికుమార్ పిలుపు మేరకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి తీసుకొని వెళ్తామని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కూన ఆంజనేయులు, నాగళ్ళ మురళీధర్, తమ్మినేని శ్రీనివాసరావు, పీవీకే రాజు, చౌదల గోవిందరావు,టిడిపి నాయకులు, ఎమ్మెల్యే క్యాంప్ పార్టీ సిబ్బంది, పాల్గొన్నారు.

## మరువాడ క్రికెట్ టోర్నీలో సీతానగరం జట్టు విజేత



**సంతబొమ్మాళి, జూన్ 12 ప్రభాతవార్త**

మండలంలోని ఎం.మరువాడ శ్రీ గారమ్మ తల్లి క్రికెట్ మైదానంలో యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో సీతానగరం జట్టు ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. విజేత జట్టుకు రూ.20 వేల నగదు బహుమతితో కూడిన ట్రోఫీని గ్రామ్ పిల్లె సూరాడ నిరాకారి మరియు గ్రామ పెద్దలు అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన ఆర్.మరువాడ జట్టుకు రూ.10 వేల నగదు బహుమతితో కూడిన ట్రోఫీని జిల్లా తెలుగు యువత కార్యదర్శి సూరాడ దాసురాజు అందజేశారు. టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సీతానగరం ఆటగాడు అనంత కోహ్లీకి 'మ్యాన్ ఆఫ్ ది సిరీస' అవార్డు లభించింది. కార్యక్రమంలోఎంపీటీసీ రాజారావు, జిల్లా మత్స్యకార సహకార సంఘం డైరెక్టర్ లోకేష్, గ్రామ పెద్దలు ఈశ్వరరావు, వీరభక్తులు, పాపారావు, యర్రయ్య, మరియు యువసేన యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆదాయం పెంచడమే లక్ష్యం : ఐటీడీఏ పీవో

**సీతంపేట, జూన్ 12, ప్రభాతవార్త:**



గిరిజన రైతులు పండిస్తున్న వ్యవసాయ, అటవీ ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి వారి ఆదాయాన్ని పెంచడమే తమ ప్రధాన లక్ష్యమని ఐటీడీఏ పీఓ పవార్ స్వప్నిల్ అన్నారు. శుక్రవారం సీతంపేట ఐటీడీఏ కార్యాలయం వద్ద నుంచి విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ తదితర ప్రధాన నగరాలకు పైనాపిల్ విక్రయాల కోసం బయలుదేరిన వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజన రైతులు సుమారు 4 వేల పైనాపిల్ పండ్లను విక్రయాల కోసం తరలించారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజన రైతులు సహజ పద్ధతుల్లో అధిక నాణ్యత కలిగిన పైనాపిల్ పంటను సాగు చేస్తున్నారని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో పండుతున్న పైనాపిల్‌కు రాష్ట్రవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో రైతులకు నేరుగా మార్కెట్ అవకాశాలు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పీహెచఓ వెంకట గణేష్, డీడీ అన్నదొర, ఏఓ సునీల్, హెచఓ జయశ్రీ, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హామీల అమల్లో ప్రభుత్వం విఫలం

### -వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ మాధవరావు



**కోటబొమ్మాళి, జూన్ 12 ప్రభాతవార్త:**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చకుండా ప్రజలకు మోసం చేసింది వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన జాయింట్ సెక్రటరీ తోట మాధవరావు అన్నారు. ఇటీవల వైకాపా అధినేత జగన్మోహన్రెడ్డి రాష్ట్ర యువజన జాయింట్ సెక్రటరీగా మాధవరావును నియమించటంలో ఆయన శుక్రవారం వైకాపా టెక్కలి నియోజకవర్గం ఇన్చార్జి పేరాడ తిలకన్ను మర్యాదపూర్వకం కలిసి ఆయనకు ఘనంగా సన్మానించారు. తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించనందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, తిలక్, తదితర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వైకాపా జిల్లా మహిళ విభాగం కార్యవర్గ సభ్యులు తోట ఆదిలక్ష్మి, వైస్ ఎంపీపీ దుక్కరాజారామక్రిష్ణ, వైకాపా నాయకులు కవిటి రామరాజు, కాళ్ల సంజీవరావు, సుంకర జనార్ధనరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర యువజన జాయింట్ సెక్రటరీగా నియమించబడ్డ మాధవరావును ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జడ్పీటీసి దుబ్బ వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.హేమసుందరరాజు, అన్నెపురామారావు,నూకసత్యరాజు, తదితరులు అభినందనలు తెలిపారు.

## అక్రమ గ్యాస్ సిలెండర్లు పట్టివేత



**కంచిలి, జూన్ 12, ప్రభాతవార్త**

జలంత్రకోట జంక్షన్ సమీపంలో అక్రమంగా వినియోగిస్తున్న డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్‌ను పట్టుకున్న విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సూర్య టీ టైంలో రెండు సిలిండర్లు, కింగ్ ఫిషర్ రెస్టారెంట్‌లో నాలుగు సిలిండర్లు పట్టుకున్నారు. సిఐ రామారావు, సివిఎస్‌డిటి పైడి కూర్మారావు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరాన్‌లో చిక్కుకున్న యువకుడు

**సంతబొమ్మాళి, జూన్ 12 ప్రభాతవార్త**

ఎస్.బి.కొత్తూరు గ్రామానికి చెందిన వంకల రవి ఇరాన్‌లో చిక్కుకున్నాడు. పది నెలల క్రితం ముంబైలోని ఓ ప్రైవేటు ఏజెన్సీ ద్వారా సీమెన్‌గా చేరాడు. అయితే ఆ షిప్ నాలుగు నెలల క్రితం ఇంజన్ ఫెయిల్ కావడంతో ఇరాన్‌లో నిలిచిపోయింది. కాగా, నాలుగు నెలలుగా షిప్ యాజమాని షిప్‌కు మరమత్తులు చేపట్టకపోగా సిబ్బందికి కూడా జీతాలు ఇవ్వడం లేదు. దీంతో రవి నుండి సమాచారం రాలేదని తల్లిదండ్రులు గోపాలరావు, కృష్ణమ్మ ఆందోళన చెందారు. వారం రోజుల క్రితం వేరే నెట్ ద్వారా ఇంటికి ఫోన్ చేసి భోజనాలు, స్నానాలు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపాడు. దీనిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని తమ కుమారుడుని క్షేమంగా స్వగ్రామానికి తీసుకురావాలని తల్లిదండ్రులు తతకోరారు.

## పలాసలో వైసీపీ భారీ ర్యాలీ

**పలాస, జూన్ 12 ప్రభాతవార్త**



మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో పలాసలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ప్రారంభమైన ర్యాలీ కాశీబుగ్గ సంత మైదానంలోని మాజీ ముఖ్యమంత్రి కీర్తి శేషులు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వరకు సాగింది. ర్యాలీలో భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు. పార్టీ జెండాలు, నినాదాలతో పలాస–కాశీబుగ్గ ప్రధాన రహదారులు మార్మోగాయి. వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తుచేసుకుంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం కాశీబుగ్గలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజల సంక్షేమానికి జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని కొనియాడారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, నిరుపేదల అభ్యున్నతి కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై స్పందించిన ఆయన, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. ప్రజలకు చెప్పిన మాటలు నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన విభాగం సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ధ్యానాంజనేయస్వామి వార్షికోత్సవం



**ఇచ్ఛాపురం, జూన్ 12 ప్రభాతవార్త:**

పట్టణ పరిధి సత్యసాయిబాబా మందిరం సమీపంలో గల ధ్యానాంజనేయస్వామి విగ్రహ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. శుక్రవారం కమిటీ సభ్యులు దాసరి నారాయణరావు ఆదిలక్ష్మిల దంపతులు పూజా కార్యర్యక్రమాలు నిర్వహించారు. ముందుగా స్వామి విగ్రహం వద్ద అఖండ జ్యోతిని వెలిగించి పంచామృతాలు, పళ్ల రసాలతో స్వామికి అభిషేకాలు జరిపించారు. అనంతరం స్వామికి పూలదండలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలుతో పాటు ప్రత్యేక హోమాలు జరిపించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో చుట్టు ప్రక్కల వీధులు మరియు గ్రామాల నుండి వచ్చిన అనేక మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు దాసరి రాజు, డి.శేఖర్, సాలిన జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వెన్నుపోటుకి రెండేళ్లు..

### రాజాంలో వైఎస్ఆర్సీపీ భారీ నిరసన ర్యాలీ

**రాజాం, జూన్ 12, ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమై, ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'చంద్రబాబు వెన్నుపోటుకి రెండేళ్లు' పేరుతో రాజాం పట్టణంలో నియోజకవర్గ వైఎసఆర్సీపీ ఇన్‌చార్జి డాక్టర్ తలే రాజేష్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తలే రాజేష్ మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి ప్రజలకు అసాధ్య హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రతి వర్గాన్ని మోసం చేసిందని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఆర్థిక భరోసా, రైతులకు సంపూర్ణ మద్దతు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజల ఆశలను ద్రోహం చేసిందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, నియోజకవర్గ పరిశీలకులు కే వి సూర్యనారాయణ రాజు (పులి రాజు), జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు టంకాల అచ్చెన్నాయుడు రాజాం టౌన్ పార్టీ అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావు, వంగర ఎంపీపీ ఉత్తరావిల్లి సురేష్ ముఖర్జీ, వంగర మండల పార్టీ అధ్యక్షులు కరణం సుదర్శనరావు, రాజాం రూరల్ పార్టీ అధ్యక్షులు లావేటి రాజగోపాల్ నాయుడు జడ్పీటీసీ బండి నరసింహులు, రేగిడి ఆమదాలవలస మండలం పార్టీ అధ్యక్షులు వావిలపల్లి జగన్ మోహన్‌రావు సంతకవిటి మండల పార్టీ అధ్యక్షులు గరుగుబిల్లి స్వామి నాయుడు మరియు నాలుగు మండలాల వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, సోషల్ మీడియా సైనికులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## చిన్నారులను పనిలో పెడితే శిక్ష

**కోటబొమ్మాళి, జూన్ 12 ప్రభాతవార్త:**

18 సంవత్సరాలు లోపు పిల్లలను పనుల్లో పెట్టరాదని అలా పెట్టినవారిపై కఠిన శిక్షలు వేయటం జరుగుతుందని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోషిణి అన్నారు. శుక్రవారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జడ్జి ఆదేశాలు మేరకు కొత్తపేట గ్రామంలో గల షాపులు మరియు హటరీటల్స్‌తో పాటు ఇంటింటికి న్యాయసేవలు కార్యక్రమంను మండల న్యాయ సేవా సంఘం, జూనియర్ సివిల్ జడ్జ్ సూచనలపై న్యాయవాదులు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల వివిధ దుకాణాలు, హటరీటల్‌కు వెళ్లి ఎక్కడ 18 సంవత్సరాల లోపు బాలలను పనిలో పెట్టరాదని తెలిపారు. ఎక్కడ బాలకార్మికులు లేరు అని న్యాయవాదులు తెలుసుకున్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు అందరూ బడికి వెళ్లి చదువు అభ్యసించి, వారి భవిష్యత్తుకు చక్కటి మార్గాలు వేసుకోవాలని, పిల్లల తల్లిదండ్రులు పేదరికం లేదా ఇతర కారణాల వాళ్ళ పిల్లలను పనిలో పెట్టరాదని, బడి ఈడు పిల్లలను పాఠశాలకు మాత్రేమే పంపాలని సూచించారు. న్యాయవాదులు బమ్మిడి నారాయణరావు వై. వెంకటరావు, పోలీస్ కానిస్టేబుల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ఇచ్ఛాపురం, జూన్ 12 ప్రభాతవార్త :**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎస్ ఐ అర్ మ్యాపింగ్ సర్వేలో బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఎమ్మెల్యే బెందాళం అశోక్ బూత్ లెవెల్ ఏజెంట్లు, నాయకులుకు, కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం పట్టణ పరిధిలో గల ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి సర్ ప్రోగ్రాంపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఎలఓలు ఇంటింటి సర్వే జరిపి సర్ మ్యాపింగ్ చేస్తున్నారు. ఎటువంటి తప్పులు దొర్లకుండా బీఎలఓలతో బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి బీఎలఓలపై నిఘా ఉంచాలన్నారు. స్థానిక ఎన్నికల లక్ష్యంగా పార్టీ కార్యకర్తలుఅంతా కష్టపడి పార్టీ బలోపేతంతో పాటు విజయానికి కృషి చేయాలన్నారు. పార్టీ కోసం అంతా శ్రమించి మంచి విజయాన్ని అందించాలని అన్నారు. రాష్ట్ర రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి, ఏ ఎం సి చైర్మన్ మణి ప్రకాష్ పెదిని బాబ్జి, లోపింటి పద్మనాభం సూరాడ చంద్రమోహన్, సీపాన వెంకట రమణ సాలీన ఢిల్లీ పొందల కృష్ణారావు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఇచ్ఛాపురం, జూన్ 12 ప్రభాతవార్త:**

శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4.00 గంటల వరకూ విద్యుత్ లైన్ మరమ్మతు పనుల కొరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని పలాస ఎలక్ట్రికల్ ఈఈ జి.యఘ్నేశ్వరరావు తెలిపారు. ఈదుపురం, డొంకూరు, కె.ఎస్.పురం, సన్యాసిపుట్టుగ, కొఠారి, ధర్మపురం, ఇన్నీసుపేట, తిప్పనపుట్టుగ, తులసిగాం గ్రామాలకు ఉండదన్నారు. కావునా వినియోగదారులు సహకరిస్తారని ఎలక్ట్రికల్ ఈఈ కోరారు.

## ఉద్రిక్తతకు దారి తీసిన నిరసన ర్యాలీ



**పాతపట్నం, జూన్ 12 ప్రభాతవార్త**

వెన్నుపోటుకు రెండేళ్లు పేరిట మాజీ ఎమ్మెల్యే, వైఎసఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు రెడ్డి శాంతి ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ర్యాలీ పాతపట్నంలో ఉద్రిక్తతకు దారి తీసింది. ప్రజాస్వామ్య యుతం గా నిరసన తెలియజేస్తున్న వైఎసఆర్సీపీ శ్రేణులను అడ్డుకునేందుకు పోలీసులు భారీగా మోహరించారు. రోప్‌లు వేసి, ర్యాలీని గొంతు నొక్కేందుకు ఖాకీ యంత్రాం గం శతవిధాలా ప్రయత్నించింది. తమ నిరసనను అడ్డుకోవడానికి ప్రయత్నించిన పోలీసులతో రెడ్డి శాంతి, పార్టీ శ్రేణులు తీవ్రస్థాయిలో వాగ్వాదానికి దిగారు. 'అణచి వేసే కొద్దీ తిరగబడతాం... అంటూ పోలీసుల హెచ్చరికలను ఎదిరించి రోప్‌లను దాటుకుంటూ ర్యాలీని విజయవంతంగా ముందుకు నడిపించారు.


## ఉద్రిక్తతల నడుమ వెన్నుపోటుకు రెండేళ్లు ర్యాలీ



**టెక్కలి, జూన్ 12 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ సీపీ టెక్కలి ఇంచార్జ్ పేరాడ తిలక్ అధ్యర్యంలో శుక్రవారం టెక్కలిలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంపై భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఉదయం 9 గంటలకే వైయస్సార్ జంక్షన్ వద్దకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి వేలాది మంది కార్యకర్తలు భారీ ఎత్తున చేరుకోగా ఈ ర్యాలీని అడ్డుకునేందుకు టెక్కలి పోలీసులు విశ్వ ప్రయత్నాలు చేశారు. మూడుచోట్ల బారికేట్లు ఏర్పాటు చేసి ర్యాలీని అడ్డుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు.అయితే కార్యకర్తలు పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నాలుగు మండలాలకు చెందిన వైఎసఆర్సీపీ నాయకులు, రాష్ట్ర ,జిల్లా, నియోజక వర్గ పార్టీ అనుబంధంగా భాగాల నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పిటిసి సభ్యులు సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు బూత్ కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## పుష్కర అన్నప్రసాదానికి రూ.5,555 లక్షలు సమర్పణ

**పాతపట్నం, జూన్ 12 ప్రభాతవార్త:**



యమునా నది పుష్కరాలు సందర్భంగా శ్రీ ఆది శంకరాచార్య గో సేవా ట్రస్ట్ వారు బృందావనంలో నిర్వహిస్తున్న పుష్కర అన్న ప్రసాదమునకు పాతపట్నంకు చెందిన రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారశెల్లి రామరాజు, ప్రధాన కార్యదర్శి రాజులమ్మ 5,555 రూపాయలు నిర్వాహకులు కంఠ బాబాజీకి సమర్పించారు.

## టెక్కలి నియోజకవర్గం ఒక స్వర్ణ యుగం : చల్ల

**కోటబొమ్మాళి, జూన్ 12, ప్రభాతవార్త:**

టెక్కలి నియోజకవర్గం స్వర్ణ యుగానికి తపించే విధంగా అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతోందని దంత గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త చల్ల సింహాచలం అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సారథ్యంలో వ్యవసాయం, ఆరోగ్యం, సాగు,తాగు నీరు రంగాలకు పెద్దపీట వేశారన్నారు. ప్రధానంగా నియోజకవర్గం పరిధిలోని కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి, నందిగాం మండలాలలో సుమారు 700 కోట్లు వ్యత్యించి ప్రధాన రహదారుల విస్తరణకు శ్రీకారం చుట్టారని అన్నారు. 7.88 కోట్ల నిధులతో కొండపేట, మదనగోపాల సాగరం ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు నిధులు కేటాయింపులు జరిగిందని అన్నారు. ఇప్పటివరకు 370 మంది బాధితులకు 3.36 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు మంత్రి అందజేశారని అన్నారు.

## లాలా లజపతిరాయ్, వినోబా భావే ఆశయాలు కొనసాగించాలి

### ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన



**ఆమదాలవలస, జూన్ 12 (ప్రభాతవార్త)**

స్వాతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్ (పంజాబ్ కేసరి), ఆచార్య వినోబా భావేలు దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహనీయులని, వారి ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. దేశభక్తి, త్యాగనిరతి, సామాజిక సేవా భావనలను భావితరాలకు చేరవేయాలనే లక్ష్యంతో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయవాది నాయకుడు పంజాబ్ కేసరి లాలా లజపతిరాయ్, భూదాన ఉద్యమ ప్రవర్తకుడు, భారతరత్న ఆచార్య వినోబా భావేల విగ్రహాలను శుక్రవారం శ్రీకాకుళం పట్టణంలోని శాంతినగర్ కాలనీలోని మన గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధులు సంఘ సంస్కర్తల స్మృతి వనంలో ఘనంగా ఎమ్మెల్యే రవికుమార్ ఆవిష్కరించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు మొదలవలసల రమేష్, కూన సత్యనారాయణ, సురంగి మోహన్‌రావు, ఎం.ప్రసాద్‌రావు, జామి భీమశంకర్, పొన్నాడ రవికుమార్, కొంక్యాన వేణుగోపాల్, మెట్ట అనంత బట్లు, నటుకుల మోహన్, వావిలిపల్లి జగన్నాథం నాయుడు, పందిరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గాంధేయవాదులు, సామాజిక కార్యకర్తలు, యువత, స్థానిక ప్రజలు హాజరై మహనీయులకు నివాళులర్పించారు.

## గిరిజన యువతిని హత్య చేసిన కఠినంగా శిక్షించాలి



### ఎమ్మెల్సీ విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే కళావతి

**వీరఘట్టం, జూన్ 12 ప్రభాతవార్త**

పాలకొండలో గిరిజన యువతి బిడ్డిక ఉషారాణిని అత్యంత దారుణంగా హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉషారాణికి, ఆమె కుటుంబ సభ్యులకు తక్షణమే న్యాయం జరగాలని, దోషులను తక్షణమే కఠినంగా శిక్షించాలని కోరుతూ శుక్రవారం పాలకొండ పట్టణంలో గిరిజన సంఘాల నాయకులు, దళిత సంఘాలు, గిరిజన ప్రజలు కలిసి పెద్ద ఎత్తున న్యాయ పోరాట ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే విశ్వాస రాయి కళావతిలు ఉషారాణికి నివాళులర్పిస్తూ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా విక్రాంత్ , కళావతి మాట్లాడుతూ ఒక ఆడపిల్లకు జరిగిన అన్యాయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గిరిజన బిడ్డని హత్య చేసిన దోషులెవరైనా కానీ, చివరికి మా పార్టీ వ్యక్తులైనా, మా కుటుంబ సొంత సభ్యులైనా కానీ కఠినంగా శిక్ష పడాల్సిందేనని వారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి, మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో వీరితో పాటు పార్టీ శ్రేణులు, గిరిజన, దళిత సంఘాల నాయకులు, గిరిజన ప్రజలు ఉన్నారు.

## ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సాగునీరుకు ఇబ్బందులు లేకుండా చర్యలు

**సంతకవిటి, జూన్ 12 ప్రభాతవార్త**



ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సాగునీరుకు ఇబ్బందులు లేకుండా చర్యలు కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. మాజీ మంత్రి, రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొల్ల అప్పలనాయుడు చొరవతో సంతకవిటి మండలం కృష్ణవలస గ్రామం మద్దువలస కాలువ పనులను శుక్రవారం నీటి సంఘం అధ్యక్షులు కిక్కర బంగారు నాయుడు, ఉపాధ్యక్షులు వి.రమేష్ మరియు పంచాయతీ టీడీపీ నాయకులతో కలిసి ప్రారంభించారు. కిక్కర సూర్యారావు పాలిన అప్పన్న వంకల రంగన్న మట్ట పాపారావు వంజరాపు పెంటన్న ముద్దాడ రాములు పాలిన సింహాద్రి ముద్దాడ రాంబాబు పాల్గొన్నారు.

## ఎర్రన్న విద్యా సంకల్పంలో భాగంగా కానిస్టేబుల్ పరీక్షకు ఉచిత శిక్షణ

**శ్రీకాకుళం, జూన్ 12 ప్రభాతవార్త**

ఎర్రన్న విద్యా సంకల్పం కార్యక్రమం ద్వారా శ్రీకాకుళం యువతకు నైపుణ్యాన్ని చేరువ చేస్తున్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మరో వినూత్న కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. మరికొద్ది రోజుల్లో ఎపి పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష జరగనున్న నేపథ్యంలో వారికి 120 రోజుల పాటు ఎర్రన్న విద్యా సంకల్పం కార్యక్రమంలో భాగంగా శిక్షణ ఇవ్వనున్నట్టు స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి షెడ్యూల్‌ను నిర్వాహకులు శుక్రవారం విడుదల చేశారు. మొత్తంగా 120 రోజుల పాటు జరిగే ఈ కోచింగ్ కోసం విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్‌ను నిర్వహించి ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. ఈ నెల 14వ తేదిన శ్రీకాకుళం లోని విధ్యాదరి కళాశాల, పలాసలోని మదర్ థెరిసా విద్యాలయం, టెక్కలిలోని శ్రీ విశ్వజ్యోతి డిగ్రీ కళాశాల, సోంపేటలోని కొంచాడ రాజేశ్వరరావు జూనియర్ డిగ్రీ కళాశాలలో ఉదయం పది గంటలకు స్క్రీనింగ్ టెస్ట్ జరగనుందని తెలిపారు.

## పలాస ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ముందడుగు

**పలాస, జూన్ 12 ప్రభాతవార్త:**



పలాస నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల అయిన ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కీలక అడుగు పడింది. విమానాశ్రయ ఏర్పాటుకు అవసరమైన భూములను ఇచ్చేందుకు స్థానిక రైతులు పూర్తి సమ్మతిని వ్యక్తపరిచారు. శుక్రవారం పలాస ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష, జాయింట్ కలెక్టర్ ఫార్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో అప్పలరాజు సమక్షంలో రైతులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో బిడిమి, బహడపల్లి, బేతాళపురం, రాంపురం, లక్ష్మీపురం, గంగువాడకు చెందిన పెద్దసంఖ్యలో రైతులు హాజరై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. భూములకు చెల్లించాల్సిన నష్టపరిహారం, తోటల విలువ కట్టడం, రైతు కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించడం వంటి పలు అంశాలపై ఇరుపక్షాల మధ్య అర్థవంతమైన చర్చలు సాగాయి. రైతులు లేవనెత్తిన ప్రతి అంశానికి అధికారులు స్పందిస్తూ స్పష్టమైన హామీ ఇవ్వడంతో, రైతులు భూములను అప్పగించేందుకు అంగీకారం తెలిపారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Durgasi Deepu D/o Durgasi Dharmaraju residing at 8-2-13/1, Achampeta, Bellupada, Ichapuram, Srikakulam, 532312 have changed my name to Durgasi Deepika affidavit no IN-AP93755829558023Y sworn before Bhagavan Das dated 09-06-2026.
(Ro.No.10042)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

13 -6Pg9th cheli 1.qxd:13 -6Pg9th cheli 1.qxd 1/1/02 6:13 AM Page 1



# చిరుత ప్రింట్స్ !

## ఇప్పుడిదో ట్రెండ్

ఫ్యాషన్ ఫ్యాషన్





అలనాటి అందాలే కొత్త రూపుదాల్చుకుని మళ్లీ మళ్లీ కొత్త రూపంలో మార్కెట్‌లో తిరిగొస్తాయి అన్నా అందరి మాట. అది ఏ విషయంలోనైనా సరే కానీ.. లెపర్డ్ ప్రింట్ విషయంలో మాత్రం కాదు అంటారు ఫ్యాషనిస్టులు. అదెప్పుడూ ట్రెండ్‌లో భాగమే.. కాస్త కనుమరుగైనా తిరిగి అంతే అందంగా దూసుకొస్తుంది అంటారు వాళ్లు. అవును మరి.. ఈనాటిదా ఈ ఫ్యాషన్. చిరుత పులి చర్మాన్ని పోలినట్టుండే ఈ ఫ్యాషన్ 1940ల్లో తొలిసారి హాలీవుడ్ తెరమీదకి వచ్చింది. అక్కడి నుంచి ప్రపంచమంతా ప్రయాణించింది. డేరింగ్ స్టైల్ అంటూ ఇప్పటికీ ఈ ట్రెండ్‌పై మనసు పారేసుకుంటున్నారంతా. లావు, సన్నం, మధ్యస్థం..శరీరాకృతి ఏదైనా నప్పేయడం ఈ ప్రింట్ ప్రత్యేకం. కాబట్టే మన తారలూ పార్టీలైనా, హాలిడే టూర్లైనా 'లేడీ చిరుత'ల్లా సిద్ధమై అందరి దృష్టి ఆకర్షించేస్తున్నారు.



## శ్రీరాముడు ఆదర్శ ప్రాయుడు

మనం చాలాసార్లు ఆధ్యాత్మిక చింతన, నైతిక విలువల గురించి కంటే ఐహిక సుఖాల గురించే ఆలోచిస్తాం. ఆశించిన విషయంలో విజయం లభిస్తే.. ఆనందం, లేదంటే ఆందోళన. అనుకుననవి నెరవేరనప్పుడు ఆ ఓటమిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండం. నిజానికి భౌతిక సంపదల కంటే ఆధ్యాత్మిక చింతన గొప్పదని, లేకుంటే జీవితానికి అర్థం, పరమార్థం లేదని చెబుతున్నాయి పురాణేతిహాసాలు. మనలో నైతికవిలువలు నెలకొల్పాలని అంతరాత్మ తపన పడుతుంటుంది. మనసు అక్రమ మార్గాల దిశగా మళ్లకుండా అది పదేపదే హెచ్చరికలు చేస్తుంటుంది. దీన్నే ఆత్మలో సందడి అంటారు యోగులు. మనసును కట్టడి చేసేవారే స్థితప్రజ్ఞులు. ఈ విలువైన వ్యక్తులే సమాజ హితానికి దోహదపడతారు. విలువలను నమ్ముకున్నవారికి విజయం తప్పనిసరిగా లభిస్తుంది. అలా అయితే విజయం తక్షణం సమకూరితేనే అదృష్ట వంతులని, అది ఆలస్యమైతే దురదృష్టంతులని భావిస్తారు కొందరు. అది వాస్తవం కాదు. పాండవులు ఏళ్ల తరబడి కష్టాలు అనుభవించినా.. చివరికి న్యాయమే గెలిచింది. ఆలస్యంగానైనా రాజ్యాన్ని తిరిగి దక్కించు కోగలిగారు. కౌరవులు అన్యాయంగా రాజ్యాధికారాన్ని చేజిక్కించుకున్న మాట నిజమే. దాన్ని నిలబెట్టుకోవడానికి ఎన్నో అడ్డదారులు తొక్కారు. కానీ చివరికి ఏం ఒనగూరింది? వంశమే నశించింది కదా! జరగాల్సిన పట్టాభిషేకం తప్పిపోయినా, అర్ధాంగి సీతమ్మను రావణాసురుడు అపహరించుకు పోయినా రాముడు చెక్కుచెదరలేదు. అడ్డదారులు తొక్కలేదు. రావణాసురుని సంహరించాక స్వర్ణలంకను చూసి లక్ష్మణుడు ఇష్టపడి లంకలోనే ఉండిపోదా మన్నాడు. కానీ శ్రీరాముడు అంగీకరించ లేదు. కన్నతల్లి, మాతృభూమి కన్నా స్వర్గం కూడా గొప్పది కాదని సోదరుడికి హితవు చెప్పాడు. అంతటి నిజాయితీ కలిగినవాడు కనుకనే శ్రీరామచంద్రుడు ఆదర్శ ప్రాయుడు అయ్యాడు. □

**చెలి** సామాజిక పరిణామ క్రమంలో మహిళల పాత్ర ఎంతో అనిర్వచనీయమైనది. దానికి అందం చేకూర్చాలంటే స్త్రీ పాత్రఉండాల్సిందే! అందుకే మీ రచనలు పరిచయం చేయాలని 'వార్త' సంకల్పించింది. మహిళ సంబంధిత అంశాలపై వ్యాసాలు ఆహ్వానిస్తున్నాం. మీరు అనుసరించే జాగ్రత్తలు పాటించే చిట్కాలు,ఇతర ఏ అంశాలైనా మీ పేరుతో ప్రచురిస్తాం. ఈ మెయిల్:Cheli@vaartha.com

# అల్జీమర్స్.. ఐనా ఆమె జ్ఞాపకశక్తి అమేయం !





అల్జీమర్స్ అంటేనే వృద్ధాప్యంలో జ్ఞాపకశక్తిని కోల్పోవడం. కానీ ఎనభై ఏళ్ల వృద్ధురాలిపై పుట్టగొడుగుల ప్రభావం గమనిస్తే అది అల్జీమర్ రోగులకు ఓ వరప్రసాదంగా పరిశోధకులు భావిస్తున్నారు. ఆమె 'సైటో సైబిన్' కలిగిన పుట్టగొడుగులు తిన్న వెంటనే ఆమె జాక్షపకశక్తిలో మెరుగుదల కన్పించింది. ఈ విషయాన్ని పరిశోధకులు 'ఫాంటియర్' జర్నల్‌లో ప్రచురించబడింది. అంతకు ముందు ఆమె తీవ్రమైన అల్జీమర్స్‌తో మతితపప్పిన దానివలె ప్రవర్తించేది. ఆమె జ్ఞాపకశక్తి, సంభాషణ, చలనశీలత, రోజువారీ కార్యకలాపాలలో గణనీయమైన మెరుగుదల కనిపించిందని పరిశోధకులు నివేదించారు. మార్కోస్ లాగో, మరియానా సెర్వీరా , జో జేవియర్ సైమోనెట్ అనే పరిశోధకులు రచించిన ఈ అధ్యయనం, అల్జీమర్స్ వ్యాధి పూర్తిగా నయమైందని పేర్కొనలేదు. అయితే, కోల్పోయిన కొన్ని విధులు నిద్రాణంగా ఉండిపోవచ్చని,కొన్ని నాడీ సంబంధిత పరిస్థితులలో అవి తిరిగి క్రియాశీలకం కావచ్చని వివరించారు. జపనీస్‌అమెరికన్ అయిన ఆ మహిళ, దాదాపు ఒక దశాబ్దం పాటు అల్జీమర్స్ వ్యాధితో జీవించింది. గత ఐదేళ్లుగా, ఆమె పరిస్థితి తీవ్రమై, ఆమె ఎక్కువగా ఒంటరి పదాలలో మాట్లాడటంతో నిరంతర పర్యవేక్షణ అవసరం మైంది, మూత్ర ఆపుకొనలేని సమస్యతో బాధపడటం, నడవడానికి, మింగడానికి ఇబ్బంది పడటం, మాట్లాడలేదు. సంజ్ఞలు కూడా కష్టమయ్యేవి. అధ్యయనం ప్రకారం, మెదడు కార్యకలాపాలను మార్చడానికి ప్రసిద్ధి చెందిన సైకెడెలిక్ పదార్థమైన సైలోసైబిన్ కలిగిన 5 గ్రాముల పుట్టగొడుగులను రోగికి ఒకే నోటి మోతాదుగాఇచ్చారు. ప్రారంభ దశలో, ఆమెకు విపరీతమైన చెమటలు పట్టడం, జ్వరం వచ్చినట్లు అనుమానం, ఎక్కువసేపు నిద్రలాంటి స్థితి వంటివి అనుభవమయ్యాయి.పుట్టగొడుగులు తీసుకున్న సుమారు 19 గంటల తర్వాత, పరిశోధకులు ఒక నాటకీయ మార్పును గమనించారు. ఆ మహిళ తన వ్యక్తిగత జ్ఞాపకాల గురించి స్వచ్ఛందంగా మాట్లా డటం ప్రారంభించింది. చాలా గంటలపాటు సంభాషణలలో పాల్గొంది. ఆమె మరింత చురుకుగా, భావోద్వేగాలకు స్పందిస్తూ సామాజికంగా కలిసిపోతున్నట్లు కుటుంబ సభ్యులు చెప్పారు.తర్వాతి రోజులు, వారాలలో, మరిన్ని మెరుగుదల కనిపించింది. ఆ రోగికి మూత్రంపై నియంత్రణ తిరిగి వచ్చిందని, మరింత స్వతంత్రంగా నడవగలిగిందని, తనంతట తాను బట్టలు వేసుకోగలిగిందని, సంభాషణలలో మరింత చురుకుగా పాల్గొన గలిగిందని తెలిసింది. పరిశోధకులు ఆమెలో సందర్భానుసార జ్ఞాపకశక్తి, భావో ద్వేగాలకు స్పందించే సామర్థం, తన చుట్టూ ఉన్న వ్యక్తులతో మమేక మయ్యే సామర్థం పెరగ డాన్ని కూడా గమనించారు. రెండవ సెషన్ మెరుగు దలలను బలపరిచింది ఒక నెల తరువాత, ఆ మహిళ 3 గ్రాముల తక్కువ మోతాదుతో పర్యవేక్షణలో రెండవ సెషన్‌కు హాజంయ్యారు. ఈ అను భవం సమయంలో, ఆమె మాటల ద్వారా తన భావాలను వ్యక్తపరిచారు .ఒక ప్రశాంతమైన ద్వీపంలో తన కొడుకుతో సర్ఫింగ్ చేస్తున్నట్లు సానుకూల మానసిక చిత్రాలను వివరించారు .ముఖ కవళికలు, హాస్యం, సామాజిక భాగస్వామ్యం, చలన శీలతలో నిరంతర మెరుగుదలలను పరిశోధకులు గమనించారు. రుగ్మత నయమయినట్లే అనిపించింది. అల్జీమర్స్ చివరి దశలో కూడా, కొన్ని క్రియాత్మక సామర్థ్యాలు మెదడులో భద్రపరచబడి ఉండవచ్చు నాడీ వ్యవస్థలను మార్చే, ప్లాస్టిసిటీని ప్రోత్సహించే చికిత్సల ద్వారా వాటిని ఉపయోగించుకునే అవకాశం ఉంది. అనంతరం మరికొన్ని క్లినికల్ అధ్యయనాలు భావిస్తున్నారు. □

## చిక్‌పీస్‌తో చింత లేకుండా!



అమెరికన్ / ఇరానీయన్ చీక్‌పీలు భారత్ చీక్‌పీల కంటే తియ్యగా ఉంటాయి. 8 మరియు 9 సైజుల్లో ఉండే కెర్మాన్ షా చికపీలు ప్రపంచంలోనే అత్యున్నతమైన నాణ్యత కలవి. యుపిలో వీటిని బూట్ అంటారు. శనగల్ని వేయించి, నానబెట్టి, ఉడికించి, మొలకెత్తించి తినవచ్చు. మొల కెత్తిన సెనగల్లోని ఫైటోకెమికల్స్ గుండె, కండరాల్లో నాళాల్లో చేరే ఫ్లేక్ లాంటి పదార్థాన్ని పేరుకుపోకుండా చేసి చెడుకొలెస్ట్రాల్ (ఎల్‌డిఎల్)ని తగ్గస్తుంది. శనగల్లోని ఫైటో ఈస్ట్రోజెన్స్ మోనోపాజ్ సమస్యల్ని మతి మరుపు, వేడి ఆవిర్లు రావడం, హార్మోన్ల అసమానత, ఋతు సంబంధ సమస్యల్ని, ఆస్టియో ఫోరోసిస్ (ఎముకలు బోలు వారడం) వంటి సమస్యల్ని తగ్గిస్తుంది. చిన్నపిల్లల్లో తక్షణ శక్తి అందించడానికి వీలుగా శనగల పాప్‌కార్న్, అటుకులు, పఫ్స్, చిప్స్, చాక్లెట్స్‌ని తయారు చేస్తున్నారు. శనగలు రోజువారీ శ్రమలో తలెత్తే అలసట, నీరసాన్ని తగ్గిస్తుంది. వీటిలోని అధిక విటమిన్స్, ఖనిజాల వల్ల శరీరానికి సమగ్ర పోషణ అందు తుంది. వీటిలోని ఫైబర్ పొట్ట నిండిన భావన కల్గి, అధిక ఆకలిని నియం తించి బరువు నియంత్రణలో ఉపయోగపడుతుంది. అజీర్ణం, మలబద్ధకం తగ్గి జీర్ణక్రియ మెరుగవుతుంది. చక్కెర స్థాయిల్ని స్థిరీకరించి డయాబెటిస్‌ని కంట్రోల్ చేస్తాయి. శనగల్లోని జింక్ రోగనిరోధక శక్తిని పెంచి, శరీర వ్యాధుల తో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతుంది. శనగలోనంలని ఆంటీ ఆక్సిడెంట్స్ కణాల పునరుత్పత్తిని, శరీ రాన్ని డీటాక్సిఫై చేసి ఫ్రీరాడికల్స్‌ని తొలగించి శారీరక ధారు ఢ్యాన్ని పెంపొందిస్తాయి.శనగల్లోని కాల్షియం, ఫాస్పరస్ కీళ్ల వ్యాధులు, దంత వ్యాధుల్ని తగ్గించి ఎముకల ఆరోగ్యానికి దోహదపడతాయి. అధిక ప్రోటీన్స్, తక్కువ కెలరీల వల్ల బరువు ఆకలిని అదుపులో ఉంటుంది. ఆంటి ఇన్‌ఫ్లమేటరీ ఛేంజ్స్‌వల్ల వాపు, నొప్పి, మంటలు తగ్గుతాయి. ఆంథోసైనిన్ లుఏ, ఫైటో న్యూట్రిమెంట్స్ రక్తనాళాల్ని బలంగా ఆరోగ్యంగా ఉంచి స్ట్రోక్, పక్షవాతం రాకుండా రక్తపోటు, గుండె ఆరోగ్యాన్ని కాపాడు తుంది. శనగల్లోని ఐరన్ రక్తహీనతని తగ్గించి ఎర్రరక్తకణాల ఉత్పత్తిని పంచి హీమోగ్లోబిన్ స్థాయిల్ని స్థిరీకరిస్తుంది. ఇది ఆంటికేన్సర్ ఏజెంట్‌గా రొమ్ము, కోలన్, లంగ్ కేన్సర్ల్ని రాకుండా ఆరికడుతుంది. వీటిలోని అమినో ఆసిడ్స్, ట్రిఫ్టోఫాన్, సెరటోనిన్‌లు, లినోలిక్ ఆసిడ్స్, ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ ఒత్తిడి, (కుంగుబాటు) మూడ్ ఛేంజ్స్‌ని తగ్గించి నిద్రలేమి సమస్యల్ని లేకుండా చేసి ప్రశాంతతని అందిస్తాయి. దీనిలోని ప్రోటీన్స్ కండ రాల బట్టి చర్మ ఆరోగ్యాని కుపయోగపడుతుంది. ఇది ప్రీ బయాటిక్ ఫుడ్‌గా గట్‌హెల్త్‌ని కాపాడే శక్తి దీనికి ఉంది. ప్రేగు కదలికల్ని సులభతరం చేస్తాయి. ప్రేగు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని వానపెట్టి ఉదయం అల్పాహారంగా ఒక కప్పు మాత్రమే తీసుకో వచ్చు. డెమెన్షియా, ఆల్జీమల్స్ డిసీజెస్, తామర, బొల్లి వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్స్, తలనొప్పి వంటి సమస్యల్ని తగ్గిస్తుంది. కాబట్టి వీటిని మితంగా వాడి మీ ఆరోగ్య సంరక్షణలో భాగం చేసుకోండి. □



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

తెర

## చిరు158 పొల్లాచ్చిలో క్రూషియల్ షెడ్యూల్ పూర్తి

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్ లో ChiruBobby 2 / Chiru158 చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.'వాల్తేరు వీరయ్య' భారీ బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ విజయవంతమైన కాంబో మరోసారి చేతులు కలపడంతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత వెంకట్ కె. నారాయణ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పలు భాషల్లో భారీ విజయాలు అందు కున్న కేవీఎన్ ప్రొడక్షన్స్‌కు ఇది తొలి తెలుగు చిత్రం కావడం విశేషం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. తాజాగా తమిళనాడు లోని పొల్లాచ్చిలో జరిగిన హైఎనర్జీ షెడ్యూల్‌ను పూర్తి చేశారు. ఈ షెడ్యూల్‌లో మెగాస్టార్ చిరంజీవి, ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. నెక్స్ట్ షెడ్యూల్ త్వరలో ప్రారంభంకానుంది. చిరు158 కోసం దర్శకుడు బాబీ కొల్లి భారీ స్థాయిలో కథను సిద్ధం చేశారు. దశాబ్దాలుగా తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను అలరిస్తున్న చిరంజీవి ఈ చిత్రంలో తన కెరీర్‌లోనే అత్యంత పవర్‌ఫుల్, ఇంటెన్స్ పాత్రలో కనిపించనున్నారు. ఇందుకోసం ఆయన మరోసారి అద్భుతమైన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు.ఈ భారీ ప్రాజెక్ట్‌కు టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. సంగీతాన్ని ఎస్. థమన్ అందిస్తుండగా, సినిమాటోగ్రాఫర్ విజయ్ కార్తిక్ కన్నన్ చిత్రానికి అద్భుతమైన విజువల్స్ అందించనున్నారు. ప్రొడక్షన్ డిజైన్ అవినాశ్ కొల్లా నిర్వహిస్తుండగా, ఎడిటింగ్‌ను ఆంటోని ఎల్. రూబెన్ చేస్తున్నారు. కోన వెంకట్, కె.చక్రవర్తి రెడ్డి స్క్రీన్‌ప్లే అందిస్తుండగా, హరి మోహన కృష్ణ, వినీత్ పొట్లూరి అడిషనల్ స్క్రీన్‌ప్లే రచయితలుగా పనిచేస్తున్నారు. భాను-నందు ద్వయం సంభాషణలను అందిస్తున్నారు.ఈ చిత్రంలో కథానాయికతో పాటు ఇతర ప్రధాన తారాగణానికి సంబంధించిన వివరాలను త్వరలోనే మేకర్స్ ప్రకటించ నున్నారు.



## 'మా ఇంటి బంగారం' సెన్సార్ పూర్తి




సమంత నటించి, నిర్మించిన 'మా ఇంటి బంగారం' సెన్సార్ పూర్తి.. జూన్ 19న చిత్రం భారీ ఎత్తున విడుదల..ట్రాలాలా పిక్చర్స్ బ్యానర్ మీద సమంత, రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు సంయుక్తంగా నిర్మించిన సినిమా'మా ఇంటి బంగారం'. సమంత ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి నందినీ రెడ్డి దర్శకత్వం వహించారు. ఈ మూవీ జూన్ 19న విడుదల కాబోతోంది. ఇప్పటికే టీజర్, ట్రైలర్‌లతో సినిమా టీం ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేసింది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన సెన్సార్ పూర్తయింది.'మా ఇంటి బంగారం' చిత్రాన్ని వీక్షించిన సెన్సార్ సభ్యులు మేకర్స్‌ను అభినందించారు. ఈ సినిమాకి యూ/ఏ సర్టిఫికెట్‌ను జారీ చేశారు. ఇక ఈ చిత్రం జూన్ 19న గ్రాండ్ రిలీజ్‌కు రెడీగా ఉంది. ఇప్పటికే సమంత ఈ సినిమా గురించి ఎన్నో విశేషాల్ని పంచుకు న్నారు. తాజాగా ఇన్ స్టాలో తన అభిమానులతో ముచ్చటిస్తూ ఈ మూవీకి సంబంధించిన ఎన్నో విషయాల్ని తెలియజేశారు.ప్రేక్షకులు పెట్టే డబ్బు, వెచ్చించే సమయం ఇలా అన్నింటికీ న్యాయం చేసేలా సినిమా ఉంటుందని టీం హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందించారు. ఈ మూవీకి ఓం ప్రకాష్ కెమెరామెన్‌గా, ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా పని చేశారు. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునేందుకు ఈ సినిమా జూన్ 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.

## కిరణ్ అబ్బవరం కొత్త చిత్రం ప్రారంభం




డైనమిక్ యంగ్ హీరో అబ్బవరం 'క', 'కెర్యాంప్' వంటి వరుస బ్లాక్‌బస్టర్ల తర్వాత అలరించారు. 'ఎస్ఆర్ కళ్యాణ మండపం' సంచలన విజయంతో తన రైటింగ్ ట్యాలెంట్‌ని ఇప్పటికే చాటుకున్న కిరణ్ అబ్బవరం, ఇప్పుడు తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు హీరోగా, కథా రచయితగా, స్క్రీన్‌ప్లే రచయితగా, దర్శకుడిగా బాధ్యతలు చేపట్టడానికి సిద్ధమయ్యారు. ఈ చిత్రాన్ని జాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మాతగా అరంగేట్రం చేస్తున్న ప్రముఖ ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్ సుధాకర్ చాగంటి నిర్మిస్తుండగా, సురేష్ ఎర్ర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ చిత్రం, కిరణ్ అబ్బవరం కెరీర్‌లో ఇప్పటివరకు అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతోంది.అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. భారీ గంగాళం, మంటలు, పొగల మధ్య బ్యాక్ సైడ్ నుంచి కనిపిస్తున్న కిరణ్ అబ్బవరం సంప్రదాయ గ్రామీణ యువకుడి గెటప్‌లో ఆకట్టుకుంటున్నారు. గ్రామీణ వేడుకల వాతావరణాన్ని ప్రతి బింబించే ఈ పోస్టర్, ఈ చిత్రాన్ని కూడా ఒక ప్రత్యేక విందులా ఎంతో శ్రద్ధతో రూపొంది స్తున్నామనే ఫీలింగ్ కలిగిస్తోంది. Ek Dum Bindass Pakaane Waale అనే ట్యాగ్‌లైన్ మరింత ఆసక్తి కరంగా మార్చింది.ఈ చిత్రంతో దేవికా భట్ తెలుగు తెరకు హీరోయిన్‌గా పరిచయం అవుతు న్నారు. సీనియర్ నటులు శరత్ కుమార్, సాయి కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. యూత్ ను ఆకట్టుకునే అంశాలతో పాటు కుటుంబ ప్రేక్షకులను మెప్పించే ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. హైదరాబాద్‌లో చిత్ర బృందం, నటీనటులు హాజరైన ఒక భారీ పూజా కార్యక్రమంతో ఈ చిత్రం లాంఛనంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవం అనంతరం వెంటనే రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైంది. తొలి షెడ్యూల్‌లో ప్రధాన తారాగణం పాల్గొంటోంది.

## 'మకుటం' యాక్షన్ మోడ్‌లో టీజర్



'మార్క్ ఆంటోనీ', 'మద గజ రాజా' చిత్రాలతో విశాల్ మంచి విజయాల్ని అందుకున్నారు. విశాల్ కెరీర్‌లోనే'మకుటం' ఓ స్పెషల్ ప్రాజెక్ట్‌గా నిలబోతోంది. హీరోగా, దర్శకుడిగా విశాల్ చేసిన తొలి ప్రాజెక్ట్ ఇదే. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో 99వ సినిమాగా'మకుటం' రూపుదిద్దుకుంటోంది. స్వర్గీయ నిర్మాత ఆర్.బి. చౌదరి ఆధ్వర్యంలో ఈ ప్రతిష్టాత్మక చిత్రం రాబోతోంది. రవి అరసు అందించిన కథ ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణ. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, గ్లింప్స్ అన్నింటికీ ఆడియెన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ దక్కింది. ఈ రోజు (జూన్ 11) మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు.మండుతున్న శవం.. అందులోంచి సిగరెట్ వెలిగించుకుంటూ ఇచ్చిన హీరో ఎంట్రీ అదిరిపోయింది. ఇక ఇందులో అంజలి మాస్ యాక్షన్‌ను చూడొచ్చు. అంజలి ఓ కొత్త అవతారంలో కనిపించనున్నారు. ఇక విశాల్ అయితే మూడు డిఫరెంట్ గెటప్స్‌లో తన విశ్వరూపం చూపించారు స్టైలిష్, విజువల్ ట్రీట్‌లా విశాల్ ఈ మూవీని తెరకెక్కించారు. సినిమాటోగ్రాఫర్ రిచర్డ్ ఎం నాథన్, జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన నేపథ్య సంగీతం సినిమాకి ప్రధాన బలం కానున్నాయి. ఈ సినిమాకి ఎడిటర్‌గా ఎన్.బి. శ్రీకాంత్, జి. దురైరాజ్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేశారు.మొత్తం మీద ఈ టీజర్ ఒక్కసారిగా'మకుటం'పై భారీ అంచనాల్ని పెంచేసింది. విశాల్ త్రిపాత్రాభినయం, స్టైలిష్ దర్శకత్వం, ఆకట్టుకునే సాంకేతిక నైపుణ్యం,

## ప్రారంభమైన సెవెన్ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం.3



సాయి సోహన్, విస్మయ శ్రీ , విష్ణు ఓయ్, నరేంద్ర రవి, హరితేజ, జీవన్ కుమార్, మురళీధర్‌గౌడ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న కొత్త సినిమా ఈ రోజు హైదరాబాద్ ఆరె మైసమ్మ టెంపుల్‌లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ సినిమాను నిసా ఎంటర్ టైన్ మెంట్స్, సెవెన్ క్రియేషన్స్ బ్యానర్స్ తమ ప్రొడక్షన్ నెం.3 చిత్రంగా నిర్మిసు_్తన్నాయి. క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్‌గా దర్శకుడు జి.మధు సూధన్ రెడ్డి రూపొందిస్తు న్నారు. ఈ రోజు జరిగిన ఈ చిత్ర పూజా కార్యక్రమాలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. ప్రముఖ పబ్లిసిటీ డిజైనర్స్ అనిల్ భాను, "రోమాంచికం" చిత్ర దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు. అనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో దర్శకుడు జి.మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు మా చిత్ర పూజా కార్యక్రమాలకు అతిథిగా వచ్చి క్లాప్ ఇచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కి, కెమెరా స్విచ్చాన్ చేసిన పబ్లిసిటీ డిజైనర్స్ అనిల్ భాను, దర్శకుడు వేణు గోపాల్ రెడ్డికి థ్యాంక్స్. మా సినిమాను క్రైమ్ కామెడీ జానర్ లో మంచి ఎంటర్ టైన్ మెంట్ తో రూపొందిస్తున్నాం. మూవీని ప్రొడక్షన్ వ్యాల్యూస్ లో ఎక్కడా రాజీ పడకుండా నిర్మాతలు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్నారు. త్వరలోనే మా సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ వెల్లడిస్తాం. అన్నారు.

## 'ఇరుముడి' బ్యూటిఫుల్ వర్కింగ్ స్టిల్స్ రిలీజ్



మాస్ మహారాజా రవితేజ, ప్రముఖ పాన్‌ఇండియా నిర్మాణ సంస్థ 'మైత్రీ మూవీ మేకర్స్' నిర్మిస్తున్న 'ఇరుముడి' చిత్రం కోసం దర్శకుడు శివ నిర్వాణ జతకట్టారు. ఈ చిత్రానికి సంబంధించిన 'ది హార్ట్ ఆఫ్ ఇరుముడి' గ్లింప్స్‌కు వచ్చిన అద్భుతమైన స్పందనతో సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెల కొన్నాయి. భక్తి, కుటుంబ భావోద్వేగాలు, యాక్షన్ అంశాల సమ్మేళనంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకు లను ఆకట్టుకునేలా ఉండబోతోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా కొనసాగుతోంది. తాజాగా హీరోయిన్ ప్రియా భవానీ శంకర్ సెట్స్ నుంచి బ్యూటిఫుల్ వర్కింగ్ స్టిల్స్ షేర్ చేశారు. ఈ స్టిల్స్ రవితేజ, ప్రియా భవానీ శంకర్, శివ నిర్వాణ నేచురల్ స్మైల్స్ తో కనిపించడం అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ప్రియా భవానీ శంకర్ సోషల్ మీడియాలో ఓ స్పెషల్ పోస్ట్ పెట్టారు. 'ఇరుముడి' షూటింగ్ ప్రయాణం ఓ అందమైన జ్ఞాపకం. సన్నివేశాలను చిత్రీకరిస్తూ ఎన్నో మధుర క్షణాలను సొంతం చేసుకున్నాం. ఎనర్జిటిక్ కమర్షియల్ ఎంటర్‌టైనర్స్‌తో ప్రేక్షకులను అలరించిన రవితేజ 'ఇరుముడి'లో పూర్తిగా భిన్నమైన, భావోద్వేగాలకు ప్రాధాన్యం ఉన్న పాత్రలో కనిపించనున్నారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తిగా ఆయననటన ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని కలిగించనుంది.

## పారదర్శకంగా ఎరువుల సరఫరా చేయడమే లక్ష్యం : కలెక్టర్

బొబ్బిలి, జూన్ 12: ప్రభాతవార్త:

బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలోని ఎరువుల విక్రయ కేంద్రంలో రైతులకు ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువుల సరఫరా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ప్రారంభించారు. యాప్ ద్వారా రైతు వివరాలను నమోదు చేసి, బిల్లును రూపొందించి రైతుకు ఎరువులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో పారదర్శకత, సమర్థత పెంపొందించేందుకు ప్రభుత్వం యాప్‌ను ప్రవేశపెట్టిందన్నారు. ఈ యాప్ ద్వారా రైతుల వివరాలు నమోదు చేసి, ఎరువుల పంపిణీ, నిల్వలు, విక్రయాల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పర్యవేక్షించే అవకాశం ఉంటుందని తెలిపారు. దీని వల్ల ఎరువుల పంపిణీలో అవకతవకలకు ఆస్కారం ఉండదన్నారు. రైతులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని, అధికారిక విధానంలోనే ఎరువులు పొందాలని సూచించారు. అలాగే సిగ్నల్ సమస్యలు ఉన్న ప్రాంతాల్లో ఇంటర్నెట్ సదుపాయం మెరుగుపర్చుకునేలా ఎరువుల విక్రయదారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి.టి. రామారావు, ఏడీఎం ఎం. మధుసూదనరావు, వ్యవసాయ అధికారి ఎం. శ్యాంసుందర్, విఏపీ లత, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి వైఫల్యాలపై 'వెన్నుపోటుకు రెండేళ్లు'

### బొబ్బిలిలో మాజీ ఎమ్మెల్యే శంబంగి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ!

బొబ్బిలి , జూన్ 12, ప్రభాతవార్త:



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు జూన్ 4 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమాలు బొబ్బిలి నియోజకవర్గంలో అత్యంత విజయవంతంగా ముగిశాయి. ఈ తొమ్మిది రోజుల నిరసనల కార్యక్రమంలో బొబ్బిలి మాజీ శాసనసభ్యులు శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు ఆధ్వర్యంలో జూన్ 4 నా బొబ్బిలి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన "బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ" బాండ్ పేపర్లను దగ్ధం చేసి, నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో నిరసనలు తెలిపారు. జూన్ 9నా శ్రీ సూర్య రెసిడెన్సీలో రైతులు, మహిళలు, యువకులు, పార్టీ శ్రేణులతో విస్తృత స్థాయి ఇండోర్ మీటింగ్ నిర్వహించి కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనను ప్రశ్నించారు. అలాగే శుక్రవారం(జూన్ 12న) బొబ్బిలి మాజీ శాసనసభ్యులు శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఓంకార్ థియేటర్ జంక్షన్ నుండి తాండ్రపాపారాయుడు విగ్రహం వరకు భారీ ఊరేగింపు నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ అధికారులు అడుగడుగునా ఆంక్షలు విధించినప్పటికీ, వాటిని లెక్కచేయకుండా నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూకూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. దీనిపై ప్రశ్నించిన వారిపై, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై అక్రమ కేసులు బనాయించి మానసికంగా వేధిస్తున్నారు.మెగా డీఎస్సీ అని చెప్పి అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, బ్యాక్ డోర్ పద్ధతిలో తమ వారికి ఉద్యోగాలు ఇచ్చుకుంటున్నారు.ప్రతి మహిళకు నెలకూ 1500 రూపాయలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు.విద్యార్థులకు ప్రభుత్వం నుండి రావలసిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే కాలేజీలకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అలాగే అధికారులు తీరిపై మాట్లాడుతూ "మీరు ఎన్ని ఆంక్షలు విధించినా మేం వెనక్కి తగ్గేదే లేదు.. మేం గోడకు కొట్టిన బంతి లాంటి వాళ్లం. ప్రజా సమస్యలపై మరింత దీటుగా ప్రజల తరుపున పోరాడుతాము." అని అన్నారు. కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ నెంబర్ ఇంటి గోపాలరావు ,జిల్లా వైఎస్సార్సీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి శంబంగి వేణు గోపాల్ నాయుడు మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ ఇన్చార్జిలు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్సిపి అభిమానులు,కార్యకర్తలు మరియు నాలుగు మండలాల ఒ పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నవధాన్యాల సాగుతో అధిక దిగుబడులు

వేపాడ, జూన్ 12, ప్రభాతవార్త:

నవధాన్యాల సాగుతోనే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని ఎఫ్ఎంటి నర్సిపల్లి వెంకటరమణ తెలిపారు. శుక్రవారం నీలకంటరాజపురంలో రైతులకు నవధాన్యాల కిట్లు పంపిణీ చేయడమే కాకుండా పొలాల్లో ఎలా వేసుకోవాలో వేసి చూపించడంతో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పనితీరు పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ వరి పంట వేసే ముందు 25 రకాలకు చెందిన ఆకుకూరలు, చిరుధాన్యాలు విత్తనాలను కిట్లుగా తయారుచేసి ఎకరాకు 15 కిలోలు చొప్పున అందిస్తున్నామన్నారు. ఈ విత్తనాలను పొలాల్లో వేసిన 45 రోజుల్లోగా దుమ్ములో కలియదున్నుకోవాలని సూచించారు. దీంతో భూమి సారవంతంగా మారి వరి పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ముఖ్యంగా సేంద్రియ పద్ధతితో సాగు చేస్తున్న పంటలన్నీ ఆరోగ్యకరంగా ఉంటాయని అందువలన సేంద్రియ వ్యవసాయంపై రైతులు ఎక్కువగా ఆసక్తి చూపాలని ఆయన కోరారు. రైతులకు ఏ సమయంలో ఏ అవసరం వచ్చినా తనకు గానీ ,సిబ్బందికి గాని తెలియజేస్తే మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పాలనకు ప్రజలు బుద్ధి చెప్పాలి

### మాజీ డీసీఎం పుష్ప శ్రీవాణి

కురుపాం, జూన్ 12ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వ వెన్నుపోటు పాలనకు ప్రజలు బుద్ధిచెప్పే రోజులు దగ్గర పడ్డాయని మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి అన్నారు .శుక్రవారం కురుపాం నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో నాలుగు మండలాల వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్వహించిన వెన్నుపోటు పాలనకు రెండేళ్లు అనే కార్యక్రమంలో భాగంగా కురుపాం చివర్లో గల దూళికేశ్వర ఆలయం నుండి బస్టాండ్ వరకు బస్టాండ్ నుండి దూళికేశ్వర ఆలయం వరకు వేలాదిమంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. దూళికేశ్వర ఆలయం నుండి కస్పా గడవ వలస వద్దగల వెంకటేశ్వర దేవాలయం వరకు వేలాదిమంది కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత రెండేళ్ల పాలన మోసపూరిత పాలనని సిబిఎన్ అంటే సి అంటే చీటింగ్ ,బి అంటే బాదుడు, ఎన్ అంటే నేరాలు పాలన సాగిందని ఆమె దుయ్యబట్టారు.

**హోం మంత్రి.. అనమర్థ మంత్రి**

హోంమంత్రి అనిత తన పదవి కాపాడుకోవడానికి మంత్రి హోదాను మరిచి మాట్లాడటం తగదని మాజీ డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి అన్నారు. రాష్ట్రంలో అనేక అన్యాయాలు దుర్ఘటనలు జరుగుతున్నప్పటికీ కనీసం దానికి కూడా వెళ్లలేని పరిస్థితిలో ఆమె ఉన్నారని స్టీల్ ప్లాంట్లో పెద్ద సంఘటన జరిగినప్పటికీ కేంద్రమంత్రి వచ్చేవరకు ఆమె సంఘటన స్థలానికి వెళ్లలేదని ఆమె అన్నారు. హోం మంత్రి పదవిని మాటలు ఆడటం సభ్యులు కాదని ఆమె అన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు ,జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు బాపూజీ నాయుడు, నియోజకవర్గంలో గల ఎంపీపీలు జడ్పిటిసిలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

## ఎస్ఐ గణేష్ సేవలు స్ఫూర్తిదాయకం

### టిడిపి సీనియర్ నాయకుడు రవి శేఖర్ ప్రశంసలు

నెల్లిమర్ల, జూన్ 12, ప్రభాతవార్త:



నెల్లిమర్ల పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేసి ఇటీవల బదిలీ అయిన బి. గణేష్ అందించిన సేవలు ఆదర్శనీయమని టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవి శేఖర్ అన్నారు. బదిలీ అయిన ఎస్ఐ గణేష్ కు నెల్లిమర్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వీడ్కోలు సత్కార కార్యక్రమం జరిగింది. భోగాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సువ్వాడ రవి శేఖర్ మాట్లాడారు. నెల్లిమర్ల పోలీస్ స్టేషన్లో పనిచేసిన గత రెండేళ్ల కాలంలో గణేష్ అద్భుతం సేవలు అందించారని అన్నారు. రామతీర్థం లో శివరాత్రి జాతర తో పాటు వివిధ గ్రామాల్లో జరిగిన పండుగలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారని అన్నారు. మండలంలో గంజాయి వినియోగదారుల సంఖ్య గణనీయంగా తగ్గించిని అన్నారు. యువత చెడు మార్గం పట్టకుండా స్ఫూర్తిదాయకమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. కార్యక్రమంలో రవి శేఖర్ తో పాటు రాజకీయ పక్షాల నాయకులు గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, చిక్కాల సాంబశివరావు, చనమల్లు వెంకటరమణ, అల్లి శ్రీనివాసరావు, సముద్రపు రామారావు,అవనాపు సత్యనారాయణ, యం యం నాయుడు, రెడ్డి వేణు,రవ్వ నాని, బైరెడ్డి కళ్యాణ్, అప్పికొండ రవికుమార్, అంబల్ల అప్పలనాయుడు, పతివాడ గోవిందరావు, సారిపల్లి శంకర్, ఎంపీడీవో రామకృష్ణారాజు, తాసిల్దార్ శ్రీకాంత్, నెల్లిమర్ల, డెంకాడ, పూసపాటిరేగ ఎస్సైలు గోపాలరావు, సన్యాసి నాయుడు, అరుణ్ కిరణ్, ఏ ఎస్ ఐ పి. సత్యనారాయణ(నకటి), పోలీసు సిబ్బంది, మహిళా సంరక్షణ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ వెన్నుపోటు పాలనకు చరమగీతం పాడాలి

### శాసనమండలి ప్రతిపక్ష నేత మాజీ మంత్రి బొత్స

చీపురుపల్లి , జూన్ 12, ప్రభాతవార్త :



రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి వెన్నుపోటు పాలన కొనసాగిస్తున్న తెలుగుదేశం కూటమి పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజు దగ్గర పడిందని శాసనమండలి ప్రతిపక్ష నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. శుక్రవారం నాడు చీపురుపల్లి నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో నాలుగు మండలాల వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్వహించిన వెన్నుపోటు పాలనకు రెండేళ్లు అనే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీపురుపల్లి పట్టణ శివారులోని ఆంజనేయపురం వద్ద నుండి వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించి చీపురుపల్లి మూడు రోడ్ల కూడలి నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ అనంతరం ఆయన ప్రసంగించారు. సొంత మామ అయిన ఎన్టీ రామారావు కి వెన్నుపోటు పొడిచిన నాటినుండి అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు కూడా వెన్నుపోటు పొడవడం చంద్రబాబునాయుడు అలవాటుగా మారిందని అన్నారు. రెండేళ్ల పాలనలో దుర్మార్గపు దౌర్జన్య పరిపాలనతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే నేడు దానిని అభివృద్ధి అనుకుంటూ తిరుపతిలో బహిరంగ సభ నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలు సక్సెస్ చేసామంటూ గొప్పలు చెప్పుకుంటున్న కూటమి పాలకులు రాష్ట్రంలో ఏ ఒక్కరికైనా కొత్త పెన్షన్ ఇచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని అన్నారు. పొదుపు సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు లేవు సరి కదా ఇస్తామన్న గ్యాస్ సిలిండర్లు కూడా పూర్తిస్థాయిలో ఇవ్వలేదన్నారు. అదేవిధంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పై హామీ ఇచ్చిన పాలకులు నిరుద్యోగులను మైదానారు. నిరుద్యోగ భృతి పేరుతో కూడా నిరుద్యోగులను మోసగించారన్నారు. ప్రత్యేకించి రైతులకు రైతు భరోసా కల్పిస్తామంటూ గొప్పలు చెప్పుకున్న పాలకులు వారు పండించే పంటలకు కనీసం మద్దతు ధర ఇవ్వకపోగా భవిష్యత్తులో రైతులకు అవసరమైన ఎరువులను కూడా కొరత ఉన్నా ఎరువులకు మారిదిగా పంపిణీ చేయడానికి కూటమి పాలకులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని దీని కారణంగా రైతులు రాష్ట్రంలో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొంటుందని బొత్స అన్నారు. తాజాగా స్టీల్ ప్లాంట్ లో జరిగిన ప్రమాదాన్ని కూడా రాజకీయం చేసుకున్నారని, వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో స్టీల్ ప్లాంట్ సమస్య సద్దుమణిగిందని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజకీయం చేస్తున్నారని బొత్స అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో గ్రామ వార్డు సచివాలయాల పాలకులకు మెరుగైన సౌకర్యాలతో కలకలలాడేవని కూటమి పాలన వచ్చిన తరువాత గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆయన అన్నారు. మెగా డీఎస్సీ పేరుతో అర్హత లేని వారికి ఉద్యోగాలను కట్టబెట్టి విద్యాశాఖ మంత్రి చేతులు దులుపుకున్నారని ఈ సందర్భంగా విమర్శించారు. రాష్ట్రంలో బంగారు కుటుంబాల పేరుతో ఎంతమంది పేదవారికి ఆసరా కల్పించారని ప్రశ్నించారు. బూటకపు హామీలతో గద్దెని చేపట్టిన కూటమి పాలకులకు ప్రజలు బుద్ధి చెప్పడం తథ్యమని ఆయన అన్నారు. మండల ఎండను సైతం లెక్కచేయకుండా వేలాది మంది కార్యకర్తలు తమ బాధలు చెప్పుకోడానికి ఈ భారీ ర్యాలీకి హాజరయ్యారని ఈ సందర్భంగా హాజరైన వారికి అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బొత్స కుమార్తె బొత్స అనూష మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పాలనకు ప్రజల పడుతున్న ఇబ్బందులను ఉత్తరం రూపంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కు ప్రాసాని సభాముఖంగా చదివి వినిపించారు. మామను వెన్నుపోటు పొడిచిన చంద్రన్నకు ప్రజలకు వెన్నుపోటు పొడవడం కొత్తది కాదని దుర్మార్గపు పాలనకు ప్రజలు తగిన శాస్తి చేయాలంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, చీపురుపల్లి నియోజకవర్గ పరిశీలకులు కురుబా స్వాతి రాణి, బొత్స సందీప్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, యువజన విభాగం నాయకుడు బెల్లాన వంశీ, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు బెల్లాన త్రినాథ్, చీపురుపల్లి గరివిడి మెరక ముడదాం గుర్ల మండలాల నుండి వైయస్సార్ పార్టీ ముఖ్య నాయకులు శ్రేణులు, కార్యకర్తలు వేలాది మంది పాల్గొన్నారు.

## అమలు కాని హామీలిచ్చారు-ప్రజలను మోసం చేశారు

### మాజీ ఎమ్మెల్యే కడుబండి ధ్వజం

శృంగవరపుకోట,జూన్12,ప్రభాతవార్త



ఎన్నికల్లో గెలుపొందేందుకు అమలు కాని హామీలిచ్చి ప్రజలను దారుణంగా మోసం చేశారని కూటమి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ధ్వజమెత్తారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో వైఎస్సార్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాలు మేరకు శుక్రవారం ఎస్.కోటలో వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే కడుబండి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా సంజీవని ఆసుపత్రి నుండి దుర్గాదేవి ఆలయం వరకు నిరసనల వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీ చేపట్టారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ మహిళలకు,యువత,నిరుద్యోగులు, రైతులకు అనేక హామీలిచ్చి ఏఒక్కటి అమలు చేయలేదన్నారు.రెండేళ్లలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి,సంక్షేమం జరగలేదని అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిచారని ఆయన విమర్శించారు. చంద్రబాబుకు పదవి మీద వ్యామోహం తప్పా ప్రజలకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు.కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కె.భాగ్యలక్ష్మి, ఐదు మండలాల ఎంపీపీ, జడ్పీటీలు, పార్టీ అధ్యక్షులు,మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం శూన్యం

### ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు, నాయుడు బాబు విమర్శ

నెల్లిమర్ల, జూన్ 12, ప్రభాతవార్త



రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం హయాంలో గత రెండేళ్ల లో అభివృద్ధి సంక్షేమం శూన్యమని ఎమ్మెల్సీ డాక్టర్ పి వి వి సూర్యనారాయణ రాజు (సురేష్ బాబు), నియోజకవర్గ పరిశీలకుడు నెక్కల నాయుడుబాబు విమర్శించారు. వైసిపి అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు నెల్లిమర్లలో నియోజకవర్గస్థాయిలో పార్టీ నాయకులు కార్యకర్తలు చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పేరిట భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. వైసిపి నెల్లిమర్ల మండల, నగర పంచాయతీ కమిటీల అధ్యక్షులు గదల సన్యాసినాయుడు, చిక్కాల సాంబశివరావు ల ఆధ్వర్యంలో జరిగిన పేట పరిధిలోని రామలింగేశ్వర ఆలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ సంధిరామిడి నాయకులు, కార్యకర్తలతో థామస్ పేట, మొయిద జంక్షన్ మెయిన్ రోడ్డు ల మీదుగా స్టేట్ బ్యాంక్ జంక్షన్ వరకు సాగింది. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ జంక్షన్ లో ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు, నెక్కల నాయుడు బాబు మాట్లాడుతూ మేనిఫెస్టోలో ప్రకటించిన ఒక్క హామీని చంద్రబాబు అమలు చేయలేదని విమర్శించారు. గత రెండేళ్ల కాలంలో ఒక్క సామాజిక పింఛను కూడా ఈ ప్రభుత్వం మంజూరు చేయకపోవడం దారుణమని ఉద్వేగా చేశారు. అమ్మ ఒడి ఐంతవరకు విడుదల చేయలేదని విద్యార్థులకు ఈ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ పాలన నో ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని సురేష్ బాబు, నాయుడు బాబు పేర్కొన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో మహిళలకు భద్రత కరువైందని, హత్యలు మానభంగాలు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ బాబు, నాయుడు బాబు లతోపాటు గదల సన్యాసినాయుడు, చిక్కాల సాంబశివరావు, బద్దుకొండ ప్రదీప్ నాయుడు, బద్దుకొండ మణిదీప్ నాయుడు, సముద్రపు రామారావు, పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠనాయుడు, కారుకొండ కృష్ణారావు, పతివాడ అప్పలనాయుడు, ఉప్పాడ శివారెడ్డి, రేగాన శ్రీనివాసరావు, పిన్నింటి తమ్మి నాయుడు, మద్దిల వాసు, పతివాడ కృష్ణవేణి, కనకల హైమావతి వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల కోసం రైతులు ఆన్లైన్ చేసుకోవాలి

### వ్యవసాయ సహాయక సంచాలకులు శ్రీనివాసరావు



దత్తిరాజేరు జూన్ 12 ప్రభాతవార్త రైతులు ఎరువుల కొరకు రైతు సేవా కేంద్రంలో ఆధార్ 1బి ఫోన్ నెంబరును ఏపి ఏ ఐ ఎం ఎస్ 2.0 యాప్ నందు రైతులురిజిస్ట్రేషన్ చేసుకోవాలని గజపతినగరం వ్యవసాయ సహాయక సంచాలకులు గాలి శ్రీనివాసరావు తెలిపారు కే కొత్తవలస రైతు సేవ కేంద్రంలో యూరియా కార్డుల కొరకు రైతులకు శు క్రవారంఅవగాహన కల్పించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖాళీగా ఉన్న పొలాల్లో పీఎండీఎస్ కిట్స్ రూ300లకు రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని వాటిని రైతులు వినియోగించుకోవాలన్నారు కౌలు రైతులకు నేటి నుండి ఆరు రోజులు పాటు రైతు సేవా కేంద్రాల్లో కౌలు రైతులకు సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు ఇప్పటికే కొన్ని రైతు సేవ కేంద్రాల్లో ఖరీఫ్ సీజన్ విత్తనాలు అందుబాటులో ఉంచామని రైతులందరూ విత్తనాలతో పాటు విత్తన శుద్ధి ప్యాకెట్లు తీసుకోవాలని ఈ సూచనలను తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గోవిందమ్మ సీలా కృష్ణ టిడిపి నాయకులు మరద రాము పొట్టంగి శేఖర్ రైతులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## విద్వేషాలు సృష్టించే వివాదాస్పద ఫ్లెక్సీలను ప్రింట్ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

### విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విజయనగరం జూన్ 12 ప్రభాతవార్త:

జిల్లాలో వివిధ కులాలు, మతాలు, వర్గాల మధ్య విద్వేషాలు సృష్టించే వివాదాస్పద ఫ్లెక్సీలను ప్రింట్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ జూన్ 12న ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్ యజమానులను హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, సామాజిక సామరస్య వరిరక్షణకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. కులాలు, మతాలు, వర్గాలు లేదా సంఘాల మధ్య విద్వేషాలు, ఉద్రిక్తతలు, ఘర్షణలు రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లు ముద్రించే వారిపై, సంబంధిత డిజైనర్లు మరియు నిర్వాహకులపై కూడా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టులు కూడా చేస్తామని హెచ్చరించారు. ఇటువంటి చర్యలు సామాజిక ఉద్రిక్తతలకు దారితీయడమే కాకుండా ప్రజా శాంతికి తీవ్ర విఘాతం కలిగించే అవకాశం ఉందని తెలిపారు. ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులు తమ వద్దకు వచ్చే ప్రతి ఆర్డర్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, అనుమానాస్పద కంటెంట్, రెచ్చగొట్టే పదజాలం, విద్వేషపూరిత వ్యాఖ్యలు లేదా సామాజిక విభేదాలను ప్రోత్సహించే అంశాలు కనిపిస్తే వెంటనే ఆ ఆర్డర్‌ను తిరస్కరించి, స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఫ్లెక్సీల ముద్రణకు ఆర్డర్ ఇచ్చే వ్యక్తుల పూర్తి వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు సూచించారు. భవిష్యత్తులో ఏవైనా వివాదాలు లేదా చట్టపరమైన అంశాలు తలెత్తినప్పుడు ఈ వివరాలు దర్యాప్తుకు ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు ప్రజలు, వ్యాపార సంస్థలు మరియు అన్ని వర్గాల ప్రతినిధులు సంపూర్ణ సహకారం అందించాలని ఎస్పీ కోరారు.

## గంజాయి నిందితుడు అరెస్ట్

శృంగవరపుకోట,జూన్12,ప్రభాతవార్త



గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడు మద్దాల వంశీ (24)ను ఎస్పీ దామోదర్ ఆదేశాలు మేరకు శుక్రవారం అరెస్ట్ చేశామని సీఐ వివిఎన్ మూర్తి తెలిపారు.మండలంలోని బొడ్డవర గ్రామానికి చెందిన వంశీ గతంలో గంజాయి రవాణా చేస్తుండగా ఎస్.కోట,పార్వతీపురం పోలీసు స్టేషన్ లలో రెండు కేసులు నమోదయ్యాయని మొత్తం 539కేజీల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.వంశీపై పీడీ యాక్ట్ నమోదు చేశామని అలాగే ఏడాది పాటు జైలు లేకుండా జైలు శిక్ష విధించడం జరిగిందని తెలిపారు.వంశీని విశాఖ సెంట్రల్ జైలుకు తరలించామన్నారు.ఎవరైనా గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాకు పాల్పడినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

## ఓటరు జాబితా తప్పులు లేకుండా తయారు చేయడం అందరి బాధ్యత : ఈఆర్ఓ మురళి

లక్క వరపు కోట, జూన్ 12, ప్రభాత వార్త :



నియోజకవర్గం లోని కొత్త ఓటరు జాబితా ను తప్పులు లేకుండా పక్కాగా తయారు చేయడం లో అధికారులు బాధ్యత వ్యవహించాలి అని ఈ విషయం లో పొలిటికల్ పార్టీ లు ద్వారా ఎటువంటి అభ్యంతరాలు లేకుండా ఈ జాబితా తయారు చేయాలి అని నియోజకవర్గం ఎన్నికల అధికారి (ఈ ఆర్ ఓ )డిప్యూటీ కలెక్టర్ ఈ మురళి సూచించారు శుక్రవారం ఎల్ కోట మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయం లో రాజకీయ పార్టీ నాయకులు బి ఎల్ ఏ లకు తహసీల్దార్ హరి ఆధ్వర్యంలో జరిగిన అవగాహన ( స్పెషల్ ఇన్సెంటివ్ ప్రోగ్రాం సర్ ) కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ఎన్నికల అత్యంత ముఖ్య పాత్ర పోసిస్తాయి కనుక ఓటు హక్కు 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికి కల్పించడము తో పాటు లోపాలు లేని ఓటరు జాబితా కూడా తయారు గా ఉండాలి అని అప్పుడే అర్హులు ఓటు హక్కు వినియోగించు కుని తమ నాయకున్ని ఎన్నుకో గలుగుతారు అని అందుకే ఈ ఎస్ ఐ ఆర్ కార్యక్రమం భారత ఎన్నికల సంఘము నిర్వహించడం జరుగుతుంది అని బి ఎల్ ఓ లు మరణించిన ఓట్లు తొలగించడం అలాగే డబల్ ఎంట్రీ లేకుండా చూడడం లోఅర్హులకు ఓటు హక్కు కల్పించడం లో అజాగ్రత్త గా వుండకూడదు అని సూచించారు ఈ సందర్భంగా ఆయా పొలిటికల్ పార్టీ ల సూచనలు సలహాలు అడిగి తెలుసు కున్నారు ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ పి భాస్కరరావు తహసీల్దార్ పి హరి డి టి లు శ్రీనివాసరావు టి రమేష్ ఇతర అధికారులు పొలిటికల్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## రెండేళ్ల పాలన సంబరాల్లో కూటమి నేతలు

గరివిడి,జూన్ 12, ప్రభాత వార్త

చీపురుపల్లి నియోజకవర్గం లో టిడిపి ఆధ్వర్యంలో కూటమి నాయకులు రెండేళ్ళు పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమం పై సంబరాల్లో మునిగి పోగా, వైకాపా నాయకులు రెండేళ్ళు కూటమి సర్కారు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లో విఫలమైందంటూ వెన్నుపోటు కి రెండేళ్ళు అని నిరసన చేపట్టి ఆందోళన బాట పట్టింది.గత వారం రోజులుగా ర్యాలీలు, మానవ హారాలు, వివిధ రూపాల్లో ఆందోళన చేస్తూ ప్రజల కు కూటమి నెరవేర్చని హామీలు పై చైతన్య పరుస్తూ వైకాపా ముందుకు సాగుతోంది... ప్రజల చెంతకు చేరువవుతోంది. జనం తో మమేకమవుతోంది. పోరుబాట లో ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతోంది. రెండేళ్ళ కూటమి పాలన నెరవేర్చని హామీలు పై ఒక బుక్ లెట్ ని ముద్రించి ప్రతి గడపకు వైకాపా నేతలు పంచుతున్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఈకేవైసీ యూనిట్లు పూర్తి చేయండి

సాలూరు జూన్ 12 ప్రభాతవార్త :



సాలూరు పట్టణ తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ ఇంకా పట్టణ పరిధిలో విజిలెన్స్ కమిటీ సమావేశాల నిర్వహణకు సంబంధించి అన్ని రేషన్ డిపో డీలర్లతో శుక్రవారం తహసీల్దార్ సురేష్ సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ బియ్యం పంపిణీని వేగవంతం చేయాలని అలాగే 65 సంవత్సరాలు నిండిన లబ్ధిదారులకు ప్రతి నెల 26వ తేదీ నుండి 31 లోపు బియ్యం పంపిణీ పూర్తిచేయాలని ఆదేశించారు. అంతేకాకుండా మండలంలో ఇంకా 2,912 ఈకేవైసీ యూనిట్లు పెండింగ్ లో ఉన్నందున త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.అందుకోసం గ్రామ,వార్డు సచివాలయ మొబైల్ యాప్ లో గానీ,డీలర్ల ఐజీఓఎస్ యంత్రాల ద్వారా గానీ రేషన్ కార్డుదారుల ఈకేవైసీ ప్రక్రియను పూర్తిచేయాలని సంబంధిత డీలర్లకు ఎమ్మార్వో సురేష్ ఆదేశించారు.పౌర సరఫరాల సి.ఎస్.డి.టి, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ విజయవంతానికి సహకరించాలి

నెల్లిమర్ల, జూన్ 12, ప్రభాతవార్త



పటిష్టమైన ఓటర్ల జాబితా తయారీకి నిర్వహిస్తున్న సర్ కార్యక్రమం విజయవంతానికి బూత్ లెవెల్ ఏజెంట్లు భాగస్వాములు కావాలని నెల్లిమర్ల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి. శకయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అన్ని పార్టీలకు చెందిన బూతుల ఏజెంట్లకుశుక్రవారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మరణించిన ఓటర్ల పేర్లను తొలగించడం, నూతనంగా 18 సంవత్సరాల పూర్తి చేసిన కొత్త ఓటర్ల పేర్లను జాబితాలో చేర్చడం, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల పేర్లను తొలగించడం తదితర ప్రక్రియలో ఎన్యూమరేషన్ సిబ్బందితోపాటు బూత్ లెవెల్ ఏజెంట్లు అన్ని రకాలుగా సహకారం అందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్ శ్రీకాంత్‌తో పాటు ఎంపీడీవో కె రామకృష్ణ రాజు, ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ కీర్తన, సీనియర్ అసిస్టెంట్ సత్తిబాబు, అన్ని పార్టీలకు చెందిన బిఎల్ఏలు పాల్గొన్నారు.

## కాళ్లు రెండూ చచ్చుబడ్డాయి.. కనికరించండి మహాప్రభో

బొబ్బిలి, జూన్ 12, ప్రభాతవార్త:

మండలం, పిరిడి గ్రామానికి చెందిన భీమసింగి సన్యాసిరావు అనే వ్యక్తి ఆరు సంవత్సరాలుగా పూర్తిగా మంచానికి పరిమితమయ్యారు. ప్రైవేటు పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే సన్యాసిరావుకు ఆర్థిక క్రితం వింత వ్యాధి సోకడంతో రెండు కాళ్లు చచ్చుబడిపోయాయి. చేతులు కూడా నామమాత్రంగానే పనిచేస్తున్నాయి.వైద్యం కోసం ఉన్న ఆస్తులను, వైద్యుల వద్దకు వెళ్లినా ఫలితం లేకపోయింది. భర్త సేవల్లో భార్య సోమలమ్మ ఇంటి వద్దే ఉండిపోవడంతో కుటుంబానికి జీవనోపాధి కరువైంది. వీరి దుస్థితి చూసి చలించిన మరద భాస్కర్ (రాజేష్)గత ఆరు సంవత్సరాలుగా నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్నారు.

# భారత్, ఐర్లాండ్ టి20 సిరీస్‌పై అనిశ్చితి





న్యూఢిల్లీ: బెల్ ఫాస్ట్‌లో కొనసాగుతున్న హింసాత్మక అల్లర్ల కారణంగా భారత్ ఐర్లాండ్ టి20 సిరీస్‌పై అనిశ్చితి నెలకొంది. ఆటగాళ్ల భద్రతపై బిసిసిఐ ఆందోళన వ్యక్తం చేస్తుండగా, వేదిక మార్పు లేదా సిరీస్ వాయిదా అవకాశాలపై చర్చలు జరుగుతున్నాయి. భారత జట్టు రాబోయే రోజుల్లో ఐర్లాండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. భారత్, ఐర్లాండ్ జట్ల మధ్య ఈ నెల 27, 29 తేదీల్లో బెల్‌ఫాస్ట్ వేదికగానే ఈ రెండు టి20 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. దీనికి సంబంధించి షెడ్యూల్ ఖరారైంది. అయితే ఐర్లాండ్‌లో చెలరేగిన హింసాత్మక అల్లర్లు ఇప్పుడు బిసిసిఐని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. నార్తర్న్ ఐర్లాండ్ రాజధాని నగరమైన బెల్‌ఫాస్ట్‌లో గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నగరంలో జరిగిన ఒక ఘోర హత్యాయత్నం ఉదంతం ఈ అల్లర్లకు కారణమైంది. ప్రస్తుతం అక్కడ శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. సరిగ్గా ఇదే నగరంలో టీమిండియా మ్యాచ్‌లు జరగాల్సి ఉండటంతో బిసిసిఐ పెద్దలు అలర్ట్ అయ్యారు. ఈ ఆందోళనకర పరిస్థితులపై బిసిసిఐ ఇప్పటికే స్పందించింది. పరిస్థితులను చాలా నిశితంగా గమనిస్తున్నామని, తమ ఆటగాళ్లు, కోచింగ్ స్టాఫ్, అధికారుల భద్రతే తమకు అన్నింటికంటే ముఖ్యమని స్పష్టం చేసింది. ఒకవేళ బెల్‌ఫాస్ట్‌లో మ్యాచ్‌లు నిర్వహించడం సాధ్యం కాకపోతే, వేదికలను మార్చే అంశాన్ని

## వేదిక మార్పు లేదా సిరీస్ వాయిదా

పరిశీలించాలని ఐర్లాండ్ క్రికెట్ బోర్డుకు సూచించింది. వేదికల మార్పునకు సంబంధించి ఐర్లాండ్ బోర్డు నుంచి ఎలాంటి ప్రతిపాదన వచ్చినా తాము సానుకూలంగా స్పందిస్తామని, కానీ ప్లేయర్ల భద్రత విషయంలో మాత్రం ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని లీగల్స్ పరంగా క్లారిటీ ఇచ్చింది. మరోవైపు ఐర్లాండ్ క్రికెట్ బోర్డు కూడా అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై స్థానిక ప్రభుత్వంతో కలిసి సమీక్షిస్తోంది. రాబోయే రెండు మూడు రోజుల్లో పరిస్థితులు అదుపులోకి రాకపోతే మ్యాచ్‌లను మరో నగరానికి మార్చడం లేదా సిరీస్‌ను తాత్కాలికంగా వాయిదా వేయడం మినహా మరో మార్గం కనిపించడం లేదు. దీంతో ఈ ప్రతిష్టాత్మక సిరీస్ జరుగుతుందా లేదా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.



# ఫిఫా ప్రపంచ కప్‌లో.. చెక్ రిపబ్లిక్‌పై దక్షిణ కొరియా సంచలన విజయం

న్యూఢిల్లీ: ఫిఫా ప్రపంచకప్ గ్రూప్ దశలో దక్షిణ కొరియా అద్భుత ఆటతీరుతో చెక్ రిపబ్లిక్ పై 2-1 తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ మొదట్లో వెనుకబడినప్పటికీ మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలను మార్చుకున్న కొరియా చివరకు విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. దీనితో కొరియా 16 ఏళ్ల తర్వాత ఫిఫా ప్రపంచ కప్‌లో తొలి విజయాన్ని నమోదు చేసింది. మ్యాచ్ మొదలైనప్పటి నుంచే ఇరు జట్లు అటాకింగ్ కంటే డిఫన్స్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాయి. చెక్ రిపబ్లిక్ డిఫ్ఫెండింగ్ పటిష్టంగా ఉండడంతో కొరియాకు గోల్స్ అవకాశాలు పెద్దగా లభించకపోవడంతో తొలి అర్ధభాగం ఎలాంటి గోల్ నమోదుకాలేదు. రెండో అర్ధభాగంలో మ్యాచ్ పూర్తిగా మారిపోయింది. 59వ నిమిషంలో చెక్ రిపబ్లిక్ కార్నర్ కిక్‌ను సద్వినియోగం చేసుకుని తొలి గోల్‌గా మలిచింది. లాడిస్లావ్ క్రేజ్చి అద్భుత హెడ్డర్తో జట్టుకు ఆధిక్యం అందించాడు. అయితే గోల్ వెనుకబడిన తర్వాత కొరియాకు చెందిన హ్వాంగ్ ఇన్‌బియోమ్ మరింత దూకుడుగా ఆడుతూ చెక్ రిపబ్లిక్ డిఫెన్స్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. ఈ వ్యూహాత్మక మార్పుతో కొరియా పుంజుకుంది. దీనితో 67వ నిమిషంలో బాక్స్ అంచున జరిగిన పాస్‌లతో ఏర్పడిన అవకాశాన్ని హ్వాంగ్ ఇన్‌బియోమ్ గోల్‌గా మలిచి స్కోరును 1-1తో సమం చేశాడు. ఆ తర్వాత 80వ నిమిషంలో మ్యాచ్ నిర్ణయాత్మక మలుపు తిరిగింది. దక్షిణ కొరియా ఓ హ్యోన్‌గ్యులో షాట్తో గోల్ సాధించి జట్టుకు 2-1 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత చెక్ రిపబ్లిక్ సమీకరణ గోల్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేసినా, కొరియా వ్యూహాత్మక మార్పులు విజయానికి ప్రధానంగా నిలిచాయి.

## అంటాల్యా ప్రపంచ కప్‌లో.. పతకం లేకుండా

# భారత్ ఆర్చర్ల నిష్క్రమణ



న్యూఢిల్లీ: భారత కాంపౌండ్ ఆర్చర్లు ఒక్క పతకం కూడా లేకుండానే అంటాల్యా ప్రపంచ కప్-2026ని ముగించారు. టర్కీలో శుక్రవారం జరిగిన ఆర్చరీ ప్రపంచ కప్‌లో భారత కాంపౌండ్ ఆర్చర్లు ఒక్క పతకం కూడా గెలవలేక తమ పేలవ ప్రదర్శనను కొనసాగించారు. పోటీలో ఉన్న చివరి నలుగురు వెన్నం జ్యోతి సురేఖ, పర్నీత్ కౌర్, టి. గణేష్ మణిరత్నం, కుశాల్ దలాల్ అందరూ తమతమ వ్యక్తిగత ఈవెంట్లలో రౌండ్ ఆఫ్ 32లోనే నిష్క్రమించారు. అనుభవజ్ఞురాలైన జ్యోతి, డెన్మార్క్‌కు చెందిన సీనియర్ క్రీడాకారిణి తాన్యా గెల్లెన్‌థియన్ చేతిలో 144-146 తేడాతో ఓడిపోయి అరుదైన తొలి రౌండ్ల నుంచే నిష్క్రమించగా, పర్నీత్ స్పెయిన్‌కు చెందిన అలెక్సా ఒలివారెస్ చేతిలో 145-147 తేడాతో ఓటమి పాలైంది. అరంగేట్రం చేసిన టి. గణేష్, ఆస్ట్రియాకు చెందిన మాజీ ప్రపంచ ఛాంపియన్ నికో వీనర్ చేతిలో 143 -147 తేడాతో ఓడిపోగా, కుశాల్, ఉత్సాహంగా పోరాడినప్పటికీ, టర్కీకి చెందిన ఎమిర్కాన్ హేనీతో జరిగిన హైస్కోరింగ్ థ్రిల్లర్‌లో 148-149 తేడాతో ఓటమి పాలయ్యాడు. అలాగే పురుషుల రికర్వ్ వ్యక్తిగత ఈవెంట్‌లో ఇటలీకి చెందిన మాసిమిలియానో మాండియాను 6-2 తేడాతో ఓడించిన ధీరజ్ బొమ్మదేవర సెమీఫైనల్‌కు చేరిన ఏకైక భారతీయ ఆర్చర్‌గా నిలిచాడు. మహిళల రికర్వ్ విభాగంలో దీపికా కుమారి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినా, రౌండ్ ఆఫ్ 16లో స్పెయిన్‌కు చెందిన ఎలియా కనాలిస్ చేతిలో 2-6 తేడాతో ఓడిపోయింది. మరోవైపు, ఆసియా క్రీడలకు అర్హత సాధించిన అంకితా భకత్, కుంకుమ్ మొహోద్, కీర్తి శర్మలు రౌండ్ ఆఫ్ 32లో నిష్క్రమించారు.



## తొలి టి20లో..

# వెస్టిండీస్ విజయం

## 7 వికెట్ల తేడాతో శ్రీలంక ఓటమి

న్యూఢిల్లీ: మూడు టీ20లో భాగంగా మొదటి మ్యాచ్ చివరి ఓవర్‌లో రోవ్‌మన్ పావెల్ కొట్టిన సిక్స్ కారణంగా వెస్టిండీస్ శ్రీలంకపై ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి ఆరు ఓవర్లలో 66 పరుగులు చేసినప్పటికీ, 147/9 లక్ష్య ఛేదనలో చివరిలో నెమ్మదించిన రన్ రేట్‌తో వెస్టిండీస్ మ్యాచ్‌ను రసవత్తరంగా మార్చింది. 20 బంతుల్లో 20 పరుగులు చేయాల్సి ఉండగా, అది తొమ్మిది బంతుల్లో బంతికి ఒక పరుగు అవసరమయ్యే స్థాయికి తగ్గింది. చివరకు, నాలుగు బంతులు మిగిలి ఉండగానే ఆతిథ్య జట్టు 149/3 స్కోరుతో ఉండగా, పావెల్ విజయాన్ని ఖాయం చేశాడు. కెప్టెన్, ఓపెనర్ షాయ్ హోప్ అజేయంగా 65 పరుగులు చేసి కరేబియన్ జట్టుకు నాయకత్వం వహించాడు. శ్రీలంక టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న తర్వాత, కమీందు మెండిస్ 51 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, కెప్టెన్ మరియు ఓపెనర్ కుసల్ మెండిస్ 36 పరుగులు జోడించాడు. జాసన్ హోల్డర్, షమార్ జోసెఫ్ చెరో మూడు వికెట్లతో వెస్టిండీస్ బౌలర్లకు నాయకత్వం వహించారు. చివరి రెండు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయిన తర్వాత, తడి నేలల్లో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను శ్రీలంక 1-0తో గెలుచుకుంది. తొలి మ్యాచ్‌లో శ్రీలంక 41 పరుగుల తేడాతో విజయం సాధించింది.



# ఆస్ట్రేలియన్ ఓపెన్.. సెమీస్‌కు సింధు

## తన్వి ఓటమి

న్యూఢిల్లీ: ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో భారత్ షట్లర్లు పివి సింధు సెమీఫైనల్స్‌కు చేరగా, తన్వి శర్మ ప్రస్థానం ముగిసింది. సిడ్నీలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో శుక్రవారం మహిళల సింగిల్స్‌లో సింధు రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత క్వార్టర్ ఫైనల్స్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, చైనీస్ తైపీకి చెందిన చెన్ సు యును కేవలం 27 నిమిషాల్లో 21-6, 21-9 తేడాతో ఓడించింది. మూడో సీడ్ అయిన ఆమె, రెండు గేమ్‌లలోనూ ఆధిపత్యం చెలాయించి, చివరి నాలుగు స్థానాల్లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. సెమీఫైనల్ పోరులో సింధు జపాన్‌కు చెందిన టాప్ సీడ్ అకానె యమగుచితో తలపడనుంది. మరోపక్క ఇదే రోజు జరిగిన మరో మ్యాచ్‌లో టీనేజ్ సంచలనం తన్వి శర్మ యమగుచి చేతిలో ఓటమి పాలవ్వడంతో టోర్నమెంట్‌లో ఆమె అద్భుతమైన ప్రస్థానానికి తెరపడింది. ఇప్పటి వరకూ చెప్పుకోదగ్గ విజయాలు నమోదు చేసిన తన్వి 32 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ 3 జపనీస్ క్రీడాకారిణి చేతిలో 21-14, 21-14 తేడాతో ఓడిపోయింది. దీంతో మహిళల సింగిల్స్ పోటీలో భారతదేశపు ఆశలు ఇప్పుడు పూర్తిగా సింధుపైనే ఆధారపడి ఉన్నాయి.

# స్టాక్ మార్కెట్లలో జోష్

## తొమ్మిది లక్షలకోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద

## లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీ




ముంబై, జూన్ 12: అమెరికా- ఇరాన్ మధ్య డీల ఖరారవుతుందన్న అంచనాల నేపథ్యంలో భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. సుమారుగా రూ.9.7 లక్షలకోట్లు ఇన్వెస్టర్ల సంపద పెరిగినట్లు అంచనా. అన్ని ప్రధాన రంగాల సూచీలు లాభాల్లో ముగియగా, ప్రైవేట్ బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ షేర్లు మార్కెట్లకు బలాన్నిచ్చాయి. సెన్సెక్స్ 1,695.40 పాయింట్లు పెరిగి 75,527.95 వద్ద ముగిసింది. నిఫ్టీ50 461.30 పాయింట్లు పెరిగి 23,622.90 వద్ద స్థిరపడింది. లార్సెన్ అండ్ టుబ్రో 4.87 , హెచ్డీఎఫ్సీ బ్యాంక్ 3.67 , రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.64 షేర్లు నిఫ్టీకి మద్దతునిచ్చాయి. బీఎస్ఈ 150 మిడ్‌క్యాప్ సూచీ 2.37 శాతం పెరగగా, బీఎస్ఈ 250 స్మాల్‌క్యాప్ సూచీ 2.60 శాతం లాభపడింది. బీఎస్ఈలో 3,222 షేర్లు పెరగగా, 1,046 షేర్లు మాత్రమే నష్టపోయాయి. 171 షేర్లు మార్పులేకుండా ముగిశాయి. 10 ఏళ్ల ప్రభుత్వ బాండ్ రాబడులు 6.897 నుంచి 6.870 కు తగ్గింది. రూపాయి డాలర్తో పోలిస్తే బలపడి 95.19 వద్ద ట్రేడైంది. ఎంసీఎక్స్ బంగారం ఫ్యూచర్స్ 1.05 పెరిగి రూ.1,50,499కు చేరింది. అమెరికా 10 ఏళ్ల బాండ్ రాబడులు 4.452 కు తగ్గింది. బ్రెంట్ ముడిచమురు ధర 3.62 డాలర్లు క్షీణించి బ్యారెల్‌కు 87.11 డాలర్లకు చేరింది. ఇరాన్‌డీల్‌పై ట్రంప్‌ప్రకటనతో ఆసియా, యూరప్ మార్కెట్లు కూడా లాభాల్లో ముగిశాయి. వాల్ స్ట్రీట్ ఫ్యూచర్స్ కూడా బలంగా ట్రేడ్ అయ్యాయి. ఎస్ పీ 500సూచీ 1.75 లాభపడితే నాస్డాక్ 2.54లాభాల్లో ముగిసింది. డౌ జోన్స్ పారిశ్రామిక సగటు 29 పాయింట్ల పెరిగింది. హెక్సాగాన్ న్యూట్రిషన్ షేరు బీఎస్ఈలో రూ.45 ఇష్యూ ధరపై 11.98 శాతం ప్రీమియంతో రూ.50.39 వద్ద ముగిసింది. లిస్టింగ్ రోజునే పెట్టుబడిదారులకు మంచి లాభాలు అందించింది. నెస్లే ఇండియా మ్యాగీకి ఫుడ్ సేఫ్టీ అథారిటీ నోటీసు జారీ చేసినట్లు వార్తలు రావడంతో షేరు 3.23 పడిపోయింది. టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ జూలై 1 నుంచి కార్లు, ఎస్యూవీల ధరలను 1.5 వరకు పెంచనున్నట్లు ప్రకటించడంతో షేరు 4.02 ఎగిసింది. యంత్ ఇన్ఫ్రాటెక్ దక్షిణ తూర్పు మధ్య రైల్వే నుంచి రూ.16.54 కోట్ల ఆర్డర్ దక్కడంతో షేరు 17.24 జంప్ చేసింది. జీఎన్జీ ఎలక్ట్రానిక్స్ ప్రమోటర్ వాటాల విక్రయం ద్వారా కనీస నిబంధనలు పాటించడంతో షేరు 3.44 పెరిగింది. పీసీబీఎల్ కెమికల్ గుజరాత్లోని ముంద్రా ప్లాంట్లో కొత్త స్పెషాలిటీ ఉత్పత్తి లైన్ ప్రారంభించడంతో షేరు 4.43 లాభపడింది. హిటాచి ఎనర్జీ ఇండియా వడోదర సమీపంలోని కర్జన్లో భారీ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యాక్టరీ కోసం రూ.2,000 కోట్ల పెట్టుబడి ప్రకటించడంతో షేరు 3.31 పెరిగింది. రత్నవీర్ ప్రెసిషన్ ఇంజినీరింగ్ రూ.330 కోట్ల రైట్స్ ఇష్యూ ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలపడంతో షేరు 2.33 లాభపడింది. ఏవీజీ లాజిస్టిక్స్ హల్దీరామ్ నాగ్పూర్ నుంచి దీర్ఘకాలిక రవాణా ఒప్పందం దక్కడంతో షేరు 6.05 పెరిగింది.



## రేజర్‌పే రూ.5,700 కోట్ల

# ఐపిఒకు సిద్ధం

## వారం రోజుల్లో గోప్య డీఆర్‌హెచ్‌పీ దాఖలు

బెంగళూరు,జూన్ 12: డిజిటల్ చెల్లింపుల ఫిన్‌టెక్‌సంస్థ రేజర్‌పే ఐపిఒ జారీద్వారా సుమారు 600 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.5,700కోట్లు సమీకరించే లక్ష్యంతో రహస్య డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ డీఆర్‌హెచ్‌పిని వచ్చే వారం రోజుల్లో దాఖలు చేయనున్నట్లు సమాచారం.ఈ ఐపీఓలో 300 మిలియన్ డాలర్ల విలువైన తాజా ఈక్విటీ షేర్ల జారీతో పాటు, మరో 300 మిలియన్ డాలర్ల మేర ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంటుంది. ప్రస్తుత పెట్టుబడిదారులు తమ వాటాల్లో కొంత భాగాన్ని విక్రయించే అవకాశం పొందనున్నారు. రేజర్‌పే ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా 5 నుంచి 6 బిలియన్ డాలర్ల విలువను లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరాంతానికి ముందే దేశీయ స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టింగ్ పూర్తి చేయాలని సంస్థ యోచిస్తున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఐపీఓ నిర్వహణ కోసం యాక్సిస్ క్యాపిటల్, సిటీగ్రూప్, గోల్డ్‌మాన్ శాక్స్, జేపీ మోర్గాన్ మరియు మహీంద్రా క్యాపిటల్‌లను ప్రధాన బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా నియమించింది. భారత్‌లో లిస్టింగ్‌కు మార్గం సుగమందేశీయ మార్కెట్‌లో లిస్టింగ్‌కు అనువుగా ఉండేందుకు రేజర్‌పే 2025 మేలో కీలక నిర్ణయం తీసుకుంది.

అమెరికాలో ఉన్న సంస్థ ప్రధాన కార్యాలయం మరియు కార్పొరేట్ డొమిసైల్‌ను తిరిగి భారత్‌కు మార్చుతూ రివర్స్ ఫ్లిప్ ప్రక్రియను పూర్తి చేసింది. దీంతో భారత స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్‌కు అవసరమైన నియంత్రణ అనుమతుల మార్గం సుగమమైంది. అంతకుముందు ఈ ఏడాది ఏప్రిల్‌లో తాజా ఈక్విటీ షేర్ల జారీ ద్వారా నిధుల సమీకరణకు కంపెనీ వాటాదారుల ఆమోదం కూడా పొందింది. రేజర్‌పేలో పీక్ ఎక్స్‌వీ పార్ట్నర్స్, జీఐసీ, టైగర్ గ్లోబల్ మేనేజ్‌మెంట్, వై కాంబినేటర్, సేల్స్‌ఫోర్స్ వెంచర్స్, లైట్స్‌పీడ్ వెంచర్ పార్ట్నర్స్ వంటి ప్రముఖ అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ క్యాపిటల్ సంస్థలు పెట్టుబడులు పెట్టాయి. భారత ఫిన్‌టెక్ రంగంలో అత్యంత ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ఐపీఓలలో రేజర్‌పే పబ్లిక్ ఇష్యూ ఒకటిగా నిలుస్తోంది.

# లక్షకోట్ల డాలర్ల తొలి బిలియనీర్‌గా ఎలాన్ మస్క్




న్యూయార్కు,జూన్ 12: ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ మరో అరుదైన రికార్డు సృష్టించారు. 1 ట్రిలియన్ డాలర్లకు పైగా వ్యక్తిగత సంపద కలిగిన తొలి వ్యక్తిగా నిలిచారు. స్పేస్ ఎక్స్ ఐపీఓ విజయవంతం కావడంతో మస్క్ సంపద భారీగా పెరిగింది. ప్రస్తుతం ఆయన నికర ఆస్తుల విలువ 1.1 ట్రిలియన్ డాలర్లను (రూ.94.6 లక్షల కోట్లు) దాట నున్నట్లు అంచనాలు చెబుతున్నాయి. స్పేస్‌ఎక్స్ షేర్లు మార్కెట్లోకి రావడంతో మస్క్ సంపదలో ఒక్కసారిగా భారీ పెరుగుదల నమోదైంది. ఐపీఓకు ముందు ఆయన సంపద సుమారు 780 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. ఇప్పుడు స్పేస్ ఎక్స్‌లోని వాటా విలువ ఒక్కటే 866 బిలియన్ డాలర్లకు చేరినట్లు తెలుస్తోంది. టెస్లా, ఇతర కంపెనీల్లోని వాటాలను కలుపు కొంటే మొత్తం సంపద 1.1 ట్రిలియన్ డాలర్లను దాటుతోంది. స్పేస్‌ఎక్స్ ఐపీఓకు ముందు కూడా మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు. ఆయన సంపద దాదాపు 971 బిలియన్ డాలర్లుగా ఉండేది. రెండో స్థానంలో ఉన్న గూగుల్ సహ వ్యవస్థాపకుడు ల్యారీ పేజ్ సంపద సుమారు 304 బిలియన్ డాలర్లు మాత్రమే మస్క్ సంపద ఇప్పుడు కొన్ని దేశాల మొత్తం ఆర్థిక వ్యవస్థలనే దాటిపోవడం విశేషం. అంతర్జాతీయ ద్రవ్య నిధి అంచనాల ప్రకారం తైవాన్ జీడీపీ విలువ 976.7 బిలియన్ డాలర్లు. ప్రస్తుతం భారత జీడీపీ సుమారు 4.15 ట్రిలియన్ డాలర్లని అంచనా. మన దేశ జిడిపిలో దాదాపు నాలుగో వంతుకు సమానమైన సంపద ఒక్క మస్క్ వద్దే ఉంది. టెస్లా ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలకు కొత్త దిశ చూపించారు. స్పేస్‌ఎక్స్‌తో అంతరిక్ష రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. న్యూరాలింక్, బోరింగ్ కంపెనీ వంటి సంస్థలను కూడా స్థాపించారు. 2022లో ట్విట్టర్‌ను కొనుగోలు చేసి దానికి ఎక్స్‌గా పేరు మార్చిన సంగతి తెలిసిందే. మస్క్ కంపెనీలకు పెట్టుబడిదారులు ఇస్తున్న ప్రత్యేక విలువను మార్కెట్ విశ్లేషకులు ఎలాన్ ప్రీమియంగా అభివర్ణిస్తున్నారు.

# 114.58 బిలియన్ డాలర్లకు ఆర్బీఐ పసిడి నిల్వలు

ముంబై, జూన్ 12: భారతీయ రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న బంగారు నిల్వల విలువ జూన్ 5తో ముగిసిన వారానికి 1.98 బిలియన్ డాలర్లు పెరిగి 114.58బిలియన్ డాలర్లకు చేరింది.విదేశీ మారక నిల్వలు మొత్తం 711 మిలియన్ డాలర్లు తగ్గి 681.61 బిలియన్ డాలర్లకు చేరాయి. ఫారెక్స్ నిల్వల్లో అత్యధిక వాటా కలిగిన విదేశీ కరెన్సీ ఆస్తులు వారాంతంలో 2.70 బిలియన్ డాలర్లు తగ్గి 543.44బిలియన్ డాలర్లకు చేరాయి. ఎఫ్‌సీఏలను అమెరికన్ డాలర్ విలువలో లెక్కిస్తారు. ఇందులో యూరో, పౌండ్ స్టెర్లింగ్, యెన్ వంటి ఇతర విదేశీ కరెన్సీల విలువల్లో చోటుచేసుకునే మార్పుల ప్రభావం కూడా ప్రతిబింబిస్తుంది. గత వారంలో భారత విదేశీ మారక నిల్వలు సుమారు 938 మిలియన్ డాలర్లు పెరిగిన విషయం తెలిసిందే. రూపాయిపై అధిక ఒత్తిడి లేదా విదేశీ మారక మార్కెట్లో తీవ్ర అస్థిరత నెలకొన్నప్పుడు ఆర్బీఐ తన విదేశీ మారక నిల్వలను వినియోగించి జోక్యం చేసుకుంటుంది. అమెరికన్ డాలర్ నిల్వలను మరింత బలోపేతం చేయడంతో పాటు రూపాయి పుంజుకునేందుకు సహాయపడే లక్ష్యంతో ఎఫ్‌సీఎన్‌ఆర్‌బీ డిపాజిట్ల హెడ్జింగ్ వ్యయాన్ని తామే భరిస్తామని ఆర్బీఐ ఇటీవల ప్రకటించింది. ఆర్బీఐ చేపట్టిన చర్యల ప్రభావంతో భారత రూపాయి ప్రస్తుతం అమెరికన్ డాలర్‌తో పోలిస్తే 95 స్థాయి వద్ద ట్రేడవుతోంది. ఈ ఏడాది ప్రారంభంలో ఇది 97 స్థాయికి పడిపోయిన సంగతి తెలిసిందే. మార్కెట్ వర్గాల అంచనా ప్రకారం, రానున్న రోజుల్లో రూపాయి 94.70 నుంచి 95.60 మధ్య శ్రేణిలో కదలాడే అవకాశం ఉంది.

# 3.93%కి మేనెల రిటైల్ ద్రవ్యోల్బణం

## ఆహార ఉత్పత్తుల ధరలు పెరుగుదలే ప్రధాన కారణం



న్యూఢిల్లీ,జూన్ 12: దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం మే నెలలో 3.48 శాతంనుంచి 3.93 శాతానికి పెరిగింది. ఆహార వస్తువుల ధరలు పెరగడం వల్లే ఈ పెరుగుదల చోటుచేసుకున్నట్లు కేంద్ర గణాంకాలు మరియు కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ మోస్పీ శుక్రవారం డేటా విడుదలచేసింది.మే నెలలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ, సీఎన్జీ ధరలు పలుమార్లు సవరించబడటంతో ఇంధన వ్యయాలు కూడా పెరిగాయి. మార్కెట్ అంచనా వేసిన 4.02 శాతం కంటే ద్రవ్యోల్బణం కొద్దిగా తక్కువగా నమోదవడం విధాన నిర్ణేతలకు కొంత ఊరటనిచ్చే అంశంగా భావిస్తున్నారు.ప్రస్తుతం నమోదైన 3.93 శాతం ద్రవ్యోల్బణం భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) మధ్యకాలిక లక్ష్యమైన 4 శాతానికి కాస్త దిగువన ఉంది. మేలో ఆహార ద్రవ్యోల్బణం 4.20శాతం నుంచి 4.78 శాతానికి చేరుకుంది. ఆహార మరియు పానీయాల విభాగంలో ద్రవ్యో ల్బణం 4.0శాతం నుంచి 4.6 శాతానికి పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో రిటైల్ ద్రవ్యోల్బణం ఏప్రిల్లో 3.74 శాతంనుంచి మేలో 4.25 శాతానికి పెరి గింది. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం 3.16 శాతం నుంచి 3.53 శాతానికి పెరిగింది. కోర్ ద్రవ్యోల్బణం కూడా పెరుగుదల నమోదు చేసింది. ఏప్రిల్లో 3.4 శాతంగా ఉన్న కీలక ద్రవ్యో ల్బణం మేలో 3.8 శాతానికి చేరింది. రెస్టారెంట్లు మరియు వసతి సేవల విభాగంలో ద్రవ్యోల్బణం 5.8 శాతంగా నమోదయింది. పాన్, పొగాకు మరియు మత్తు పదార్థాల విభాగంలో ద్రవ్యోల్బణం 4.83 శాతంగా నమోదైంది. దుస్తులు, పాదరక్షలు 2.80 నుంచి 2.98 గృహ నిర్మాణం, యుటిలిటీ సేవలు 1.71 నుంచి 1.73 శాతం, ఆరోగ్య సేవల విభాగంలో 1.64 శాతంనుంచి 1.49శాతానికి తగ్గింది.ఇతర విభాగాల్లో విద్యా సేవల ద్రవ్యోల్బణం 2.99 శాతంగా, వినోదం, క్రీడలు, సంస్కృతి విభాగంలో 1.98 శాతంగా, గృహోపకరణాలు మరియు ఫర్నిషింగ్ విభాగంలో 1.90 శాతంగా నమోదయ్యాయి.

# ధరలు పెంచిన టాటా మోటార్స్

ముంబయి,జూన్ 12: దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ తన ప్రయాణికుల వాహనాల ధరలను పెంచనున్నట్లు ప్రకటించింది. జులై 1 నుంచి కొత్తధరలు అమల్లోకి రానున్నాయి. గరిష్ఠంగా 1.5శాతం వరకు ధరల్ని పెంచుతోంది. ఈ పెంపు ఐసీఈ మోడళ్లతో పాటు ఎలక్ట్రిక్ వాహనాలకూ వర్తిస్తుంది. పెరుగుతున్న ముడి పదార్థాల వ్యయం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ తెలిపింది. ఉత్పత్తి వ్యయాలు గణనీయంగా పెరుగుతున్న ప్పటికీ వాటిలో సింహ భాగాన్ని తామే భరిస్తు న్నామని, కొంత భారాన్ని వినియోగదారులపై మోపక తప్పడం లేదని కంపెనీ పేర్కొంది. ధరల పెంపు అన్ని మోడళ్లపై ఒకేలా ఉండదని తెలిపింది. వాహనం, వేరియంట్‌ను బట్టి మారుతుందని స్పష్టం చేసింది. ఇటీవల ఆటోమొబైల్ రంగంలో ధరల పెంపులు సాధారణంగా మారాయి. గత నెలలో హ్యుందాయ్ కూడా తన వాహనాల ధరలను రూ.12,800 వరకు పెంచింది. ముడి పదార్థాల ధరలు, కమొడిటీ ఖర్చులు, నిర్వహణ వ్యయాలు పెరగడమే కారణమని తెలిపింది. మారుతి సుజుకి జూన్ నుంచి వివిధ మోడళ్లపై రూ.30 వేల వరకు ధరలు పెంచగా మహీంద్రాకూడా ఈ ఏడాది ప్రారం భంలోనే తన ఎస్‌యూవీలు, కమర్షియల్ వాహనాల ధరలను సవరించింది. దీంతో కంపెనీ షేర్లు కూడా మార్కెట్లో స్వల్ప లాభాలతో ట్రేడ్ అయ్యాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.